ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM, VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
23-8-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 204, పేజీలు : 10+6 వెల : 6.50

**మహాపంచాయత్‌పై ఢిల్లీ పోలీసులు ఉక్కుపాదం**

**బిజెపి ముందు తలవంచబోను: సిసోడియా**

5లో

# పోల'వరం' ఇవ్వండి


సోమవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన సిఎం జగన్

●ప్రాజెక్టు సత్వర నిర్మాణానికి సహకరించండి ●ఖర్చు చేసిన రూ. 900 కోట్ల నిధులు రీయింబర్స్ చేయండి ●రిసోర్స్ గ్యాప్ కింద రావాల్సిన రూ. 32,625.25 కోట్లు మంజూరు చేయండి ●తెలంగాణ డిస్కంల నుంచి రావాల్సిన రూ. 6,756 కోట్లు బకాయిలు చెల్లించాలి ●ప్రత్యేక హోదాతో సహా ఎపికి ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలి ●ప్రధానికి వినతిపత్రం ఇచ్చిన సిఎం జగన్

**విజయవాడ, ఆగస్టు22 ప్రభాతవార్త ప్రతినిధి :** కేంద్రం పోలవరం ప్రాజెక్ట్ సత్వర నిర్మాణానికి ఏపీ ప్రభుత్వాన్ని అన్ని విధాలుగా సహకరించాలని, రీఎంబర్ నిధులను వెంటనే చెల్లించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రధాని నరేంద్రమోడీని కోరారు.రాష్ట్ర విభజనతో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక ప్రగతి తీవ్రంగా దెబ్బతిందని, ఆ ప్రభావం నుంచి రాష్ట్రం ఇంకా కొలుకోలేదని ప్రధానికి సిఎం జగన్ వివరించారు.విభజన వలన ఏపీకి కలిగిన నష్టాన్ని,రాష్ట్రం ఆయా రంగాల్లో ఎదుర్కోంటున్న ఇబ్బందులను ఆయన ప్రధాని నరేంద్రమోడీకి వివరించారు. ఎపికి ప్రత్యేక హోదాఇవ్వడం ద్వారా రాష్ట్ర అభ్యున్నతికి సహకరించాలన్నారు.అనేక సమస్యలకు ప్రత్యేక హోదా శాశ్వత పరిష్కారానికి అవకాశం ఉందన్నారు. సోమవారం ఉదయం సిఎం జగన్ ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోడీని ఆయన నివాసగృహంలో కలుసుకున్నారు. ప్రధానితో ఆయన పోలవరం, రిసోర్స్ గ్యాప్ కింద నిధులు, విభజన హామీలు, ప్రత్యేక హోదా సహా పలు అంశాలపై ప్రధానితో చర్చల్లో సిఎం జగన్ ప్రస్తావించారు. ఈ సందర్భంలో సిఎం జగన్మోహనరెడ్డి ప్రధాని నరేంద్రమోడీకి రాష్ట్రంలో పరిష్కరించాల్సిన అంశాలు,సమస్యలపై విజ్ఞాపన పత్రం అందజేసారు. ఈ వినతి పత్రం ముఖ్యమంత్రి జగన్ పేర్కొన్న అంశాలు ఇలా ఉన్నాయి. ప్రాజెక్ట్ నిర్మాణం కోసం రూ.2900కోట్లు ఖర్చు చేసామని,వాటిని రీయింబర్స్ చేయమని సిఎం జగన్ ప్రధాని నరేంద్రమోడీని

≫2


సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర విద్యుత్ మంత్రి ఆర్‌కె సింగ్‌ను కలుసుకుని జ్ఞాపికను బహూకరిస్తున్న సిఎం జగన్

# తెలంగాణ బకాయిలు ఇప్పించేందుకు కృషి

## సిఎం జగన్‌కు హామీ ఇచ్చిన కేంద్ర విద్యుత్ మంత్రి ఆర్కే సింగ్

**విజయవాడ,ఆగస్టు22,ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణా నుంచి ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన కరెంటు బకాయిల విషయంలో సమస్యను పరిష్కరించే దిశలో స్పందిస్తామని కేంద్ర విద్యుత్తు శాఖా మంత్రి ఆర్కే సింగ్ స్పష్టం చేసారు.ఢిల్లీ పర్యటనల్లో ఉన్న సీఎం జగన్మోహనరెడ్డి ప్రధాన మంత్రి నరేంద్రమోడీతో బేటి అనంతరం కేంద్ర విద్యుత్తుశాఖా మంత్రి ఆర్కేసింగ్‌ను కలుసుకున్నారు.ప్రధాని దృష్టిలో పెట్టినట్లుగానే తెలంగాణా డిస్కంల నుంచి ఏపీకి రావాల్సిన రూ.ఆరువేల కోట్లకుపైగా బకాయిల గురించి వివరించారు.తెలంగాణా పెద్ద ఎత్తున బకాయిలను చెల్లించాల్సిన ఉన్నందున కేంద్రం జోక్యం చేసుకోవాలని ముఖ్యమంత్రి జగన్ కేంద్రమంత్రి ఆర్కే సింగ్‌ను కోరారు.దీనిపై ఆయన స్పందిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి లేవనెత్తిన అంశాన్ని పరిష్కరిస్తామన్నారు.ప్రస్తుతం ఈ అంశం సోలిసిటర్ జనరల్ దగ్గర ఉందని కేంద్రమంత్రి సింగ్ ముఖ్యమంత్రి జగన్‌కు వివరించారు.త్వరలోనే ఈ అంశంపై ఒక నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి హామీ నిచ్చారు.చట్ట ప్రకారం ప్రాథమికంగా ఎవరు బకాయిలు చెల్లించాలనే దానిని పరిష్కారం చేస్తామన్నారు. పవర్ ఎక్స్ఛేంజ్‌లలో కొనుగోళ్ళ బకాయిలపై రాష్ట్రం చెల్లించిన బకాయిలను గురించి సీఎం జగన్ కేంద్రమంత్రికి వివరించారు.చెల్లింపులు చేసిన వారికి కేంద్రం ప్రకటించిన నిషేదం వర్తించదని కేంద్రమంత్రి ఆర్కేసింగ్ తెలిపారు.బకాయిలు చెల్లించని రాష్ట్రాలపై విద్యుత్తు కొనుగోలు చేసే అవకాశాన్ని కోల్పోతారని,ఇందుకు డిస్ట్రిబ్యూషన్ కంపెనీలకు 75రోజులు గడువు ఇచ్చినట్లు తెలిపారు.విద్యుత్తు సమస్యల విషయంలో ఏపీకి కేంద్ర సహకారం అన్ని వేళలా ఉంటుందని ఆయన స్పష్టం చేసారు.

# బ్యాగ్‌ల మోత తగ్గినట్లే!



## స్కూలు పిల్లలకు విద్యాశాఖ వరం!

## అమల్లోకి స్కూల్ బ్యాగ్ పాలసీ-2020

## పుస్తకాల బరువు గరిష్టంగా 4.732 కిలోలు

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 22 ప్రభాతవార్త :** ఇక నుంచి స్కూల్ పిల్లలకు బ్యాగ్‌ల బరువు తగ్గనుందా అంటే...! అవుననే సమాధానం వినిపిస్తోంది. ప్రతి రోజూ పాఠశాలకు పుస్తకాలన్నీ మోసుకెళ్లే పద్ధతికి పాలన విద్యాశాఖ స్వస్తి పలకనుంది. ఏరోజకారోజు సబ్జెక్టుల వారీగా అవసరమైన పుస్తకాలు మాత్రమే విద్యార్థులు తెచ్చుకునే విధానం స్కూల్ బ్యాగ్ పాలసీ-2020 అమలుకు ఏపి రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. జాతీయ విద్యా విధానం, మానవ వనరుల మంత్రిత్వ శాఖ సుచనలకు అనుగుణంగా పిల్లల స్కూల్ బ్యాగ్ ఎంత బరువు ఉండాలి అనే దానిపై నిబంధనలు రూపొందించారు.
తాజా నిబంధనల ప్రకారం ప్రతి పాఠశాల...వీలైనంత మేర పుస్తకాల బరువు తగ్గించేలా, టైం టేబుల్ తయారు చేసుకోవాలి. అదే విధంగా పిల్లలకు చదువు చెప్పే గంటల నిడివి తగ్గించి, సులభరీతిలో పాఠ్యాంశాలు నేర్చుకోనేలా ఎక్స్ పీరియన్సియల్ లెర్నింగ్ అమలు చేయాలి. పుస్తకాలతో అవసరం లేకుండా అందుబాటులో ఉండే మెటీరియల్‌తోనే ప్రాజెక్టు వర్క్‌లు చేయించాలి. ఒకటి, రెండు తరగతులకు అసలు హోం వర్క్ ఇవ్వకూడదు. 3,4,5 తరగతుల పిల్లలకు నేరుగా వర్క్‌బుక్స్‌లోనే హోం వర్క్‌రాసి, స్కూల్లోనే టీచర్స్‌కి ఇవ్వాలి. 6 నుంచి 10వ తరగతి పిల్లలకు కూడా ఇదే విధంగా అమలు చేయాలి. విద్యార్థులకు రోజువారీ నిర్దేశించిన సబ్జెక్టులకు మాత్రమే హోం వర్క్ ఇవ్వాలి. ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు రోజూ ఒక గణిత పుస్తకం, ఇతర సబ్జెక్టులో ఏదో ఒక పుస్తకం మాత్రమే తెచ్చుకునే విధానం అమలు చేయాలి. టీచర్లు ఏ సబ్జెక్టు బోధిస్తారో ముందుగానే నిర్ణయించి, విద్యార్థులు ఆ రోజు అదే పుస్తకాలు తెచ్చుకునేవిధంగా అలవాటు చేయాలి. విద్యార్థులు పాఠశాలలకు సెమిస్టర్ల వారీగానే పుస్తకాలు తెచ్చుకోవాలి.
వీలైతే వర్క్ బుక్స్, అసైన్మెంట్స్, డిక్షనరీలు, రిఫరెన్స్ బుక్స్, ప్రాక్టీస్ మెటీరియల్ స్కూల్స్‌లోనే ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖ మార్గదర్శకాలు రూపొందించింది. విద్యార్థుల నోట్ బుక్స్ రాసే విధానంలో కూడా మార్పులు చేసింది. 1 నుంచి 5వ తరగతి పిల్లలకు కేవలం 4 షార్ట్ నోట్ బుక్స్,6 నుంచి 10వ తరగతుల విద్యార్థులకు 7 లాంగ్ నోట్ బుక్స్ మాత్రమే ఉండాలని నిర్దేశించింది. అంటే 1 నుంచి 5వ తరగతి వరకు 1.4 కేజీ-1.7 కేజీలు, 6,7 తరగతులకు 2.5 కేజీలు, 8 నుంచి 10 తరగతుల పుస్తకాలు కేవలం 3.9 నుంచి 4.7 కేజీల బరువు మాత్రమే ఉండాలని మార్గదర్శకాలు చేసింది. స్కూల్ బ్యాగ్ పాలసీ అమలు తీరు, సాధ్యా సాధ్యాలు ఎలా ఉన్నా, ఈ విధానం ప్రకారం ఒక్కో విద్యార్థికి పుస్తకాల మోత సుమారు 10 కిలోల పై చిలుకు బరువు తగ్గే అవకాశం మాత్రం ఖచ్చితంగా ఉందన్న మాట.

# 29న కేబినెట్ భేటీ

**విజయవాడ,ఆగస్టు22,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ మంత్రి మండలి సమావేశం ఈ నెల29వ తేదిన జరుగనున్నది.సచివాలయంలోని మంత్రి మండలి సమావేశ ప్రాంగణంలో జరిగేఈ మిటింగ్‌కు సిఎం జగన్ అధ్యక్షత వహిస్తారు.ఈ సమావేశంలో పలు కీలకంశాలు ప్రతిపాదనకు రానున్నాయి.మహిళా పోలీసుల విధి,విధానాలతో సహా ప్రభుత్వం భవిష్యత్తులో అమలు చేయనున్న సంక్షేమ కార్యక్రమాలపై మంత్రిమండలి చర్చించనున్నది. అంతేకాకుండా అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై మండలి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.




# అనంతబాబుకు 3 రోజులు తాత్కాలిక బెయిలు మంజూరు

**రాజమహేంద్రవరం, ఆగస్టు 22, ప్రభాతవార్త:** దళిత యువకుడిని అతి కిరాతకంగా హత్య చేసి డోర్ డెలివరీచేసిన అధికార పార్టీ ఎమ్మెల్సీ అనంత బాబు మూడో బెయిల్ అప్లికేషన్ పెండింగ్‌లో ఉంది. అయితే అతని తల్లి మృతిచెందడంతో ఆమె దహన సంస్కారాలు చెయ్యడానికి తనకు మధ్యస్థ బెయిల్ ఇవ్వాలని కోరుతూ చేసిన పిటీషన్‌పై సోమవారం వాదప్రతివాదనలు జరిగాయి. ముద్దాయి తరుపున రెండు వారాల పాటు మధ్యస్థ బెయిల్ మంజూరు చెయ్యాలని కోరారు. బాధితుల తరుపున ప్రముఖ న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావు వాదించారు. రెండు వారాల పాటు ముద్దాయికి మధ్యస్థ బెయిల్ ఇస్తే బాధిత

≫2

## కరోనా సమాచారం

| |
|---|
| ప్రపంచంలో |
| మొత్తం బాధితులు 60.12 కోట్లు |
| మరణాలు-64.72 లక్షలు |
| దేశంలో |
| తాజా కేసులు - 9531 |
| మరణాలు - 36 |
| తెలంగాణలో |
| తాజా కేసులు- 345 |
| మృతులు -0 |

# టెన్త్ పరీక్షల్లో ఇక ఆరు పేపర్లు

## పరీక్ష విధానంలో కీలక మార్పులు చేసిన సర్కార్

**విజయవాడ,ఆగస్టు22,ప్రభాతవార్తప్రతినిధి:** పదో తరగతి పబ్లిక్ పరీక్షా విధానంలో ప్రభుత్వం కీలక మార్పులు చేసింది.పదో తరగతి పరీక్షల్లో ఇక మీదట ఆరు పేపర్లు మాత్రమే నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది.
2022-23 విద్యాసంవత్సరం(నడుస్తున్న విద్యాసంవత్సరం) నుంచే ఈ విధానాన్ని అమలు చేయాలని నిశ్చయించింది.ఆ మేరకు ఏపీ రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి బుడితి రాజశేఖర్ ఉత్తర్వులు జారీచేసారు.గతంలో టెన్త్‌పబ్లిక్ పరీక్షల్లో 11 పేపర్లు ఉండగా కోవిడ్ సంక్షోభ పరిస్థితులు కారణంగా ఏడు పేపర్లకు రాష్ట్ర ప్రభుత్వం తగ్గించింది. సిబిఎస్ఇ సిలబస్‌కు అనుగుణంగా ఆరు సబ్జెక్టులకు ఆరు పేపర్లు మాత్రమే ఉండేలా ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్‌ను కలిపి ఒకే పేపరుగా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు.విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకే కొత్త విధానాన్ని తీసుకొచ్చినట్లు విద్యాశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఏడాది పొడవునా వివిధ పరీక్షలు నిర్వహిస్తుండడంతో 11 పరీక్షలు అవసరంలేని ప్రభుత్వం అభిప్రాయపడుతున్నట్లు ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

# గన్నవరం ఎమ్మెల్యే వంశీకి హైకోర్టు నోటీసులు

## గనుల అక్రమ తవ్వకాల వివాదం

**విజయవాడ,ఆగస్టు22,ప్రభాతవార్తప్రతినిధి:** గనుల అక్రమ తవ్వకాల ఆరోపణలపై గన్నవరం శాసన సభ్యుడు వల్లభనేని వంశీకి సోమవారం హైకోర్టు నోటీసులు జారీ చేసింది. వంశీతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, గనులశాఖ అధికారులకు హైకోర్టు నోటీసుల జారీ చేసింది. గనుల అక్రమ తవ్వకాల ఆరోపణలపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది.దీనిపై విచారణ చేపట్టిన సందర్భంలో హైకోర్టు ఈ నోటీసులు జారీ చేసింది. ఈ పిటిషన్‌పై విచారణను ఎనిమిది వారాలకు వాయిదా వేసింది.గన్నవరం మండలం చిక్కవరం గ్రామంలోని శ్రీబ్రహ్మయ్య లింగేశ్వర స్వామి దేవాలయం, బ్రహ్మలింగయ్య చెరువు పరిసరాల్లో గనుల అక్రమ తవ్వకాలు,

≫2

23-8Pg2exHNWMJQE:Layout 1 8/23/22 12:39 AM Page 1





సోమవారం న్యూఢిల్లీలో సిల్క్‌మార్క్ ఎక్స్‌పోను ప్రారంభిస్తున్న రైల్వేశాఖ సహాయమంత్రి శ్రీమతి దర్శన విక్రమ్

# పోల'వరం' ఇవ్వండి

≫ కోరారు. 2013 నాటి భూసేకరణ చట్టం వల్ల పోలవరం ప్రాజెక్టు ఖర్చు గణనీయంగా పెరిగింది. ఏప్రిల్ 1, 2014 అంచనాల మేరకే పోలవరం ప్రాజెక్టుకు నిధులు ఇస్తామని కేంద్ర ఆర్థిక శాఖ 2016లో తెలియచేసింది. 2014 తర్వాత పెరిగిన ప్రాజెక్టు వ్యయాన్ని ఇక్కడ పరిగణలోకి తీసుకో లేదు. అంతేకాకుండా అప్పటి వరకు ఇరిగేషన్ కాంపోనెంట్ రూపంలో చేసిన ఖర్చులను మినహాయించారు. దీని వల్ల పెరిగిన ప్రాజెక్టు అంచనాల భారం అంతా రాష్ట్ర ప్రభుత్వం మీదే పడుతోంది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో సెక్షన్-90లో పేర్కొన్న స్ఫూర్తికి ఇది పూర్తిగా విరుద్ధం. ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభమై ఏళ్ల గడుస్తున్న కొద్ది నిర్మాణ వ్యయం కూడా పెరుగుతుంది. ప్రాజెక్టు ఖర్చులో అధిక భాగం 2013 నాటి భూసేకరణ చట్టం అమలుకే వ్యయం చేయాల్సి ఉంటుంది. చట్ట ప్రకారం ముంపు ప్రాంతాల నుంచి తరలించాల్సిన కుటుంబాలకు ప్యాకేజీలను కూడా విస్తరించాల్సి ఉంది. ఇవన్నీ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి తీవ్ర భారం. భూ సేకరణ, ఆర్ అండ్ ఆర్ రూపేణా సవరించిన అంచనాలకు కేంద్ర ప్రభుత్వ సంస్థలే ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఆ మేరకు నిధులు ఇచ్చేందుకు తిరస్కరించడం ప్రాజెక్టుకు తీవ్ర విఘాతం కలిగిస్తుంది. అంతేకాకుండా పోలవరం ప్రాజెక్టులో కేవలం ఇరిగేషన్ భాగానికి మాత్రమే నిధులు ఇస్తామని కేంద్రం చెబుతోంది. ఏ నీటి ప్రాజెక్టులోనైనా రెండు రకాల భాగాలు ఉంటాయి. ఒకటి ఇరిగేషన్ కాగా, రెండోది విద్యుత్ ఉత్పత్తి. మంచినీరు అనేది ఇరిగేషన్‌లోనే ఒక అంతర్భాగం. దేశంలో ఏజాతీయ ప్రాజెక్టు నిర్మాణంలోనైనా ఇప్పటి వరకు దీన్నే పాటిస్తున్నారు. ఈ విషయాల్లో మీరు జోక్యం చేసుకుని తగిన ఆదేశాలు ఇవ్వాలి. ప్రాజెక్టు పూర్తి ఆలస్యం అయితే ఖర్చు విపరీతంగా పెరిగిపోయే ప్రమాదం ఉంది. 2017-18 ధరల సూచీ ప్రకారం పోలవరం అంచనా వ్యయాన్ని రూ.55,657 కోట్లుగా నిర్ణయించాలి. అంతేకాకుండా పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన రూ.2900 కోట్ల పెండింగ్ బిల్లులను మంజూరుచేసేలా ఆర్థిక శాఖకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నానని వినతిపత్రంలో సిఎం జగన్ కోరారు. టెక్నికల్ అడ్వయిజరీ కమిటీ నిర్ధారించిన ప్రాజెక్ట్ వ్యయం రూ.55,548కోట్లు ఆమోదం తెలపాలని కోరారు. ఇప్పటి వరకు చేసిన పనులకు రీఎంబర్స్ మెంట్ నిధులు 15రోజుల్లో ఇవ్వాలని కోరారు. రిసోర్స్ గ్యాప్‌కింద ఎపికిరావాల్సినరూ.32,625.25కోట్లు మంజూరు చేయాలని ప్రధానికి అందజేసిన విజ్ఞాపనపత్రంలో సిఎం జగన్ కోరారు. రాష్ట్ర ఆర్థిక, సామాజిక పరిస్థితులపై చర్చించారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి అందాల్సిన అనేక ప్రయోజనాలు, అంశాలను వివరించారు. ఈ సందర్భంలో సిఎం జగన్మోహనరెడ్డి ప్రధాని మోడీకి రాష్ట్ర విభజన సమయంలో 58శాతం జనభా ఏపీకి రాగా, కేవలం 45శాతం రెవెన్యూ దక్కిందని వివరించారు. 2015-16లో తెలంగాణా రాష్ట్ర తలసరి ఆదాయం రూ.,15,454ఉంటే, ఎపీకి రూ.8,979 మాత్రమే ఉందన్నారు. తమ ఆర్థిక పరిస్థితి ఏ విధంగా ఉందో తెలియజేసేందుకు ఈ గణాంకాలు చాలునన్నారు. రాష్ట్రంలో అనేక పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. అవశేష ఆంధ్రప్రదేశ్‌కు రెవిన్యూలోటును పూడుస్తామంటూ అప్పటి ప్రధానమంత్రి ఫిబ్రవరి 20, 2014న రాజ్యసభలో ప్రకటన చేశారు. రాష్ట్ర విభజన జరిగే తేదీ నాటికి, 14వ ఆర్థిక సంఘం సిఫార్సులు అమలుతేదీకి మధ్యనున్న రిసోర్స్‌గ్యాప్‌ను 2014-15 కేంద్ర బడ్జెట్ ద్వారా భర్తీ చేస్తామని పేర్కొన్నారు. 2014 జూన్ నుంచి మార్చి 31, 2015 వరకు ఉన్న రీసోర్స్ గ్యాప్ మొత్తం రూ.16,078.76 కోట్లని కాగ్ నిర్ధారించింది. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం ప్రామాణిక వ్యయం (స్టాండర్డ్‌డైజ్డ్ ఎక్స్‌పెండేచర్) పేరిట కొత్త పద్ధతిని తీసుకొచ్చింది. రీసోర్స్ గ్యాప్‌ను కేవలం రూ.4,117.89 కోట్లకు పరిమితం చేసింది. దీంతో నిధుల కొరత వల్ల 2014-15 ఆర్థిక సంవత్సరంలో చాలా బిల్లులను, పిఆర్సీ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించలేక పోయింది. 2014-15లో చెల్లించాల్సిన బిల్లులను, పిఆర్సీ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించలేక పోయింది. 2014-15లో చెల్లించాల్సిన బిల్లులను, ఇతర బకాయిలను పరిగణలోకి తీసుకుంటే రెవిన్యూ లోటు రూ.22,948.76 కోట్లకు చేరింది. కానీ రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చింది కేవలం రూ.4,117.89 కోట్లు మాత్రమే చాలా కాలంగా పెండిగులో ఉన్న మిగలిన రూ.18,830.87 కోట్లు చెల్లించి రాష్ట్రానికి అండగా నిలవాలని కోరుతున్నాను.. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలకు ఏపిజెన్‌కో విద్యుత్‌ను సరఫరా చేసింది. జూన్ 2,2014 నుంచి జూన్ 10, 2017 వరకు విద్యుత్‌ను అందించింది. దీనికోసం రూ.6,756 కోట్లను చెల్లించాల్సి ఉంది. ఈ విషయాన్ని తెలంగాణ డిస్కంలు కూడా గుర్తించాయి. కాని ఇప్పటి వరకు ఎలాంటి చెల్లింపులు చేయలేదు. ఇదే సమయంలో తమ ఆర్థిక అవసరాలను తీర్చుకోవడానికి ఏపి విద్యుత్‌సంస్థలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నాయి. ఈ బిల్లులను చెల్లించేలా తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాం. దీనివల్ల ఏపి విద్యుత్ సంస్థలు బలపడతాయి. బిల్లుల చెల్లింపులకు ఆ డబ్బులు ఉపయోగపడతాయి. ఎనిమిదేళ్లుగా వున్న ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద లబ్దిదారుల గుర్తింపులో హేతుబద్ధత లేని విధానంవల్ల రాష్ట్ర తీవ్ర సమస్యలను ఎదుర్కొంటోంది. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద ప్రజా పంపిణీ వ్యవస్థలో 61శాతంమంది, పట్టణ ప్రాంతాల్లోని జనాభాలో 41శాతంమంది లబ్దిదారులు ఉన్నారు. కాకపోతే దేశవ్యాప్తంగా ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) గణాంకాలను చూస్తే జాతీయ స్థాయిలో సగటు లబ్ధిదారుల్లో గ్రామీణ ప్రాంత జనాభాలో 75శాతంమంది, పట్టణ ప్రాంత జనాభాలో 50 శాతం మంది లబ్దిదారులు ఉన్నారు. ఆర్థికంగా గణనీయ ప్రగతి సాధించిన మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాల్లో పిడిఎస్ లబ్దిదారులు ఏపిలోకన్నా కనీసం 10శాతం ఎక్కువగా ఉన్నారు. అర్హత ఉన్న చాలా మంది జాతీయ ఆహార భద్రతా చట్టం కింద కవర్ కావడం లేదు. అదనంగా 56లక్షల మందికి రాష్ట్ర ప్రభుత్వమే పిడిఎస్ ద్వారా అందిస్తోంది. రాష్ట్రంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారిపై సమగ్రమైన పరిశీలన జరిపి ఆ మేరకు ఎక్కువ మంది లబ్ధిదారులు కవర్ అయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ విషయమై కేంద్ర ఆహారం, వినియోగదారుల శాఖకు రాష్ట్ర ప్రభుత్వం ఇది వరకే కొన్ని ప్రతిపాదనలు పంపింది. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద సేకరిస్తున్న ఆహార ధాన్యాల్లో కేవలం 90శాతం మాత్రమే కేటాయిస్తున్నారు. ఏపిలో లబ్ధిదారులను విస్తృత పరిస్తే అదనంగా చేయాల్సినకేటాయింపులు కేవలం 0.77 లక్షల టన్నులు మాత్రమే. దీనివల్ల గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటకాలతో పాటుగా కేటాయింపులు ఉంటాయి. ఈ విషయంలో మీరు జోక్యం చేసుకుని తగిన కేటాయింపులుచేయాలని కోరుతున్నాం. 2019-20 సంవత్సరంలో దేశవ్యాప్తంగా ఆర్థిక ప్రగతి మందగించింది. దీని వల్ల కేంద్రం నుంచి రావాల్సిన పన్నుల ఆదాయం తగ్గుతూ వస్తోంది. గత 2 దశాబ్దాల్లో కేంద్రం నుంచి వచ్చే పన్నుల ఆదాయంలో అతి తక్కువ నమోదైంది. 2020-21 ఆర్థిక సంవత్సరంలో కోవిడ్ కారణంగా పరిస్థితి మరింత దుర్లభంగా మారింది. ప్రపంచంలో ఆదాయాలు గణనీయంగా పడిపోయాయి. ప్రజల ఆరోగ్యాలను కాపాడేందుకు విపరీతంగా ఖర్చు చేయాల్సినపరిస్థితులు నెలకొన్నాయి. ప్రైవేటు పెట్టుబడులు, వారు పెట్టే ఖర్చులు తగ్గాయి. ప్రభుత్వాలే వ్యయం చేయాల్సి వచ్చింది. దీంతో ఆర్థిక ప్రగతి పరిమితమైంది.

2019-2020 ఆర్థిక మందగమనం కూడా ఏపిపై ప్రభావం చూపింది. కోవిడ్ సమయంలో రాష్ట్రానికి భారీగా ఆదాయపరంగా నష్టం ఏర్పడింది. అంతటి విపత్కర పరిస్థితుల్లో ప్రత్యక్ష నగదు బదలీ పథకాల (డిబిటి) ద్వారానే జీవనోపాధి కోల్పోయిన ప్రజలను ఆదుకోగలమని రాష్ట్ర ప్రభుత్వం విశ్వసించింది. ప్రజల చేతిలో నేరుగా డబ్బు పెట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విజయవంతం కావడమే కాదు, ఎలాంటి అవినీతి, పక్షపాతం లేకుండా పారదర్శక పద్ధతిలో అత్యంత సంక్షోభ సమయంలో ప్రజలను ఆదుకుంది. దీంతోపాటు రాష్ట్ర భవిష్యత్తును ఉజ్వలంగా మార్చగల వైద్యం, విద్య, వ్యవసాయం, గృహ నిర్మాణం తదితర రంగాల్లో వివిధ కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల కల్పనా ప్రాజెక్టులు కుంటుపడకుండా గట్టిగా అమలుచేశాం. 2021-22 కేంద్ర ప్రభుత్వం ఎఫ్ఆర్‌బిఎం చట్టం ప్రకారం గరిష్ట రుణ పరిమితిని రూ.42,472 కోట్లుగా నిర్ధారించారు. తదుపరి కేంద్ర ఆర్థిక శాఖ దీన్ని రూ.17,923.24 కోట్లకు తగ్గిస్తున్నట్లుగా సమాచారం ఇచ్చింది. గత ప్రభుత్వ హయాంలో చేసిన అధిక అప్పులను పరిగణలోకి తీసుకొని ఆ మేరకు నిర్దేశించిన రుణపరిమితిని సర్దుబాటు చేసినట్లుగా పేర్కొంది.



సోమవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మూను మర్యాద పూర్వకంగా కలుసుకుని జ్ఞాపికను బహూకరిస్తున్న సిఎం జగన్

# రాష్ట్రపతి ముర్ముతో సిఎం జగన్ భేటీ

**విజయవాడ, ఆగస్టు 22, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సోమవారం మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. రాష్ట్రపతిగా ఎంపికైనందుకు ఆమెకు అభినందనలు తెలిపారు. ఉన్నత విద్యావంతురాలైన ముర్ము ఆదివాసి కులాల నుంచి దేశంలో అతు ్యన్నత పదవిని అలంకరించడం గర్వించదగిన అంశంగా ఈ సందర్భంగా రాష్ట్రపతిని సీఎం జగన్ కొనియాడారు. రాష్ట్రపతి ఎన్నికలో ఏపీలో అధికార వైకాంగ్రెస్ పార్టీ ద్రౌపది ముర్మూకు మద్దతును ఇచ్చి ంది. రాష్ట్రపతితో బేటీ సందర్భంలో సీఎం జగన్ ఆమెను ఏపీ ప్రభుత్వం తరపున సత్కరించారు. ఆమెకు పుష్పగుచ్ఛాన్ని, మిఠాయిలు సమర్పించారు. దుశ్శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందజేసారు. రాష్ట్రపతిని వీలువెంబడి రాష్ట్రంలో పర్యటించాలని సీఎం జగన్ కోరినట్లు సమాచారం. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన దిశలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సీఎం జగన్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు వివరించినట్లు తెలుస్తోంది. వైఎస్సార్సీ పార్లమెంటరీ పార్టీ నాయకులు విజయసాయిరెడ్డి, మిధున్‌రెడ్డి సీఎం జగన్‌ను అనుసరించి రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలుసుకున్నారు. రాష్ట్రపతిని కలవడానికి ముందు సీఎం జగన్ ప్రధాని నరేం ద్రమోడీని కలుసుకున్నారు. ఆయన ఉప రాష్ట్రపతిని కలిసే అవకాశం ఉంది.

# ఎవరికి తెలుసు, నన్నుకూడా అరెస్టుచేస్తారేమో?

## గుజరాత్‌లో ఢిల్లీ సిఎం కేజ్రీవాల్

**అహ్మాదాబాద్, ఆగస్టు 22:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది చివరిలో జరగనున్న వేళ అక్కడ తమ సత్తాచాటేందుకు ఆప్‌నేతలు పావులు ముమ్మరంగా కదుపుతున్నారు. కొన్ని నెలలకాలంలోనే కేజ్రీవాల్ ఐదుసార్లు గుజరాత్‌పర్యటనకువెళ్లారు. ఇందులోభాగంగా సోమవారం గుజరాత్‌లో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సర్కారు తమ పార్టీ నేతలమధ్య వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టారు. గుజరాత్‌లో 27 ఏళ్లపాటు అధికారంలో ఉన్న బిజెపి అహంకారంతో వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఆరోగ్యం, విద్య, మౌలిక వసతులు చూస్తుంటే నిరుత్సాహాన్ని కలిగిస్తున్నాయన్నారు. సిసోడియా ప్రపంచంలోనే గొప్ప విద్యాశాఖ మంత్రి అని కొనియాడిన కేజ్రీవాల్ ఆయన ఫోటో న్యూయార్క్‌టైమ్స్‌లో ప్రచురితం అయిన అంశంప్రస్తావించారు. నాణ్యమైన విద్యను అందించే కేంద్రాలుగా ప్రభుత్వ పాఠశాలలను మార్చి అద్భుతంచేసిన వ్యక్తిపై సిబిఐ దాడులు చేసింది. మూడునాలుగురోజుల్లో మనీశ్ సిసోడియా అరెస్టు కావచ్చని తెలుస్తోందని, ఎవరికి తెలుసు. గుజరాత్ ఎన్నికలకోసమే ఇదంతాచేస్తున్న కేంద్రం నన్నుఅరెస్టుచేసినా ఆశ్చర్యంలేదని వెల్లడించారు.

# ఎపికి ఒకే రాజధాని ఉండాలి: పవన్ కల్యాణ్



**మంగళగిరి, ఆగస్టు 22, ప్రభాతవార్త :** ఏపికి ఏకైక రాజధానిగా అమరావతినే కొనసాగించాలంటూ మూడేళ్ళుగా ఉద్యమం చేస్తున్న రాజధాని రైతులు సోమవారం మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో జనసేనాని పవన్ కల్యాణ్‌ను కలిశారు. ఈ సందర్భంగా రాజధానిగా అమరావతిని పరిరక్షించుకునేందుకు చేపట్టనున్న రెండో విడత పాదయాత్రకు మద్దతు ఇవ్వాలని రైతులు ఆయనను కోరారు. దీంతో అక్కడికక్కడే స్పందించిన పవన్ కల్యాణ్ రాజధాని రైతుల ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. రాజధాని రైతులు పాదయాత్రకు మద్దతుగా ఉంటామని ఆయన పేర్కొన్నారు.

సెప్టెంబర్ 12నుంచి నవంబర్ 14వరకు అమరావతి నుంచి అరసవిల్లి వరకు రాజధాని రైతులు రెంబోవిడత పాదయాత్ర చేపట్టనున్నారు. ఈ యాత్రలో పాలుపంచుకోవాలని రైతులు పవన్‌ను కోరారు. ఈ సందర్భంగా మాట్లాడిన పవన్ అమరావతి అన్ని కులాల వారిదని పేర్కొన్నారు. ఉన్న సమస్యలను పరిష్కరించకుండా 3రాజధానుల పేరిట కొత్త సమస్యను సృష్టించార న్నారు. రాజధాని రైతులకు సంపూర్ణ మద్దతు ఇస్తామన్న పవన్...రైతుల పాదయాత్రకు జనసేన మద్దతు ఉంటుందని ప్రకటించారు. రాష్ట్రానికి ఒకే రాజధాని ఉండాలని, అది అమరావతే కావాలని కూడా పవన్ చెప్పారు.

# నోటీసులు

≫ చిన్న తరహా ఖనిజాలు వెలికి తీయడాన్ని అడ్డుకోవాలంటూ ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. గన్నవరానికి చెందిన మాజీ సైనికుడు ముప్పనేని రవికుమార్ ఈ పిటిషన్‌ను కోర్టులో వేసారు. గన్నవరం శాసనసభ్యుడు వల్లభనేని వంశీ ఆదేశాల మేరకు వ్యాపారులు అన్నె లక్ష్మణరావు, ఒలుపల్లి మోహనరంగారావు, కె, శేషుకుమార్ గనుల అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్నారని పిర్యాదులో ఆరోపించారు. ఇందుకుగాను వారి నుంచి భారీ జరిమానా, సీనరేజీ రుసం వసూలు చేయాలని పిటిషనర్ కోరారు.

## వారం - వర్జ్యం

**23-8-2022 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి మఖ
ద్వాదశి పూర్తి; ఆరుద్ర ఉ.11-13
వర్జ్యం రా.12-31 ల 2-17
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

# ఇక రంగంలోకి ప్రియాంక గాంధీ!

## తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాలు స్వయంగా పరిశీలిస్తానని వెల్లడి

## మునుగోడు ప్రచారానికి వచ్చే అవకాశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు22:** తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాలను ఇక నుంచి ప్రియాంకగాంధీ నిశితంగా పర్యవేక్షించనున్నారు. ఢిల్లీకి ఆమె రాష్ట్ర కీలక నేతలను పిలిపించుకుని తెలంగాణ రాజకీయ పరిస్థితులు, మునుగోడు ఉప ఎన్నిక అంశాలపై ప్రధానంగా చర్చించారు. సోమవారంనాడు ఏఐసిసి జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్‌తో కలిసి తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యనేతలతో ఆమె సమావేశమయ్యారు. ఈ సమావేశం అనంతరం మధుయాష్కీ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ నేతలకు ప్రియాంకగాంధీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పినట్లు తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో కూడా ఆమె పాల్గొంటారని, అయితే తేదీలు ఇంకా ఖరారు కాలేదన్నారు. ముందుగా అభ్యర్థి ఎంపిక మీద అధిష్ఠానం దృష్టి పెట్టిందన్నారు. నేతల మధ్య చిన్నచిన్న మనస్పర్థలు మినహా విభేదాలు లేవని ఆయన పేర్కొన్నారు.

కాగా, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కాంగ్రెస్‌లోనే ఉండే విధంగా ఆయనతో చర్చించే బాధ్యతను సీనియర్ నేతలు దామోదర రాజనర్సింహ, మధుయాష్కీగౌడ్‌కు ఆమె అప్పగించారు. ఏఐసిసి నిర్వహించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశానికి హాజరు కాకపోవటంపై కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీకి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి లేఖ రాశారు.

ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి, మాణిక్కం ఠాగూర్ తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. ఈనేపథ్యంలో ప్రియాంకగాంధీ నేరుగా రంగంలోకి దిగారు.

# బెయిలు మంజూరు

≫ కుటుంబానికి ప్రాణాపాయం ఉంటుందని, సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని సూచించారు. ఈ కేసులో మరికొంతమంది ముద్దాయిలను గుర్తించాల్సిన అవసరం ఉందని కూడా సూచించారు. అతను అధికార పార్టీకి చెందిన నేత కాబట్టి మిగిలిన సాక్షాలను కూడా పక్కదోవ పట్టించే అవకాశం ఉందని కూడా వెల్లడించారు. కనుక అతను బయట తిరగకుండా ఇంటిలోనే ఉండే విధంగా దహన సంస్కారాలు మాత్రమే బయటకు వెళ్లే విధంగా నిబంధనలో పెట్టాలని, ప్రత్యక్షంగా గాని పరోక్షంగా కాని బెదిరించడం ద్వారా ప్రలోభాలకు లోను చెయ్యడం ద్వారా సాక్షులను ప్రభావితం చెయ్యకుండా మధ్యస్థ బెయిల్ రూపేణా ఇచ్చిన స్వేచ్ఛను కాలరాయకుండా నిబంధనలతో కూడిన ఆదేశాలు ఇవ్వాలని కూడా వెల్లడించారు. దీనిపై ఎస్సీ, ఎస్టీ కోర్టు సోమవారం 3 రోజుల పాటు ఈ రోజు నుంచి 25వ తేదీ మధ్యాహ్నం 2గంటల వరకూ మధ్యస్థ బెయిల్ మంజూరు చేసింది. రూ.25వేలు రూపాయలు ఇద్దరు జామీను దారులతో కూడిన మెజిస్ట్రేట్ కోర్టులో పెట్టి విడుదలకు ఆదేశాలు జారీ చేశారు.

## వార్తాఫలం

**మేషం:** ఆకస్మిక ప్రయాణం లాభిస్తుంది. చిరు వ్యాపారులకు రుణాలు మంజూరు.

**వృషభం:** తీర్థ యాత్రలు చేస్తారు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**మిథునం:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. నూతన వాహన యోగం.

**కర్కాటకం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తాయి.

**సింహం:** వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**కన్య:** ఆకస్మిక సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు. గృహ ప్రాప్తి.

**తుల:** శత్రువులు మిత్రులవుతారు. స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి.

**వృశ్చికం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**ధనుస్సు:** విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. ఆలోచనలు ఫలిస్తాయి.

**మకరం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. చర్చలు వాయిదా.

**కుంభం:** వాక్చాతుర్యంతో ముఖ్యమైన పనులు చక్కబెట్టుకుంటారు.

**మీనం:** శుభకార్యాలకు హాజరవుతారు. రియల్ ఎస్టేట్ రంగంలోనివారికి బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:22/08/22

DAY - SINGAM SERIES Dr No:149
1st Prize Rs.100000/- 864239
2nd Prize Rs.7000/- 03267
3rd Prize Rs.3500/-
18329 19222 31581 33263 39550
43697 46561 67781 69500 90217
4th Prize Rs.200/-
0151 0591 1220 1535 2409 2802 5097
5184 7582 9219
5th Prize Rs.100/-
1745 3346 5844 6487 7324 8326 8591
8993 9721 9860
6th Prize Rs.50/-
0017 1306 2555 3756 5345 6886 8848
0053 1410 2615 3842 5476 7029 8947
0054 1655 2739 4117 5482 7036 8953
0183 1725 2834 4324 6078 7054 9090
0211 1851 2915 4358 6191 7151 9231
0237 1860 2944 4631 6200 7240 9330
0255 2099 3115 4686 6234 7264 9601
0366 2104 3117 4713 6420 7411 9753
0478 2115 3140 4819 6474 7596 9802
0544 2172 3299 4976 6673 7689 9901
0577 2242 3350 5029 6756 7810
0687 2328 3372 5034 6783 7848
0867 2329 3453 5035 6795 7915
0902 2330 3560 5141 6829 8498
1241 2333 3601 5235 6838 8799

DAY - KUIL SERIES Dr No:149
1st Prize Rs.100000/- 598721
2nd Prize Rs.7000/- 51583
3rd Prize Rs.3500/-
00803 01876 04787 05893 08355
17322 42082 59931 60999 83200
4th Prize Rs.200/-
0542 1938 2985 4199 4255 5165 5430
7172 8020 9459
5th Prize Rs.100/-
1110 1151 3778 4212 4702 5062 6218
6694 7237 9347
6th Prize Rs.50/-
0189 1993 3724 5294 6626 8056 9265
0355 2149 3769 5296 6679 8226 9511
0488 2206 3849 5312 6695 8365 9516
0534 2466 3896 5626 6772 8519 9629
0661 2720 4040 5656 7124 8563 9676
0748 2812 4154 5892 7130 8604 9728
0804 2817 4347 5919 7251 8630 9737
1195 2827 4402 5927 7339 8673 9793
1264 2890 4541 6146 7565 8835 9819
1396 3046 4607 6180 7596 8975 9982
1535 3215 4795 6308 7656 9043
1616 3218 4846 6399 7732 9084
1618 3234 5090 6470 7751 9140
1652 3554 5137 6506 7781 9173
1730 3639 5168 6532 7994 9234

ROSA DEER ROYAL MONDAY
DrawDate on:22/08/22

DAY - ROSA SERIES Dr No:149
1st Prize Rs.100000/- 411873
2nd Prize Rs.7000/- 65466
3rd Prize Rs.3500/-
12961 15581 17860 19922 36051
51106 54235 79704 83895 86850
4th Prize Rs.200/-
0875 3030 3198 3220 4793 5310 8202
8381 8499 9086
5th Prize Rs.100/-
0983 1116 2510 3163 5793 6233 6249
6597 9354 9861
6th Prize Rs.50/-
0056 1937 3472 4991 6127 7685 8978
0202 2154 3557 5035 6130 7731 9033
0266 2207 3583 5230 6248 7792 9067
0291 2249 3644 5349 6478 7891 9092
0512 2289 3789 5416 6834 7968 9156
0626 2403 3934 5425 7140 7980 9161
0751 2538 4219 5495 7158 7981 9294
1111 2771 4353 5566 7201 7991 9353
1129 2897 4370 5602 7224 8010 9389
1143 3022 4388 5666 7289 8061 9951
1151 3105 4415 5753 7326 8172
1161 3109 4530 5996 7404 8606
1417 3130 4614 6003 7468 8632
1507 3211 4626 6088 7543 8658
1520 3370 4735 6113 7647 8850

DAY - DEER SERIES Dr No:149
1st Prize Rs.100000/- 687395
2nd Prize Rs.7000/- 38973
3rd Prize Rs.3500/-
00148 05722 07222 14590 21732
37959 67391 84033 94045 97008
4th Prize Rs.200/-
0656 0978 1062 4235 4265 4300 5408
6005 6959 8107
5th Prize Rs.100/-
0462 1478 1821 3581 5146 7853 7857
7952 8423 8476
6th Prize Rs.50/-
0310 1974 3541 5868 7637 8701 9422
0311 2128 3804 6140 7963 8807 9466
0399 2422 3866 6257 8027 8820 9472
0723 2771 4026 6269 8075 8850 9545
0759 2834 4266 6344 8191 8898 9642
0811 2956 4430 6454 8222 8957 9693
0822 3113 4566 6486 8296 9001 9868
0888 3142 4629 6704 8467 9071 9948
0948 3147 4741 6789 8478 9129 9960
0996 3167 4782 6838 8517 9220 9974
1170 3215 4873 6916 8555 9232
1248 3234 5150 7168 8562 9279
1463 3340 5584 7238 8576 9281
1862 3369 5694 7555 8587 9301
1894 3526 5778 7581 8696 9372

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:22/08/22

DAY - THANGAM SERIES Dr No:149
1st Prize Rs.100000/- 284927
2nd Prize Rs.7000/- 89268
3rd Prize Rs.3500/-
44417 45778 76760 80591 84174
90191 91689 92210 92316 94279
4th Prize Rs.200/-
0715 2733 3036 3383 4652 7509 7957
8340 9229 9829
5th Prize Rs.100/-
2388 2415 2488 2755 5463 5898 7845
7923 8943 9351
6th Prize Rs.50/-
0086 1583 3146 4627 6345 7444 9380
0186 1840 3154 4633 6442 7483 9450
0230 1857 3175 4893 6611 7488 9554
0270 1885 3412 5109 6705 7497 9719
0280 1946 3474 5578 6744 7522 9800
0305 1973 3607 5660 6758 7530 9806
0390 2105 3721 5678 6786 7684 9824
0418 2197 3782 5693 7041 7703 9885
0470 2392 3969 5794 7132 7738 9919
0501 2397 4028 5834 7136 7879 9934
0743 2455 4078 5947 7147 8147
0873 2526 4126 6072 7193 8305
1207 2546 4314 6200 7259 8398
1387 2562 4353 6243 7318 8692
1431 2964 4482 6340 7392 8698

DAY - VAIRAM SERIES Dr No:8
1st Prize Rs.50000/- 781648
2nd Prize Rs.7000/- 54522
3rd Prize Rs.3500/-
40894 49114 51199 52847 55707
72618 77835 93420 94851 95619
4th Prize Rs.200/-
1454 1654 3532 3569 5245 5761 5860
6278 7065 7094
5th Prize Rs.100/-
0347 0384 3707 4841 6314 6459 7274
9165 9566 9827
6th Prize Rs.50/-
0132 1593 2960 4934 6120 7702 9355
0158 1811 3019 5019 6170 7860 9356
0202 1941 3033 5204 6282 8092 9408
0217 1969 3279 5235 6346 8115 9534
0275 2085 3528 5249 6471 8194 9592
0397 2146 3576 5283 6554 8286 9635
0465 2422 3730 5346 6600 8305 9656
0584 2439 4220 5351 6667 8328 9803
0615 2523 4246 5358 6697 8334 9988
0823 2526 4248 5621 7152 8852 9989
0862 2652 4324 5768 7197 8942
0999 2747 4330 5790 7329 8949
1135 2806 4641 5919 7469 9141
1419 2866 4732 5974 7611 9195
1568 2940 4883 6034 7662 9231

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:22/08/22

DAY - NALLANERAM SERIES Dr No:149
1st Prize Rs.50000/- 421275
2nd Prize Rs.7000/- 43241
3rd Prize Rs.3500/-
07175 08512 17269 21190 26386
28427 59241 71296 82033 90071
4th Prize Rs.200/-
0763 2640 4110 4667 4672 4927 5301
5568 6600 9790
5th Prize Rs.100/-
0201 0517 3493 4064 4768 5226 5785
6639 9028 9537
6th Prize Rs.50/-
0228 1996 3522 4809 6590 7672 9167
0403 2254 3595 5040 6599 7863 9210
0624 2334 3619 5044 6733 7955 9325
0642 2465 3725 5084 6767 8006 9412
0842 2544 3824 5199 6919 8064 9431
0910 2548 4253 5218 7075 8085 9451
0917 2660 4316 5239 7291 8193 9467
1077 2754 4389 5315 7322 8233 9491
1364 2773 4443 5339 7328 8526 9558
1438 2776 4487 5340 7355 8558 9673
1460 2881 4513 5713 7492 8775
1480 3039 4612 6082 7503 8897
1485 3057 4669 6140 7521 8910
1609 3512 4670 6249 7531 8985
1712 3516 4715 6544 7608 9164

DAY - MANI SERIES Dr No:8
1st Prize Rs.50000/- 155883
2nd Prize Rs.7000/- 64337
3rd Prize Rs.3500/-
00083 02149 16990 23472 37734
49791 59579 63454 84944 98953
4th Prize Rs.200/-
0030 0534 0939 2343 2565 2627 5421
7679 8950 9404
5th Prize Rs.100/-
0675 3087 3708 3966 4141 4524 4721
5807 9254 9954
6th Prize Rs.50/-
0016 1291 2961 5144 6674 7617 9250
0059 1546 3088 5276 6739 7801 9252
0359 1568 3184 5446 6752 7840 9276
0432 1589 3239 5470 6889 7873 9313
0489 1661 3326 5519 6963 8012 9397
0526 1791 3449 5595 6965 8361 9450
0628 1926 3700 5767 7022 8392 9663
0638 1946 3842 5768 7159 8573 9759
0681 2035 3878 5780 7177 8763 9813
0721 2327 3969 6058 7226 8792 9922
0755 2342 4006 6376 7238 8803
0966 2470 4140 6440 7243 8840
1062 2559 4234 6505 7286 8848
1221 2701 4389 6506 7363 9033
1286 2804 4587 6524 7401 9227

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:22/08/22

DAY - KUMARAN SERIES Dr No:149
1st Prize Rs.50000/- 533687
2nd Prize Rs.7000/- 28461
3rd Prize Rs.3500/-
01679 05761 42330 42685 44758
47358 66268 92312 92498 98190
4th Prize Rs.200/-
1848 2252 2644 3366 4041 4943 6102
6307 8842 9512
5th Prize Rs.100/-
1735 2520 3233 3459 5011 5246 5929
6762 7005 8983
6th Prize Rs.50/-
0051 1707 3544 5543 6487 7562 9353
0225 1730 3649 5696 6501 7672 9482
0259 1906 3721 5782 6574 7729 9604
0311 2016 3992 5835 6583 7842 9670
0869 2079 4015 5869 6613 8024 9685
0950 2113 4270 5898 6670 8029 9753
1053 2406 4460 5920 6735 8052 9802
1310 2491 4612 5972 6827 8352 9842
1401 2561 4689 6017 6910 8420 9859
1440 2616 4713 6171 6926 8610 9873
1486 2657 4928 6177 7115 8780
1600 2733 5077 6254 7218 8891
1606 2862 5196 6281 7370 8964
1655 2961 5409 6407 7430 9044
1684 3234 5484 6429 7460 9248

DAY - VISHNU SERIES Dr No:149
1st Prize Rs.50000/- 442570
2nd Prize Rs.7000/- 35475
3rd Prize Rs.3500/-
01201 16512 29323 33905 35292
40512 53149 71802 77674 81783
4th Prize Rs.200/-
0339 1093 2328 5717 5723 6005 7393
8439 8960 9220
5th Prize Rs.100/-
0243 1571 1583 2702 4943 5568 5850
7797 8233 8862
6th Prize Rs.50/-
0182 1614 3128 4562 5566 6805 8627
0321 1706 3239 4684 5684 6809 8691
0454 1727 3505 4723 5738 6819 8716
0531 2151 3545 4737 5739 6886 8936
0570 2186 3629 4890 5978 7022 9042
0639 2304 3782 4915 5981 7072 9071
0700 2306 3850 5103 6045 7410 9612
0767 2320 3889 5105 6126 7614 9715
0803 2440 3984 5233 6293 7758 9831
0811 2513 3992 5288 6368 8119 9878
0898 2604 4057 5304 6378 8221
1113 2679 4183 5325 6439 8330
1504 2867 4215 5327 6483 8416
1581 2969 4408 5387 6496 8450
1609 3026 4510 5476 6551 8512

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:22/08/22

DAY - SWARNALAXMI SERIES Dr No:149
1st Prize Rs.50000/- 583872
2nd Prize Rs.7000/- 61690
3rd Prize Rs.3500/-
15178 26785 37952 48261 48874
59411 61522 72644 83378 94338
4th Prize Rs.200/-
0327 1087 1673 1938 2952 3243 3362
5716 8427 9110
5th Prize Rs.100/-
0829 1632 2886 3502 3652 4160 4670
5232 5419 8509
6th Prize Rs.50/-
0028 1579 2917 4491 6262 7291 8788
0396 1630 2983 4521 6279 7354 8839
0540 1656 3275 4834 6351 7477 8877
0591 1674 3492 4845 6358 7572 8954
0604 1744 3645 4979 6454 7750 9338
0655 1932 3705 5285 6532 8000 9479
0906 1951 3814 5317 6617 8028 9500
0952 1954 3864 5485 6710 8078 9786
0983 2013 4061 5692 6849 8192 9792
1014 2372 4097 5715 6890 8216 9936
1031 2425 4261 5831 6902 8402
1260 2427 4288 5927 7018 8540
1425 2503 4431 5939 7153 8599
1525 2748 4432 6017 7221 8672
1534 2853 4490 6066 7239 8696

DAY - LION SERIES Dr No:8
1st Prize Rs.50000/- 193493
2nd Prize Rs.7000/- 82679
3rd Prize Rs.3500/-
14613 36277 36531 47119 47985
58475 69546 71698 82342 93391
4th Prize Rs.200/-
0462 0959 1231 2409 4253 5114 6112
6538 8908 8929
5th Prize Rs.100/-
1802 2600 3534 3729 4756 7342 8121
8931 9097 9594
6th Prize Rs.50/-
0140 1723 3073 4645 5981 7164 8932
0183 1824 3181 4714 6134 7202 9004
0388 1955 3390 4795 6164 7275 9054
0734 2067 3531 4839 6187 7307 9262
0763 2146 3688 4905 6424 7611 9323
0837 2319 3705 4960 6428 7909 9535
0968 2351 3854 5021 6498 7939 9641
1096 2357 4018 5301 6678 8022 9682
1101 2517 4029 5437 6681 8159 9811
1130 2518 4156 5573 6710 8165 9881
1430 2564 4168 5590 6717 8368
1509 2714 4258 5603 6746 8435
1517 2922 4377 5676 6860 8517
1589 2950 4420 5692 6911 8848
1642 2964 4532 5909 7039 8922

# పోలవరం జాప్యానికి చంద్రబాబు తప్పిదమే కారణం

## కాఫర్ డ్యాం పూర్తికాకుండా డయాఫ్రంవాల్ నిర్మాణం ఎలా చేపట్టారు: మంత్రి అంబటి



ఏలూరులో సోమవారం విలేకరులతో మాట్లాడుతున్న జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు, చిత్రంలో ఎంపి కోటగిరి, ఎమ్మెల్యే ఆళ్ళనాని

**ప్రభాతవార్త-ఏలూరు:** పోలవరం ప్రాజెక్టు నిర్మాణం జాప్యానికి గత టిడిపి ప్రభుత్వం చేసిన చారిత్రాత్మక తప్పిదమే కారణమని రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు చెప్పారు. ఏలూరులోని భూగర్భ జల వాటర్ ఆడిట్ శాఖ పరిధిలో రూ.2.15 కోట్లతో జాతీయ హైడ్రోలోజీ ప్రాజెక్టు నిర్మించిన జిల్లా డేటా కేంద్రాన్ని సోమవారం మంత్రి అంబటి ప్రారం భించారు. ఈ సందర్భంగా మంత్రి రాంబాబు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు సిఎం వైఎస్.జగన్మోహనరెడ్డి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం శక్తివంచన లేకుండా పనిచేస్తుందని స్పష్టం చేశారు.

ఎన్నో సంవత్సరాలుగా ఎంతో మంది శంఖుస్థాపనకే పరిమితమైన పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి అసలు పనులు ప్రారంభించింది దివంగత వైఎస్.రాజశేఖరరెడ్డి అని అన్నారు. వృధాగా సముద్రంలోనికి పోతున్న గోదావరి జలాలను ఒడిసిపట్టి జలయజ్ఞం కార్యక్రమం ద్వారా ప్రతీ నీటి బొట్టును సాగు, త్రాగునీటికి ఉపయోగపడేలా కృషి చేశారన్నారు. అటువంటి వైఎస్.రాజశేఖరరెడ్డి ప్రారంభించిన పోలవరం ప్రాజెక్టు పనులను ప్రభుత్వం త్వరితగతిన పూర్తి చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. విభజన చట్టంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టాల్సిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను గత ప్రభుత్వం తాను నిర్మించి 2018వ సంవత్సరంలోగా పోలవరం పూర్తి చేస్తానని ఎందుకు పూర్తి చేయలేకపోయారో సమాధానం చెప్పాలని ఆయన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని ప్రశ్నించారు.

కాఫర్ డ్యాం నిర్మాణం పూర్తి కాకుండా డయాఫ్రమ్ వాల్ నిర్మాణం చేపట్టడం గత ప్రభుత్వం చేసిన చారిత్రాత్మక తప్పిదమని, అటువంటి తప్పిదం మేధావి అయిన చంద్రబాబు ఎందుకు చేశారనే దానికి సమాధానం చెప్పాలన్నారు. ఈ తప్పిద నిర్మాణాల కారణంగా డయాఫ్రం వాల్ దెబ్బ తిందన్నారు. ప్రపంచంలో ఎక్కడా డయాఫ్రం వాల్ దెబ్బతిన్న పరిస్థితి లేకపోవడంతో డయాఫ్రం వాల్ ఏ మేరకు దెబ్బతిన్నదనే విషయాన్ని జాతీయ హైడ్రో పవర్ కార్పొరేషన్ పరిశీలిస్తుందని, ఈలోగా భారీ వర్షాలు, వరదల కారణంగా లోయర్ కాఫర్ డ్యామ్ పూర్తి కాలేదన్నారు. దీనికి ప్రాథమిక కారణం గత ప్రభుత్వం కాఫర్ డ్యామ్ నిర్మించకుండా డయాఫ్రంవాల్ నిర్మించడమేనని విమర్శించారు.

ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా చంద్రబాబు పోలవరం గురించి మాట్లాడటం సరైందికాదని మంత్రి అంబటి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎంపి కోటగిరి శ్రీధర్, మాజీ ఉపముఖ్య మంత్రి ఆళ్ళనాని, జిల్లా కలెక్టర్ వై.ప్రసన్న వెంకటేష్, ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, ఏలూరు ఆర్‌డిఓ పెంచల్ కిషోర్, తహశీల్దార్ సోమశేఖర్, ఎన్‌జిఓ నేతలు హరనాథ్, చోడగిరి శ్రీనివాస్, జలవనరుల, భూగర్భ జల శాఖ ఇంజనీర్లు, అధికారులు పాల్గొన్నారు.

## కొండపై మోస్తరుగా భక్తులు

**తిరుమల, ఆగస్టు22 ప్రభాతవార్తప్రతినిధి:** సోమవారం తిరుమలలో భక్తులు మోస్తరుగా ఉన్నారు. ఉదయం 7గంటలకు వైకుంఠంలో 8 కంపార్టుమెంట్లలో భక్తులు ఉండి సర్వదర్శనానికి 7గంటలు సమయం కేటాయించారు. సాయంత్రానికి భక్తుల రద్దీ నామమాత్రంగా ఉంది. సర్వదర్శనానికి 5గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశదర్శనాలకు రెండుగంటలు సమయం పడుతుంది. సాయంత్రం వరకు 51వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఆదివారం రాత్రి వరకు 88వేలమంది భక్తులకు దర్శనం చేయించారు.

## అక్టోబర్‌నెల ఆర్జితసేవా టిక్కెట్లు రేపు ఆన్‌లైన్‌లో విడుదల

**తిరుమల,ఆగస్టు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** అఖిలాండ కోటిబ్రహ్మాండనాయకుడు...కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామికి రోజువారీగా, వారాంతపుసేవలుగా నిర్వహించే సేవాటిక్కెట్లు తిరుమల తిరుపతి దేవస్థానం విడుదల చేస్తోంది. రానున్న అక్టోబర్‌నెలకు సంబంధించి ఈ సేవా టిక్కెట్లు ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో, కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన వర్చువల్ విధానంలో భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పించారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆర్జితసేవలు గత ఏప్రిల్ 1నుంచి పునఃప్రారంభించిన విషయం విదితమే. సామాన్యభక్తులు దేవదేవుని దర్శనార్థం సేవా టిక్కెట్లు బుక్‌చేసుకునేందుకు వీలుగా ఈనెల 24వతేదీ బుధవారం ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో ఆర్జితసేవాటిక్కెట్లు విడుదల చేస్తున్నారు. ఈ సేవాటిక్కెట్లలో ఆన్‌లైన్ లక్కీడిప్



నమోదుకు అదేరోజు మధ్యాహ్నం 2గంటలకు మొదలవుతుంది. ఇక వర్చువల్ ఆర్జితసేవాటిక్కెట్లు కల్యాణోత్సవం, ఆర్జితబ్రహ్మోత్సవం, ఊంజల్ సేవ, సహస్రదీపాలంకారసేవా టిక్కెట్ల కోటా 24న సాయంత్రం 4గంటలకు విడుదల చేస్తారు. భక్తులు "తిరుపతిబాలాజీ.ఎపి.జివోవి.ఇన్"వెబ్‌సైట్‌ద్వారా బుక్‌చేసుకోవాలి. కోవిడ్ 19 నిబంధనలు పాటిస్తూ ఆయా సేవలకు భక్తులను అనుమతినిస్తారు.

**ఆర్జితసేవల టిక్కెట్లు బుకింగ్ ఇలా:** తిరుమల ఆలయంలో శ్రీవారికి జరిగే సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళపాదపద్మారాధన, నిజపాద దర్శనం టిక్కెట్లను ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో కేటాయిస్తారు. ఈ సేవలను బుక్‌చేసుకునేందుకు 24వతేదీ ఉదయం 10గంటల నుంచి 26వ తేదీ ఉదయం 10గంటలవరకు గృహస్థులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి. ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో గృహస్థులకు టిక్కెట్ల కేటాయింపు జరుగుతుంది. టిక్కెట్లు పొందినవారి జాబితాను 26వతేదీ మధ్యాహ్నం వెబ్‌సైట్‌లో పొందుపరుస్తారు. అలాగే గృహస్థులకు ఎస్ఎంఎస్, ఈ మెయిల్ ద్వారా తెలియజేస్తారు.

ప్రత్యేక పర్వదినాల్లో ఆర్జితసేవలు రద్దుచేయబడుతుంది. అక్టోబర్‌నెలకు సంబంధించి లక్కీడిప్‌లో, వర్చువల్‌విధానంలో ఎన్ని టిక్కెట్లు అందుబాటులో ఉన్నాయనేది 24వతేదీ తెలుస్తుంది.



## ఫోక్సో కేసులో నిందితులకు ఉరిశిక్ష విధించాలి

### తిరుపతి ప్రసూతి ఆస్పత్రిలో బాలికను పరామర్శించిన మహిళ కమిషన్ సభ్యురాలు

**తిరుపతి,ఆగస్టు 22 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిజిల్లా తిరుపతి నగరంలోని ఎంఆర్‌పల్లి పోలీసుస్టేషన్ పరిధిలో అభంశుభంఎరుగని 14ఏళ్ళ బాలికను మాయమాటలతో మద్యం మత్తులో నమ్మించి అత్యాచారం చేసిన కామాంధులకు ఉరిశిక్ష విధించాలని మహిళ కమిషన్ సభ్యురాలు గజ్జలలక్ష్మి డిమాండ్ చేశారు. పసిబిడ్డలను, యువతులను చెరపట్టి బెదిరింపులకు గురిచేసి, లొంగదీసుకోవడం పరిపాటిగా మారిందన్నారు. తిరుపతి నగరంలోని ఎంఆర్‌పల్లి పరిదిలో 14ఏళ్ల బాలికపై అత్యాచారం చేసిన ఇద్దరు నిందితులను కఠినంగా శిక్షించాలని ఆమె కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి బాధిత బాలికకు, వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలబడటానికి చూస్తామని హామీ ఇచ్చారు. మహిళలు సమస్యలు ధైర్యంగా ఎదుర్కోవాలని, ఎలాంటి భయాం దోళనలకు ,బెదిరింపులకు గురి కావద్దని ఆమె కోరారు. దిశ యాప్‌ను యువతులు, మహిళలు ఆపదసమయంలో వినియోగించుకుని రక్షణ పొందాలని లక్ష్మి సూచించారు.

## బిసెంట్ యూనివర్సిటి సాధనకు ఉద్యమించాలి

### సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ పిలుపు



**మదనపల్లెక్రైం, ఆగస్టు 22 ప్రభాతవార్త :** మదనపల్లె పట్టణంలోని చరిత్రాత్మక బిసెంట్ కళాశాలను ప్రభుత్వం పరంచేసుకొంటూ జీఓ విడుదల చేయడంతో సోమవారం బిటి కళాశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విజయోత్సవ సభను నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిధిగా సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 1913లో ఐర్లాండ్‌కు చెందిన అనిబిసెంట్ బిటి కళాశాలను ప్రారంభించారన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో అనేక ఉద్యమాలకు ఈ కళాశాల నాంధి పలికిందన్నారు. అనేక మంది రాజకీయ నాయకులు ఈకళాశాలలో విద్యను అభ్యసించారని ఆయన గుర్తు చేశారు. ఇందులో దేశానికి రాష్ట్రపతులు, ప్రధానమంత్రులు, ముఖ్యమంత్రులు, మంత్రులు కూడా విద్యను అభ్యసించిన వారిలో ఉన్నారన్నారు. ఈ కళాశాల ఆస్థులను పక్కదారి పట్టకుండా అన్యాక్రాంతం కాకుండా ఏఐఎస్ఎఫ్ఐ, కళాశాల పూర్వ విద్యార్థులు 282రోజులు ఉద్యమాన్ని చేపట్టి రాజకీయ కుట్రలనుచేదించి విజయం సాధించారని కొనియాడారు. ఇదే స్పూర్తితో రాబోయే రోజుల్లో ఈ కళాశాలను యూనివర్శిటిగా మార్చేందుకు మలిదశ ఉద్యమాలకు విద్యార్థులు సన్నద్దులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పార్థసారధి మాట్లాడుతూ 100ఏళ్ళ చరిత్ర కలిగిన ఈ కళాశాలను కాపాడుకునేందుకు ఏఐఎస్ఎఫ్, కళాశాల విద్యార్థులు, సిపిఐ పోరాటం అజరానం అన్నారు. ఈ కళాశాలను విశ్వవిద్యాలయం చేయడానికి కలసికట్టుగా ముందుకు వెళ్ళి ఉద్యమించాలన్నరు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి విశ్వనాథ పార్థసారధిరెడ్డి, ఆర్‌జె.వెంకట్వేర్లు, ఎమ్మార్పీఎస్ నరేంద్ర, విశ్వనాథ్‌నాయక్, వెంకటేష్, శశికుమార్, కోటి, నవీన్‌కుమార్, మాదవ్, బ్రహ్మయ్య, అశోక్, చైతన్య తదితరులు పాల్గొన్నారు. మొదట కళాశాల గేటు వద్ద ఏఐఎస్ఎఫ్ జెండాను సిపిఐ నాయకులు నారాయణ ఆవిష్కరించారు.

## బెజవాడ మున్సిపల్ కార్పొరేషన్‌పై ఎసిబి దాడులు

### స్పందనలో వస్తున్న ఫిర్యాదుల మేరకే స్పందించామంటున్న అధికారులు

**విజయవాడ కార్పొరేషన్,ఆగస్టు 22,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఎసిబి అధికారులు పలు మున్సిపల్ కార్పొరేషన్‌లపై దాడులు చేస్తున్న నేపథ్యంలో సోమవారం బెజవాడ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ విభాగంపై విజయవాడ రేంజి ఎసిబి అధికారులు ఆకస్మికంగా తనిఖీలను నిర్వహించారు.ఏసిబి 14400 కాల్ సెంటర్‌కి వచ్చిన ఫిర్యాదుల మేరకు సోమవారం ఉదయం 11.20నుండి బెజవాడ మున్సిపల్ మెయిన్ కార్యాలయంలో ఉన్న టౌన్‌ప్లానింగ్ విభాగంపై తనిఖీలను నిర్వహిస్తున్నట్లు ఎసిబి అధికారులు తెలిపారు. అయితే ఈ దాడులు మంగళవారం కూడ కొనసాగవచ్చని అధికారులు తెలిపారు. తనిఖీలు మొత్తం పూర్తయిన తర్వాత తమ దర్యాప్తులో ఏమి సీజ్ చేసింది,తదితర వివరాలను వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.

# ఆకతాయిల అణచివేతకు చర్యలు

## రాత్రి వేళల్లో కాలినడకన పోలీసు గస్తీ

## భక్తులను మోసం చేస్తున్న ఆటో డ్రైవర్లు



భక్తులను విచారిస్తున్న సిఐ అంజూ యాదవ్

**శ్రీకాళహస్తి,ఆగస్టు 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో జులాయిలుగా తిరుగుతున్న కొందరు యువకులను అలాగే ఇక్కడకు భక్తి భావంతో వస్తున్న భక్తులనుమోసం చేస్తున్న వ్యాపారులను, రాత్రి వేళల్లో భక్తులను మోసం చేస్తున్న దళారులు, ఆటోల డ్రైవర్లను, లాడ్జిల యజమానులపై పోలీసులు దృష్టి సారించారు. ఆదివారం అర్థరాత్రి నుంచి వేకువ జాము 5గంటల వరకు 20 మంది పోలీసులు కాలినడకన గస్తీ కాచారు. దాంతో వారి పరిశీలనలో తెలంగాణా మంచిర్యాల, ఖమ్మం నుంచి పసిబిడ్డలతో వచ్చిన వారి కష్టాలు వర్ణనాతీతంగా మారిందని సిఐ అంజూయాదవ్ సోమవారం తెలిపారు.

**రాత్రి వేళ గస్తీతో ఆకతాయిల గుండెల్లో గుభేలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి దూర ప్రాంతాల నుంచి వస్తున్న భక్తుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారుతుందని సిఐ అంజూ యాదవ్ వివరించారు. తాము ఆర్‌టిసి బస్టాండువద్ద గస్తీ కాచామన్నారు. ఇక్కడ ప్రతి రోజూ ఆకతాయిలు అర్థరాత్రి దాటిన తరువాత మోటార్‌సైకిళ్లపై ఎందుకు తిరుగుతున్నారు? తప్ప తాగి అల్లరి సృష్టిస్తున్నారు? వీరికి ఇళ్లలో అదుపు లేదా? లేక ఇతర కారణాలైమైనా ఉన్నాయా? అని పరిశీలించామన్నారు. ఇక బిక్షాల గాలి గోపురం వద్దకు రాగా అక్కడ తెలంగాణకు చెందిన ఖమ్మం, మంచిర్యాలకు చెందిన రెండు కుటుంబాలు బిక్కు బిక్కు మంటూ అక్కడ ఒదిగి ఉన్నారని పోలీసుల్ని చూసి భయపడి దాక్కున్నారని బిడ్డ ఏడుస్తుంటే తాము విచారించగా వారు హృదయవిదారక అంశాలు వివరించారన్నారు. తాము బస్సుల్లో వచ్చామని ఆటో డ్రైవర్లు అతిథి గృహాలను చూపిస్తామని తీసుకొచ్చారని అయితే లాడ్జి యజమాని అద్దె చెప్పలేదని ఆటో డ్రైవర్లు చెబుతారని సమాధానం చెబుతున్నారని గదులు చూపటం లేదని తీరా గదులు ఇవ్వక అద్దెలు తడిసి మోపెడు చెబుతున్నారని సిఐకు వివరించారు. వారికి బిక్షాల గాలిగోపురం పక్కనే ఉన్న లాడ్జిల్లో వారికి బస కల్పించామని వివరించారు. ఇక రాత్రి వేళల్లో నాలుగుమాడావీధుల్లో బస్సుల్లో వచ్చే యాత్రికులకు గదులు అంటూ కొందరు కృష్ణారెడ్డి మండపం నుంచి భక్తుల చేతుల్లోంచి లాగేజి లాక్కుంటున్నట్లు గుర్తించామని వారిని తరిమి వేసామని వార్నింగ్ ఇచ్చామని తెలిపారు. యువత అడ్డమైన తిరుగుళ్ళకు పాల్పడుతున్నట్లు గుర్తించామన్నారు. నాలుగు మాడవీధుల్లోనే కాకుండా పొన్నాలమ్మ గుడివరకు పరిశీలించామన్నారు. భక్తులను ఊరంతా తిప్పుతున్నారన్నారు.ఇక కొందరు అర్థరాత్రి వరకు టిఫిన్ సెంటర్లు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

**భక్తుల్ని కాపాడటానికే**

శ్రీకాళహస్తీశ్వరుని మీద నమ్మకంతో వస్తున్న భక్తుల మనోభావాలను కాపాడటానికి మాత్రమే తాము చర్యలు తీసుకుంటున్నామన్నారు. యువత ఇక్కడ టెంపుల్‌టౌన్ కాబట్టి క్షేత్రం పేరు ప్రతిష్టలు మంట కలవకుండా ఉండటానికే చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఎవరి మీద కోపంతోనూ తాము చర్యలు తీసుకోవటం లేదన్నారు. ఇక యువత తమ జవితాలకు దిశ,దెశ నిర్దేశం చేసుకోవటం లేదు. ఏదో ఇక్కడకు వచ్చిన భక్తులను మోసం చేసి పాతికో పరకో సంపాదించటం దాంతో విలాసాలకు ఖర్చు పెడుతున్నారు. ఇక శాంతి భద్రతల పరిరక్షణకు,భక్తుల భద్రతకే ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు.రాత్రి గస్తీలో సిఐ అంజూ యాదవ్‌తో పాటు రూరల్ ఎస్ఐ వెంకటేష్, 16 మంది కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.



## నిర్దిష్టమైన లక్ష్యాలతో ఉన్నతస్థాయి

### టిటిడి విద్యార్థులకు ఇఓ ధర్మారెడ్డి హితవు

**తిరుమల,ఆగస్టు 22ప్రభాతవార్తప్రతినిధి:** విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరేందుకు విద్యార్థి దశలోనే నిర్దిష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకోవాలని ,చక్కటి ప్రణాళికతో లక్ష్యాలను సాధించుకోవాలని టిటిడి ఇఓ ఎవి ధర్మారెడ్డి హితవు చేశారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిరంతరం గుర్తుపెట్టుకోవాలని, జీవితంలో ఎన్ని ఇబ్బందులు వచ్చినా నిరాశ చెందకూడదని చెప్పారు. టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆర్ట్సు కళాశాలను సోమవారం ఉదయం ఇఓ ధర్మారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా ప్రతి తరగతికి వెళ్లి అక్కడ విద్యార్థులతో మమేకమై, అధ్యాపకుడిగా పాఠ్యాంశాలు, బోధన, విద్యార్థుల వ్యవహారశైలి తదితర వాటిపై ఆరా తీశారు. ప్రేరణాత్మక సందేశాన్ని ఇచ్చారు. అకుంఠిత దీక్ష, శ్రమతో ఎంతటి కష్టాన్నయినా ఎదుర్కోవచ్చన్నారు. సాధనమున పనులు సమకూరు ధరలోన...అనే పద్యాన్ని విద్యార్థులకు విపులీకరించారు. ఇందుకు ఉదాహరణగా ఏకలవ్యుడి కథను వివరించారు. భగవద్గీతలోని కొన్ని ముఖ్యమైన ఘట్టాలను ఉదహరించారు. మంచి స్థాయికి ఎదిగేందుకు క్రమశిక్షణ ఎంతో అవసరమన్నారు. భగవంతునికన్నా ముందు తల్లిదండ్రులను గుర్తుంచుకోవాలని, మన భవిష్యత్తుకు మార్గనిర్దేశనం చేసేది తల్లిదండ్రులు,గురువులు మాత్రమేనని అన్నారు.

పరిశుభ్రత దైవమని గాంధీజీ బోధించారని, ఆ ప్రకారం మన పరిసరాలను మనమే శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులు నెలలో రెండుసార్లు శ్రమదానం చేసి కళాశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం కళాశాలలోని బాటనీ, కెమిస్ట్రీ పరిశోధన శాలలను ఈఓ అధ్యాపకులతో కలసి పరిశీలించారు. కళాశాల వెనుక భాగంలో ఉన్న వ్యర్థాలను తొలగించి ఆహ్లాదకరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కళాశాలలో స్పోర్ట్స్ కాంప్లెక్స్, తగినంతమంది సెక్యూరిటీ గార్డులను ఏర్పాటుచేయాలని జెఇఓ సదాభార్గవికి ఇఓ సూచించారు. ఈ సందర్భంగా ఇఓ ధర్మారెడ్డితోబాటు జెఇఓ సదాభార్గవి, సిఇ నాగేశ్వరరావు, ఎలక్ట్రికల్ ఎస్ఇ వెంకటేశ్వర్లు, విద్యాశాఖ అధికారి గోవిందరాజన్, అదనపు ఆరోగ్యఅధికారి డాక్టర్ సునీల్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, అధ్యాపకులు ఉన్నారు.

## ముద్దాయికి మధ్యస్త బెయిల్ ఇస్తే బాధితులకు ప్రాణాపాయం!

### బాధితులకు అండగా వాదించిన ప్రముఖ న్యాయవాది

**రాజమహేంద్రవరం, ఆగస్టు 22, ప్రభాతవార్త:** దళిత యువకుడిని అతి కిరాతకంగా హత్య చేసి డోర్ డెలివరీ చేసిన అధికార పార్టీ ఎమ్మెల్సీ అనంతబాబు కేసు రోజురోజుకీ కీలక మలుపులు తిరుగుతోంది. అనంతబాబు దాఖలు చేసిన మూడో బెయిల్ అప్లికేషన్ ఇంకా పెండింగ్‌లో ఉంది. అయితే అతని తల్లి మృతిచెందడంతో ఆమె దహన సంస్కారాలు చెయ్యడానికి తనకు మధ్యస్థ బెయిల్ ఇవ్వాలని కోరుతూ అనంతబాబు పిటీషన్ దాఖలు చేశారు. ఈ పిటీషన్‌పై సోమవారం వాద ప్రతివాదనలు జరిగాయి. బాధితుల తరుపున ప్రముఖ న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావు వాదించినట్లు ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేడ్కర్), పిట్టా వరప్రసాద్ తెలిపారు. రెండు వారాల పాటు ముద్దాయికి మధ్యస్థ బెయిల్ ఇస్తే బాధిత కుటుంబానికి ప్రాణాపాయం ఉంటుందని, సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని ముప్పాళ్ల సూచించినట్లు తెలిపారు. ఈ కేసులో మరికొంతమంది ముద్దాయిలను గుర్తించాల్సిన అవసరం ఉందని కూడా సూచించినట్లు పేర్కొన్నారు. అతను అధికార పార్టీకి చెందిన నేత కాబట్టి మిగిలిన సాక్షాలను కూడా పక్కదోవ పట్టించే అవకాశం ఉందని కూడా వెల్లడించారు. కనుక అతను బయట తిరగకుండా ఇంటిలోనే ఉండే విధంగా దహన సంస్కారాలు మాత్రమే బయటకు వెళ్లే విధంగా నిబంధనలో పెట్టాలని, ప్రత్యక్షంగా గాని పరోక్షంగా కాని బెదిరించడం ద్వారా ప్రలోభాలకు లోను చెయ్యడం ద్వారా సాక్షులను ప్రభావితం చెయ్యకుండా మధ్యస్థ బెయిల్ రూపేణా ఇచ్చిన స్వేచ్ఛను కాలరాయకుండా నిబంధనలతో కూడిన ఆదేశాలు ఇవ్వాలని కూడా వెల్లడించారు. దీనిపై ఎస్సీ,ఎస్టీ కోర్టు సోమవారం 3 రోజుల పాటు ఈ రోజు నుంచి 25వ తేదీ మధ్యాహ్నం 2గంటల వరకూ మధ్యస్థ బెయిల్ మంజూరు చేసింది. రూ.25వేలు రూపాయలు ఇద్దరు జామీను దారులతో కూడిన మెజిస్ట్రేట్ కోర్టులో పెట్టి విడుదలకు ఆదేశాలు జారీ చేశారు.అంతేకాకుండా సాక్షులను బాధిత కుటుంబ సభ్యులను ప్రభావితం చెయ్యడం గాని, ప్రలోభ పెట్టడం గాని చెయ్యకూడదని, మధ్యసభలు ఉన్నంత కాలం ముద్దాయికి ఎస్కార్డు ఏర్పాటు చెయ్యాలని పోలీసులకు ఆదేశించారు. ముద్దాయికి ఇచ్చిన స్వేచ్ఛను దుర్వినియోగం చెయ్యకూడదని, కోర్టు పేర్కొంది.ముద్దాయి తన ఇంట్లోనే అంత్యక్రియలు జరిగే ప్రాంతాల్లో మాత్రమే ముద్దాయి వెళ్లాలని ఇతర ప్రాంతాలను పర్యవేక్షించరాదని కోర్టు ఆదేశించింది.

## కుమారస్వామి ఆలయంలో మండల పూజలు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి తిప్పలో 40 రోజుల క్రితం కొత్తగా ధ్వజస్థంభంను ఏర్పాటు చేసి ఆలయానికి మహాకుంభాభిషేకం నిర్వహించారు. ఇక్కడ పాతికేళ్ళుగా కుంభాభిషేకం నిర్వహించనందువల్ల ఇక్కడ కొత్తగా ఏర్పడిన శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డితో చర్చించిన మీదట అనుబంధ ఆలయాలకు కుంభాభిషేకాలు నిర్వహించాలని తీర్మాంచారు.ఈ నేపధ్యంలో మొదటగా కుమారస్వామి ఆలయం నుంచిశ్రీకారం చుట్టారు. ఈ నేపధ్యంలో సోమవారం ఉదయం ఆలయంలో మండలపూజలను స్థానిక ఆచారం మేరకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఆలయంలో వెలసిన మూలవిరాట్టుకు విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించి ధూపదీప నైవేద్యాలను అందించారు.ఈ కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయాధికారులు హాజరు కాగా ధర్మకర్తల మండలి సభ్యులతో పాటు ప్రత్యేకాహ్వానితులు చింతామణి పాండు, పాలమంగళం లీలావతి, పట్టణ వైకాపా అధ్యక్షుడు పగడాల రాజు, నెన్నీరు కుప్పం శేఖర్, మొగరాల గణేష్, వెంకటసుబ్బయ్య, బాల, తేజ,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

**నేడు వెండి కొనుగోలుకు పయనం:** శ్రీకాళహస్తీశ్వరాలయం వెండి నాగపడగల తయారికి ఇక్కడ ఏర్పడిన వెండి కొరతను తీర్చటానికి వెయ్యి కిలోల కొనుగోలుకు దేవాదాయశాఖ అనుమతించింది. ఇక్కడ వారాంతపు రోజుల్లో రోజుకు కనీసం 5 నుంచి 7వేల రాహుకేతుదోష నివారణ పూజలు జరుగుతున్నాయి.

అయితే దేవస్థానం వద్ద ఉన్న 1600 కిలోల వెండితో తయారు చేస్తున్న నాగపడగలు చాలీ చాలక ఇబ్బందులు పడుతున్నారు.ఈ సమస్యను గుర్తించి కొత్తగా వెండిని కొనుగోలుకు దేవాదాయశాఖకు ప్రతిపాదించగా వెయ్యి కిలోలు కొనుగోలుకు అనుమతించినట్లు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు.ఈ కొనుగోలును ప్రభుత్వం మింట్ నుంచికొనుగోలుకు అనుమతించారు. ఈ నేపథ్యంలో ఈ నెల 24న వెండి కొనుగోలుకు సుమూహూర్తంగా నిర్ణయించారు. ఇందుకుగాను అధికారులతోపాటు చైర్మెన్ మంగళవారం బయలుదేరనున్నట్లు చైర్మెన్ శ్రీనివాసులు తెలిపారు.

## కానిస్టేబుల్‌కు నాన్ బెయిలబుల్ వారెంట్లు

**ప్రభాతవార్త-ఏలూరు:**ఏలూరు నగరంలోని ఒక ప్రైవేటు కేసులో విచారణ ఎదుర్కొంటున్న పోలీస్ కానిస్టేబుల్‌కు న్యాయస్థానం సోమవారం నాన్ బెయిల్‌బుల్ వారెంట్లు జారీ చేసింది. తనపై కుట్రపూరితంగా అప్పటి ఏలూరు రూరల్ సిఐ అనసూరి శ్రీనివాసరావు, ఎస్ఐ చావా సురేష్‌లతో పాటు కొంత మంది పోలీసు సిబ్బంది తప్పుడు కేసు నమోదు చేసి, చిత్రహింసలకు గురి చేశారని ఏలూరు తూర్పువీదికి చెందదిన దొండసాయి బాలాజీ అనే వ్యక్తి ఏలూరు జిల్లా కోర్టు ప్రాంగణంలో గల సెకండ్ ఎఫ్‌జెఎఫ్‌సిఎం కోర్టులో ప్రైవేటు ఫిర్యాదు దాఖలు చేయగా న్యాయస్థానం విచారణకు (సిసి నెంబర్ 1200/2021) స్వీకరించింది. అయితే ఈ విచారణలో భాగంగా సోమవారం జరిగే వాయిదాకు విచారణ ఎదుర్కొంటున్న పోలీస్ కానిస్టేబుల్ సతీష్ (పిసి 173) హాజరు కాకపోవడంతో న్యాయస్థానం అతనికి నాన్ బెయిల్ బుల్ వారెంట్లు జారీ చేసి తదుపరి విచారణను ఈ ఏడాది నవంబర్ 25వ తేదీకి వాయిదా వేసింది. ఇదిలా వుంటే ఈ విషయం దావానంలా వ్యాపించి పోలీసు శాఖలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

23-8Pg4 :Layout 1 8/23/22 12:07 AM Page 1



వార్త

స్వయం కృషివల్లనే కీర్తిపొందువారు ఉత్తమ శ్రేణికి చెందుతారు.

-బెంజిమన్ ఫ్రాంక్లిన్

# ముంచుకొస్తున్న 'మత్తు' ముప్పు!


మాదకద్రవ్యాల వ్యసనం వినాశనానికి దారితీస్తుందని,దాన్ని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతోకాలంగా పాలకులు పదేపదే చెప్తున్నారు. అయితే అంతకు రెట్టింపుస్థాయిలో యేడాదియేడాదికి విస్తరిస్తుండడం ఆందోళన కలిగించే అంశం. ముఖ్యంగా ఈ వ్యసనం ఇరవైఏళ్లలోపు పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. మరోవైపు నేరాలసంఖ్య అదుపు లేకుండా పెరిగిపోతున్నది. మాదకద్రవ్యాల మత్తులో వారు ఏంచేస్తున్నారో వారికే తెలియని పరిస్థితుల్లో చేయరాని, చేయకూడని పనులకు పాల్పడుతూఅవి కప్పిపుచ్చుకునేందుకు హత్యలు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. ఇక్కడాఅక్కడా అని కాదు. అనేక దేశాలతోపాటు భారత్‌లో తెలుగు రాష్ట్రాలతోసహా మారుమూల అటవీ ప్రాంతాలకు కూడా ఈ మాదకద్రవ్యాలు ప్రమాదకరంగా విస్తరిస్తున్నాయి. మెక్సికోలోని మాదకద్రవ్యాల అక్రమ రవాణా వ్యాపారం విలువ యేటా ఇరవైవేల కోట్లడాలర్లకు పైగా ఉంటుందని అనధికార అంచనా. ఇది యేడాదియేడాదికి పెరిగిపోతున్నది. అఫ్ఘానిస్థాన్, ఇతర గల్ఫ్‌దేశాల్లోనూ తాజాగా పరిస్థితి ఆందోళనకరంగా తయారైంది. ఐక్యరాజ్యసమితి మాదకద్రవ్యాల నేరాల విభాగం లెక్కల ప్రకారం మత్తుమందు వినియోగదారుల సంఖ్య అంతకంతకు పెరుగుతున్నది. భారతదేశానికి సంబంధించి మత్తు బానిసలు దాదాపు పదిహేను కోట్ల వరకు ఉండవచ్చునని అంచనా. గల్ఫ్‌లోని ఒమెన్‌లో కట్ అనే మాదకద్రవ్యాల సాగు ఆదిలో ఏడెనిమిది ఎకరాలుంటే ఇప్పుడు లక్షలాది ఎకరాలకు పెరిగిపోయింది. అంతర్జాతీయంగా పరిశీలిస్తే ఒక్క హెరాయిన్ వాడకం వెయ్యి టన్నులకుపైగా మించిందని మాదకద్రవ్యాల ప్రపంచ అధ్యయన నివేదిక వరల్డ్ డ్రగ్ రిపోర్టు వివరించింది. భారత్‌తోసహా బల్గేరియా,అమెరికా, మయన్మార్, అఫ్ఘాన్, టర్కీ తదితర దేశాల్లో మాదకద్రవ్యాల వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నది. తాలిబన్లు అధికార పీఠాన్ని కైవసం చేసుకున్న తర్వాత పరిస్థితి మరింత ఆందోళనకరంగా తయారైనట్లు చెప్తున్నారు. భారతదేశంలోకి వివిధ మార్గాల ద్వారా ఈ మాదక ద్రవ్యాలను చేరవేస్తున్నట్లు అధికారవర్గాలు కూడా అంగీకరిస్తున్నాయి. వేలకోట్ల రూపాయల విలువైన మత్తు పదార్థాలు అధికారులదాడుల్లో పట్టుబడుతూనే ఉన్నాయి. అటు నీటి మార్గంలోనూ, ఇటు విమానాల ద్వారా పెద్ద ఎత్తునే తరలివస్తున్నది. సరఫరా అవుతున్నదాంట్లో పట్టుబడుతున్నది వందోవంతు కూడా ఉండకపోవచ్చు. ఇలా పట్టుబడినవారిని అరెస్టు చేసి న్యాయస్థానాల ముందు పెట్టి తిరుగులేని సాక్ష్యాలతో రుజువుచేసి శిక్షలు వేయిస్తున్నారు. జైలుకు వెళ్లివచ్చినవారు తిరిగి ఇదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా ఈ వ్యాపారంలోకి అమాయక విద్యార్థులను దించుతున్నారు. డ్రగ్స్ రాకెట్‌లో సామాన్యులు, సంపన్నులు,విద్యార్థులు, ఉద్యోగులు అనే బేధం లేకుండాపోయింది. పబ్‌లు, బార్‌అండ్ రెస్టారెంట్లు మాత్రమే కాకుండా అపార్ట్‌మెంట్స్‌లు, విద్యాసంస్థలు మరికొన్ని ఐటి కంపెనీలను కూడా మత్తు విక్రయాలకు అనుకూలంగా మలుచుకుంటున్నారు. అరెస్టు అయిన వారిని కస్టడీలోకి తీసుకొని విచారించిన సందర్భాల్లో విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. ముక్కుపచ్చలారని చిన్నారులను సైతం ఈ మాదకద్రవ్యాల మహమ్మారి కాటేస్తుంది. మొన్న ఆమధ్య విజయవాడ పరిసరాల్లో కొన్ని పాఠశాలల విద్యార్థులు మత్తుమందును వినియోగిస్తున్నట్లు వెలుగుచూసింది. మాదకద్రవ్యాలను ఉచితంగా రుచిచూపించి చిన్నారులను నేరగాళ్లు ఒకవ్యూహం ప్రకారం ఇందులోకి దింపుతున్నారు. పిల్లలను క్రమేణా వాటికి బానిసలు చేయడమేకాదు సరఫరాదారులుగా కూడా మారుస్తున్నారు. చిన్నారులు మాదక ద్రవ్యాల విక్రయంపై కేరళలో 2019లో నాలుగు వేల ఏడువందలకుపైగా కేసులు నమోదయ్యాయి. దేశవ్యాప్తంగా పాఠశాలల్లో విద్యార్థులు మత్తుపదార్థాలకు అలవాటు పడుతుండడంపై జాతీయ బాలలహక్కుల సంస్థ ఏనాడో ఆందోళన వ్యక్తం చేస్తూ హెచ్చరించింది కూడా. మాదక ద్రవ్యాల రక్కసి కబంధహస్తాల నుంచి నవతరాన్ని కాపాడేందుకు కార్యాచరణ పథకం రూపొందించాలని కేంద్ర,రాష్ట్ర సర్కారులను సుప్రీంకోర్టు నిర్దేశించింది. మారుతున్న జీవన విధానం, అధిక మొత్తాల్లో లభించే ఆదాయం యువతను ఆ దిశగా నడిపిస్తున్నది. పట్టణాలు, నగరాలను దాటి ఇప్పుడు గ్రామాలకు కూడా విస్తరిస్తున్నది. బాలలహక్కుల పరిరక్షణ కోసం ఏర్పాటు అయిన జాతీయ సంఘం 2013లోనే వెలువరించిన నివేదిక అంశాలు దిగ్భ్రాంతే కాదు ఆవేదన, ఆందోళన కలిగిస్తున్నాయి. ఇంత ప్రమాదకారిగా మారుతున్న ఈ మాదక ద్రవ్యాల విస్తరణను అడ్డుకొని యువతను కాపాడేందుకు ప్రభుత్వపరంగా ఆశించిన మేరకు చర్యలు తీసుకోవడంలేదు. చట్టమన్నా, ఆ చట్టాన్ని కాపాడే అధికారులన్నా భయభక్తులు సన్నగిల్లిపోయాయి. అందుకే శిక్ష అనుభవిం చినవారు కూడా ఇదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. ఫలితంగా వేలాది కోట్ల రూపాయల విలువైన మాదక ద్రవ్యాలు పట్టుబడుతున్నా, పెద్దఎత్తున అరెస్టులు చేస్తు న్నా ఈ వ్యాపారం ఆగడం లేదు. ఏదిఏమైనా యువత భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీస్తున్న ఈ మాదకద్రవ్యాల సవాల్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన తరుణమిది. మాటలతో కాకుండా ఆచరణలో చూపి నిర్మూలించాల్సిన అవసరం ఉంది. ఇది ప్రభుత్వంపైనే పూర్తి బాధ్యత వదిలి పెట్టకుండా స్వచ్ఛంద సంస్థలు, పౌరులు, అందరూ కలిసి కట్టుగా, త్రికరణశుద్ధిగా మాదకద్రవ్యాల నిర్మూలనలో పాల్గొంటే తప్పా ఈ ముప్పు తప్పే అవకాశాలు లేవు.

> సమకాలికులు ఎప్పుడూ వ్యక్తి ప్రతిభ కన్నా, వ్యక్తినే ఎక్కువగా పొగుడుతారు. ఆ తరువాత తరంవారే ప్రతిభను గౌరవించేది.



కోల్టన్

> బలహీనులు అదృష్టాన్ని నమ్ముకుంటే, బలవంతుడు కృషిని నమ్ముకుంటాడు.



ఎమర్సన్

## ప్రజావాక్కు



### రైతులను ఆదుకోవాలి

**ప్రభుత్వాలు** మారినా, పథకాలు మారినా ఎన్ని ఆర్థిక సంస్కరణలు జరిగినా ఏవీ నేరుగా రైతుల ఆర్థికపరిపుష్టికి దోహదపడలేకపోయాయి. ఇప్పటికీ రుణాలు మంజూరు చేయడంలో బ్యాంక్‌లకి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకి ఉన్న ప్రతి బంధకాలు తొలగించలేకపోయాయి. గత్యంతరం లేక సాహుకార్ల దగ్గర ఎక్కువ వడ్డీ రేటుకి రుణాలు తెచ్చి పంట చేతికి వచ్చాక బహిరంగ మార్కెట్లో ఎక్కువ రేటు ఉన్నా అప్పు ఇచ్చిన సాహుకారి చెప్పిన రేటుకే పంట అమ్మాలి. ఈ పరిస్థితి మారనిదే రైతులకు మద్దతు ధర ఎలావస్తుంది? ఉద్యోగులకు, వ్యాపారులకు అవసరం ఉన్నాలేకున్నా అడిగినా అడగకపోయినా ఫోన్లు చేసి లోనులు ఇస్తున్న బ్యాంకులు దేశానికి అన్నం పెట్టే రైతులకు మాత్రం రుణాలు మంజూరు చేయడంలో తీవ్ర అలసత్వం వహిస్తున్నాయి. బ్యాంకులు రైతులకు సులభంగా రుణాలు మంజూరు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-సాలీనా రామారావు, శ్రీకాకుళంజిల్లా

### గంజాయి సాగును అరికట్టాలి

**మారుమూల** అటవీ గిరిజన ప్రాంతాల్లో ఎవరికీ తెలియకుండా గంజాయి సాగు చేసేవారనేవారు. గత మూడేళ్లుగా కరోనాతో పనులులేక,అధికారుల అజమాయిషీ కొరవడడం, అక్కడక్కడా పాలకులు వెన్నుదన్నుగా నిలవడం వంటి పలు కారణాలతో వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా విస్తరించింది. కోట్లాది రూపాయలు అక్రమార్కులకు ఆదాయ వనరుగా నిలుస్తోంది.ఆంధ్రప్రదేశ్‌లో సాగు అవుతున్న గంజాయి దేశ విదేశాలకు ఎగుమతి అవుతున్నట్లు భోగట్టా.తద్వారా ఎంతో భవిష్యత్తు ఉన్నయువత నిర్వీర్యమైపోతున్నారు. ఎందరో మహనీయులు పుట్టిన గడ్డగా ఉన్న ఆంధ్రప్రదేశ్ గంజాయి సాగుకు కేంద్రం కావడం బాధాకరం. ప్రభుత్వం ఇప్పటికైనా రాష్ట్రానికి వస్తున్న అప్రతిష్ట తొలగించేందుకు సరైన కార్యాచరణ రూపొందించి గంజాయి సాగును సమూలంగా తొలగించాలి.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

### బీమాతోనే మనిషికి ధీమా!

**జీవితంలో** మనిషికి బీమాతోనే భద్రత కలుగుతుంది. ఇల్లు, వాహనం, వస్తువులు, వ్యాపారం, జీవితం, ఏదైనా సరే బీమా సంస్థలుమనం ఎంచుకున్నరంగానికి సురక్షితంతోపాటు వాటికి భద్రత,విలువ కల్పిస్తున్నాయి. ఈ రోజుల్లో ప్రతీ దానికి బీమా సంస్థలు బీమాను కల్పిస్తున్నాయి. బీమా చేసుకోవడం వల్ల భరోసాఉంటుంది.మెచ్యూరిటీ తరువాత లాభంపొందే అవకాశం ఉంటుంది.కావున వ్యక్తిగత బీమా తీసుకోవాలి.

-డి.చాంద్‌బాషా, కర్నూలు

### ఆటలకు దూరమవుతున్న విద్యార్థులు

**ఆటలు** ఆరోగ్యానికి, శారీరక దృఢత్వానికి, మానసిక వికాసానికి ఎంతో కారణమవుతున్నాయి. పిల్లలు ప్రతిరోజూ గంట సమయం ఆటలాడాలి. దీనివల్ల పిల్లలు చురుగ్గా, ఉత్సాహంగా ఉంటారు.పాఠశాల స్థాయిలో చదువుతోపాటు ఆటలకూ ప్రాధాన్యంఇవ్వాలి.పాఠశాల కాలనిర్ణయ పట్టికలో విద్యార్థులకు వారానికి ఆరు పీరియడ్లు వ్యాయామ విద్యకు కేటాయించి ఉన్నా అవి బోధనకే ఉపయోగిస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు చాలావరకు ఆటలకు దూరంగానే ఉంటున్నారు. కొన్ని ప్రభుత్వపాఠశాలల్లో సైతం సరిపడఆటస్థలం అందుబాటులో లేదు. పలుపాఠశాలల్లో పీడి,పీఈటి పోస్టులు ఖాళీగా ఉన్నాయి. క్రీడాపరికరాలు అరకొరగానే ఉంటున్నాయి. ఎక్కువ మందితల్లిదండ్రులు తమపిల్లల్ని పుస్తకాల పురుగులుగా మార్చేస్తున్నారు. దీంతో విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### జాడలేని రోడ్ల మరమ్మతులు

**బండ్లగూడ** జాగీర్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో మౌలిక వసతులకు పెద్దపీట వేస్తున్నామని తీర్మానం చేసి నిధులు కేటాయించినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉండడం గమనార్హం. ఎడతెరపి లేని ముసురురోడ్లను కందకాలు చేసినా, ప్రమాదాలకు గురిఅయినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు. ప్రజలు నానాకష్టాలు పడుతున్నా పనులు ఇంతవరకు చేపట్టకపోవడం నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం.కిస్మత్ పూర్ నుండి హెచ్‌బి పెట్రోల్ బంక్ చౌరస్తా వరకు ఫర్మాష్ హోటల్ నుండి హైదర్షకోట కేంద్రీయ విహార వరకు రోడ్లు అధ్వాన్నంగా ఉండి రాకపోకలు అసౌకర్యంగాఉన్నాయి. వెంటనే పనులు చేపట్టాలి.

-పి. సత్యనారాయణ, గంధంగూడ

### పెరిగిన దోమల ఉధృతి

**ఇటీవల** కురిసిన వర్షాలకు దోమలు ఉధృతిబాగా పెరిగింది. సాయంత్రం చీకటి పడే సమయంలో మురికి కాలువలు, అపరిశుభ్ర పరిసరాల నుంచి దోమలు ఇంటి లోపలికి వచ్చి చేరుతున్నాయి.దోమలనివారణకు రసాయన మందులు వాడుతున్నప్పటికీ వీటిప్రభావం తగ్గడంలేదు. దోమకాటుతో డెంగీ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. ప్రజారోగ్య అధికారులు దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి. దోమల ఆవాస ప్రాంతాలను నాశనంచేయాలి. వీధులను క్రమం తప్పక శుభ్రం చేసిబ్లీచింగ్ చల్లడం,నీటి నిల్వప్రదేశాలలో మలాథియాన్ మందు పిచికారి చేయడం, ఫాగింగ్ చేయడం వంటి దోమల నివారణ చర్యలు చేపట్టాలి.

-సి.చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అప్పుల ఊబిలో భారతావని!

**ఉచితాలతో ఖచ్చితంగా ఆర్థిక విపత్తు సంభవిస్తుందని ధర్మాసనం పేర్కొంది. ఈ సందర్భంలో రాష్ట్రాలు కూడా పెరుగుతున్న అప్పులపై ఒక్కసారి దృష్టిసారించాలి. తాత్కాలిక ప్రయోజనాలే కాకుండా భవిష్యత్తు భారాలను గుర్తెరిగి వ్యవహరించాలి. ప్రజల ఆకాంక్షలను తీర్చేక్రమంలో వారిపై అదనపు భారాలేవీ మోపకుండా నిధులు సంపాదించుకోవడం తక్షణకర్తవ్యం. అలాగే రాష్ట్రాలు తీసుకున్న రుణాలపై తీర్చాల్సిన రుణబకాయిలపైన కేంద్రప్రభుత్వం ఒక స్పష్టమైన విధానాన్ని తీసుకురావాలి. నేడు సబ్సిడీలు అందుతున్నాయని పౌరులు సంబరపడితే రేపు ఆసబ్సిడీలకు అధిక పన్నుల రూపంలో మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. కావున ప్రజలు తన కుడిజేబులో పడుతున్నతాయిలాలను ఆతర్వాత ఎడమ జేబులో నుంచి అధికపన్నుల రూపంలో తీసుకుంటున్న దానిని గ్రహించాలి. అప్పుడే మరో శ్రీలంక పరిస్థితి మనకు దాపురించదు.**

అంకం నరేష్

కరోనా సంక్షోభ సమయంలో దేశవ్యాప్తంగా చాలా రాష్ట్రాలు ఆదాయాలకు మించి భారీగా వ్యయాలు చేయాల్సిన పరిస్థితి ఉత్పన్నం కావడంతో పెద్ద ఎత్తున అప్పులు చేశాయి. ఫలితంగా రుణభారంతో అప్పుల ఊబిలో కూరుకుపోయాయి. అలాగే దీర్ఘకాలం అభివృద్ధిని, ఆదాయాన్ని పెంచే రీతిలో వనరులు వినియోగించకపోగా తాత్కాలికమైన తాయిలాలకు దుబారా ఖర్చులకు ఎక్కువ ఖర్చులు పెట్టడంతో క్రమక్రమంగా ఆర్థిక పరిస్థితి దిగజారుతున్నది. దేశంలో పది పెద్ద రాష్ట్రాలు పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయాయని, వాటి ఆర్థిక స్థితిగతులపై రిజర్వు బ్యాంకు, కాగ్ విడుదల చేసిన రెండు నివేదికలు తేటతెల్లం చేస్తున్నాయి. వంద రూపాయల అప్పుతెస్తే 75 రూపాయలు వడ్డీ చెల్లింపులకు పాత అప్పుల చెల్లింపులకు ఈ పది రాష్ట్రాలు వినియోగం చేస్తున్నాయని ఫలితంగా ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమై అప్పుల ఊబిలో ప్రజలపై అప్పుల భారం పడుతున్నదని స్పష్టం చేస్తున్నాయి. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 293(3) ప్రకారం రాష్ట్రాల ద్వారా రుణాలను ఆమోదించే అధికారాలను అమలు చేస్తున్నప్పుడు ఖర్చుల విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ సాధారణంగా ఫైనాన్స్ కమిషన్ ఆమోదించిన సిఫార్సుల ద్వారా నిర్దేశించిన ఆర్థిక పరిమితులను అనుసరిస్తుంది. అలాగే ప్రతి ఆర్థిక సంవత్సరంలో కేంద్రప్రభుత్వం ప్రతిరాష్ట్రం సాధారణ నికర రుణ సీలింగ్ (ఎన్‌బిసి) నిర్ణయిస్తుంది. అలాగే ఎఫ్‌ఆర్‌బిఎం చట్టం ప్రకారం ఒకరాష్ట్ర స్థూల దేశీయోత్పత్తిలో (జిఎస్‌డిపి)లో 25 శాతం వరకు అప్పుతీసుకునే అధికారం వివిధ రాష్ట్రాలకు ఉంది. కానీ పది పెద్ద రాష్ట్రాలు పరిమితికి మించి అప్పులు తీసుకున్నట్లు భారత రిజర్వుబ్యాంకుకు సంబంధించిన నివేదిక 'స్టేట్ ఫైనాన్స్ స్టడీ ఆఫ్ బడ్జెట్ ఆఫ్ 2021-22' కాగ్ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఆర్‌బిఐ ప్రకటించిన నివేదిక బడ్జెట్ అంచనాలు ప్రకారం 22 మార్చి నాటికి బడ్జెట్ అంచనాల ప్రకారం తమిళనాడురాష్ట్రం 6.59లక్షల కోట్ల అప్పులతో ప్రథమ స్థానంలో ఉంది. ఆ తర్వాత ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర ఆరు లక్షల కోట్లకు పైచిలుకు అప్పులతో రెండవ, మూడో స్థానంలో కొనసాగుతున్నాయి. నాలుగు లక్షల కోట్లకుపైగా అప్పులతో రాజస్థాన్, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాలు ఆ తర్వాత స్థానాల్లో కొనసాగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 3.98 లక్షల కోట్ల అప్పులతో ఏడో స్థానంలో, తెలంగాణ 3.12 లక్షల కోట్లతో పదోస్థానంలో కొనసాగుతున్నాయి.పన్నురాబడులు కేంద్రం నుంచి వచ్చే వాటాలు కలిపితే రెవెన్యూ రాబడులు అవుతాయి. ఇటువంటి రాబడుల కంటే తప్పనిసరి ఖర్చులైన ఉద్యోగుల జీతాలు, పింఛన్లు, వడ్డీలు నిర్వహణ ఖర్చులు తక్కువగా ఉన్నప్పుడు రెవెన్యూ మిగులు ఏర్పడుతుంది. ఇటువంటి మిగులు మొత్తాలను సాగునీటి ప్రాజెక్టులు, ఆస్తుల కల్పనకు వినియోగించుకునే సౌలభ్యం ఉంది. రెవెన్యూ మిగులు లేనప్పుడు ఆస్తుల కల్పన అంతా అప్పులతోనే సాధ్యమవుతుంది. రెవెన్యూ మిగులు ఉన్న ఈ పది పెద్ద రాష్ట్రాలు అధికంగా అప్పులు తెచ్చుకోవడానికి కేంద్రంపై ఒత్తిడి తెస్తూ ప్రస్తుతం పీకల్లోతు ఆర్థిక కష్టాల్లో కూరుకుపోతున్నాయి. మరోపక్క కాగ్ ఈ పది రాష్ట్రాల ఆర్థిక నిర్వహణ అధ్వాన్నంగా మారిందని అలాగే కార్పొరేషన్ల పేరుతో తీసుకున్న



అప్పుల లెక్కలు చూపడం లేదంటూ అక్షింతలు వేసింది. తీసుకున్న అప్పుల్లో సింహభాగం పాతరుణాల వాయిదాలు వడ్డీల చెల్లింపులకు వెచ్చిస్తుందని నొక్కి చెప్పింది. ఎఫ్‌ఆర్‌బిఎం నిబంధన ప్రకారం ఈ రాష్ట్రాల్లో అప్పు 25శాతం లోబడి ఉండాలి. కానీ చాలా రాష్ట్రాల్లో 30-50 పెరిగిందని పేర్కొంది.తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి మన రాష్ట్ర అప్పు 69వేల కోట్లు. కానీ గత ఎనిమిదేళ్లలో ఏడింతలు పెరిగింది. భారత రిజర్వుబ్యాంకు లెక్కల ప్రకారం 2020 మార్చి నాటికి రాష్ట్ర అప్పు 2.25లక్షల కోట్లు. 2021 మార్చి నాటికి 2.67లక్షల కోట్లు కాగా 2022 మార్చి నాటికి బడ్జెట్ అంచనాల ప్రకారం మన అప్పు3.12 లక్షల కోట్లు కాగా వివిధ కార్పొరేషన్లు ప్రభుత్వరంగ సంస్థలకు తెలంగాణ ప్రభుత్వం పూచికత్తు మీద రూ.1.67 లక్షల కోట్ల రుణాలు ఇప్పించింది. గత మూడేళ్ల రుణబకాయిలను గమనించిన కాగ్ నివేదిక తెలంగాణలో అప్పుల భారం పెరిగిందని ఆర్థిక నిర్వహణ అధ్వానంగా మారిందని పేర్కొన్నది. అలాగే తెస్తున్న అప్పులను మౌలిక వసతుల కల్పనకు ఉపాధికి ఊతమిచ్చే రంగాలపై కాకుండా రాయితీలు, ఉచిత పంపకాల పథకాలకు ఎక్కువ వ్యయం చేస్తున్నదని ఫలితంగా సంపద సృష్టి చోటు చేసుకోకపోగా మరింతగా అప్పుల ఊబిలోకి తెలంగాణ రాష్ట్రం జారుకుంటుందని తెలిపినది. ప్రభుత్వం ఇష్టానుసారంగా అప్పులు తెస్తూ ప్రజలపై భారాన్ని మోపుతుంది. ఎఫ్‌ఆర్‌బిఎం చట్టం పరిధిలో తీసుకున్న అప్పులనే లెక్కలోకి తీసుకుంటే రాష్ట్రంలో ఒక్కొక్కరిపై 80వేలకుపైగా అప్పు ఉంది అని కాగ్ గణాంకాలు చెబుతున్నాయి.రాష్ట్రంలో ప్రతినెలలో దాదాపుగా తొమ్మిదివేల కోట్ల రెవెన్యూ వస్తుండగా అందులో 3300 కోట్ల పాతబకాయిల వడ్డీలకు, దాదాపు మూడువేల కోట్లు ఉద్యోగుల జీతభత్యాలకు, వెయ్యికోట్లు ఆసరా పెన్షన్లకు, వివిధ పథకాలకు మిగతా సొమ్ము ఖర్చుపెడుతుండగా రెవెన్యూ మిగలడం లేదు. దీంతో నీటిపారుదల ప్రాజెక్టులు విద్యుత్ ప్రాజెక్టులు మిషన్ భగీరథ మొదలైన మౌలిక వసతుల కోసం అప్పు చేస్తున్న పరిస్థితి ఉంది. 14వ ఆర్థిక సంఘం లెక్కల ప్రకారం ఆ ఐదేళ్ల కాలంలో దేశం మొత్తంలో మిగులు ఉన్న ఏకైక రాష్ట్రంతెలంగాణ. కానీ శాశ్వత మౌలిక వసతులైన సాగునీటి ప్రాజెక్టులు మిషన్ భగీరథ సబ్బండ వర్గాల అభివృద్ధికి, ఆర్థిక ప్రగతి కోసం కొంత ఖర్చుపెడుతున్న సంక్షేమం పేరుతో ప్రజలకు ఉచిత తాయిలాలు తాత్కాలిక సాయం చేయడం ఎక్కువవుతున్నది. దేశ ప్రధాని నరేంద్రమోడీ జులై నెలలో జలౌన్ జిల్లాలో బుందేల్‌ఖండ్ ఎక్స్ ప్రెస్ వేను ప్రారంభిస్తూ ఓట్ల కోసం ఇచ్చే ఉచిత హామీలు దేశ అభివృద్ధికి ప్రమాదకరమని ప్రజలు యువత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఈ అంశంపై కొంతకాలంగా మీడియాలో కూడా చర్చ నడుస్తుంది. ఈ చర్చ జరుగుతున్న సందర్భంగా ఉచితాలను రద్దు చేయాలని సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం వేశారు. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీరమణ నేతృత్వంలో ధర్మాసనం స్పందిస్తూ కేంద్రప్రభుత్వం, నీతిఆయోగ్, ఆర్థిక సంఘం, ఎన్నికల సంఘంతో సహా కేసులోని అందరు భాగస్వాములు ఎన్నికల సమయంలో గుప్పిస్తున్న ఉచిత హామీ లపై సమాలోచనలు జరిపి ఆఅంశానికి సంబంధించిన పరిష్కారం కోసం నిర్మాణాత్మక సూచనలతో రావాలని కోరింది. ఉచితాలతో ఖచ్చితంగా ఆర్థిక విపత్తు సంభవిస్తుందని ధర్మాసనం పేర్కొంది. ఈ సందర్భంలో రాష్ట్రాలు కూడా పెరుగుతున్న అప్పులపై ఒక్క సారి దృష్టి సారించాలి. తాత్కాలిక ప్రయోజనాలే కాకుండా భవి ష్యత్తు భారాలను గుర్తెరిగి వ్యవహరించాలి. ప్రజల ఆకాంక్షలను తీర్చేక్రమంలో వారిపై అదనపు భారాలేవీ మోపకుండా నిధులు సంపాదించుకోవడం తక్షణ కర్తవ్యం. అలాగే రాష్ట్రాలు తీసుకున్న రుణాలపై తీర్చాల్సిన రుణబకాయిలపైన కేంద్రప్రభుత్వం ఒక స్పష్టమైన విధానాన్ని తీసుకురావాలి. నేడు సబ్సిడీలు అందుతున్నాయని పౌరులు సంబరపడితే రేపు ఆసబ్సిడీలకు అధికపన్నుల రూపంలో మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. కావున ప్రజలు తన కుడిజేబులో పడుతున్నతాయిలాలను ఆతర్వాత ఎడమ జేబులో నుంచి అధికపన్నుల రూపంలో తీసుకుంటున్న దానిని గ్రహించాలి.

# ప్రపంచ శాంతి ప్రశ్నార్థకమేనా?

కనుమ ఎల్లారెడ్డి

అనుకున్నదే అయింది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం దాదాపుగా ఐదు నెలల నుంచి సాగుతోంది. రష్యా ఇంకా కీలకమైన 'కీవ్'నగరాన్ని స్వాధీనం చేసుకోలేదు. ఏవో కొన్ని నగరాలను, అణువిద్యుత్ కేంద్రాలను తుడిచిపెట్టి, ఆ దేశాన్ని అతలాకుతలం చేసింది. రష్యాదాడిలో ఉక్రెయిన్ పౌరులు మరణించినా రష్యా దాడి ఆపే ప్రయత్నం చేయలేదు. ఈ దిశలో ఎన్నో చర్చలు ప్రస్తావనకు వచ్చాయి. రెండు దేశాలు చర్చలకు సుముఖంగా ఉన్నా ఆచరణలో ఏదేశం తగ్గకపోవడంతో పరిస్థితి మొదటికి వచ్చింది. అసలు రష్యా,ఉక్రెయిన్ ఒక వారంలో నిలువరిస్తుంది, ఉక్రెయిన్ దారికి వస్తుంది అనుకున్నారంతా. అయితే ఉక్రెయిన్ అమ్ములపొదిలో అమెరికా భారీగా ఆయుధాలు సరఫరా చేస్తోంది. అమెరికా ఆయుధాల వల్లే ఉక్రెయిన్ చాలా వరకు రష్యాను ప్రతిఘటిస్తోంది. అదే రష్యాకు అంతుబట్టకుండా ఉంది. వాస్తవంగా చూస్తే ఉక్రెయిన్‌కు శక్తివంతమైన అణ్వస్త్రాలు లేనేలేవు. ఏవో దేశ రక్షణకు కొన్ని మాత్రమే ఉన్నాయి. కాని దేశాలను భస్మీపటలం చేసే అణ్వాయుధాలు ఏవీ ఉక్రెయిన్ దగ్గర లేవు. అయితే ఉక్రెయిన్‌కు తెరవెనుక అగ్రదేశం భారీ సహాయం అందిస్తోంది. అందుకే ఉక్రెయిన్ ధీటుగా పోరాడుతూ, రష్యాకు షాక్ ఇస్తోంది. రష్యాదాడులను ఎదుర్కోవడానికి ఇటీవలే అమెరికా పెద్దమొత్తంలో సైనిక సహాయం అందించిందని భోగట్టా. రష్యాదాడుల వల్ల ఇప్పటికే అందమైన ఉక్రెయిన్ బోసిపోయి ఉంది. ఎక్కడ చూసినా భవంతుల శిథిలాలు,శవాలు కానవస్తున్నాయి. కొన్నిచోట్ల పసిపిల్లల శవాలు పడి ఉండటం ఆవేదనకు గురిచేస్తోంది. ఉక్రెయిన్ ప్రధాన బలం అమెరికానే అనే సంగతి రష్యాకు తెలియడంతో రష్యా ఏమీ చేయలేని స్థితిలో ఉంది. ప్రస్తుతం ఆదేశంపై ఆంక్షలు విధించింది. ఈ ఆంక్షలు ఏవీ అగ్రదేశాన్ని ఇబ్బంది పెట్టవు. అమెరికా ఏదేశ ఆంక్షలకు భయపడదు, వేరవదు. దేశాలసార్వభౌమత్వం, శాంతిస్థాపన అనే లక్ష్యంతో ముందుకుపోతాము అనే చిలక పలుకులు రష్యా నమ్మే స్థితిలో లేదు. దేశాలను ఆక్రమించుకోవడమే అమెరికా పని. అందుకే అది సామ్రాజ్యవాద దేశమని



పేరుతెచ్చుకుందని ప్రపంచంలో చాలా దేశాల అభిప్రాయం. అమెరికా సామ్రాజ్యవాద దేశమే అయినా ఏ దేశాన్ని భయకంపితులను చేయలేదు. తనను ముందు ఇబ్బంది పెడితేకాని అది చర్యకు ఉపక్రమించదు. దీనికి ఉదాహరణగా రెండవ ప్రపంచ యుద్ధకాలంలో అమెరికాలోని పెరల్ హార్బర్‌పై జపాన్ దాడి చేసినప్పుడు అమెరికా ఆచితూచి వ్యవహరించి జపాన్‌కు గుండెకాయ అయిన హిరోషిమా, నాగసాకిలపై దాడిచేసి జపాన్‌ను భస్మీపటలం చేసింది. చివరకు జపాన్ కోలుకోవడం త్వరితగతిన అభివృద్ధి చెందడం వేరే విషయం. తనపై దాడిచేస్తే ఎటువంటి పరిణామాలు ఉంటాయో అమెరికా ఆనాడు దేశాలకు హెచ్చరిక చేసింది. దాంతో ప్రపంచంలో అగ్రదేశంపై ఏదేశం దాడి చేయడానికి ప్రయత్నించదు. సాహసించదు. కేవలం మాటల తూటాలతోనే ఆ దేశాన్ని కవ్విస్తాయి. కాని ప్రత్యక్షంగా అమెరికాతో యుద్ధానికి దిగితే అది ఆయా దేశాలకే నష్టమనే విషయంఅన్ని దేశాలకు తెలుసు. కనుక రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో ఉక్రెయిన్‌కు అత్యంత నైపుణ్యం ఉన్న ఆయుధాలు అమెరికా ఇచ్చి ఉక్రెయిన్‌కు తోడ్పడుతోంది.ఇది రష్యాకు తెలిసి కూడా అమెరికాను నిలువరించడం లేదు. అమెరికాను నిలువరించే బలం రష్యాకు లేనట్లు ఆదేశం అనుకుంటుందా! అనే ప్రశ్న అందరిని ఆలోచనలకు గురి చేస్తోంది. అమెరికాకు బైడెన్ పరిపాలనాల కాలం నుంచి ఉక్రెయిన్‌కు భారీ సైనిక సహాయం అందించింది ఇది జగమెరిగిన సత్యం. అమెరికా,రష్యా రెండు కలవడితే మాత్రం అది పెద్ద భయానక వాతావరణం,విపరీతమైన ఆర్థికమాంద్యం. కరవు, ఆకలి చావులు,తిరోగమనంపై విశ్వంలోని చాలా దేశాలు ఎదుర్కొంటాయి. కాని అమెరికాకు ఏఇబ్బంది ఉండదు.అందుకే రష్యా అమెరికాపై దాడిచేయడానికి సాహసించడం లేదు. సాహసించదు కూడా. ఎంత ఉన్న ఆంక్షలు విధించాల్సిందే. చాలా వరకు రష్యాకు కూడా ఏ ఇబ్బంది ఉండదు. ఎందుకంటే అది పారిశ్రామికంగా అభివృద్ధి చెందింది. అమెరికా, రష్యాలు ఒక్కటై అన్ని విషయాల్లో, అన్ని రంగాల్లో పరస్పరం స్నేహం కుదుర్చుకుంటే ఇక యుద్ధాలు ఉండవు. ఏ దేశం భయాందోళనకు గురి కాదు. ఇక్కడ రెండు దేశాలు ఒకమాటపై నిలబడాలి. ప్రస్తుతం అయితే రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఇప్పుడిప్పుడే సమిసిపోయేటట్లు లేదు. యుద్ధం ఆగాలంటే అర్థవంతమైన చర్చలుముఖ్యం. ఆ చర్చలలో దేశాలు కూడా చిత్తశుద్ధితో నడచుకోవాలి. దేశాల అభివృద్ధి, పౌరుల రక్షణ, శాంతి అనే మాటలకు అన్ని దేశాలు కట్టుబడి ఉండాలి.అప్పుడే దేశాల మధ్య యుద్ధాలు ఆగిపోతాయి. తద్వారా ప్రపంచ శాంతి నెలకొంటుంది. ●

# గిరిజన యూనివర్సిటీ హామీ ఏమైంది?

జటావత్ హనుము

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం 2014, సెక్షన్ 93, షెడ్యూల్ 13(3)లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో గిరిజన యూనివర్సిటీలను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో విజయనగరం జిల్లాలో గత యేడాది గిరిజనయూనివర్సిటీ ప్రారంభించినా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవతో ములుగుజిల్లాలో 400ఎకరాలలో స్థల సేకరణ కూడా చేశాయి. కానీ ఏడు సంవత్సరాలు గడచినా ఇంకా గిరిజన యూనివర్సిటీ పనులు ప్రారంభం కాలేదు. కేంద్రప్రభుత్వం వీటి ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టకపోవడం, నిధులు విడుదల చేయకపోవడంవల్ల తీవ్ర ఆలస్యం జరుగుతోంది. చట్టంలోని మిగిలిన విద్యాసంస్థలు అనేకం తాత్కాలిక భవనాలలోనైనా ప్రారంభమయ్యాయి. కాని గిరిజన యూనివర్సిటీ మాత్రం దానికి కూడా నోచుకోలేదు. కేంద్ర ప్రభుత్వానికి గిరిజనుల పట్ల, వాళ్ల ప్రాంత అభివృద్ధి పట్ల ఉన్న నిర్లక్ష్యానికి ఇది నిదర్శనం. ఏ ప్రాంత అభివృద్ధికైనా విద్యారంగంలో పురోగతి చాలా అవసరం. గిరిజన నిరక్షరాస్యత అధికంగా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ఇది ఇంకా అవసరం. అక్షరాస్యతలో తెలంగాణ 66.5 శాతంతోనూ, 32స్థానాలలో అట్టడుగున ఉన్నాయి. దేశ సగటు అక్షరాస్యత 74.4శాతంకంటే కూడా బాగా తక్కువ అక్షరాస్యత తెలుగు రాష్ట్రాలలో ఉండడం అభివృద్ధికి ఏరకంగా సంకేతం? గిరిజనులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావడం గిరిజన విశ్వవిద్యాలయాల ప్రధానలక్ష్యం. ఆధునిక విజ్ఞానాన్ని, శాస్త్రసాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని గిరిజన సంప్రదాయాలను, భాషలను, ఆచార వ్యవహారాలను పరిరక్షించడం, వీటిపై పరిశోధనలు జరపడం, గిరిజనుల సంప్రదాయ వైద్యపద్ధతుల అధ్యయనం, అటవీ సంపద ఆధారంగా జరిగే ఆర్థిక కార్యక్రమాలు, వృక్షజంతుజాలం వంటి అంశాలపై ఆధునిక పద్ధతులు వినియోగించి అభివృద్ధి చేయడం, వివిధ గిరిజన తెగల అవసరాలకు అనుగుణంగా పథకాలను, అభివృద్ధి నమూనాలను వారే తయారు చేసుకునేలా తర్ఫీదునివ్వడం, ప్రోత్సహించడం,వారు సామాజిక, ఆర్థిక, విద్యా రంగాలలో అభివృద్ధిని సాధించేలా వివిధరకాల బోధనలు నేర్పడం వంటివి గిరిజన విశ్వవిద్యాలయాల విశేష లక్ష్యాలుగా ఉంటాయి. గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు పార్లమెంటులో ప్రత్యేకంగా చట్టం చేయాలి. కాని నేటికీ కేంద్ర ప్రభుత్వం ఆ పని చేయలేదు. రెండవది కేంద్రప్రభుత్వం సరిపడా నిధులు కేటాయించాలి.గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు 1100 కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయని కేంద్ర నిపుణుల బృందం తెలిపింది. అయితే కేంద్రప్రభుత్వం మాత్రం ఈ ఏడుసంవత్సరాల కాలంలో అదీ ఈ సంవత్స



రం బడ్జెట్‌లో మాత్రమే రూ.10 కోట్లు కేటాయించింది. అయితే ఆ నిధులను కూడా విడుదల చేయలేదు. ఒక గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు గిరిజనాభివృద్ధికి ఎలా సహకరిస్తుందో తెలియాలంటే ప్రస్తుతం దేశంలో ఉన్న ఒకేఒక కేంద్రీయ గిరిజన యూనివర్సిటీ గురించి తెలుసుకోవాలి. అది మధ్యప్రదేశ్‌లోని అమర్ కంటక్ అనే ప్రాంతంలో ఉంది. దీని ఏర్పాటుకు 2007లో కేంద్ర ప్రభుత్వం 'ఇందిరాగాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్సిటీ చట్టం 2007'ను చేసింది. 400 ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమైన ఈ యూనివర్సిటీలో 30 డిపార్ట్‌మెంట్లు, వివిధ కోర్సులు డిగ్రీ నుంచి పిజి, రీసెర్చ్ వరకు ఉన్నాయి. గిరిజన సంస్కృతి ప్రతిబింబించేలా ప్రాంగణమంతా తీర్చిదిద్దబడింది. గిరిజన భాషలను, సంప్రదాయాలను, సంస్కృతిని పరిరక్షించే ప్రత్యేక అధ్యయనాలు ఇక్కడ జరుగుతున్నాయి. గిరిజన భాషల అర్థాలతో కూడిన నిఘంటువును తయారు చేస్తున్నారు. లిపి లేని గిరిజన భాషలకు ప్రత్యేక లిపిని రూపొందించే కృషి చేస్తున్నారు. విద్యార్థులకు అవసరమైన హాస్టల్ సదుపాయాలు, లైబ్రరీ, నైపుణాభివృద్ధి సంస్థలు అందుబాటులో ఉండడంతో విద్యార్థులకు విద్యతోపాటు ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడుతున్నాయి. కేవలం విద్యార్థులకే కాక ఆ ప్రాంతంలోని గిరిజనులకు తేనె తయారీ, సోయాబీన్స్ పాలు, ఫ్యాషన్ టెక్నాలజీ వంటి వివిధఅంశాలపై శిక్షణ ఇవ్వడంతో వారికి కూడా ఉపాధి అవకాశాలు కలుగుతున్నాయి. ఫలితంగా మొత్తం ఆ ప్రాంత అభివృద్ధికి ఈ యూనివర్సిటీ ఏర్పాటు ఉపయోగపడుతోంది.అటువంటి యూనివర్సిటీని ఇక్కడ కూడా మరింత మెరుగ్గా ఏర్పాటు చేస్తే మొత్తం ఆ ప్రాంత అభివృద్ధికి సహాయకారిగా ఉంటుంది. శాస్త్ర,సాంకేతిక రంగాలలో స్థానిక విజ్ఞానాన్ని వినియోగించుకోవడం, అడ్మిషన్లలో స్థానిక గిరిజనులకు ప్రాధాన్యత నివ్వడం వంటి చర్యలు చేపట్టడం ద్వారా మరింతఅభివృద్ధి సాధించడం సాధ్యమవుతున్నది.ఇన్ని ప్రయోజనాలున్నా కేంద్రప్రభుత్వంమాత్రం వీటి ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టకపోవడం విచారకరం. కేంద్ర ప్రభుత్వం గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు ఇంకే మాత్రం జాప్యం లేకుండా తక్షణం అన్నిచర్యలు చేపట్టాలి. గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన చట్టాన్నిచేయాలి. ఈ పార్లమెంటు సమా వేశాలలో బిల్లుపెట్టి ఆమోదించాలి. వైస్‌ఛాన్సలర్, ఇతర సిబ్బందిని వెంటనే నియమించి, నిర్మాణ పనులను ప్రారంభించాలి.నిర్మాణం పూర్తయ్యేలోగా తాత్కాలిక క్యాంపస్‌నుంచి క్లాసులు ప్రారంభించాలి. ఈ విధంగా గిరిజనుల గోడు విని వాళ్లను ఉన్నత విద్యాభివృద్ధిపథంలో ప్రయాణించే విధంగా కేంద్రప్రభుత్వం, తెలంగాణ రాష్ట్రంపట్ల వివక్ష చూపించకుండా రాష్ట్ర విభజన హక్కుల ప్రకారం రావాల్సిన గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకై కృషి చేయాల్సిన అవసరం కేంద్రప్రభుత్వంపై ఉన్నది. ●

# మహాపంచాయత్‌పై ఢిల్లీ పోలీసుల ఉక్కుపాదం!



**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాల సుదీర్ఘపోరాటంతో ఇచ్చిన డిమాండ్లను నెరవేర్చక పోవడంతో తిరిగి ఉద్యమబాట పడుతున్నట్లు రైతు సంఘాలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నాయి. ఇందులోభాగంగా ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో మహాపంచాయత్ నిర్వహించేందుకు పోలీసులు అనుమతించకపోయినా వేలాదిగా రైతులు తరలివస్తున్నారు. జంతర్‌మంతర్ వద్దకు కర్ణాటక, యుపి, పంజాబ్, హర్యానా రాష్ట్రాలనుంచి వేలాదిగా రైతులు అక్కడకు చేరుకున్నారు. గత ఏడాది కేంద్రం తమకు హామీ ఇచ్చినవిధంగా ఎంఎస్‌పికి చట్టబద్ధత, విద్యుత్‌సవరణల బిల్లును రద్దుచేయడం వంటివి ఇప్పటికీ చేయలేదని సంయుక్త కిసాన్‌మోర్చా ప్రతినిధి అభిమన్యు సింగ్ కోహార్ తెలిపారు. అయితే తమ మహాపంచాయత్‌కు పోలీసులు ఇప్పటికీ అనుతులు ఇవ్వలేదన్నారు. గతరాత్రినుంచే పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లనుంచి వచ్చే రైతులను అడ్డగించి జంతర్‌మంతర్‌కువెళ్లకుండా కట్టడిచేసారని, వారిని గురుద్వారా బంగ్లాసాహిబ్, రాకాబ్‌గంజ్, మోతీబాగ్‌ప్రాంతాలకు తరలించి ఆ తర్వాత విడుదల చేసారని కోహార్ తెలిపారు. ఇప్పటికే కొందరురైతులు వివిధరాష్ట్రాలనుంచి ఢిల్లీకి చేరుకున్నారని, అంతకు ముందు ఉద్యమంలో రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించిందని కోహార్ తెలిపారు. అందువల్లనే తమ డిమాండ్ల సాధనకు భవిష్యత్‌కార్యాచరణపై చర్చించేందుకు మహాపంచాయిత్ ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. జంతర్‌మంతర్‌కు వేలాదిగా రైతులు తరలివస్తుండటంతోఢిల్లీలోని ఘాజీపూర్‌సరిహద్దువద్ద వాహణ ట్రాఫిక్ నిలిచిపోయింది. సింగు సరిహద్దు, టిక్రీ సరిహద్దుల్లోకూడా వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. రాజధాని నగరంలోకి వచ్చే అన్ని వాహనాలను తనిఖీచేసిన అనంతరమే విడుదల చేస్తున్నామని పోలీసులు తెలిపారు. ఘాజీపూర్ సరిహద్దు వద్ద బారులు తీరిన వాహనాలు కనిపించాయి. వీటిని పోలీసులు తనిఖీలుచేసి పంపిస్తున్నారు. సింగు సరిహద్దువద్దకూడా ఇదేపరిస్థితి నెలకొన్నది. అదనపు పికెట్లు ఏర్పాటుచేయడంతోట్రాఫిక్ రాకపోకలు కొంత నెమ్మదించాయి. రద్దీని అనుసరించి ట్రాఫిక్ క్రమబద్ధీకరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సింగూ, ఘాజీపూర్ సరిహద్దుల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేసామన్నారు. టిక్రీ సరిహద్దుల్లోను, రైల్వే ట్రాక్‌లు, మెట్రోస్టేషన్లలో ఎలాంటి సంఘటనలకు తావులేకుండా గట్టిభద్రత ఏర్పాటు చేసినట్లు చెప్పారు. టాల్‌స్టాయ్ మార్గ్, సంసద్‌మార్గ్, జన్‌పథ్‌రోడ్డు, అవోక రోడ్డు, ఔటర్ సర్కిల్ కాన్నట్‌ప్లేస్, బాబా ఖరక్‌సింగ్‌మార్గ్, పండిట్ పంత్‌మార్గ్‌లలో వాహనదారులు వెళ్లవద్దని ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు.

# ఇకపై వర్సిటీల్లో విశిష్టనిపుణులు

### ఉన్నత విద్యాసంస్థల్లోను వీరి తాత్కాలిక సేవలు
### యుజిసి కమిటీ సమావేశంలో ఆమోదం

**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యాసంస్థల్లో తాత్కాలిక ప్రాతిపదికన విశిష్ట నిపుణులను నియమించుకునే ప్రతిపాదన అమలుకు వస్తోంది. ఈ కొత్తకేటగిరీకింద ఫ్యాకల్టీ సభ్యులుగా నిపుణులను నియమించుకునే వెసులుబాటును యుజిసి కల్పిస్తోంది. గడచిన వారంలో యుజిసికి చెందిన 560 వ సమావేశంలో ఈనిర్ణయం ఆమోదం పొందింది. ఇందుకు సంబంధించి ప్రాక్టీస్ ఆఫ్‌ప్రొఫెసర్స్ పేరిట కొత్తస్కీం వచ్చేనెలలో నోటిఫై అవుతుందని అంచనా. ఇంజనీరింగ్, సైన్స్, మీడియా, సాహిత్య, వ్యవస్థాపకత, సామాజిక శాస్త్రాలు, ఫైన్ ఆర్ట్స్, సివిల్ సర్వీసెస్ సాయుధ దళాల వంటి రంగాలకు చెందిన నిపుణులు నియామకానికి అర్హులు. కనీసం 15 సంవత్సరాలు సేవ లేదా అనుభవంతో వారు నిర్వహించిన వృత్తి లేదా ప్రాక్టీలో నైపుణ్యాన్ని నిరూపించుకున్నవారు సీనియర్‌స్థాయిలో, ప్రాక్టీస్ ఆఫ్ ప్రొఫెసర్లకు అర్హులు.

వారికి బదులుగా విశిష్టమైన వృత్తిపరమైన అనుభవం ఉన్నట్లయితే ఈస్థానానికి అధికారిక విద్యార్హతలను కూడా నిబంధనగా అమలు చేయరని రాబోయే విద్యాసంవత్సరంనుంచే ఈ విశిష్ట నిపుణుల నియామకాలు అమలుకువస్తాయని యుజిసి వెల్లడించింది. ప్రొఫెసర్ స్థాయిలో అధ్యాపకుల నియా మకంకోసం నిర్దేశించిన ఇతర అర్హతా ప్రమాణాలు కూడా వీరికి వర్తించవు. వాటినుంచి మినహాయింపు ఉం టుంది. ఉన్నతవిద్యాసంస్థలకు మంజూరయిన పోస్టుల్లో ఈ విశిష్టనిపుణుల నియామకాలు పదిశాతానికి మించకూడదు. అధ్యాపకులు మూడు విభాగాల్లో ఉంటారు. పరిశ్రమల ద్వారా నిధులు పొందే ప్రాక్టీస్‌ప్రొఫెసర్లు, వారి స్వతంత వనరులనుంచి ఉన్నతవిద్యాసంస్థల నుంచి నిధులు పొందేవారు, గౌరవ ప్రాక్టీస్‌ప్రొఫెసర్లు మూడు కేటగిరీల్లో ఉంటాయి. వీరి నియామకాలు రెగ్యులర్ ఫ్యాకల్టీ పోస్టులనుంచి ఎలాంటి ప్రభావం ఉండదని బోధనావృత్తిలో ఉన్నవారికి, పనిచేసి లేదా చేస్తున్న,పదవీ విరమణచేసిన వారికికూడా ఈపథకం వర్తించదని యుజిసి మార్గదర్శకాలు రూపొందించింది. నియామకం ఇచ్చినసంస్థలో గరిష్టంగా మూడేళ్లకుపైబడి మించకూడదని తెలింది.అసాధారణమైన సందర్భాల్లో ఒకసంవత్సరం పొడిగించే అవకాశం ఉంటుంది. మొత్తం సేవలు ఎట్టిపరిస్థితుల్లోనూ నాలుగు సంవత్సరాలకు మించకూడదని తెలింది. కోర్సులు, పాఠ్యాంశాల అభివృద్ధి రూపకల్పనలో వీరు భాగస్వాములవుతారు. సంస్థాగత విధానాలకోసం కొత్తకోర్సులను పరిచయంచేయడం, ఉపన్యాసాలు,కొత్త ఆవిష్కరణలు కొత్తప్రాజెక్టుల్లో విద్యార్థులను ప్రోత్సహించడం




వంటివి వీరి ప్రధాన విధులుగా ఉంటాయి. వర్సిటీల ఉపకులపతులు, డైరెక్టర్లు, ప్రాక్టీస్ ఆఫ్ ప్రొఫెసర్‌పదవులకు ప్రముఖ నిపుణులనుంచి నామినేషన్లకు ఆహ్వానించవచ్చు.

వారు తమ దరఖాస్తులను సవివరమైన బయోడేటా, ఉన్నతవిద్యాసంస్థకు అందించే సహకా రంపై సంక్షిప్త నివేదికలుతో ఉపకులపతులకు పం పించవచ్చు. వీరి అభ్యర్థనలను వర్సిటీ లేదా ఉన్నత విద్యాసంస్థలోని ఇద్దరుసభ్యులు,ఒక బయటి నిపుణుడు ఉన్న కమిటీ పరిశీలనచేసి ఆమోదం తెలుపుతుంది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 9,531, మృతులు 36

### దేశంలో మొత్తం బాధితులు 4,43,48,960

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు22:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 9,531కేసులు నమోదయ్యాయి.36మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనాబారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,43,48,960కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తంబాధితుల్లో ఇప్పటి వరకు 4,37,23,944మంది కోలుకోగా 97,648మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటివరకు దేశంలో కరోనాతో మృతి చెందినవారిసంఖ్య 5,27,368కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.59శాతంగాఉంది.దేశంలో కరోనాకారణంగా మరణాలరేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 80,84,383కి చేరగా, 79,24,547మందివరకు కోలుకున్నారు.1,48,195మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనాపాజిటీవ్ కేసుల సంఖ్య 67,44,387కి చేరింది. అందులో 66,65,823మంది కోలుకున్నారు. 70,713 మంది మరణించారు.కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,40, 831కి చేరింది. అందులో 39,90,113 మంది కోలుకున్నారు.40,210మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితులసంఖ్య 35,63,322కి చేరింది. అందులో 35,19,342 మంది కోలుకున్నారు. 38,033 మంది మరణించారు.

# ప్రతి పదిలక్షల జనాభాలో 77వేల మందికి కరోనా

### • ప్రపంచంలో 60.12కోట్లమందికి వైరస్ • 64.72 లక్షలమంది మృతి



**జెనీవా, ఆగస్టు 22:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరుగుతున్నాయి. ప్రతి పదిలక్షల మందిలో 77,128 మందికి కరోనా సోకుతుంటే వారిలో 830.3 మంది చనిపోతున్నారు. సోమవారం నాటికి ప్రపంచదేశాల్లో 60.12 కోట్లమందికి కరోనాసోకి 64.72 లక్షలమంది చనిపోయారు. మరో 43,912 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 57.56 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.91 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనాబాధితులు 21.89 కోట్లమందివరకూ ఉంటే వారిలో 18.95 లక్షలమంది చనిపోయారు. మరో 9409మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.29 కోట్లకుపైగా నమోదుకాగా మరో 50.51 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో కొట్టుమిట్టాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 11.32 కోట్లకుపైగా నమోదుకాగా మరో 15.17 లక్షలమంది చనిపోయారు. మరో 9608 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.రికవరీలు 10.66 కోట్లకుపైగా నమోదుకాగా మరో 50.85 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.02 కోట్లమందికిపైగా కరోనాబాధితులుంటే వారిలో 14.61 లక్షలమంది చనిపోయారు. మరో 13,215 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 17.13 కోట్లకుపైగా నమోదుకాగా మరో 73.65 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికాదేశాల్లో మొత్తం 6.33 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.23 లక్షలమంది చనిపోయారు. మరో 10,550 మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 6.11 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8.88 లక్షలమందిఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లమందికి కరోనాసోకి వారిలో 2,57,285 మంది చనిపోయారు. రికవరీలు 1.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,02,353 మందిపరిస్థితి ఆందోళనగానే ఉన్నట్లు తేలింది. ఇక 19 ద్వీపకల్ప దేశాలపరంగాచూస్తే మొత్తం 1.20 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 18,757 మందిచనిపోయారు. రికవరీలు 1.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,82,584 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.

# భారత్‌లో కీలక నేతపై ఆత్మాహుతి దాడికి కుట్ర




## రష్యాలో పట్టుబడిన ఐఎస్ బాంబర్

**మాస్కో, ఆగస్టు 22:** భారత్‌లోని ఉన్నతస్థాయి రాజకీయ నాయకుడిపై ఆత్మాహుతి బాంబుదాడికి పాల్పడేందుకు శిక్షణపొందిన ఒక ఐసిస్ ఉగ్రవాదిని రష్యా అధికారులు పట్టుకున్నారు. మధ్య ఆసియా దేశం అయిన రష్యాలో ఈ ఉగ్రవాదిపట్టుబడటం వెనుక మహ్మద్‌ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకే అత్యున్నతస్థాయి నేతను హత్యచేయాలని ఆత్మాహుతి శిక్షణ పొందినట్లు తేలింది. దేశంలోని టాప్ నిఘా వ్యవస్థ ఎఫ్ఎస్‌బి ఉగ్రవాదిని అదుపులోకి తీసుకున్నట్లు ప్రకటించింది. రష్యా ఫెడరల్ సెక్యూరిటీ సర్వీస్ బోర్డు వివరాలప్రకారంచూస్తే ఏప్రిల్‌నుంచి జూన్ మధ్య కాలంలో ఉగ్రదాడి నిర్వహించేందుకుగాను ఈ విదేశీ ఉగ్రవాదికి శిక్షణ ఇచ్చారని టర్కీ ప్రభుత్వ వార్తా సంస్థ టాస్ వెల్లడించింది. అదుపులోకి తీసుకున్న ఉగ్రవాది మధ్య ఆసియా దేశానికి చెందినవాడని, భారత్‌లోని పాలనలో ఉన్న అధికార పార్టీలో అత్యున్నతస్థాయి వ్యక్తిని హత్యచేసేందుకు ఆత్మాహుతి బాంబరుగా మారినట్లు ఎఫ్ఎస్బీ వెల్లడించింది. టెలిగ్రామం మెసెంజర్ ఖాతాలద్వారా ఈ సైద్ధాంతిక ఉగ్రవాది వ్యవహారం మొత్తం వెలుగులోకి తెచ్చారు. ఇస్తాంబుల్‌లో ఐసిస్‌ప్రతినిధితో పలు సార్లు ఈతడు కలుసుకున్నట్లు ఎఫ్ఎస్బీ పౌరసంబంధాల అధికారి తెలిపారు. ఐఎస్ చీఫ్ ఆదేశాలమేరకు తాను రష్యాకు వెళ్లాలని చెప్పారని, భారత్‌కువెళ్లేందుకు అవసరమైన పత్రాలు సాధించిన తర్వాత భారత్‌కువెళ్లి అక్కడ ఉగ్రచర్యల్లోకి ప్రవేశించాలని చీఫ్ ఆదేశాలు అందినట్లు తెలిపారు. మహ్మద్ ప్రవక్తను కించపరిచిన భారత్‌లోని అత్యున్నతస్థాయి నేతను హత్యచేసేందుకు తాను భారత్‌కు వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు తెలిపాడు. ఇంటరాగేషన్ చేస్తున్న విడియోను రష్యా సిపిఆర్ సోమవారం విడుదల చేసింది. ఇందుకోసం తనకు ప్రత్యేకశిక్షణ కూడా ఇచ్చారని, శిక్షణ తర్వాతనే తాను రష్యాకు వచ్చానని, అక్కడినుంచి భారత్‌కు వెళ్లేందుకు కార్యాచరణ ప్రారంభించినట్లు తెలిపారు. బిజెపి అధికారప్రతినిధి నుపుర్ శర్మ పార్టీ ఢిల్లీ విభాగంలో పనిచేసే నవీన్‌జిందాల్‌ను పార్టీ హైకమాండ్ సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. అత్యంతక్రూరమైన ఐసిస్, అనుబంధ సంఘాలు ఇరాక్, సిరియాల్లో అనేక దాడులకు బాధ్యత వహించిన సంఘాలను భారత్‌లోను చట్టవ్యతిరేక సంస్థలుగా నిషేధం విధించారు. హటాత్తుగా సోవియట్ ఎఫ్ఎస్బీ అధికారులు చేసిన ప్రకటనతో ఇపుడు భారత్‌లోని ప్రధాన నగరాల్లో భద్రతను మరింత కట్టుదిట్టంచేసారు.

## బీహార్ సిఎం నితీష్‌కు షాక్.. దాడి చేసిన 13 మంది అరెస్ట్

**పాట్నా, ఆగస్టు 22:** బీహార్‌లో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. బీహార్ సిఎం నితీష్ కుమార్‌కు తృటిలో చేదు అనుభవం తప్పింది. సిఎం కాన్వాయ్‌పై దాడి జరిగిన ఘటన రాష్ట్రంలో హాట్



టాపిక్‌గా మారింది. ఈ ఘట నలో పోలీసులు 13 మందిని అరెస్ట్ చేశారు. పూర్తి వివరాలిలా ఉన్నాయి. బీహార్‌లో ఇటీలే మహాఘట్ కూటమితో కొత్త ప్రభుత్వం ఏర్పడిన సంగతి విదితమే. కాగా సిఎం నితీష్ కుమార్ సోమవారం గయా పట్టణంలో పర్యటించాల్సి ఉంది. ఈ పర్యటనలో భాగంగా నితీష్ కుమార్, గయాకు హెలీకాప్టర్‌లో వెళ్లగా, లోకల్‌గా తిరిగేందుకు ఆయన కాన్వాయ్ అక్కడికి బయలుదేరింది. ఈ నేపథ్యంలో పాట్నా-గయా హైవేపై సంచలన ఘటన చోటు చేసుకుంది. అక్కడ కొందరు వ్యక్తులు నిరసనలు తెలుపుతున్నారు. గౌరీచక్ ప్రాంతానికి చెందిన వ్యక్తి కొద్దిరోజులుగా తప్పిపోవడం ఆ తర్వాత శవమై కనిపించడంతో కలకలం మొదలైంది. ఈ ఘటనలో పోలీసుల వైఖరిని నిరసిస్తూ వారుఆందోళనలు చేస్తున్నారు. ఇదే సమయంలో సిఎం కాన్వాయ్ అటుగా రావడంతో నిరసనకారులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో కోపోద్రి క్తులైన యువకులు కార్లపై రాళ్ల విసిరారు. దీంతో కాన్వాయ్‌లోని నాలుగు కార్ల అద్దాలు ధ్వంసమయ్యాయి. కాగా వారి దాడి సందర్భంగా సిఎం కారు లో లేకపోవడం, ఎవరికీ గాయాలు కాకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. కాన్వాయ్‌పై దాడికి సంబంధించిన సమాచారం అందిన వెంటనే స్థానిక పోలీసు అధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. నిరసనకారులను చెదరగొట్టి కాన్వాయ్‌ను అక్కడి నుంచి పంపించారు. తాజాగా ఈ ఘటనతో సంబంధం ఉన్న 13 మంది నిందితులను పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు. ఇక సిఎం కాన్వాయ్‌పై దాడి ఘటన బిజెపి అనుకూలంగా మారింది. ఈ క్రమంలో బిజెపి నేతలు స్పందిస్తూ బీహార్‌లో మళ్లీ అక్రమార్కుల రోజులు వచ్చాయని చెప్పడానికి ఇదే నిదర్శనమని పలువురు పేర్కొన్నారు.

## ఢిల్లీ వారణాసి బుల్లెట్‌రైల్‌ప్రాజెక్టుపై చేతులెత్తేసిన రైల్వే!

### హైవే-2లో అనేక వంపులున్నాయని వెల్లడి

**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** దేశరాజధాని ఢిల్లీనుంచి ప్రముఖ పుణ్యక్షేత్రం, ప్రధానిమోడీ సొంత నియోజకవర్గం అయిన వారణాసికి ప్రతిపాదించిన బుల్లెట్‌రైలు ప్రాజెక్టుపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఈప్రాజెక్టుసాధ్యాసాధ్యాలపై రూపొందించిన నివేదికను రైల్వేబోర్డు తిరస్కరించింది. ఆమార్గంలో అనేక వంపులున్నాయని, అలాంటి మార్గంలో 350 కిలోమీటర్ల వేగంతో బుల్లెట్‌రైలు నడపడం అసాధ్యమని తేల్చిచెప్పింది. రైల్వేబోర్డు కార్యదర్శి ఆర్ఎన్‌సింగ్ నేతృత్వంలో బుల్లెట్‌రైలు ప్రాజెక్టుపై గత వారం నిర్వమించిన సమీక్ష సమావేశంలో ఈనిర్ణయం వెలువడింది. ఢిల్లీ వారణాసి మార్గంలో 800 కిలోమీటర్లకు పైగా పొడవైన మార్గంలో బుల్లెట్‌రైలు కారిడార్‌ను నిర్మించాలన్న ప్రతిపాదనలు వచ్చాయి. ఈ ప్రాజెక్టును సాధ్యాసాధ్యాల అధ్యయన నివేదికనునేషనల్ హైస్పీడ్ రైల్ కార్పొరేషన్‌తాజాగా అందచేసింది. నేషనల్ హైవే2 పొడవునా చేపట్టాలని, భూసేకరణ సులువు కావడంతోపాటు నిర్మాణ వ్యయం తగ్గు



తుందని తన నివేదికలో వెల్లడించింది. గత వారం జరిగిన సమావేశంలో చర్చజరిగింది. ఎన్‌హెచ్2 గుండా అనేక చోట్ల మలుపులున్నాయని, అలాంటి మార్గంలో 350 కిమీ వేగంతో రైలు నడపలేమని సమా వేశంలో వెల్లడించారు. ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్న ముంబయి అహ్మ దాబాద్ బుల్లెట్‌ప్రాజెక్టుపై రైల్వే బోర్డు ప్రస్తుతం దృష్టిపెట్టింది. ప్రాజెక్టు ఆల స్యం కారణంగా ఇప్పటికే అంచనా వ్యయం 1.50 లక్షలకోట్లకు చేరిందని అధికారులు చెపుతున్నారు. హైస్పీడ్ కారిడార్ నిర్మాణానికి ఒక్కోకిలో మీటర్‌కు రూ.200 కోట్లు ఖర్చవుతుంది. ఈక్రమంలోనే సెమీ హైస్పీడ్ రైళ్ల వందేభారత్ రైళ్లను నడపడం మంచిదని రైల్వేబోర్డు అభిప్రాయపడుతోంది. 160 నుంచి 200కిలోమీటర్ల వేగంతో నడిచే ఈ రైళ్లురాబోయే మూడేళ్లకాలంలో వివిధ మార్గాల్లో 400 వరకూ అందు బాటులోకి రానున్నాయి.

## పాక్ మాజీ ప్రధానికి ఊహించని షాక్..

**ఇస్లామాబాద్,ఆగస్టు 22:** పాకిస్థాన్‌మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ఏ క్షణంలోనైనా అరెస్ట్‌కావచ్చు. ఉగ్రవాద నిరోధకచట్టం కింద ఇమ్రాన్‌ఖాన్‌పై అరెస్ట్ వారెంట్ జారీ చేశారు.ఆగస్టు 20నఇమ్రాన్‌ఖాన్ ఐజిని, జడ్జీని బెదిరించారని ఆ తర్వాత ఇమ్రాన్‌పై కేసు నమోదైంది. అయితే



పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్(పిఐటి) నాయకులు సోమవారం తెల్లవారు జామున కూడాఈ హెచ్చరికలు జారీచేశారు. ఆగస్టు 20న ఇస్లామాబాద్‌లో జరిగినర్యాలీలో ఇమ్రాన్‌ఖాన్ దేశ వాతావరణాన్ని చెడగొట్టేందుకు ప్రయత్ని స్తున్నారని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేందుకు కుట్ర పన్నారని ఆరోపించారు. అంతేకాకుండా ఇస్లామాబాద్ ఐజి సహా పలువురు పోలీసు అధికారులను బెదిరిస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. అంతకుముందు దిన నివేదిక ప్రకారం, మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను ఎప్పుడైనా అరెస్టు చేయవచ్చు. లేదంటే గృహ నిర్బంధంలోనైనా ఉంచవచ్చు.

## కేంద్ర మంత్రి అరెస్టు కోరుతూ సరిహద్దుల్లో నిర్బంధం

**లక్నో, ఆగస్టు 22:** యుపిలోని లఖీంపూర్ ఖేరీలో గతేడాది రైతుల్ని కారుతో తొక్కించిన కేంద్ర మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు ఆశిష్ మిశ్రాను అరెస్టు చేసి జైలుకు పంపినా బాధిత కుటుంబాలకు మాత్రం న్యాయం జరగలేదు. దీంతో సదరు కుటుంబాలు ఇప్పటికీ పరిహారం అందక ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో రైతులు మరో సారి ఛలో ఢిల్లీకి పిలుపునిచ్చారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సోమవారం నిరసనలు చేపట్టాలని సంయుక్త కిసాన్ మోర్చా నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఢిల్లీ-యుపి సరిహద్దు సమీపంలోని ఘాజీపూర్‌లో నిరసన తెలుపుతున్న రైతులను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



## నిందితుడిపై దాడిచేసిన ముగ్గురు పోలీస్ అధికారుల సస్పెన్షన్

**అర్కన్సాస్(అమెరికా), ఆగస్టు 22:** ఒక నిందితుడిని అదుపులోకి తీసుకునే క్రమంలో ఆతడిని కిందపడేసి కొట్టిన విడియో సోషల్‌మీడియాలో వెలుగులోకి రావడంతో ముగ్గురు పోలీస్ అధికారులపై సస్పెన్షన్ వేటు పడింది. యుఎస్ఎటుడే వివరాలప్రకారం ఈ సంఘటన అర్కాన్సాస్‌లోని క్రాఫోర్డ్ కౌంటీలో జరిగింది. ముగ్గురు పోలీస్ అధికారులు అరెస్టుచేసిన వ్యక్తిపై కూర్చుని ఆతడిపై పిడిగుద్దులుకురిపించారు. ఆతని తలపై కొడుతూ నేలపైకి తలను అన్నిఅనేకసార్లు కొట్టడం కనిపించింది. వీరిలో ఒకరు ఆ వ్యక్తిని టార్గెట్‌గా చేసుకుని వీడియో తీస్తున్న మహిళను వెంటనే ఆపి వేయాలని హెచ్చరించారు. సోషల్‌మీడియాలో ఈసంఘటనపై నిరసన వెల్లువెత్తడంతో క్రాఫోర్డ్ కౌంటీ షరీఫ్ జిమ్మి దమాంటే ఈ సంఘటనలో పాల్గొన్న ఇద్దరు డిప్యూటీలు క్రాఫోర్డ్ కౌంటీ ఆఫీసులో విధుల్లో ఉన్నారని, మూడో అధికారి మల్‌బెర్రి పోలీస్‌శాఖలో ఉన్నట్లు తెలిపారు. ఈ ముగ్గురినీ సస్పెండ్‌చేసినట్లు షరీఫ్ ఆఫీస్ ప్రకటన విడుదల చేసింది. వెంటనే దర్యాప్తుచేయాలని పోలీసులను ఆదేశించింది. అలాగే మల్‌బరీ పోలీస్ చీఫ్ షానన్ గ్రెగోరి కూడా ఈ సంఘటనలో పాల్గొన్న అధికారిని శెలవుపై వెళ్లాలని ఆదేశించామని, దర్యాప్తు నివేదిక అందాకే చర్యలు తీసుకుంటామని చెప్పారు. అర్కాన్సాస్ గవర్నర్ హచిన్‌సన్ స్పందిస్తూ విడియో సాక్ష్యం ఆధారంగానే ఈసంఘటనపై దర్యాప్తుజరుగుతుందని వెల్లడించారు. ఆదివారం ఉదయం ఒక స్టోర్‌లోని వ్యక్తిని మరొక వ్యక్తి బెదిరిస్తున్నట్లు ఫిర్యాదు రావడంతో వెంటనే వెళ్లి చర్యలు చేపట్టినట్లు తేలింది. అనుమానితుడు రాండాల్ వర్సెస్టర్‌గా గుర్తించారు. కుత్తుక కోసేస్తానని కూడా బెదిరించినట్లు ఫిర్యాదులు అందాయని వారు చెప్పారు. నిందితుడితో అధికారులు ముందు శాంతియుతంగా చర్చలుజరిపారని, అయితే నిందితుడు ముగ్గురు అధికారుల్లో ఒకరిపై దాడికి ప్రయత్నించాడని, అధికారులు ప్రతిఘటించే క్రమంలో ఆతడిపై చేయిచేసుకో వాల్సి వచ్చిందని పోలీస్ అధికారులు తెలిపారు. నిందితుడు వర్సెస్టర్‌ను స్థానికంగా ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్సచేయించారని, క్రాఫర్డ్ కౌంటీజైలుకు తరలించారని తెలిపారు. వర్సెస్టర్‌పై ప్రతిఘటించడం, లొంగిపోయేందుకు తిరస్కరించడం, నేరానికి పాల్పడే సామగ్రిని కలిగి ఉండటం, దౌర్జన్యంగా జొరబడటం, నేరపూరిత చర్యలకు పాల్పడటం, ఇతరులను బెదిరించడం రెండోస్థాయి హింసాత్మక ధోరణి అవలభించాడన్న అభియోగాలపై కేసు నమోదు చేసారు.

## నిరుద్యోగుల నిరసనపై అదనపు మేజిస్ట్రేట్ కండకావరం

### లాఠీతో అభ్యర్థిని చితకబాదిన వైనం



**పాట్నా,ఆగస్టు 22:** ఉపాధ్యాయపోస్టులకోసం దరఖాస్తుచేసుకున్న అభ్యర్థులపై పాట్నాపోలీసులు సోమవారం లాఠీఛార్జి చేసారు. ఉపాధ్యాయ నియామకాల్లో జరుగుతున్న జాప్యానికి నిరసనగా వీరంతా పాట్నాలో నిరసనప్రదర్శన నిర్వహించారు. పాట్నాఅదనపు జిల్లా మేజిస్ట్రేట్ కెకె సింగ్ స్వయంగా రంగంలోకి దిగి ఒక నిరసనకారుడిని పోలీసులవద్దనున్న లాఠీ తీసుకుని చితకబాదుతూ తన కండకావరాన్ని చూపించారు. నిరసనకారుల్లోంచి ఒక యువకుడిని లాగి కింద పడేసి పోలీసు లాఠీతో ఆతడిని కొడుతున్న విడియో సోషల్ మీడియాలో హల్‌చల్‌చేసింది. పోలీసులు నిరుద్యోగ అభ్యర్థులను చెదరగొట్టేందుకు జలఫిరంగులు కూడా ప్రయోగించారు. జిల్లా మేజిస్ట్రేట్ ఈ సంఘటనపై విచారణకు ఆదేశించారు. ఒక కమిటీని నియమించి సత్వర విచారణపూరి చేసి నివేదిక ఇవ్వాలని కోరారు. అదనపు జిల్లామేజిస్ట్రేట్ లాఠీతో నిరుద్యోగులపై విరుచుకుపడిన సంఘటనపై జిల్లామేజిస్ట్రేట్ అసంతృప్తి వ్యక్తం చేసారు. డిప్యూటి సిఎం తేజస్వి యాదవ్ కూడా ఈసంఘటనను తీవ్రంగా పరిగణించారు. ఇందుకు సంబంధించి బాధ్యులని తేలిన వారిపై కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు.

## బిజెపి ముందు తలవంచను: మనీశ్ సిసోడియా

**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** నూతన మద్యం విధానంలో అవకతవకలపై కేంద్ర దర్యాప్తు సంస్థల విచారణను ఎదుర్కొంటోన్న ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా ఓ కీలక విషయం వెల్లడించారు. బిజెపి నుంచి తనకు ఆఫర్ వచ్చిందని తెలిపారు. తనపై ఉన్న కేసుల్ని మూసివేసేందుకు ఆప్‌నువదిలి, బిజెపిలో చేరాలని కోరుతూ ఆ ఆఫర్‌పంపారన్నారు. కానీ నేనొక రాజ్‌పుత్‌ను. మహా రాణాప్రతాప్ వారసుడిని. నేను నా తలనైనానరుక్కుంటాను కానీ,అవినీతి కుట్రదారుల ముందు మాత్రం తలవం చను. నాపై పెట్టినవన్నీ తప్పుడు కేసులే.మీరు ఏంచేయాలనుకుంటే అదిచేసు కోండి. నాకొచ్చిన సందేశానికి ఇదే నా సమాధానం' అంటూ మనీశ్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.



## జయలలిత మృతిపై కీలక ప్రకటన చేసిన ఎయిమ్స్ వైద్యులు



**చెన్నై, ఆగస్టు 22:** తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత డెత్ మిస్టరీ ఎట్టకేలకు వీడింది. అపోలో ఆసుపత్రి తప్పేంలేదని, ఆమె తీసుకున్న కొన్ని రకాల ఆహారపదార్థాల వల్లే ఆరోగ్యం మరింత విషమించిందని స్పష్టం చేసింది ఎయిమ్స్. కేక్స్, స్వీట్లే ఆమె ప్రాణం తీశాయని స్పష్టం చేసింది ఎయిమ్స్ బృందం. అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన తర్వాత చికిత్స అందిస్తున్న సమయంలో ఆమె ద్రాక్ష, కేక్, స్వీట్లు తీసుకున్నారని, ఫలితంగా ఆమె ఆరోగ్యం మరింత క్షీణించిందని చెప్పారు. ఈ మేరకు జయలలిత మృతిపై కమిషన్‌కు ఎయిమ్స్ వైద్య బృందం మూడు పేజీల నివేదికను సమర్పించింది. అనారోగ్యంతో అపోలో ఆసుపత్రిలో చేరకముందే జయలలితకు బిపి, షుగర్, థైరాయిడ్ అధిక స్థాయిలో ఉన్నాయని ఎయిమ్స్ వైద్య బృందం తెలిపింది. అపోలో ఆసుపత్రిలో చేరడానికి ముందు ఆమె స్వీట్లు, కేక్, ద్రాక్షపళ్లను తిన్నారని ఆమె ఫ్యామిలీ డాక్టర్ శివకుమార్ వెల్లడించారు. 2016 సెప్టెంబర్ 28న ఆమె ఆరోగ్యం క్షీణించిందని, ఊపిరితిత్తుల సమస్య తలెత్తిందని వెల్లడించింది ఎయిమ్స్.అక్టోబర్7న ఆమెకు ట్రాక్టియోస్టమీ చికిత్సను ప్రారంభించారని తెలిపింది. అక్టోబరు 14 నుంచి లండన్ డాక్టర్ రిచర్డ్ బిలే, ఎయిమ్స్ వైద్యులు, అపోలో ప్రత్యేక వైద్యులు జయ కు చికిత్స అందించారని చెప్పింది. డిసెంబర్ 3వ తేదీ నాటికి జయ ఆరోగ్యం మరింత క్షీణించిందని, 4వ తేదీన శ్వాస తీసుకోవడానికి కూడా చాలా ఇబ్బంది పడ్డారని, దీంతో ఆమెకు ఎక్మో ఏర్పాటు చేసి 24 గంటల పటు పర్యవేక్షించారని పేర్కొంది. 5వ తేదీని ఆమె గుండె, మెదడు పనిచేయలేదని, ఆమె మృతి చెందారని చెప్పింది. జయకు అందించిన చికిత్సలో ఎలాంటి లోపం లేదని తన నివేదికలో స్పష్టం చేసింది.

## తీస్తాసెతల్వాద్ బెయిల్‌పిటిషన్‌పై 25కి విచారణ వాయిదా

**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** హక్కుల కార్యకర్త తీస్తా సెతల్వాద్‌కు బెయిల్‌మంజూరుపై గుజరాత్‌ప్రభుత్వం వివరణ ఇవ్వాలని సుప్రీం కోర్టు సోమవారం ఆదేశాలు జారీ చేసింది. 2002లో గుజరాత్‌లోజరిగిన అల్లర్లకేసుల్లో సాక్ష్యాలను తారుమారు చేసేందుకు ప్రయత్నించారన్న అభియోగంపై తీస్తా సెతల్వాద్‌ను గుజరాత్ పోలీసులు అరెస్టుచేసారు. సుప్రీంకోర్టు ముగ్గురుసభ్యుల బెంచ్ జస్టిస్ యుయు లలిత్ ఈ పిటిషన్‌ను విచరాణకు స్వీకరించింది. ఈ కేసును అత్యవసర విచారణకుసైతం అంగీకరించింది. సెతల్వాద్ తరపున ప్రముఖ సీనియర్ న్యాయవాది కపిల్‌సిబాల్, అపర్ణభట్‌లు తమ వాదనలు వినిపించారు. కోర్టు పిటిషనర్ వాదనలు విన్నతర్వాత కేసును ఈనెల 25వ తేదీకి వాయిదావేసి ఆరోజు విధిగా విచారణ కొనసాగిస్తామని హామీ ఇచ్చింది. విచారణప్రారంభంలోనే జస్టిస్ లలిత్ సిబాల్‌నుద్దేశించి ప్రశ్నిస్తూ బెంచ్‌లో తాను సభ్యునిగా కొనసాగడంలో ఏదైనా అభ్యంతరం ఉందా అని ప్రశ్నించారు. ఆయన గతంలో సోహ్రాబుద్దీన్‌షేక్ ఎన్‌కౌంటర్‌కేసులో వాదనలు వినిపించారు. తమకు ఎలాంటి అభ్యంతరాలు లేవని సిబాల్ స్పందించారు. ఆ తర్వాతనే విచారణప్రారంభించారు. సిబాల్ పోలీసులు నమోదుచేసిన ఎఫ్ఐఆర్‌పై తమ వాదనను వినిపిస్తూ జకియాజాఫ్రికేసులో సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ఆ తీర్పులో ఉన్న వ్యాఖ్యలను అప్పగించినట్లుగా ఉందని, పిటిషనర్‌పై అంతకుమించి ఆరోపణలు లేవని వెనువెంటనే ఆమెను కస్టడీలోకి తీసుకున్నారని ఆరోపించారు.

# సీమ విద్యుత్ రైలు మార్గాలప్రాజెక్టులకు గ్రహణం

- రైల్వే శాఖ, ఎపి ట్రాన్స్‌కో చెల్లించిన డిపాజిట్లు రూ.47.78 కోట్లు ఏమయ్యాయి?
- డిపాజిట్లు చెల్లించి యేళ్లు గడుస్తున్నా ఊసే ఎత్తని రాష్ట్ర ట్రాన్స్‌కో
- రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్ ముఖ్యమంత్రి జగన్‌కు లేఖ రాసినా ఫలితం శూన్యం
- రాబోయే రోజుల్లో పెరగనున్న రైళ్ల రద్దీ-ఆందోళనలో రైల్వే సిబ్బంది

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 22 ప్రభాతవార్త:** దేశప్రధానమంత్రి నరేంద్రమోదీ, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ల ఆదేశాల మేరకు 2024 నాటికి దేశ వ్యాప్తంగా వందశాతం విద్యుదీకరణ లక్ష్యాన్ని సాధించడమే లక్ష్యంగా ప్రస్తుతం రైల్వేశాఖ పూర్తి నిబద్ధతతో పనిచేస్తుంది. రైల్వే అనుబంధ సంస్థలైన కేంద్ర విద్యుదీకరణ సంస్థ (కోర్), రైల్ వికాస్ నిగామ్ లిమిటెడ్ (ఆర్‌విఎన్‌ఎల్)లు దక్షిణ మధ్య రైల్వే జోన్, గుంతకల్లు డివిజన్‌పరిధిలో విద్యుదీకరణ ప్రాజెక్టు పనులను దశల వారీగా చేపట్టి ఈ మధ్యే వందశాతం లక్ష్యాన్ని పూర్తి చేశారు. ఈ మధ్య కాలంలో రాయల సీమ జిల్లాల పరిధిలోని, ధర్మవరం-పాకాల సెక్షన్‌లో 250 రూట్ కిలోమీటర్లు, నంద్యాల-ఎర్ర గుంట్ల సెక్షన్‌లో 125 ఆర్‌కెఎంలు, డోన్-కర్నూలు సెక్షన్‌లో 50 ఆర్‌కెఎంల మేర పూర్తి చేశారు.


No. 2021/RE/250/2

Hon'ble Chief Minister ji,

India has committed to Net Zero Carbon Emission by 2070. Railways will contribute to this National goal by electrifying its network. Your kind intervention was sought for early completion of transmission lines vide DO letter no. 2019/RE/250/2 dated 22.12.2020.

The status of projects is annexed. Early completion of transmission lines will contribute to achieve environment friendly transportation.

Grateful for your kind intervention in expediting work on transmission line projects. Please do not hesitate in reaching out to me for any support needed for this national goal.

With highest regards,

Ashwini Vaishnaw

DA: as above

Shri Y. S. Jagan Mohan Reddy
Hon'ble Chief Minister
Andhra Pradesh
Building #1, 1st Floor, A.P. Secretariat
Velagapudi, Guntur, Andhra Pradesh

**ఇదిలా ఉండగా..** మహబూబ్‌నగర్-డోన్ సెక్షన్ శెట్టిపల్లి గ్రీన్ సబ్ స్టేషన్ నుంచి వెల్దుర్తి రైల్వేట్రాక్షన్ సబ్ స్టేషన్ వరకు 6.61 కిలోమీటర్ల పొడవుగల ట్రాక్షన్ లైన్ విద్యుత్ సరఫరా వ్యవస్థ నిర్మాణానికై కోర్ సంస్థ రూ.15.26 కోట్ల రూపాయలను డిడి (సెంటర్ :053961, తేది 09/07/2019) రూపేణా డిపాజిట్ చెల్లించింది.

-నంద్యాల-ఎర్రగుంట్ల సెక్షన్లలో విద్యుత్ రైలు మార్గానికి సంబంధించి ముదిగేడు గ్రిడ్ సబ్ స్టేషన్ నుంచి కోయిలకుంట్ల రైల్వేట్రాక్షన్ సబ్ స్టేన్‌కు 6 కిలోమీటర్ల పొడవుగల ట్రాక్షన్ లైన్ నిర్మాణానికై రూ.7.12కోట్ల రూపాయల కోర్ సంస్థ, డిడి నెంబర్ 054433, తేది 28/11/2019) రూపేనా డిపాజిట్ చేసింది.

- ధర్మవరం-పాకాల సెక్షన్‌లో, మదనపల్లి గ్రిడ్ సబ్‌స్టేషన్ నుంచి కురబలకోటకు 6 కిలోమీటర్ల పొడవుగల ట్రాక్షన్ లైన్‌నిర్మాణానికై రూ.10.61 కోట్ల రూపాయలను కోర్ సంస్థ (ఆర్‌టిజిఎస్, యుటిఆర్ నెంబర్ 108352470, తేది 22/04/2020)న ఎపి ట్రాన్స్‌కోలో డిపాజిట్ చేసింది.

- ధర్మవరం-పాకాల సెక్షన్‌లోనే కొత్తపల్లి గ్రిడ్ సబ్ స్టేషన్ నుంచి కాళసముద్రంకు 17 కిలోమీటర్ల పొడవుగల ట్రాక్షన్ లైన్ నిర్మాణానికై కోర్ సంస్థ రూ.14.79 కోట్ల రూపాయలను ఆన్‌లైన్‌లో (ఆర్‌టిజిఎస్, యుటిఆర్ నెంబర్ 005531191 , తేదీ 13/08/2020)న మొత్తం 47.79 కోట్లరూపాయలు అంచనా వ్యయాన్ని డిపాజిట్‌లను చెల్లించింది. రైల్వే యంత్రాంగం విద్యుదీకరణను పూర్తి చేసింది. వాటి విద్యుత్ సరఫరాకై రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన ఎపి ట్రాన్స్‌కోకు రూ.47.78 కోట్ల రూపాయల డిపాజిట్లను సైతం చెల్లించి ఏళ్లు గడుస్తున్నా ఎపి ట్రాన్స్‌కో నుంచి స్పందన లేకపోవడం శోచనీయం. రైల్వే శాఖ చెల్లించిన ఈ డిపాజిట్ నిధులను ఏమైనా మల్లించారా..? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కాగా హైదరాబాద్ రైల్వే డివిజన్ పరిధిలోని వెల్దుర్తి ఆర్‌టిఎస్‌ఎస్‌కు, గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని రంగాపురం ఆర్‌టిఎస్‌ఎస్ నుంచి 25 కెవి విద్యుత్ సరఫరాను రైళ్లకు అంతరాయం కలుగకుండా సర్దుబాటు చేస్తు ఎలాగోలా నెట్టుకొస్తున్నారు. ప్రస్తుతం మహబూబ్‌నగర్-గద్వాల మధ్య జరుగుతున్న విద్యుదీకరణ పనులు రానున్న ఏప్రిల్‌లో పూర్తి కానున్నాయి. ఈ పనులు పూర్తైతే హైదరాబాద్-డోన్‌ల మధ్య రైల్వేసంఖ్య మరింతగా పెరుగుతుంది. కేవలం స్థానిక రైళ్లే కాకుండా, జాతీయ స్థాయి రైళ్లు సరుకు రవాణా రైళ్ల సంఖ్య సైతం పెరిగే అవకాశం ఉంది. రైల్వే ఉన్నతాధికారులు ఈ విషయాలన్నింటిని, రైల్వే బోర్డు దృష్టికి తీసుకెళ్లడం, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సత్వరం స్పందించి, ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని పేర్కొంటూ ఈ ఏడాది ఫిబ్రవరి 09న లేఖ రాశారు. కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ రాసిన ఈ లేఖకు కడా ఇంత వరకు ఎలాంటి ప్రత్యుత్తరం కూడా లేదని రైల్వే వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ విషయంలో జోక్యం చేసుకుని రాయల సీమ జిల్లాల పరిధిలోని వెల్దుర్తి, కోయిలకుంట్ల, కాళ సముద్రం, కురబలకోట రైల్వే ట్రాక్షన్, సబ్‌స్టేషన్లకు, ఆయా గ్రిడ్ సబ్ స్టేషన్ల నుంచి విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు-2023ను
# విజయవంతం చేయాలి
### రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్నాథ్



**సచివాలయం, ఆగస్టు 22, ప్రభాతవార్త :** వచ్చే ఏడాది విశాఖపట్నంలో నిర్వహించనున్న ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు-2023ను విజయవంతం చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని రాష్ట్ర పరిశ్రమలు, మౌలికసదుపాయాలు,పెట్టుబడులు మరియు వాణిజ్యం ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అధికారులను ఆదేశించారు.ఈ సదస్సు నిర్వహణపై సోమవారం అమరావతి సచివాలయంలో పరిశ్రమల శాఖ సమావేశ మందిరంలో సిఐఐ ప్రతినిధులతోపాటు పలు ముఖ్యమైన శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలతో మంత్రి ప్రాధమిక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ఉన్న అవకాశాలు,వనరులకు అనుగుణంగా ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడిదారులను పెద్దఎత్తున ఆకర్షించేందుకు ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సును వచ్చే ఏడాదిలో నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారన్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న జాతీయ, అంతర్జాతీయ కంపెనీల విస్తరణపై కూడా అధికారులు ప్రత్యేకదృష్టి సారించాలన్నారు. సదస్సుకు ప్రత్యేక అంబాసిడర్‌ను నియమించుకోవాల్సిన అవసరం లేదని,అపాచీ,కియా, హీరో, బ్రాండిక్స్ తదితర జాతీయ,అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులనే పరిశ్రమల ప్రమోటర్లుగా వినియోగించుకోవాలని వారి అభిప్రాయాలతో వాయిస్ రికార్డును,వీడియోలను రూపొందించి విస్తృత ప్రచారానికి ఉపయోగించుకోవాలన్నారు.ఈ పెట్టుబడుల సదస్సు లక్ష్యాలు,ప్రయోజనాలు ప్రతిబింబించే విధంగా అనుభవజ్ఞుడైన కన్సల్‌టెంట్ ద్వారా లోగోను మరియు థీమ్‌ను రూపొందించేందుకు చర్యలు చేపట్టాలని పరిశ్రమ శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు.


దక్షిణ కొరియా క్రైస్ట్ డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్ క్వాన్‌తో మిట్స్ కళాశాల చీఫ్ సైన్‌టిఫిక్ అధికారి ఈశ్వర్ సమావేశమైన దృశ్యం

# మిట్స్‌లో శాటిలైట్ పరిశోధనా కేంద్రంకు మార్గం సుగమం
### దక్షిణ కొరియా క్రైస్ట్ సహాయ సహకారాలు

**కురబలకోట, ఆగస్టు 22 ప్రభాతవార్త :** అన్నమయ్య జిల్లా మదనపల్లెకు సమీపంలోని అంగళ్ళు వద్ద ఉన్న మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శాటిలైట్ పరిశోధనా కేంద్రం ఏర్పాటుకు మార్గం సుగమం అయ్యింది. దక్షిణ కొరియాలోని పరిశోదనలో అగ్రగామిగా పేరుపొందిన కొరియా అడ్వాన్స్‌డు ఇన్స్యూట్‌ఆఫ్ టెక్నాలజి (క్రైస్ట్)తో తమ కళాశాలతో కలసి పరిశోధనలు చేయడానికి సంసిద్దత వ్యక్తపరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. తమ కళాశాల తరపున కళాశాల చీఫ్ సైన్‌టిపిక్ అధికారి డాక్టర్ ఈశ్వర్, క్రైస్ట్ డైరెక్టర్ జనరల్ ప్రొపెసర్ క్వాన్‌తో కలసి సమావేశమై చర్చించినట్లు ఆయన తెలిపారు. కళాశాలలో త్వరలో స్థాపించనున్న శాటిలైట్ పరిశోదన గురించి ఆయనకు వివరించడం జరిగింది. క్రైస్ట్ సంస్థ తరపున అందుకు కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తామని ప్రొపెసర్ క్వాన్ అంగీకారం తెలిపారన్నారు. మిట్స్ కళాశాల, కొరియా క్రైస్ట్‌ల మధ్య పరిశోదనల అభివృద్ధికి కావాల్సిన సాంకేతిక, అధ్యాపకులు, విద్యార్థులకు పరిశోదనలో కావాల్సిన కార్యక్రమాలను సైతం అందజేస్తామని వారు సముఖత వ్యక్తపరిచినట్లు తెలిపారు. ఈ చర్చల్లో శాటిలైట్ టెక్నాలజి చీఫ్ శాస్త్రవేత్త డాక్టర్ ర్యూ పాల్గొన్నారు.

# ఢిల్లీ చేరిన మాధవ్ డర్టీ పిక్చర్ పంచాయితీ
### రాష్ట్రపతిని కలవనున్న అఖిలపక్ష మహిళా నేతలు

**పెనుకొండ, ఆగస్టు 22 ప్రభాతవార్త:**.దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ న్యూడ్ వీడియో వ్యవహారంపై రచ్చ జరుగుతున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో రాష్ట్ర అఖిలపక్ష మహిళా నేతలు ఢర్టీ పిక్చర్ వ్యవహారం ఢిల్లీకి తీసుకెళ్లారు. సోమవారం అఖిల పక్ష మహిళా నేతలు ఈ వ్యవహారంపై రాష్ట్రపతి ద్రౌపతి ముర్మాను కలవనున్నట్లు అఖిలపక్ష మహిళా నేతలు ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలపై దేశంలో ఎక్కడా లేని దారుణాలు చోటుచేసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. 60 ఏళ్ల నుంచి ఐదేళ్ల పిల్లల వరకు దారుణాలు జరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళల పరిస్థితి దారుణంగా ఉందని వారు వాపోయారు. ఇలాంటి దారుణాలకు ముఖ్య కారణం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని విమర్శించారు. దిశ చట్టమన్నారు. ఎక్కడా కూడా అమలు చేసిన పాపాన పోలేదని ఆరోపించారు.మహిళలను అసభ్యకరంగా మాట్లాడుతున్న ముఖ్యమంత్రి వెక్కిలిగా నవ్వడం బాధాకరమన్నారు. సభ్య సమాజం తలదించుకునేలా వ్యవహారించిన ఎంపి 14వ తేదిన జిల్లాకు వచ్చిన నేపథ్యంలో ఆయనకు ర్యాలీ సన్మానాలు చేయడం శోచనీయమన్నారు. అతను స్వాతంత్ర్య సమరయోధుడా..? లేక రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకొచ్చాడా..? అని వారు ప్రశ్నించారు. కులాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయాలు చేయడం ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి చెల్లుతుందన్నారు. ఇలాంటి ఎంపి పార్లమెంట్‌లో అడుగు పెడితే భారత రాజ్యాంగమే మహిళలకు అవమానం చేసినట్లు భావించాలన్నారు. ఎంపి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని రాష్ట్రపతి,, మహిళా కమిషన్‌ను కలుస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు దేశం పార్టీ మహిళా అద్యక్షురాలు వంగలపూడి అనిత, తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి జోత్స్నా, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ మహిళా వైస్‌ప్రెసిఎంట్ పద్మశ్రీసుంకర, ఉమెన్స్ రైట్ మహిళా ప్రెసిడెంట్ కీర్తి, ఆల్ ఇండియా డెమొక్రటీస్ ఉమెన్స్ అసోషియేషన్ ప్రెసిడెంట్, సిపిఐ పుణ్యవతి, ఎస్‌ఎఫ్‌ఐడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి రాణి, రాయలసీమ నుంచి తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ గుంటూరు మహిళా టిడిపి అధ్యక్షురాలు జయలక్ష్మి, తెలుగు దేశం స్టేట్ జనరల్ సెక్రెటరీ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



# ఆర్మీ జవాను ఆత్మహత్య
### కశ్మీర్‌లో ఘటన.. మృతుడు బాపట్ల జిల్లా చిన్నగంజాం వాసి


సూర్యప్రకాశ్‌రెడ్డి(ఫైల్), ములగానివారిపాలెం పోలీస్‌పికెట్ ఏర్పాట్లు చేసిన దృశ్యం

**ప్రభాతవార్త ప్రతినిధి - ఒంగోలు :** ఆర్మీలో క్లర్క్‌గా పనిచేస్తున్న బాపట్ల జిల్లా చిన్నగంజాం మండలంలోని ములగానివారిపాలెం గ్రామానికి చెందిన అక్కల సూర్యప్రకాష్‌రెడ్డి(25) శనివారం సాయంత్రం కశ్మీర్‌లో విధులు నిర్వహిస్తున్న చోటే ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామానికి చెందిన అక్కల స్వత నారాయణరెడ్డికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుని తల్లి అతని చిన్నతనంలోనే మరణించింది. కుమారుడైన అక్కల సూర్యప్రకాష్‌రెడ్డి 2018లో ఆర్మీలో క్లర్క్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ప్రస్తుతం కశ్మీర్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. గత నెలలో సెలవుపై వచ్చిన సూర్యప్రకాష్‌రెడ్డి ఆగస్టు 6న ఇంటి నుండి బయలు దేరి కశ్మీర్‌కి వెళ్లి విధుల్లో చేరాడు. ఆగస్టు 7వ తేదీన తన సొంత గ్రామానికి చెందిన యువతి తనని వేదింపులకు గురిచేశారని స్థానిక చిన్నగంజాం పోలీసు స్టేషన్‌లో సూర్యప్రకాష్‌రెడ్డి మీద కేసు నమోదు అయింది. అది ఇలా ఉండగా శనివారం సాయంత్రం 4గం.లప్రాంతంలో క్యాం పు పైపునకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సహచరులు గమనించి అధికారులకు తెలుపగా, వారు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. పోస్టుమార్టం అనంతరం ప్రత్యేక విమానంలో మృతదేహాన్ని బుధవారం ఉదయం విజయవాడ గన్నవరం చేర్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.గ్రామస్తులందరితో సరదాగా ఉండే యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడనే విషయం తెలియడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు జీర్ణించుకోలేకపోతున్నారు. మృతుడిపై కేసు నమోదు చేసిన యువతి ఇద్దరూ ఇరుగుపొరుగు వారు కావడంతో గత రెండు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారని ఇది నచ్చని యువతి తల్లిదండ్రులు ఒత్తిడి మేరకు యువతితో అక్రమంగా కేసు నమోదు చేయించారని అంతేకాక యువతి బంధువులు బెదిరించారని దీంతో ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని బంధువులుఆరోపించారు. దీంతో పోలీసులు గ్రామంలోఎలాంటి అవాంఛనీయసంఘటనలు జరగ కుండా 20మంది పోలీసులతో పికెట్ ఏర్పాటు చేశారు.

# అనకాపల్లి పార్టీ కార్యాలయాన్ని సందర్శించిన టిటిడి చైర్మన్ సుబ్బారెడ్డి



**ప్రభాతవార్త, విశాఖపట్నం:** వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త, తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వైవి సుబ్బారెడ్డి సోమవారం అనకాపల్లి జాతీయ రహదారి కొత్తూరు జంక్షన్ వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన జిల్లాపార్టీ కార్యాలయాన్ని సందర్శించారు.ఆయనతోపాటు జిల్లా మంత్రి గుడివాడ అమర్నాధ్, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరావు, అనకాపల్లిజిల్లా పార్టీ అధ్యక్షులు కరణం ధర్మశ్రీ, నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమా శంకర్‌గణేష్, పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్లబాబురావు,నాయకులు పాల్గొన్నారు.



# తిరుమలలో మద్యం బాటిళ్లు పట్టివేత: స్థానికుడు అరెస్టు

**తిరుమల,ఆగస్టు 22ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రపుణ్యక్షేత్రం తిరుమలకొండపై మద్యంబాటిళ్ళు తీసుకువస్తున్న స్థానికుడు బాలాజీనగర్‌కు చెందిన కె.శ్రీరాములు(45)ను ఎస్ఇబి అధికారులు పట్టుకున్నారు. అతని నుంచి 13క్వాటర్ బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నారు. అనంతపురంజిల్లాకు చెందిన శ్రీరాములు వ్యాపార రీత్యా తిరుమల బాలాజీనగర్‌లో స్థిరపడ్డాడు. తిరుమలకు మద్యం, మాంసం, ధూమపానం నిషేధం.తిరుపతి అలిపిరి తనిఖీ కేంద్రంలో భద్రత సిబ్బంది తనిఖీలు చేసిన తరువాత అనుమతినిస్తారు. అయితే సోమవారం సాయంత్రం నిందితుడు శ్రీరాములు భద్రత సిబ్బంది తనిఖీల్లో పట్టుబడకుండా ఎలా తిరుమలకు మద్యం బాటిళ్ళను తీసుకువచ్చాడనేది విస్మయం కలిగిస్తోంది.తిరుమలలో సప్తగిరిఅతిధికాటేజీ గృహాల వద్ద అతను మద్యం కలిగిఉండగా ఎస్ఇబి సిఐ తిరుమలయ్య సిబ్బంది పట్టుకున్నారు. కాగా అలిపిరి తనిఖీ కేంద్రంలో తనిఖీల వైఫల్యం ఏ పాటిదనేది ఇదొక నిదర్శనం, టిటిడి సివిఎస్ఓ, అదనపు సివిఎస్ఓ అలిపిరి తనిఖీ కేంద్రంపై ఆకస్మిక తనిఖీలు చేస్తే తప్ప భద్రత సిబ్బంది. ఎస్‌పిఎఫ్ పోలీసుల ఆగడాలకు అడ్డుకట్ట వేయలేరనేది సమాచారం. మద్యం బాటిళ్ళను తీసుకువచ్చిన అతనిని అరెస్టుచేసి మంగళవారం కోర్టులో హాజరుపరుస్తున్నట్లు సిఐ తెలిపారు.

# దర్శిలో పట్టపగలు వ్యక్తి దారుణ హత్య

**ప్రభాతవార్త ప్రతినిధి - ఒంగోలు :** దర్శిలోని కురిచేడు రోడ్డులో గల పెట్రోల్ బంకు సమీపంలో బొటుకు యల్లారావు అనే వ్యక్తి దారుణ హత్య ఘటన సోమవారం చోటు చేసుకుంది. ప్రత్యర్థులే అతనిపై గడ్డపారతో పొడిచి చంపినట్లు సమాచారం. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గత కొంతకాలంగా కురిచేడు రోడ్డులోని ఒక స్థలం విషయంలో వివాదం నడుస్తోందని గతంలో ఆ స్థలాన్ని బొటుకు యల్లారావు అనే వ్యక్తి వేరే వాళ్లకు తనకా రిజిస్టేషన్ చేశాడని, అతను అసలు వడ్డీ చెల్లించకపోవడంతో సదరు వ్యక్తులు ఆస్థలాన్ని స్వా ధీనం చేసుకుని కంచే వేయడం జరిగిందని, దీంతో యల్లారావు కోర్టును ఆశ్రయించాడని తెలుస్తుంది. కోర్టులో కేసు నడుస్తున్న సమయంలో ఆ స్థలాన్ని శుభ్రం చేసి బాగుచేస్తున్న సమయంలో యల్లారావు అడ్డుపడటంతో అతనిపై దాడి చేసి హత్య చేసి ఉంటారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దర్శి డీఎస్పీ నారాయణస్వామి రెడ్డి, సీఐ జె.రామకోటయ్య, ఎస్సై డి.రామకృష్ణలు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




నీటిని విడుదల చేస్తున్న మంత్రి ఉషాశ్రీచరణ్

# రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది
### స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్

**అనంతపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త బ్యూరో :** అనంతపురం జిల్లా బెలుగుప్ప మండలం అంకంపల్లి వద్ద హంద్రీనీవా 9, 10 లిఫ్ట్ నుంచి శిర్పీ, బెలుగుప్ప చెరువులకు కృష్ణా జలాలతో హంద్రీనీవా లిఫ్ట్ ద్వారా చెరువులకు నీరు రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి మంత్రి ఉషాశ్రీ చరణ్ సోమవారం నీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా గంగమ్మ తల్లికి జలహారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు మాజీ ఉరవకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డిలు, పెద్ద ఎత్తున వైకాపా నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమిత్ షా, జూనియర్ ఎన్‌టిఆర్ మధ్య
# సినిమాల గురించే చర్చ
### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రముఖ సినీనటుడు జూనియర్ ఎన్‌టిఆర్ భేటీ కావడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీసింది. ఈ నేపథ్యంలో వీరద్దరి భేటీపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి క్లారిటీ ఇచ్చారు. దాదాపు 45 నిమిషాలపాటు సాగిన సమావేశంలో ఇద్దరి మధ్య సినిమాల గురించి మాత్రమే చర్చ జరిగిందన్నారు. సీనియర్ ఎన్‌టిఆర్ రాజకీయ ప్రస్థానం గురించి మాట్లాడుకున్నారన్నారు. టిడిపిని ప్రజల్లోకి తీసుకుని వెళ్లిన వైనంపై ఇద్దరి మధ్య చర్చకు వచ్చిందన్నారు.




# ములుగు ఫారెస్ట్ కాలేజీలో అధ్యాపక పోస్టులకు నోటిఫికేషన్
### సెప్టెంబర్ 6 నుంచి 27 వరకు దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ కోసం మరో నోటిఫికేషన్ వెలువడింది. ములుగు జిల్లాలోన గల ఫారెస్ట్ కాలేజ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో అధ్యాపక పోస్టుల భర్తీకి తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. దరఖాస్తులను సెప్టెంబర్ 6 నుంచి 27 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నట్టు కమిషన్ కార్యదర్శి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నేరుగా గానీ, రిజిస్టర్డ్ పోస్టు ద్వారా అయితే సెప్టెంబర్ 6 నుంచి 30 స్వీకరించనున్నట్టు ప్రకటించారు. ప్రొఫెసర్ పోస్టులు 2, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులు 4, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు 21 భర్తీ చేయనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ నంబర్ 10/2022ను సోమవారం జారీ చేశారు. నోటిఫికేషన్‌కు సంబంధించిన పూర్తి సమాచారాన్ని కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్టు ప్రకటనలో పేర్కొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
మంగళవారం 23 ఆగస్టు 2022


## రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మర్యాదపూర్వకంగా కలిసిన సీఎం జగన్



విశాఖపట్నం, ఆగస్టు 22, ప్రభాతవార్త

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును సోమవారం న్యూఢిల్లీలోని రాష్ట్రపతిభవన్‌లో ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముర్ముకే జగన్ పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జగన్‌తో పాటు వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత వి.విజయసాయిరెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి తదితరులు కూడా వున్నారు.

## పోలవరానికి నిధులు కేటాయింపు ప్రధానితో సీఎం జగన్ చర్చ

**టీడీపీ ఆగడాలకు లోకేష్ శ్రీకారం - విశాఖ ప్రజలకు చిన్న సినిమా చూపించారు : ఎంపీ విజయసాయిరెడ్డి ఆరోపణ**



విశాఖపట్నం, ఆగస్టు 22, ప్రభాతవార్త

ప్రధానిమంత్రి నరేంద్రమోదీతో సీఎం జగన్మోహన్ రెడ్డి సోమవారం సమావేశమయ్యారని, ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై ప్రధానితో చర్చించారని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి తెలియజేశారు. పోలవరానికి నిధులు ఆలస్యం లేకుండా విడుదల చేయాలని, నిర్వాసితులకు పునరావాస ప్యాకేజిని త్వరితగతిన ఇవ్వాలని కోరారన్నారు. అసెంబ్లీ ఎన్నికలే తెలుగుదేశం అధినేత చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేష్‌లకు పగలూ రాత్రి కనిపిస్తున్నాయని, శాసనసభ ఎన్నికలకు 20 నెలలు సమయం ఉండడంతో తండ్రీకొడుకులిద్దరూ ఏదో ఒక సాకుతో ఆందోళనకు పథకాన్ని పక్బందీగా అమలు చేస్తున్నారని. విజయసాయిరెడ్డి ఆరోపించారు. సాధారణ పరిపాలనకు సంబంధించిన చిన్న విషయాలను సైతం సమస్యలుగా చూపించిన టీడీపీ ఎమ్మెల్సీ నారా లోకేష్ తన పార్టీ అనుచరులతో కలిసి రాజకీయ వీధి యుద్ధాలకు సిద్ధమవుతున్నారన్నారు. రాష్ట్రంలో మూడేళ్లకు పైగా ప్రశాంతంగా ప్రగతిపథంలో నడుస్తున్న వైఎస్సార్ కా ంగ్రెస్ ప్రభుత్వంపై సరైన కారణం లేకుండా రాళ్లేయడానికి లోకేష్ అండ్ కంపెనీ విశ్వప్రయతా ్నలు చేస్తోందని ఆయ ఆరోపించారు. దీనికి చక్కని ఉదాహరణ శ్రీకాకుళం జిల్లా పలాసలో అలజడి సృషించడానికి వారు చేస్తున్న హడావుడి, పలాస మున్సిపాల్టీ పరిధిలోని ఒక కాలనీలో అక్రమ నిరా ్మణాలను కోర్టు ఆదేశాల ప్రకారం తొలగించడానికి ప్రభుత్వాధికార్లు చేసిన ప్రయత్నాన్ని బ్రహ్మాస్తంగా మార్చుకోవాలని టీడీపీ పథకం రచించిందన్నారు. దాన్ని అమలుచేసే బాధ్యతను లోకేష్‌కు అప్పగించిందనా ్నరు. టీడీపీ సృష్టిస్తున్న ఆరాచకాలను ప్రభుత్వయంత్రాంగం అనుమతించకపోవడంతో ఆందోళన బాటలో చినబాబు విశాఖ వరకు వచ్చేశారన్నారు. అంతటితో ఆగక టీడీపీ అనుకూల మీడియాతో తోడా ్పడుతో ఒక గొప్ప ప్రజాందోళన నిర్వహించినట్టు స్థానిక ప్రజలకు ఒక చిన్న సినిమా చూపించారన్నారు. పలాస పేరుతో జగన్ ప్రభుత్వంపై మిగతా11లో

## అనకాపల్లి పార్టీ కార్యాలయాన్ని సందర్శించిన టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డి



ప్రభాతవార్త, విశాఖపట్నం

వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త, తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వైవి సుబ్బారెడ్డి సోమవారం అనకాపల్లి జాతీయ రహదారి కొత్తూరు జంక్షన్ వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన జిల్లా పార్టీ కార్యాలయాన్ని సందర్శించారు. ఆయనతోపాటు జిల్లా మంత్రి గుడివాడ అమర్నాథ్, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరావు, అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు కరణం ధర్మశ్రీ, నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమా శంకర్‌గణేష్, పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్లబాబురావు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కిక్కిరిస్తున్న కెజిహెచ్!

**చిన్నారులకు జ్వర తీవ్రత**
**నాలుగు నెలలుగా**
**పెరుగుతున్న సంఖ్య**

**మంచానికి నలుగురు.. మరికొందరు కటికి నేలపైనే..**
**చాలిచాలనీ వైద్య సదుపాయాలు**



(ప్రబాతవార్త-విశాఖపట్నం)

ఆరోగ్యప్రదాయినిగా పేరొందిన కెజిహెచ్ చిన్నపిల్లల వార్డుకు జ్వరమొచ్చింది. గత నాలుగు నెలలుగా జ్వరతీవ్రత చిన్నారులతో కిక్కిరిం పోతోంది. మంచాలు సంఖ్య తక్కువ కావడంతో.. ఒక్క మంచంపై ముగ్గురు, నలుగురు చొప్పున, అలా కూడా మంచాలు ఖాళీ లేకపోతే.. కటికి నేలపైనే రోగులకు వైద్యం అందిస్తున్నట్టు తెలుస్తోంది. కాగా, రోజుకు రోజుకు జ్వరం బారిన పడిన చిన్నారుల సంఖ్య పెరుగుతోంది. విషజ్వ ్మా, డెంగ్యూ, మలేరియా తదితర రోగాలతో కెజిహెచ్ పిల్లల వార్డులో చేరుతున్న బాధితుల సంఖ్య మరింత పెరుగుతొంది. పిల్లల వార్డులో చేరుతున్న వారిలో అత్యధికులు మిగతా11లో

## దేవాలయం సమస్యలు పరిష్కరించండి

**వైవి సుబ్బారెడ్డిని కలిసిన వీసం**



నక్కపల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల్లో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉపమాక గ్రామంలో గల వేంకటేశ్వర స్వామి వారి ఆలయ సమస్యలు పరిష్కరించాలని తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డిని కలిసిన కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వైసీపీ సీనియర్ నాయకుడు వీసం రామకృష్ణ కోరారు. సోమవారం సాయం త్రం అనకాపల్లి జిల్లా వైసీపీ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన వీసం రామకృష్ణ ఉపమాక దేవాలయంలో పలు సమస్యలను త్వరితగతిన పరిష్క రించాలని కోరారు. ముఖ్యంగా గరుడాద్రి పర్వ తంపై గల మూలవిరాట్ ఆలయాన్ని పురరుద్ధరణ చేసి గర్భాలయం విస్తరణ, గరా ్భలయ గోపురం నిర్మాణం, కొండపై గాలిగోపురం నిర్మాణం మూలమూర్తికి అను బంధంగా కొత్తగా తొమ్మిది అడుగుల విగ్రహం ఏర్పాటు చేయడానికి ఆగమశాస్త్ర సలహాదరుల సూచనలు మేరకు త్వరలోనే బాలాలయం చేయడానికి ముహూర్తం మిగతా11లో

## ప్లాస్టిక్‌పై యుద్ధానికి సిద్ధం

**తీరం వెంబడి ప్రతీ పాయింట్ పరిశీలన - ఈనెల 26న జరిగే బృహత్తర కార్యక్రమానికి నగర ప్రజలు మద్దతు**
**-జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ లక్ష్మీశ**



విశాఖపట్నం, ఆగస్టు 22, ప్రభాతవార్త

ఈనెల 26న జరిగే 'విశాఖ తీర ప్రాంత శుభ్రత'కు స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు పెద్ద ఎత్తున ముందుకు రావాలని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. సోమవారం కోస్టల్ బ్యాటరీ నుంచి భీమిలి వరకు తీర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 39 పాయింట్లను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ లక్ష్మీశ మాట్లాడుతూ, దేశంలోనే ప్లాస్టిక్ నిషేధిత నగరాల్లో విశాఖను ముందు నిలపాలని, ప్లాస్టిక్ రహిత నగరంగా విశాఖను చూడాలన్నారు. ఈ నెల 26వ తేదీన తీరం వెంబడి సుమారు 28 కిలోమీటర్ల పొడవున 39 ప్రాంతాల్లో బీచ్ శుభ్రత కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హాజరయ్యే అవకాశముందన్నారు. సుమారు 20 వేల మంది ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ బృహత్తర కార్యక్రమానికి న్యూయార్క్ ఎన్జీఓ సంస్థ 'పార్లే ఫర్ ది ఓషన్' ఎంతో కృషి, సహకారం అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్లాస్టిక్ నియంత్రణపైన, పరిసరాల పరిశుభ్రతపైన అవగాహన కలుగుతుందని తెలిపారు. తీరం వెంబడి ప్రతీ పాయింట్ వద్ద కొంతమంది అధికారులను గ్రూపులుగా నియమించి, వారి ద్వారా బీచ్ శుభ్రత చేపట్టి, ఆ వ్యర్థాలను తరలింపు ప్రక్రియ ఒక యాక్షన్ ప్లాన్ ప్రకారం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శ్రీనివాసరావు, సీసీపీ సురేష్, సిఎంహెచ్ఓ డాక్టర్ శాస్త్రి, డీసీపీ పద్మజ, ఎసీపీ మహాపాత్రో, ఎస్ఈ కృష్ణారావు, ఆయా జోన్ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 20వేల మందితో సాగరతీర స్వచ్ఛత కార్యక్రమం

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున**



ప్రభాతవార్త, విశాఖపట్నం

ఈనెల 26న నిర్వహించనున్న సాగరతీర స్వచ్ఛత కార్యక్రమాన్ని 20వేల మందితో చేపడుతున్నట్టు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున అన్నారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అధికారులతో ఈ విషయమై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాగరతీర పరిరక్షణకు 'పార్లే' సంస్థ సహకారంతో సాగరతీర స్వచ్ఛత మిగతా11లో

## అర్జీలను నిర్దేశిత సమయంలో పరిష్కరించాలి

**స్పందన అర్జీలు రీఓపెన్ కాకూడదు-జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున**



ప్రభాతవార్త, విశాఖపట్నం

స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఎట్టి పరిస్థితుల్లోను రీఓపెన్ కాకూడదని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో స్పందన దరఖాస్తుల పరిష్కారం, పలు విషయాలపై అధికారులతో కలెక్టర్ సమీక్ష జరిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందన వినతుల పరిష్కారంలో అలక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. స్పందన కార్యక్రమం ద్వారా వివిధ సమస్యలపై ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి నిర్దేశిత సమయంలో పరిష్కరించాలన్నారు. స్పందన అర్జీలు ఎట్టి పరిస్థితుల్లోనూ రీఓపెన్ కాకూడదని, కాలపరిమితిలోగా దరఖాస్తులన్నింటిని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ప్రొబేషన్ పూర్తి అయిన సచివాలయం ఉద్యోగులకు సిపియస్ నంబర్లు రావడానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం నుంచి వస్తున్న ముఖ్య సూచనలు ఆలస్యం చేయకుండా అమలు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న జగనన్న తోడు, విద్యా దీవెన, వంటి ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అందించే విషయంలో ఆలసత్యం వలదని అధికారులను ఆదేశించారు. ఏఎన్ఎంలు, మహిళా పోలీసులు, వెల్ఫేర్ అసిస్టెంట్‌లు వారి పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో తరుచూ తనిఖీలు నిర్వహించి పిల్లల సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు. అసంఘటిత కార్మికుల వివరాలను వెంటనే ఇ-శ్రమ్ యాప్‌లో నమోదు చేయించాలని జిల్లా లేబర్ అధికారిని ఆదేశించారు. ప్రతి సచివాలయంలో ఐఆర్‌సిటిసి ద్వారా ట్రైన్ టికెట్ బుకింగ్ సేవలు ప్రారంభించామని వాటిని ప్రజలు ఉపయోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జిఎస్‌డబ్ల్యుఎస్ కో ఆర్డినేటర్‌ను ఆదేశించారు. ఏపీ సేవ పోర్టల్ ద్వారా సచివాలయంలో అందుతున్న వినతుల సంఖ్య చాలా తక్కువగా ఉందని, ప్రతి సచివాలయంలో దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. 190 మంది వివిధ సమస్యలపై విజ్ఞప్తులు అందించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి, ఆర్‌డిఓ హుస్సేన్ సాహెబ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## తాళాలు వేసిన ఇళ్లులే టార్గెట్

**- ద్వారకానగర్‌లోని ఓ ఇంట్లో చోరీ - 14 ఏళ్ల బాలుడే నేరస్తుడు**
**- 70 గ్రాముల బంగారు నగలు స్వాధీనం**

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

ఎవరూ లేని ఇంటి తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించి బంగారు నగలు దొంగిలించిన ఓ బాలుడ్ని ద్వారక పోలీసులు అదుపులోని తీసుకున్నారు. సీతమ్మదార, రేవతి సదన్ అపార్ట్‌మెంట్, టిపిటీ కాలనీలో నర్మద వరదన్ (75) కుటుంబంతో నివాసం వుంటున్నారు ఈమేరకు ఈనెల 16వ తేదీ ఉదయం 7.30 గంటలకు తన కుటుంబంతో కలిసి చెన్నై, తిరుపతి వెళ్లారు. తిరిగి ఈనెల 19వ తేదీ వచ్చారు. ఇంటికి వచ్చేటప్పటికి మెయిన్ డోర్ గేటు తాళం విరగగొట్టబడి ఉండడాన్ని గమినించారు. మెయిన్ డోర్ చూడగా లాక్ తెరచి ఉంది. దీంతో వచ్చి బెడ్ రూమ్‌లో వున్నా బీరువా తాళాం తీసి చూడగా బీరువాలో ఉన్న 70 గ్రాముల విలువజేసే రెండు గాజులు, హారం, లక్ష్మీదేవి లాకెట్ బంగారం నగలు దొంగిలించబడినట్టు గుర్తించి ద్వారక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం నిందితుడు 14 ఏళ్ల బాలుడిగా కనుగొన్నారు. బాలుడ్ని అదుపులోకి తీసుకొని చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అబ్జర్వేసన్ హోంకు తరలించారు. క్రైమ్ డిసిపి జి.నాగన్న ఆదేశాల క్రైమ్ ఏడిసిపి గంగాధరం సీపీఎస్ ఏడిసిపి సూర్య శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో కేసును చేధించిన ద్వారక క్రైమ్ సిఐ విజయ్ కుమార్ అతని బృందాన్ని సిపి శ్రీకాంత్ అభినందించారు.



# ఉపమాకలో ఘనంగా ముగిసిన శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**యశోదాదేవి అమ్మవారికి అలంకరణలు**



నక్కపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త

నక్కపల్లి మండలం ఉపమాకగ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయంవ్యక్తగా వేంచేసిఉన్న శ్రీకల్కివెంకటేశ్వరస్వామివారి ఆలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఆదివారం రాత్రితో ఘనంగా ముగిసాయి. ఆదివారం రెండవరోజు సాయంత్రం శ్రీవేంకటేశ్వరస్వా మివారి ఉత్సవమూర్తులను బుల్లికృ ష్ణుడిని ఆలయ అర్చకులు రాజాధిరాజవాహనంలో వేంచేపుచేసిఆలయం గాలిగోపురం ఎదురుగా గల ఖాళీస్థలంలో ఏర్పాటుచేసిన ఉట్టికొట్టుప్రదేశంవద్దకు తీసుకుని వెళ్ళి అక్కడ ముందుగా విశ్వక్సేన పూజపుణ్యాహవాచనం ఉట్టికి షోడసోపచారాలు నిర్వహించారు. తరువాత పెండ్యాల వంశానికి చెందిన కుటుంభసభ్యులచే ఉట్టికొట్టేకార్యక్రమంనిర్వహించారు. స్వామివారికి నీరాజనమంత్రపుష్పాలు సమర్పించి గ్రామతిరువీదిసేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు పీసపాటివెంకట శేషాచార్యులు భాగవతం రంగాచార్యులు ఇన్సుపెక్టర్‌గిరీష్, గ్రామానికి చెందిన యువశ్రీనివాసరావు, నండూరి వెంకటరాజగోపాలాచార్యులు శివాలయ చైర్మన్ చెరుకూరి వెంకటేశ్వరరావు, దవరశింగి సన్యాసి రావు, సిద్దాబత్తులకృష్ణ, పలుగ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

# వెంకన్నను దర్శించిన పాలకొండ ఎమ్మెల్యే



నక్కపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త

పాలకొండ ఎమ్మెల్యే విశాలావతి ఆదివారం సాయంత్రం ఉపమాకగ్రామంలోగల వెంకటేశ్వర స్వామివారిదర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు సాదరస్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత గోదాదేవి అమ్మవారి సన్నిదిలో వీరికి అర్చకులు గొట్టుముక్కలవర ప్రసాదాచార్యులు పీసపాటి వెంకటశేషాచార్యులు భాగవతం గోపాలాచార్యులు, వేదాశీర్వచనంచేసి స్వామివారి తీర్ధప్రసాదాలు శేషమాల, శేషవస్త్రప్రసాదాలు అందచేసారు. తరువాత గరుడాద్రి పర్వతంపై గలస్వామివారి మూల విరాట్‌ను దర్శించుకున్నారు. ఎంతోవిశిష్టతగల ఉపమాక వేంకటేశ్వరస్వామి వారిని ఎప్పటినుండో దర్శించుకోవాలని అనుకున్నానని అయితే స్వామివారి అనుగ్రహంతో ఈరోజు దర్శించుకోగలిగానని ఎమ్మెల్యేకళావతి చెప్పారు.ఎమ్మెల్యేకళావతి వెంట ఆమె బందువులు ఉన్నారు.

# నట్టల నివారణ మందుల పంపిణీ



నక్కపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త

గొర్రెలు మేకలలో సామూహిక అంతర పరాన్నజీవులు నట్టలు నివారణ మందు లుకార్యక్రమం సోమవారం జరిగింది. జీవాలపెంపకం దారులు (నక్కపల్లి) అం దరూ ఈ అవకాశాన్ని వినియోగిం చు కుని మందులు వేయించుకోవాలని కోరారు. ఈనెల 30వ తేదీ వరకూ ఈ కార్యక్రమం కొనసాగుతుందని జానకయ్యపేట వెటర్నరీ డాక్టర్ కృపావతి ఈ సంధర్భంగా తెలియచేసారు.

# విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి



నక్కపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల సమస్యల పరిష్కారంపై మంగళవారం బంద్ కార్యక్రమం జరగనుందని ఇందులో భాగంగా నక్కపల్లిలో బంద్ జయప్రదం చెయ్యాలని ఎస్ఎఫ్ ఐమం డల కార్యదర్శి గదులరాజు అధ్యక్షులు వాసు పల్లి ప్రకాష్ గౌరవఅధ్యక్షులు లోదాంప్పలరాజు నక్క పల్లిలో ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలకు అలాగే జూనియర్ డిగ్రీ కళాశాలలకు ముందుగా బంద్ నోటీసులు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గంలో నక్క పల్లిప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నూతనభవనం ఏర్పాటుచేసి సరిపడా బోధనేతర సిబ్బందిని నియమించాలని నక్కపల్లి బిసి హస్టల్‌కు నూతనభవనం ఏర్పాటు చేయాలని నూతన విద్యావిధానం రద్దు చెయ్యాలని 3,4,5 తరగతుల విలీనం ఆపాలని డిమాండ్‌చేస్తూ బంద్ చేపట్టడం జరుగు తుందన్నారు. విద్యాసంస్థలన్నీ స్వచ్ఛందంగాబంద్ పాటించాలని కోరారు.

# భవానీమాలలు ధరిస్తున్న భక్తులు



పాయకరావుపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త

పాయకరావుపేట తాండవ జంటపట్టణాల భక్తులు అనునిత్యం దర్శించుకునే శ్రీతాండవ నదీతీరాన గోల్లపేటలోని శ్రీమహాలక్ష్మి ఆలయం వద్ద విజయదశమి పురస్కరించుకుని భవానీభక్తులు భవానీమాలలుధరిస్తున్నారు. ఆలయకమిటీ ఆధ్వర్యంలో వీరికి ఆలయ అర్చకులు వెంకటేశ్వరశర్మ శాస్త్రోక్తంగా భవానీమాలలను ఇందుకు సంబంధించిన ప్రత్యేక పూజలతో ఆహరింపచేస్తున్నారు. సోమవారం ఆలయం వద్ద భక్తుల సందడి నెలకొంది. శివాలయంలో శివలింగాన్ని దర్శించుకుని అనంతరం భక్తులు ఉమామహేశ్వర అమ్మవారిని దర్శించుకున్నారు. వీరికి అర్చకులు వెంకటేశ్వరశర్మ గోత్రనామాలతోపూజలు చేసారు. ఈకార్యక్రమంలో ఆలయకమిటీ అప్పన్న, లోవరాజు, పండితులు పవన్, శివభక్తాగేసరులు పి సత్తిబాబు ఉన్నారు.

# రోగులకు బిస్కెట్లు పాలు పంపిణీ



పాయకరావుపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త

పాయకరావుపేట పట్టణ ప్రాథమిక వైద్యఆరోగ్యకేంద్రం వద్ద సోమవారం జీనియర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జనసే నపార్టీ సీనియర్ నాయకులు గెడ్డంబుజ్జి ఆధ్వ ర్యంలోచిరంజీవి 67జన్మదిన వేడుకలను మె గాఫ్యాన్సుఘనంగా జరుపుకున్నారు. ఈసం దర్భంగా వీరుమాట్లాడుతూ చిరంజీవి బడ్‌బ్యాంకుద్వారా ఎంతోమందికి రక్తం అందించి ప్రాణాలను కాపాడుతున్నట్లు చెప్పారు. చిరంజీవి చేపట్టే సేవాకార్యక్రమాలు భావితరాలకు మార్గదర్శకమన్నారు. చిరంజీవి సేవాకార్యక్రమాల స్ఫూర్తితో మెగాఅభిమానులమైన తాముకూడా ఆయన బాటలో నడుస్తామని తెలిపారు. భర్తడే కేక్‌కట్‌చేసారు. రోగులకు పాలు బిస్కట్లు అందచేసారు. ఈకార్యక్రమంలో గెడ్డంభవాను, గెడ్డంఆకాష్, పల్లిదుర్గారావు, రాజారమేష్, ఇంజరపుసూరిబాబు, బిఎస్ఎన్, దుర్గాప్రసాద్, సిహెచ్‌నాగేశ్వ రరావుతదితరులు పాల్గొన్నారు.

# రాజానగరంలో అదుపులో జ్వరాలు



పాయకరావుపేటరూరల్, ఆగస్టు 22 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం శ్రీరామపురం పిహెచ్‌సి పరిధి రాజానగరం గ్రామంలో జిల్లావై ద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ హేమంత్ అలాగే జిల్లామలేరి యాఅధికారి శివరామ దొర ,డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ కేవిరత్నజ్యోతి ఆదేశాలమేరకు గతరోజులుగా నిర్వహిస్తున్న మెడికల్‌క్యాంపులు యాంటీ లార్వాఆపరేషన్లు ఇండో ర్‌స్ప్రేన్ వంటి చేపట్టినకార్య క్రమాలద్వారా జ్వరాలు అదుపులోనికి వచ్చినట్లు వైద్యాధికారిణి పిశావ తెలిపారు.గ్రామంలో జెడ్‌పిహైస్కూలు ఎదురుగా ఉన్న పాడుబడిన నుయ్యి గొయ్యిలో లార్వానివారణచేపట్టారు. బెస్సుఆయిల్‌బాల్సు వేసినట్లు కాంట్రాక్ట్‌హెల్తఅసిస్టెంట ప్రసాద్‌తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీటినిల్వలపై మూతలు పెట్టాలనిసూచనలద్వారా దోమలు వృద్ధిచెందకుండా ఉంటాయని ప్రసాద్ తెలిపారు. ఈకార్యక్రమంలోఆర్‌జెవాలాజీసింగ్, హెల్తుసూపర్‌వైజర్ డిసూర్యనారాయణ, హెల్తువిజిటర్ రాజ్యలక్ష్మి,హెల్తుసెక్రటరీ గంపలజ్యోతి ఆశావర్కర్లు గ్రామపెద్దలు గ్రామయువకులు పాల్గొన్నారు.



జీవీఎంసీ 60వ వార్డులో కుంచమాంబ దుర్గమాంబ గుడి వెనుక శ్రీ సిద్ధి వినాయక రాట మహోత్సవం కార్యక్రమంలో శ్రీకనకమహాలక్ష్మీ దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్ మళ్ల ధనలత. (గాజువాక, ప్రభాతవార్త)

# చెరువులపై చర్యలు తీసుకోండి

**స్పందనలో సర్పంచ్ వంకా రమణ ఫిర్యాదు**



పాయకరావుపేటరూరల్, ఆగస్టు 22 ప్రభాతవార్త

వెంకటనగరం గ్రామపంచాయితీని ఆనుకుని ఉన్న చెరువుల వలన దోమలు వృద్ధిచెంది అనేకవ్యాదులు వ్యాపించడ మేకాకుండా త్రాగునీరు కలుషితం కావడంతో గ్రామస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు కడువర్ణ నాతీతంగా నెలకొన్నాయని తక్షణం వీటిపై చర్యలు తీసుకుని గ్రామ ప్రజల ఇబ్బందులు తొలగించాలంటూ గ్రామసర్పంచ్ వంకారమణ, వైస్‌ప్రెసిడెంటు సత్తిబాబు, పలువురు వార్డుసభ్యులు సోమవారంస్పందన కార్యక్రమంలో అనకాపల్లి జిల్లాకలెక్టర్ రవిసుభాష్‌కు అందించిన పిర్యాదుపత్రం ద్వారాసమస్య తెలియచేసారు. ఈ విషయంపై జిల్లాకలెక్టర్ రవిసుభాష్ పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు అలాగే ఫిషరీస్, రెవె న్యూఅధికారులకు చెరువుల విషయంపై వెంటనేవిచారణ చేసి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించినట్లు సర్పంచ్ వంకారమణ ఈసందర్భంగా తెలియచేసారు.

# గాజువాక సీఐగా లంకా భాస్కర్ బాధ్యతల స్వీకరణ



గాజువాక, ఆగస్టు22, ప్రభాతవార్త

గాజువాక పోలీస్ స్టేషన్ శాంతి భద్రతల సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా లంకా భాస్కర్ బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో మల్కాపురం, అనకాపల్లి టౌన్ స్టేషన్‌లో పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాజువాకలో శాంతి భద్రతలు కాపాడే విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారి పై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఊపేక్షించేది లేదని హెచ్చరించారు.

# వినాయకచవితి పూజకు రాట మహోత్సవం



గాజువాక, ఆగస్టు22, ప్రభాతవార్త.

పారిశ్రామిక ప్రాంతం 62వార్డు దుర్గానగర్‌లో గణేష్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో నిర్వహించు వినాయక చవితి పూజ మహోత్సవాలకు సోమవారం పందిరరాట వేయడం జరిగింది. కార్యక్రమానికి స్ధానిక పారిశ్రామికవేత్త వార్డు టీడీపీ అధ్యక్షులు మజ్జి మాలినాయుడు, స్ధానిక మహిళలు, గణేష్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# 73వ వార్డు కార్పొరేటర్ భూపతిరాజు సుజాతకు ఆగ్రాలో ఘనసత్కారం



గాజువాక, ఆగస్టు22, ప్రభాతవార్త.

దేశంలో ప్రధాన మున్సిపల్ కార్పొరేషన్‌లు సందర్శించి అక్కడ అవలంభిస్తున్న అభివృద్ధి పథకాలను పరిశీలించడానికి వెళ్లిన జీవీఎంసీ కార్పొరేటర్ల బృందం సోమవారం ఆగ్రా మున్సిపల్ కార్పొరేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆగ్రా మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి పనులు గురించి అధికారులు ద్వారా తెలుసుకున్నారు. అనంతరం 73వ వార్డు కార్పొరేటర్ భూపతిరాజు సుజాతను ఆగ్రా మున్సిపల్ కార్పొరేషన్ అధికారిణి ఘనంగా సత్కరించారు.

# కబ్జాదారుల నుంచి ప్రభుత్వ స్థలాన్ని కాపాడిన అధికారులు



గాజువాక, ఆగస్టు22, ప్రభావతార్త

వార్త ప్రభావం

కబ్జాలపై కానరాని తహశీల్దార్ మార్క్ అని వార్తలో సోమవారం వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. మంగళంపాలెం సర్వే నెంబర్ 91లో సుమారు 4వందల గజాల ప్రభుత్వ స్ధలంలో కబ్జా చేసి షెడ్ నిర్మాణం చేశారు. దీనితో వార్తలో కథనం రావడంతో అధికారులు సోమవారం తొలగించారు. కబ్జాదారుల పై కేసు నమోదు చెయ్యాలని స్ధానికులు కోరుతున్నారు.

## కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డిని ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, డా.నరసింగరావు



పాడేరు,ఆగస్టు 22,ప్రభాతవార్త

అల్లూరిసీతారామరాజు జిల్లా చింతపల్లి మండల కేంద్రంలో ఆంధ్రా-తెలంగాణ క్షత్రియసేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన రంప తిరుగుబాటు శత జయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిధిగా హాజరైన కేంద్ర పర్యాటక శాఖామాత్యులు జి.కిషన్‌రెడ్డిని సభా వేధికపై పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భనరసింగరావు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో పలు అంశాలపై మాట్లాడారు.

# ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ఎంఎల్‌పిహెచ్ పనులకు పాలాభిషేకం

**ధ్యాంక్స్ సీఎం సార్ అంటూ జగన్ చిత్రపటంతో పాడేరులో ర్యాలీ**






పాడేరు, ఆగస్టు 22,ప్రభాతవార్త

సచివాలయాల్లో మిడ్ లెవెల్ హెల్త్‌ప్రోవడర్ (ఎంఎల్‌హెచ్‌పి) గా పనిస్తున్న వారి కేడర్‌ను కమ్యూనిటీ హెల్త్‌ఆఫీసర్‌గా పేరు మార్చుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిర్ణయం తీసకోవడంపై అల్లూరి సీతారామరాజు జిల్లా సచివాలయం పరిధిలో పనిచేస్తున్న ఎంఎల్‌హెచ్‌పిలు జిల్లా కే ంద్రం పాడేరులో సిఎం వైఎస్ జగన్ ఫోటోతో ధ్యాంక్సుసిఎం సార్ అంటూ సోమవారం ర్యాలీ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ పాడేరు ఐటిడిఎ కార్యాలయం నుంచి ప్రారంభించి అంబేద్కర్ జంక్షన్ వరకూ నిర్వహించారు.మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిశేఖం చేస్తూ ధ్యాంక్స్ సిఎం సార్ అంటూ..జై జగన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ స్థాయిని పెంచినందుకు సిఎం జగన్ ఆశయాలకు అనుగుణంగా కష్టపడి చేసి కృషి చేస్తామని ఎంఎల్‌హెచ్‌పి స్పష్టం చేసారు. ఈ కార్యక్రమానికి ఎంఎల్‌హెచ్‌పి పట్నాల దుర్గాభవానీ,కూడా అమూల్య, జోష్నరాణి,సమరెడ్డి చంద్రకళ,సరహ ఉదయశ్రీ,ఓలేసు మధు సూధనరాజు, పట్నాలస్వాతి సంధ్య,శరభ ఉదయశ్రీ అధిక సంఖ్యలో ఎంఎల్‌హెచ్‌పిలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణుడు అనుపు మహోత్సవం



పరవాడ,ఆగస్టు22, ప్రభాతవార్త

అన్ని దానాల్లో కన్న అన్నదానం మిన్న అని మజి ఎంపిపి పైల జగన్నాధరావు అన్నారు.సోమవారం రా వాడ శివారు బొట్టవానిపాలెంలో శ్రీకృష్ణుడు అనుపు మ హోత్సవం సందర్బంగా అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం నాయకులు శ్రీ కృష్ణుడుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భరిణికాన బాబూరావు,బండారు అప్పలనాయుడు,మండల టిడిపి అధ్యక్షులు వియ్యపు చిన్నా, నాయకులు గొర్లి కనకారావు,కర్రి అప్పలరాజు,సారిపల్లి జోగినాయుడు, కారుకొండ అప్పారావు,బొట్ట నూకరాజు,జోగా అప్పలరాజు,నాని, నాగేష్,సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి గొడ్డేటి మాధవి ప్రత్యేక చొరవతో.. బిఎస్ఎన్ఎల్ సెల్‌టవర్ల నిర్మాణానికి సర్వే



కొయ్యూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త

అరకు ఎంపి గొడ్డేటి మాధవి ప్రత్యేకచొరవతో మండలానికి 100 బిఎస్ఎన్ఎల్ సెల్‌టవర్లు మంజూర య్యాయని బిఎస్ఎన్ఎల్ సెంట్రల్ అడ్వయిజరీకమిటి సభ్యులు నర్సిసాయికిరణ్ తెలిపారు. ఈమేరకు ఆయన సోమవారం బిఎస్ఎన్ఎల్‌శాఖ అధికారులతో కలిసి ఎం.మాకవరం, నడింపాలెం, లుబ్బర్తి గ్రామాల్లో టవర్ల నిర్మాణానికి అవసరమైన స్థలపరిశీలనకుగాను సర్వే నిర్వహించారు. ఇప్పటివరకు మండలంలో 22 గ్రామాల్లో సర్వే నిర్వహించామని, మిగతా గ్రామాల్లో కూడా సర్వే పూర్తిచేస్తామని ఆయన వివరించారు.

## అల్లూరి సమాధులున్న పార్కును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలి : బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు





గొలుగొండ, ఆగస్టు 22 ప్రభాతవార్త

స్థానిక అల్లూరి సీతారామరాజు పార్కును పర్యాటక ప్రాంతంగా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు డిమాండ్ చేశారు. సోమవారం గొలుగొండ మండలం కృష్ణాదేవిపేట అల్లూరి, గంటందొరల సమాధులకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ముందుగా పార్కులో వివిధ రకాల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విలేకర్లతో సోము వీర్రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అల్లూరి సీతారామరాజు విప్తవ పంధా వంద సంవత్సరాలు, 125వ జయంతిని పురస్కరించుకుని దేశ వ్యాప్తంగా స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించాలని అమృత మహోత్సవంలో కార్యక్రమం ఏడాదిపాటు కేంద్రప్రభుత్వం నిర్ణయం ఉత్సవాలతో కనువిందు చేయడం ఎంతో గర్వంగా ఉందన్నారు. అందులో భాగంగా అల్లూరి చరిత్ర భావితరాలకు తెలిసేలా తాజంగిలో రూ.35 కోట్లు కేంద్రం నిధులతో మ్యూజియం నిర్మాణం చేపట్టడం అభినందనీయమన్నారు. ఇక్కడ పార్కులో పనిచేస్తున్న ముగ్గురు సంరక్షకులకు బకాయిఉన్న మూడేళ్ల వేతనం ప్రభుత్వం ఇవ్వాలని వారికి శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. ఈ సమాధులున్న ప్రాంతం పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసినప్పుడే భావితరాలకు అల్లూరి చరిత్ర మరింతగా కీర్తింప చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.మధుకర్, పరశరామరాజు, కురుసా ఉమామహేశ్వరరావు, గాదె శ్రీనివాసరావు, సుబ్బారావు, అరిమెల రాజు, కొయ్యూరు మండల పార్టీ అధ్యక్షులు అప్పలరాజు, గుమ్మిడి గణేష్, లోకుల కిరణ్ మాస్టర్ పాల్గొన్నారు.

# ఎఎల్‌పురం ఆర్టీసీ బస్టాప్ వద్ద అక్రమ నిర్మాణం తొలగింపులో స్వల్ప వివాదం



గొలుగొండ, ఆగస్టు 22 ప్రభాతవార్త

గొలుగొండ మండలం ఎఎల్‌పురం ఆర్టీసీ బస్టాప్ అవుట్ గేట్ వద్ద ఆనుకుని ఖాళీస్థ లంలో ఎటువంటి అనుమతులు లేకుండా ఇటుకలతో పునాదిగోడను ఆర్టీసీ ఆర్ అండ్ బీ అధికారులు సోమవారం సాయంత్రం తొలగిం చారు. ఇక్కడ పునాది నిర్మించి ఆక్రమిస్తున్నట్లు అందిన ఫిర్యాదుతో నర్సీపట్నం ఆర్టీసీ, ఆర్ అండ్ బీ అధికారులకు కొంత మంది ఫిర్యాదు చేశారు. దీంతో నిర్మాణం చేసిన ఇటుకల పునాదిని జేసీపీతో తొలగించారు. దీంతో కొంత మంది వినాయకచవితి సందర్భంగా వినాయక విగ్రహం పెట్టేందుకు దిమ్మలా గచ్చుచేసేందుకు ప్రయత్నించి వాగ్వివాదానికి దిగారు. దీంతో నర్సీపట్నం ఆర్టీసీ డిపోమేనేజర్ ధీల్ రాజు, అసిస్టెంట్ డిపో మేనేజర్ నాయుడు, ఆర్ అండ్ బి జేఈఈ ప్రసాద్‌లు మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఆర్టీసీ ఆర్ అండ్ బీ స్థలాల్లో నిర్మాణాలు చేపట్టినట్టు అందిన ఫిర్యాదుతో తొలగించడం జరిగిందన్నారు. వినాయక విగ్రహం కోసమైతే అనుమతులు తీసుకుని తాత్కాలిక నిర్మాణాలు చేపట్టాలని లేకుంటే ఎంతటి వారిపైనైనా ప్రభుత్వ నిబంధనలు పాటించకపోతే తగు చర్యలు తీసుకోవడం తప్పదన్నారు. జేఈఈ ప్రసాద్ అవసరమైతే ఖర్చుఅయిన నగదు చెల్లిస్తామన్నారు. అంతేగాని అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవన్నారు. పోలీసులు రంగ ప్రవేశంతో వివాదం సద్దుమణిగింది.

# కళాశాలలో రక్తదాన శిబిరం



నర్సీపట్నం, ఆగస్టు 22 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నర్సీపట్నం ఎన్ ఎస్ఎస్ యూనిట్స్- 1, 2 ఆధ్వర్యంలో ఏరియా ఆసు పత్రి నర్సీపట్నం వైద్య సిబ్బంది సహ కారంతో రక్తదాన శిబిరం కళాశాలలో నిర్వహిం చబడింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్. రాజు అధ్యక్షతన జరిగింది. ఇందులో భాగంగా ప్రిన్సిపాల్ ప్రారంభ ఉపన్యాసంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ స్వచ్ఛందంగా రక్తదానంలో పాల్గొనడం ఆనందం అని పేర్కొంటూ భవిష్యత్‌లో సేవాభావాన్ని కొనసాగించాలని కోరారు. ఏరియా ఆసుపత్రి డాక్టర్ మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 పీఓ డా.కె.సుభాషిణి, యూనిట్-2, పిఓ ఎం.కొండలరావు, కామర్స్ అధ్యాపకులు నానాజీ పాల్గొన్నారు.

# జానపద కళలను కాపాడుకుందా..

**-ఘనంగా ప్రపంచ జానపద దినోత్సవ వేడుకలు-వంగపండు ఉషాపాట అసిరయ్య ఆట -సేవా మూర్తులకు అపూర్వ సత్కారం**



అల్లిపురం, ఆగస్టు 22, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో జానపద కళలకు ఉన్న ఆదరణ అంతా ఇంతా కాదని ఏపీ రాష్ట్ర భాషా సాంస్కృతిక మండలి చైర్మన్ వంగపండు ఉషా అన్నారు. కాబట్టి ప్రతీ ఒక్కరూ జానపద కళలను కాపాడుకునే విధంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. స్నేహాంజలి ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఇక్కడ పౌరగ్రంధాలయంలో ప్రపంచ జానపద దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సేవా పరులుగా పేరుగాంచిన మాతారికార్డింగ్ సెంటర్ అధినేతలు పల్లి నాగభూషణం, బిన్నాల నరసింహమూర్తులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా హాజరైన వంగపండు ఉషా మాట్లాడుతూ రైతన్నలు ఆరుగాలం పండించిన పంటలు కోసేటప్పుడు బిడ్డకు తల్లి అన్నం తినిపించేటప్పుడు ఆలపించే గీతాలే జానపదాలన్నారు.ఆరోజులలో తన తండ్రి ప్రసాదరావు కనీసం వాయిద్య పరికరాలు కూడా లేవని కేవలం ఆగ్గిపెట్టి తోనే సంగీతం సమకూర్చుకుని ఆలపించేవారన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కళాకారులకు అన్ని విధాల అండగా నిలుస్తుందన్నారు. గత ఏడాది అవార్డులు అందించి ఎంతోమందిలో స్ఫూర్తి నింపిందన్నారు. రాష్ట్ర విశిష్టకరణం వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కంటి మహంతి అనూషాపట్నాయక్ మాట్లాడుతూ జానపద వేడుకలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. ఈసందర్భంగా స్నేహాంజలి చేస్తున్న కృషి మరువలేనిదని అన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ కార్యదర్శి పల్లి నల్లనయ్య, అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు, పూర్వపు ఏడీసీపీ మహ్మద్‌ఖాన్, పలు కళాసంస్థల గౌరవ అధ్యక్షులు కొనతాల రాజు, పణిస్వామి తదితరులంతా పాల్గొని కళాకారుల సేవలను కొనియాడారు. ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా తమ సేవలను గుర్తించి సత్కరించడం తమలో మరింత బాధ్యత పెంచేలా చేసిందని సన్మానగ్రహీతలు నాగభూషణం, నరసింహమూర్తిలు అన్నారు. స్నేహాంజలి ఆర్ట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు వివిఎన్ మూర్తి, సారధ్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో పలు సంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి ఇందులో భాగంగానే వంగపండు ఉషా తన పాటలతో అలరించగా ప్రముఖ జానపద కళాకారుడు అసిరయ్య తన ఆట, పాటతో కేరింతలు కొట్టించాడు కార్యక్రమానికి భీశెట్టి వెంకటేశ్వరరావు వ్యాఖ్యతగా వ్యవహరించారు. అతిధులుగా ఘనంగా సత్కరించారు.

# 'అల్లూరి' పితూరి గిరిజనయోధులను ఆదుకోండి

**విప్లవపంథా శత వసంతాల వేడుకలో సంఘ అధ్యక్షులు 'పడాల'**



కొయ్యూరు, ఆగస్టు22, ప్రభాతవార్త

స్వాతంత్ర్యసమరయోధుడు విప్లవవీరుడు అల్లూరిసీతారామరాజులో కలిసి పితూరిలో పాల్గొన్న గిరిజనయోధులను ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని జాతీయ అల్లూరిసీతారామరాజు యువజనసంఘ వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు డిమాండ్ చేసారు. అల్లూరి విప్తవపంధా శతవసంతాల వేడుకలను సోమవారం మండలంలోని మంప అల్లూరి స్మారకమందిరంలో నిర్వహించారు. సుమారు 300 మంది మహిళలకు చీరలు పంపిణీచేసారు. ఈ సంధర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అల్లూరితోపాటు సుమారు 500 కుటుంబాలకు చెందిన గిరిజనయోధులు పితూరిలో పాల్గొన్నారని, నేడు ఆ యోధుల కుటుంబీకులు ఆర్ధిక ఇబ్బందులతో దుర్భరజీవితాలు గడుపుతున్నారన్నారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఆ కుటుంబాలకు గుర్తించి శాశ్వతవసతి కల్పించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించి ఆదుకోవాలన్నారు. ఎంతోమంది పేదలకు సొంతింటికల నిజంచేస్తామని చెబుతున్న ప్రభుత్వం సమరయోధుల కుటుంబాలకు మాత్రం ఎవరో పక్కాఇళ్లు నిర్మించి ఇస్తామంటే చోద్యం చూడటం బావ్యంకాదన్నారు. గంటందొర మనవడు బోడిదొరకు ప్రధాని మోడీ వంగిదండాలు పెట్టారని, దీనివల్ల వారికి ఒరిగేదేమీలేదని, అటువంటి కుటుంబాలను ఆదుకోవాలని ఆయనన్నారు. చీరలతోపాటు సంఘం రూపొందించిన చిత్రపటాలను పంపిణీచేసారు. కార్యక్ర మంలో యువజన సంఘ కార్యనిర్వాహక కార్యదర్శి శ్యామలవరలక్ష్మి, కార్యదర్శులు మాకాడబూర్గులయ్య, చీకట్ల శివన్నా రాయణ, లక్కాకులబాబ్జీ, మంప సర్పంచ్ ఇంగువత్రినాధ్‌పడాల్, మాజీసర్పంచ్ రాజుబాబు, పంచాయితీకార్యదర్శి బత్తులపవన్, వార్డుమెంబర్ సాగినలక్ష్మి, గొల్లపల్లినూకరాజు పాల్గొన్నారు

# 24, 26 తేదీల్లో మానవీయ విలువలు, పర్యావరణ విద్యపై పరీక్షలు

పాడేరు,ఆగస్టు 22,ప్రభాతవార్త

ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన మానవీయ విలువలు-పర్యావరణ విద్యాపరీక్షల్లో ఉత్తీర్ణులు కాని వారు గైర్హాజరు అయినవారు ఈనెల 24 మానవీయ విలువలు, 26 తేదీన జరగనున్నపర్యావరణ విద్యా పరీక్షలకు హాజరుకవాలని ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి మద్దిలి వినోద్‌బాబు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పరీక్షలు విద్యార్థులు చదుతున్న కళాశాలల్లోనే ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకూ నిర్వహించనున్నామని దీనిని విద్యార్ధులు సద్వినియోగంచేసుకోవాలని వినోధ్‌బాబు పిలుపు నిచ్చారు.మొత్తం 165 కళాశాలల్లో మానవీయ విలువలకు సంబందించి 1190 జనరల్ స్ట్రీమ్,266 వృత్తి విద్యా విద్యార్థులు పర్యావరణ విద్యాకు సంబందించి 1120 జనరల్ ,254 వృత్తి విద్యా విద్యార్థులు హాజరుకానున్నారని ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి మద్దిల వినోధ్‌బాబు తెలిపారు.

## శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారికి అష్టదళ పద్మారాధన ప్రత్యేక పూజ

అల్లిపురం, ఆగస్టు 22, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవ స్థానంలో శ్రావణ మాసం సందర్భంగా జరుగు శ్రావణలక్ష్మీ ప్రత్యేక పూజలు ఆదివారం శ్రీ అమ్మవారికి విశేష పూజ నిర్వహించారు. వేదమంత్రముల మధ్య నాదస్వర సుస్వరాల మధ్య ఉదయం 8గంటల నుంచి పూజలు నిర్వహించారు. ఈ పూజలో 10 మంది ఉభయదాతలు స్వయంగా పాల్గొన్నారు.

### అష్టదళ పద్మారాధన ప్రత్యేక పూజ

శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో ప్రతి మంగళవారం నిర్వహించు అష్టదళపద్మారాధన స్వర్ణపుష్పార్చన 108స్వర్ణపుష్పాలతో ప్రత్యేక పూజలు ఉదయం 7గంటల నుంచి8గంటల వరకు నిర్వహించబడును ఈ పూజ యొక్క రుసుము 1116/-లుగా తెలిపారు.

### శ్రావణ లక్ష్మీ ఉచిత పూజలు

ప్రతి సంవత్సరం శ్రీ అమ్మవారి దేవస్థానంలో ముత్తైదువులతో పవిత్ర శ్రావణమాసంలో నిర్వహించే ఉచిత సామూహిక శ్రావణలక్ష్మీ ప్రత్యేక పూజలు ఈనెల 26వ తేదీన ఉదయం 6.30నుంచి నిర్వహించబడును కావున ఆసక్తి గల భక్తులు దేవస్థాన కార్యాలయంలో లభ్యమగు దరఖాస్తులు పూర్తి చేసి తిరిగి కార్యాలయంలో అప్పగించి పూజకు హాజరు కావలసినదిగా కోరారు. భక్తులు వరలక్ష్మి వ్రతం కలశ కొరకు చెంబు, గ్లాసు (ఆచమనం కొరకు) తెచ్చుకోవాలని దేవాలయం కార్యనిర్వహణాధికారిణి కె శిరిష ఒక ప్రకటనలో తెలిపారు.

## నిర్మాణ దశలో ఉన్న భవనాలకు గ్రీన్ తెరలు వేయండి

**జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ లక్ష్మీశ**



విశాఖపట్నం, ఆగస్టు 22, ప్రభాతవార్త

నిర్మాణ దశలో ఉన్న భవనాలకు గ్రీన్ తెర తప్పనిసరిగా వేయాలని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ జి.లక్ష్మీశ పేర్కొన్నారు. క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా సోమవారం ఆయన జోన్-4 పరిధి 28వ వార్డులోని రామ్‌నగర్, నెహ్రూ నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, వార్డుల్లో నిర్మాణ దశలో ఉన్న భవనాలకు గ్రీన్ తెరలను ఉపయోగించాలని, గ్రీన్ తెరలు ఉపయోగించని భవన యజమానులకు నోటీసులు ఇవ్వాలని పట్టణ ప్రణాళికా అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంటి నుంచి క్లాప్ వాహనాల ద్వారా ప్రతి రోజు తడి-పొడి చెత్త సేకరణ చేయాలని ఆదేశించారు. కాలువలో పూడికలు సరిగా చేయడం లేదని, పూడికలు వెంటనే తొలగించాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను ఆదేశించారు. అనంతరం సీజనల్ వ్యాధులపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని, ప్రజలకు దోమలు ఎలా వృద్ధి చెందుతాయో స్వయంగా చూపించారు. ప్రతి శుక్రవారం 'డ్రై డే' పాటించాలని, మూడు దినాల కంటే ఎక్కువ రోజులు ఇంటిలో నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. పరిసరాలు పొడిగా ఉండేటట్టు చూడాలని ప్రజలకు సూచించారు. దోమలు వృద్ధి చెందే ప్రదేశాలను గుర్తించాలని, వాటి నిర్మూలనకు కృషిచేస్తూ, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. డెంగ్యూ, మలేరియాతో పాటు సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ చక్రవర్తి, ఎస్‌ఈ కృష్ణారావు, ఏసీపీ వెంకటేశ్వరరావు, ఎఎంహెచ్ఓ డాక్టర్ కిషోర్, సీడీఓ పుణ్యవతి, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, వార్డు సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కొలుసు సేవలు అభినందనీయం

**-వైసీపీ పశ్చిమ నియోజకవర్గం ఇన్‌చార్జి ఆడారి ఆనందరావు**

అల్లిపురం, ఆగస్టు 22, ప్రభాతవార్త



57వ వార్డు వైసీపీ నేత కొలుసుకుమార్ చేస్తున్న సేవలు అభినందనీయమని వైసీపీ పశ్చిమ నియోజకవర్గం ఇన్‌చార్జి ఆడారి ఆనందరావు కొనియాడారు. కంచరపాలెం ఐటీ జంక్షన్ లో కొలుసు కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పేదలకు వ స్త్రాలు, బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ ఇలానే పేద ప్రజలకు అండగా ఉంటూ ఉన్నత స్థాయికి కొలుసుకుమార్ ఎదగాలని ఆకాంక్షించారు. ఆయనతోపాటు కార్పొరేటర్ చల్లా ఈశ్వరరావు హాజరై కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశార. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలొఓ కోడ ధనరాజు, డాక్టర్ లింగరాజు, బి రంగరాజు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ బలోపేతానికి కృషి చేస్తా

**మాజీ ఎస్టీ కమిషన్ సభ్యుడు సివేరి అబ్రహం**



అల్లిపురం, ఆగస్టు 22, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా అరుకు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీకి గత వైభవం తెచ్చే దిశగా పార్టీ అధిష్టానం చర్యలు చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే దివంగత సివేరి సోమా కుమారుడు మాజీ ఎస్సి ఎస్టీ కమిషన్ సభ్యుడు సివేరి అబ్రహం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అని అబ్రహం విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన లోకేష్‌ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ అరుకు ప్రాంతంలో టీడీపీ పరిస్థితి పై సివేరి అబ్రహం తో చర్చించారు. టీడీపీ కి పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేయ్యాలని సూచించారు. ఈసందర్భంగా అబ్రహం మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని టీడీపీ శ్రేణులను ఏకత్రాటిపైకి తీసుకొచ్చి ముందుకు సాగుతానని పేర్కొన్నారు.

## శ్రీవారి సేవలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్

అల్లిపురం, ఆగస్టు 22, ప్రభాతవార్త



కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల లో శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని విఐపి విరామ సమయంలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ సోమవారం ఉదయం స్వామి వారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ చైర్మన్‌గా వైవి సుబ్బారెడ్డి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి తిరుమలలో అనేక మార్పులు చేపట్టారని అన్నారు. సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ నిరంతరం స్వామి వారి సేవలో ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మారుతున్న కాలనికి పరిస్థితులకు అనుగుణంగా నూతన ఒరవడి తో అనేక మార్పులు చేపట్టారని తెలిపారు.

## ప్రజా రవాణా ద్వారా జీవీఎంసీ కార్యాలయానికి చేరుకున్న మేయర్ గొలగాని



విశాఖపట్నం, ఆగస్టు 22, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణకు ప్రతి పౌరుడు కృషిచేయాలని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి అన్నారు. సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో వాహనాలకు అనుమతి లేనందున ఆమె తమ క్యాంపు కార్యాలయం నుంచి ఆర్టీసీ బస్సులో ప్రయాణించి జీవీఎంసీ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ, నగరంలో ప్రతి పౌరుడు కాలుష్య నియంత్రణకు కృషిచేయాలన్నారు. వారంలో ఒక్కరోజు తమ సొంత వాహనాలను వదిలి ప్రజా రవాణాను ఉపయోగించాలని సూచించారు. నగరంలో ఉన్న ప్రతీ ప్రభుత్వ, ప్రయివేటు రంగ సంస్థల సిబ్బంది, అధికారులు, పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి, ఒక్క రోజు ప్రజా రవాణాను ఉపయోగించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అనంతరం జీవీఎంసీ కార్యాలయం నుంచి మేయర్ ఆర్టీసీ బస్సులో తమ క్యాంపు కార్యాలయానికి తిరిగి చేరుకున్నారు.

## తిరుమల విద్యార్థి టీనాకు వైజాగ్ స్టార్ డ్యాన్సర్ బిరుదు

అల్లిపురం, ఆగస్టు 22, ప్రభాతవార్త



తాళ్ళవలస తిరుమల జూనియర్ కళాశాలకు చెందిన రఘుపాత్రుని హర్షిత టీనాకు సింహాచలం ప్రాంతానికి చెందిన శ్రీ గణేష్ యువజన సేవా సంఘం 23వ తేదీన వైజాగ్ స్టార్ డాన్సర్ -2022 బిరుదును ప్రధానం చేస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు జి.శ్రీనుబాబు పేర్కొన్నారు. తిరుమల జూనియర్ కళాశాలలో ఎం పి సి ప్రథమ సంవత్సరం కోర్సు చేస్తుంది. హర్షితా టీనా టర్కి, థాయ్‌లాండ్, ఇండోనేషియా దేశాల్లో జరిగిన అంతర్జాతీయ సాంస్కృతికోత్సవాల్లో భారత తరుపున బహుముఖ నీత్య కళాకారిణిగా పాల్గొంది. దేశంలో పలు ప్రాంతాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆధ్వర్యంలో జరిగిన ప్రముఖ సాంస్కృతిక ఉత్సవాల్లో పాల్గొని సాంప్రదాయ జానపద శాస్త్రీయ నృత్యాలు ప్రదర్శనలను ఇచ్చింది. 23వ తేదీ ఉదయం వైజాగ్ డాబాగార్డెన్స్‌లో జరిగే వివిధ కళాకారుల సంక్షేమ సంఘం కార్యక్రమంలో హర్షిత టీనాకు ఈ అవార్డును ప్రధానం చేస్తున్నారని తెలిపారు.

## డీబీఆర్‌సీ ఆధ్వర్యంలో 'ప్రభుత్వ పథకాలు, ఆరోగ్యం పరిరక్షణ'పై అవగాహన సదస్సు



విశాఖపట్నం, ఆగస్టు 22, ప్రభాతవార్త

దళిత బహుజన రిసోర్స్ సెంటర్(డీబీఆర్సీ) ఆధ్వర్యంలో సోమవారం తాటిచెట్లపాలెం, ఎస్ఆర్ కాలనీలో వున్న రాగ్ పిక్కర్స్, వేస్ట్ పిక్కర్స్‌కు 'ప్రభుత్వ పథకాలు, ఆరోగ్యం పరిరక్షణ'పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలకు, మహిళలకు శానిటరీ పాడ్స్, శానిటైజర్, సోప్స్‌తో కూడిన కిట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ వెల్ఫేర్ సెక్రటరీ బి.దేవి, ఎఎన్ఎం రాజేశ్వరి, డిబిఆర్ కమ్యూనటి మొబలైజర్ కె.రాజు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు తమ ప్రతిభను మరింత మెరుగుపర్చుకోవాలి

**ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రుల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్**

విశాఖపట్నం, ఆగస్టు 22, ప్రభాతవార్త



విద్యార్థులు తమ ప్రతిభను మెరుగుపరుచుకోవడం ద్వారా ఉన్నత స్థాయికి చేరాలని ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రుల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి, రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్ ఆకాంక్షించారు. సోమవారం ఉదయం ద్వారకానగర్ మొదటి లైన్‌లో 'వెరెండా రేస్(బ్యాంకు,ఎస్ఎస్‌సి, ఆర్ఆర్‌బి) కోచింగ్ సెంటర్‌ను ఆయన చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ, కష్టపడే తత్వానికి విద్యార్థులు అలవాటుపడాలన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యా రంగంలో పలు మార్పులు వస్తున్నాయన్నారు. ఇందుకు తగినట్లు తమను తాము మలుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులకు అభినందనలు తెలియజేశారు.

## ఎపిఈడబ్ల్యూఐడిసి డైరెక్టర్‌కు ఘన సత్కారం



ఆరిలోవ, ఆగస్టు 22, ప్రభాతవార్త

ఎండాడ బీచ్ రోడ్డులో ఉన్న ప్రభుత్వ రెసిడెన్షియల్ వి హెచ్ గర్ల్స్ స్కూల్ లో సోమవారం పాఠశాల ప్రాధనోపాధ్యాయులు ఎమ్. మహేశ్వరెడ్డి, పాఠశాల సిబ్బంది కలిసిఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్టక్చర్ డెవలెప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మి కనకరాజు దంపతులకు పూలమాలలు వేసి శాలువాతో ఘన సత ్కరించారు. మనబడి నాడు-నేడు పథకం ద్వారా అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హుజరై ఆమె చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఎపిఈడబ్యూఐడిసి డైరెక్టర్ మాట్లాడుతూ ఈ పాఠశాలకు 27,50,000 మంజూరి అయినది, ఇందులో మొదటి విడతగా 3,62,000 రూపాయులతో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పాఠశాల్లో అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వం పాఠశాలల్లో ఉన్నతమైన విద్య అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహాన్‌రెడ్డి ముందుకు వెళ్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రాధనోపాధ్యాయులపాఠశాల ఉపాధ్యాయులు, పేరంట్స్ కమిటీ చైర్మన్ , వైకాపా నాయకులు మారిశెట్టి నాగేశ్వరరావు, యస్‌దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## వివిఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో అడ్మిరాన్ లైఫ్ సైన్సెస్ ఫార్మాసిటీ మౌవ్



అల్లిపురం, ఆగస్టు 22, ప్రభాతవార్త

పరవాడ ఫార్మసిటీలో ఉన్న ప్రముఖ ఫార్మా కంపెనీ అడ్మిరాన్ లైఫ్ సైన్సెస్ తో డాక్టర్ వి ఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాల కెమిస్ట్రీ విభాగం మెమొరాండం ఆఫ్ అండర్స్టాండింగ్ (మౌవ్)ను కుదుర్చుకుంది. దీనిలో భాగంగా డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు నైపుణ్య శిక్షణ మరియు ఇంటర్న్షిప్‌లు కల్పించడానికి కంపెనీ ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పంద పత్రం పై కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై విజయబాబు మరియు కంపెనీ తరుపున ఎండి భాస్కర్‌రెడ్డి సంతకాలు చేశారు. దీనివలన విద్యార్థులకు ఇండస్ట్రీయల్ ఎక్స్పిరియన్స్ లభిస్తుందని ఉద్యోగ అవకాధాలు మెరుగుపడతాయని ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన విద్యావిధానం లోని ఇండస్ట్రీయల్ కనెక ్ట లక్ష్యం నెరవేరుతుందని, కళాశాల ప్రిన్సిపాల్ డా.విజయబాబు తెలియజేశారు. ఈ ఒప్పందం కొరకు కృషి చేసిన రసాయన శాస్త్ర అధ్యాపక బృందానికి అబినందనలు తెలిపారు ఈకార్యక్రమంలో కళాశాల వైకస్ ప్రిన్సిపాల్ డా.చాడా శాస్త్రి అకడమిక కోఆర్డినేటర్ డా.పి లత, రసాయన శాస్త్ర విభాగాధిపతి డా.ఏవి రమేష్ ఐక్యూఏ సి కోఆర్డినేటర్ డా.సిహెచ్ లలిత, స్టాఫ్ క్లబ్ అధ్యఓ కార్యదర్శులు డా.సిహెచ్ విష్ణుమూర్తి డా.పోల ఉమామహేశ్వరరావు అధ్యాపకులు పాల్గొన్నారు.

## జీవీఎంసీలో 'డయల్ యువర్ మేయర్', 'స్పందన' కార్యక్రమాలు

విశాఖపట్నం, ఆగస్టు 22, ప్రభాతవార్త



జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'డయల్ యువర్ మేయర్', 'స్పందన' కార్యక్రమాలకు మంచి స్పందన వచ్చింది. మేయర్ గొలగాని హరి వెంకటకుమారి నిర్వహించిన 'డయల్ యువర్ మేయర్' కార్యక్రమానికి ఫోన్ కాల్స్ ద్వారా 27 పిర్యాదులందాయి. మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ లక్ష్మీశ పాల్గొన్న 'స్పందన' కార్యక్రమానికి పది ఫిర్యాదులు అందగా, మిగిలిన జోనల్ కార్యాలయాల్లో మరో 52 ఫిర్యాదులు అందాయి. జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అదనపు కమిషనర్లు ఎస్ఎస్ వర్మ, డాక్టర్ వై.శ్రీనివాసరావు, సీఈ రవికృష్ణ రాజు, అమృత్ జేడీ విజయభారతి, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వాసుదేవరెడ్డి, సీసీపీ సురేష్, ఎస్ఇలు వినయ్‌కుమార్, రవి, గోవిందరావు, రామ్మోహన్, శ్యాంసన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో బ్రావియా ఎక్స్ఆర్

అల్లిపురం, ఆగస్టు 22, ప్రభాతవార్త

అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో సోనీ ఇండియా బ్రావియా ఎక్స ఆర్ ను అందుబాటులోకి తీసుకువచ్చినట్టు సోనీ ప్రాంతీయ ప్రతినిధి వెల్లడించారు. బ్రావియా ఎక్స్ ఆర్ 85 ఎక్స్ 95కే 4 కే మినీ ఎల్ ఈడీ ని పలు నూతన ఫీచర్లు ను అనుసంధానం చేస్తు రూపొందించామన్నారు ఇందులో వినూత్నమైన ఎక్స్ ఆర్ బ్యాక్‌లైట్ మాస్టర్ డ్రైవ్ టెక్నాలజీ ఉందన్నారు. బ్రావియా ఎక్స్‌ఆర్ 95కే 4 కే మినీ ఎల్ఈడీ ని తన సరికొత్త 216 సెంటీమీటర్లు కాంగ్ నేటివ్ ప్రాసెసర్ ఎక్స్‌ఆర్ ద్వారా నడపబడి టీవీ ఎక్స్‌ఆర్ బ్యాక్‌లైట్ మాస్టర్ డ్రైవ్ ను చుట్టి ఉంటుందని, ఇది అద్భుతమైన బ్రైట్‌నెస్ కోసం లేటెస్ట్ జనషేన్ మినీ ఎల్ఈడీ ని బ్యాక్‌లైట్ ను ఖచ్చితంగా కంట్రోల్ చేస్తుందని చెప్పారు.

## ఎంవిపి ఆర్టీసీ కాంప్లెక్స్‌లో పార్సిల్ కొరియర్ బుకింగ్ కౌంటర్

**ఆర్టీసీ విశాఖ జోన్ వన్ ఈడిసి హెచ్ రవికుమార్**

అల్లిపురం, ఆగస్టు 22, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రోడ్ రవాణా సంస్థ విశాఖ జోన్ వన్ పరిధిలో కార్గో హేండ్లింగ్ ద్వారా నెలకు 8కోట్లు సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఆర్ టీసీ జోన్ వన్ ఈడి సిహెచ్ రవికుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంవిపి కాలనీ ఆర్ టీసీ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన పార్సిల్ కొరియర్ బుకింగ్ కౌంటర్ ను డిపిటీవో ఎం అప్పలరాజుతో కలిసి ప్రారంభించారు. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ జోన్ వన్‌లో లాజిస్టిక్ ద్వారా 6.5కోట్లు వస్తున్నదన్నారు. ఈ ఏడాది నెలకు 8కోట్లు సాధించే లక్ష్యంతో లాజిస్టిక్ సర్వీసులను విస్తృతం చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే ఎంవిపి కాలనీ కాంప్లెక్స్ లో కార్గో లాజిస్టిక్ సర్వీసెస్ ఏర్పాటు చేసి ప్రారంభించామన్నారు. ఇక్కడ స్థానికంగా ఉండే వారు ఈ పార్సిల్ సర్వీసును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పార్సిల్ కొరియర్ బుకింగ్ చేసేవారు ఫోన్ నెంబర్ 7661064474 లేదా 7075245416 కి సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సి టి ఎమ్ కె ఎస్ వెంకటరావు, డిప్యూటీ సి ఎం ఈ బి అప్పలనాయుడు, వాల్తేరు డి ఎం కె సుధాకర్, ఎ టి బి ఏజెంట్ బి జయనాగ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## జగదాంబ థియేటర్‌లో చిరంజీవి జన్మదిన వేడుకలు



అల్లిపురం, ఆగస్టు 22, ప్రభాతవార్త

జనసేన పార్టీ తెలుగు అర్జున్, లక్ష్మీ ఆధ్వర్యంలో జగదాంబ థియేటర్‌లో సినీ నటుడు మెగా స్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జనసేనపార్టీ కార్పొరేటర్ అభ్యర్థి 32వ వార్డు దక్షిణ నియోజకవర్గం అభ్యర్థి తెలుగు అర్జున్, లక్ష్మీ లు చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జగదాంబ థియేటర్ అధినేత వేగి జగదీష్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన చేతుల మీదుగా కేక్ ని కట్‌చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గత సంవత్సరంలో కూడా చిరంజీవి జన్మదిన వేడుకలు నిర్వహించిన నేపథ్యంలో వృద్ధులకు వస్త్రాలు వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మైఖెల్ వేణు, హేమంత్‌కుమార్, ఆంథోని, రవి, కోటి తదితరులు పాల్గొన్నారు.

## దివి గ్రాండ్ బే హోటల్‌లో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

**ఈనెల 20 నుంచి 28 వరకు ఫుడ్ ఫెస్టివల్-వివిధ రాష్ట్రాల రకరకాల ఫుడ్ రుచులు చూపిస్తున్న- సోమవారం మెంగళోరియన్ ఫీస్**

అల్లిపురం, ఆగస్టు 22, ప్రభాతవార్త



వెల్‌కమ్ హోటల్ బై ఐటిసి హోటల్స్, దివీ గ్రాండ్ బే హోటల్ నందు ఈనెల 20 నుంచి 28 వరకు ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించనున్నామని హోటల్ యాజమాన్యం వెల్లడించారు. ఈకార్యక్రమంలో భాగంగా సోమవారం మెంగళోరియన్ ఫిస్ట్ నిర్వహించారు. ఈ డిన్నర్ సాయంత్రం 7.30 నుంచి 10.30 వరకు డిన్నర్ భఫేట్ ప్రతి నెల ఇటువంటి ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నామని తెలిపారు. సోమవారం నిర్వహించిన మెంగళోరియన్ ఫిస్ట్‌కి ఛెఫ్ హామీద్ అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు పెట్టిన ఫుడ్స్‌లో అంబున్ గీ రోస్ట్ర్, చికిన్ బిర్యాణీ, మటన్ గీ రోస్ట్, మషాలధాల్, కడల్ గస్సీ, బిబే వుక్కరీ కోరిచూసీ, నెరుల బజ్జీ, మీన్‌కైథిన్ వంటి మెంగళురియన్ రుచులను వివరించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

**48వ వార్డు కొండవాలు ప్రాంతంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కె కె రాజు**

అల్లిపురం, ఆగస్టు 22, ప్రభాతవార్త



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 48వ వార్డు జై భారత్ నగర్ సచివాలయం జై భారత్ నగర్ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర మ్న్ కె కె రాజు, 48వ వార్డు ఇంచార్జి నీలి రవితో కలసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ప్రజల సమస్యనలు తక్షణం పరిస్కరించే చివరి లబ్ధిదారుని వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రం మొత్తం 175నియోజకవర్గాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారని అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రజలు సమస్యలను నేరుగా ప్రజా ప్రతినిధిలు తెలుసుకునేందుకు ఎంతగానో దోహదపడుతుందని తద్వారా ఆయా సమస్యలను పరిష్కర దిశగా చర్యలు చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర అల్లు శంకరరావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు, వార్డు అధ్యక్షులు కెపి రత్నాకర్ డైరెక ్టర్లు ఆళ్ల శివగణేష్, రాయుడు, శ్రీను, 48వ వార్డు నాయకులు కర్రి రామారెడ్డి, పి పద్మా, పి అప్పారావు, నరేష్, శ్రీరామ్, హేమంత్, జయ, భారత్, భాస్కర్, సీనియర్ నాయకులు షేఖ్‌బాబ్జి, చిరంజీవి ,వసంతల అప్పారావు, హరిపట్నాయక్ చిన్నా, సునీల్, రాఘవులు, పావని, చందురెడ్డి, సచివాలయం సిబ్బంది, వాలంటీరీ సిబ్బంది పాల్గొన్నారు.




**పంజాబ్ నేషనల్ బ్యాంక్**
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
... విశ్వాసానికి మరో పేరు !

**CIRCLE SASTRA CENTRE**
వైజాగ్, డి.నెం.9-13-45/2/9/1,
8వ అంతస్తు, యంవిఆర్ వినయగర్ సెంటర్,
వివిపి రోడ్డు, విశాఖపట్నం-530003

**స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద **పంజాబ్ నేషనల్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు,సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుకోవలసిన సెక్షన్ 13 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసులు అందిన తేది నుండి 60 రోజులలోపు ఆ నోటీసులలో పేర్కొనబడిన మొత్తములను మరియు వాటిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా క్రింద పేర్కొనబడిన ఋణగ్రహీతలను / హామీదారులను కోరుతూ దిగువ ఉదహరించిన తేదీలలో డిమాండ్ నోటీసులను జారీచేశారు.

ఋణగ్రహీతలు/హామీదారులు సదరు బకాయి సొమ్మును సదరు సమయములోపుగా తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలకు/ హామీదారులకు మరియు సాధారణ ప్రజానికానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సదరు నిబంధనలలోని నిబంధన 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు క్రింద సూచించిన తేదీలలో దిగువ వివరించిన **ఆస్తులపై స్వాధీనత తీసుకున్నారు.**

ముఖ్యంగా ఋణగ్రహీతలకు/హామీదారులకు/తనఖాదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎవరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తులకు సంభందించిన ఏవిధమైన లావాదేవీలైనా దిగువ పేర్కొనబడిన బాకీల మొత్తములకు మరియు వాటిపై వడ్డీకి మరియు ఇతర ఖర్చులకు **పంజాబ్ నేషనల్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

**SARFAESI** చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలకు/హామీదారులకు/తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

| | ఋణ గ్రహీతలు / హామీదార్ల పేర్లు మరియు చిరునామా |
|---|---|
| 1 | ఎ) **ఋణగ్రహీతల పేరు చిరునామా:** మెస్సర్స్ ఆర్‌యస్‌యస్ టెలి సర్వీసెస్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్స్: **శ్రీ కె.శ్రీనివాసరావు మరియు శ్రీమతి కె.ఉష, హామీదారులు: శ్రీమతి లంక జయలక్ష్మి మరియు శ్రీ లంక ప్రేమ్ చందుకుమార్ (అకౌంట్ నెం.11144025002187).**<br>బి) **బకాయిపడిన సొమ్ము : తేది.07-04-2022** నాటికి **రూ.23,58,339.41 పై.** (అక్షరాల ఇరవై మూడు లక్షల యాభై ఎనిమిది వేల మూడు వందల ముప్పై తొమ్మిది రూపాయల నలభై ఒక పైసలు మాత్రమే) + **తేది.07-04-2022** నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.<br>సి) **డిమాండ్ నోటీసు తేది : 29-03-2022, ఎన్‌పిఏ తేది : 29-03-2022 స్వాధీనత తేది : 17-08-2022.**<br>డి) **స్థిరాస్తి వివరములు : శ్రీమతి లంక జయ లక్ష్మి మరియు లంక ప్రేమ్ చందు కుమార్ వారి పేరున గల ఆస్తి:** సమాన తనఖాలో ఉన్న విశాఖపట్నం-530040, జివియమ్‌సి విశాఖపట్నం, చినగదిలి గ్రామం, ఆదర్శ్ నగర్, డి.నెం.3-261, సర్వే నెం.105లోని 91 చ॥గ॥లు లేదా 76.09 చ॥మీ॥ల స్థలం అందుగల మున్సిపల్ అస్సెస్మెంట్ నెం.0100302536తో ఆర్‌సిసి భవనం (నివాస ఇల్లు). **ఆస్తినకు హద్దులు: తూర్పు:** శ్రీమతి పి.అనసూయ గారి ఇల్లు, **దక్షిణం:** శ్రీ మొహమ్మద్ ఇబ్రహీం గారి ఇల్లు, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** శ్రీమతి పి.వి.విశ్వనాథం గారి ఇల్లు. |
| 2 | ఎ) **ఋణగ్రహీతల పేరు చిరునామా:** మెస్సర్స్ సాయి గాయత్రి పైప్స్, ప్రొప్రయిటర్: **శ్రీమతి గండి శ్రీదేవి,** భర్త: గండి దొరబాబు, **హామీదారులు: 1) గండి దొరబాబు,** తండ్రి: జి. సన్యాసి రావు, **2) శ్రీ తమరన శివ ప్రసాద్,** తండ్రి: టి.త్రిమూర్తులు. **(Cash Credit a/c No. 495900870000129 & term loan a/c No. 495900IB00000033)**<br>బి) **బకాయిపడిన సొమ్ము : తేది.19-02-2022** నాటికి **రూ.20,42,716/-** (అక్షరాల ఇరవై లక్షల నలభై రెండు వేల ఏడు వందల పదహారు రూపాయలు మాత్రమే) + **తేది.19-02-2022** నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.<br>సి) **డిమాండ్‌నోటీసు తేది : 17-02-2022, ఎన్‌పిఏ తేది.15-02-2022, స్వాధీనత తేది : 17-08-2022.**<br>డి) **స్థిరాస్తి వివరములు : శ్రీ గండి దొరబాబు, తండ్రి: శ్రీ సన్యాసి రావు గారి పేరున గల ఆస్తి:** సమాన తనఖాలో ఉన్న విశాఖపట్నం జిల్లా-530027, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ పరిధి, గోపాలపట్నం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, బుచ్చిరాజుపాలెం గ్రామం, సీతారామరాజు నగర్ ఏరియా, డి.నెం.58-21-11/8, ఆర్‌యస్ నెం.5/1, 5/3పి, 2 మరియు 3/12లోని మొత్తం 444 చ॥గ॥లలో 27.75 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటాతో గల స్థలం అందు గల శ్రీ సాయి ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్ నందు రెండవ అంతస్తులో ఫ్లాట్ నెం.యస్-1. **మొత్తం అపార్ట్‌మెంట్‌కు హద్దులు: తూర్పు:** 50 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** గరిమెళ్ళ రఘురామ మూర్తి గారి ఫ్లాట్ నెం.29తోగల ఇల్లు, **పడమర:** ఫ్లాట్ నెం.27, **ఉత్తరం:** ఫ్లాట్ నెం.25. **రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.యస్-1కు హద్దులు: తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఫ్లాట్ నెం.యస్-2, **పడమర:** కారిడార్, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై. |

తేది : 17-08-2022, ప్రదేశం : విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

## ఢిల్లీలోని ఎర్రకోట స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న సీతమ్ విద్యార్థిని

**మాధవధార, ఆగస్టు 22 ప్రభాతవార్త**




ఆగస్టు 15న దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటలో ప్రధాని నరేంద్రమోడి సమక్షంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో (స్పెషల్ నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్)లో 2(ఎ) గర్ల్స్ బెటాలియన్ ఎన్‌సిసి, విజయనగరం తరపున పాల్గొన్న సీతమ్ కళాశాల విద్యార్థిని ఎన్‌సిసి ఎస్‌డబ్ల్యూ క్యాడేట్ కుమారి కే.త్రిషితను కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ రావు, ప్రిన్సిపల్ డా.డి.విరామ్మూర్తి, లెఫ్టినెంట్ ఎం.వరలక్ష్మి అభి నందించారు. ఈ సందర్భంగా డా.మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ సీతమ్ విద్యార్థినికి ఈ అవకాశం రావడం ఎంతో హర్షణీయమని అన్నారు.

## అంతరాష్ట్ర గంజా ముఠా అరెస్ట్

**పెదబయలు, ఆగస్టు 22 ప్రభాతవార్త**



గంజాయిపై ఉక్కుపాదం పెదబయలు పోలీసులు మోపుతున్నారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన లారీలో గంజాయి తరలిస్తుండగా అంతరాష్ట్ర గంజాయి ముఠా దొరికిపోయారు. పోలీసుల కథనం ప్రకారం జి.మాడుగుల సిఐ సత్యనారాయణ, పెదబయలు ఎస్ఐ మనోజ్ కుమార్ వారి సిబ్బందితో ముంచంగిపుట్టు నుండి పడవ బ్రిడ్జ్ వైపుగా గంజాయి తరలిస్తున్న ఉత్తర ప్రదేశ్‌కు చెందిన లారీని ఒరిస్సాకు చెందిన కార్ ఒక పల్సర్ బైక్‌ను పట్టుకున్నారు. ఆ లారీలో సుమారు 420 కేజిల గంజాయిని పోలీస్ వారు సీజే చేసినారు. అదేవిధంగా లారీలో ఉత్తర ప్రదేశ్‌కు చెందిన శుభంశు సింగ్, బిట్టు ఖారలను, ఒరిస్సాకు చెందిన బురిడి డమురు, ప్రశాంత్ బేహార, బిట్టు ఖార, ముంచంగిపుట్టు బరడా గ్రామానికి చెందిన వంకేల కృష్ణ, పెదబయలు మండలం కుంతుర్ల పంచాయితీకి చెందిన కొర్రా కామేశ్వరరావులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## కాఫీ ప్లాంటేషన్‌ని విజిట్ చేసి మొక్కలు నాటిన అధికారులు

**గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) ఆగస్టు 22 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండలం వంచుల పంచా యితీ పరిధిలో కొత్తపాలెం గ్రామంలో కాఫీ ప్లాంటేషన్‌ను అధికారులు సందర్శించి మామిడి నేరేడు మొక్కలను నాటించడం జరి గింది. కాఫీ తోటలలో ఇతర మొక్కలు ఎక్కు వగా ఉండటం వల్ల కాఫీ మొక్కకు మరింత బలాన్ని చేకూర్చి అధిక దిగుబడులు రావడానికి అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. జీకేవీధి మండలం కాఫీ సిబ్బంది హెచ్ఐవి అరుణకుమారి, ఎఫ్‌సీ చిన్నారావు, సిల్‌డబ్ల్యూ గంగరాజు వైసిపి నాయకులు రాజేష్, వార్డు మెంబర్ రఘునాథ్, బాలమ్మ, కాఫీ రైతులు పాల్గొన్నారు.

## రోడ్డుకు ఇరువైపులా తుప్పలు తొలగించిన నాయకులు

**గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) ఆగస్టు 22 ప్రభాతవార్త**



మండలంలో కుంకంపూడి ప్రధాన రహదారిలో ఇరువైపుల పెరిగిన తుప్పలను స్థానిక పంచాయతీ సర్పంచ్ కొర్ర సుభద్ర ఆధ్వర్యంలో మంగళవారం తొలగించడం జరిగింది. తుప్పలు ఎక్కువగా పెరగడం వల్ల ఎదురుగా వస్తున్న వాహనాలు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉన్నందున తీముల బంధ గ్రామస్తుల సహాయంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న తుప్పలను తొలగించడం జరిగిందని స్థానిక పంచాయితీ సర్పంచ్ కొర్ర సుభద్ర, మండల నాయకులు వంతల అరుణ్ కుమార్ తెలిపారు.

## మంచి నీటి కష్టాలు తీర్చండి మహాప్రభో

**బోనంగిపల్లి గ్రామ మహిళల ఆవేదన**

**గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) ఆగస్టు 22 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండలం బోనంగిపల్లి గ్రామంలో దాదాపు 50 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. అయితే ఏ ప్రభుత్వం కూడా వారి బాధను పట్టించుకోవడంలేదని తాగడానికి గుక్కెడు మంచి నీటి కోసం చాలా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని మహిళలు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ఊట గడ్డ నుండి సేకరించిన నీటిని త్రాగడం వల్ల రోగాల బారిన పడుతున్నామని వర్షాకాల సమయంలో అయితే ఆ ఊట గడ్డ నీరు కూడా తాగలేని పరిస్థితి ఉందని వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామానికి మంచినీటి సమస్య పరిష్కారం దిశగా ఆలోచన చేసి కష్టాలు తీర్చాలని కోరుకుంటున్నారు.

## ఘనంగా చిరంజీవి పుట్టినరోజు వేడుకలు

**కోటవురట్ల (నర్సీపట్నం), ఆగస్టు 22, ప్రభాతవార్త**



మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా జిసిఆర్ ఫౌండేషన్ అధినేత, జనసేన పార్టీ పార్టీ నాయకులు గెడ్డం బుజ్జి ఆదేశాల మేరకు విశాఖ జిల్లా రూలర్ మెగా ఫాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు జాజుల రమణబాబు కోటవురట్ల మీదుగా కోటవురట్ల స్కూల్లో బర్త్‌డే కేక్ కట్ చేశారు. అభిమానులకు, విద్యార్థులకు కేక్, చాక్లెట్స్ అందజేసారు. అనంతరం కోటవురట్ల ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణి చేశారు. కోటవురట్ల జనసేన పార్టీ టౌన్ అధ్యక్షులు, మెగా బ్రదర్స్ ఫ్యాన్స్ ప్రెసిడెంట్ జె.బద్రి, రామచంద్రపురం జనసేన పార్టీ నాయకులు, మెగా బ్రదర్స్ ఫ్యాన్స్ ప్రెసిడెంట్ అవురుపాల్లి అప్పలనాయుడు, కోటవురట్ల మండలం జనసేన పార్టీ ప్రచార కార్యదర్శి పవన్ పాల్గొన్నారు.

## దుర్గా మల్లేశ్వరి స్వామి ఆలయ కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం

**నర్సీపట్నం, ఆగస్టు 22 ప్రభాతవార్త**



నర్సీపట్నం దుర్గా మల్లేశ్వరి స్వామి ఆలయం కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం సోమవారం దేవాదాయ శాఖ అధికారులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్, డిసిసిబి చైర్మన్ చింతకాయల అనిత సన్యాసిపాత్రుడు పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పర్యాటక కేంద్రాల అభివృద్ధే ధ్యేయం : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**నర్సీపట్నం, ఆగస్టు 22 ప్రభాతవార్త**



పర్యాటక కేంద్రాల అభివృద్ధికి కేంద్రాం తోడ్పాటు అందిస్తోందని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి పేర్కొన్నారు. క్షత్రియ పరిషత్ ఆధ్వర్యంలో నర్సీపట్నంలోని ఒక ప్రైవేటు హోటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి కిషన్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్షత్రియ పరిషత్ ఆర్థిక సాయంతో 11 మంది గంటందొర వారసులకు ఇళ్ల నిర్మాణం చేపట్టడం మరువలేనిదన్నారు. చరిత్రలో చిరస్థాయిగా నిలిచే విధంగా స్మారక కేంద్రాలను అభివృద్ధి చేసేందుకు కేంద్రం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసిందన్నారు. అల్లూరి 125 జయంతి ఉత్సవాలకు మరింత ఘనంగా నిర్వహించేందుకు కేంద్రం ఏర్పాట్లు చేస్తోందన్నారు. దీనిలో భాగంగా విశాఖ, హైదరాబాదు తదితర చోట్ల ప్రత్యేకంగా సమావేశాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు క్షత్రియ పరిషత్ సహకారం అందించాలని ఆయన కోరారు. అనంతరం లమ్మసింగిలో ఏర్పాటు చేసే మ్యూజియం నమూనాను పరిశీలించారు.

## ఆలయ అభివృద్ధికి దోహదం చేయాలి

**నర్సీపట్నం, ఆగస్టు 22 ప్రభాతవార్త**

నర్సీపట్నం ఆర్టీసీ బస్టాండ్‌ను ఆనుకుని ఉన్న దుర్గాంబిక దేవాలయానికి నూతనంగా నియమితులైన పాలకవర్గం ఆలయ అభివృద్ధికి కృషిచేయాలని ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ కోరారు. స్థానిక దుర్గాంబిక ఆలయంలో నూతన పాలకవర్గ సభ్యులుగా నియమితులైన చైర్మన్‌గా చిరుకూరి సత్యనారాయణ, డైరక్టర్లు మామిడి శ్రీనివాసరావు, సీహెచ్ లక్ష్మి, పి.నాగమణి, పీవీఎస్ కుమారి, కొణతాల రఘునాథ్, దాడి సూర్యనారాయణ చేత కార్యనిర్వాహణాధికారి ప్రమాణం చేయించారు. ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండు సమీపంలో వేంచేసిఉన్న దుర్గాంబిక అమ్మవారి ఆలయానికి నిరంతరం భక్తుల తాకిడి ఉంటుందన్నారు. దీనికి అనుగుణంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పాలకవర్గం అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. డీసీసీబీ చైర్మన్ చింతకాయల అనిత సన్యాసిపాత్రుడు, వైసీపీ నాయకులు చింతకాయల సన్యాసిపాత్రుడు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఖాళీ బిందెలతో నిరసన

**20రోజులుగా తాగునీటి సమస్య అధికారులు తీరుపై నాయకులు మండిపాటు**

**అనంతగిరి, ఆగస్టు 22 ప్రభాతవార్త**



ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తీరును నిరసిస్తూ మండల కేంద్రంలోని సోమవారం ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం వద్ద టీడీపీ, సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో గిరిజన మహిళలు ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని గత 20 రోజులుగా తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్న కనీసం ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తమకు పట్టనట్లుగా వ్యవహరించడంపై జడ్పీటీసీ గంగరాజు, సర్పంచ్ రూతు, మోస్య టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు బుజ్జిబాబు, జోగులు తదితరులు మహిళలతో పాటుగా ఖాళీ బిందెలతో ఆందోళన చేపట్టారు. మండల కేంద్రంలోని తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతుంటే మారుమూల గ్రామాల పరిస్థితి ఏమిటో అని ప్రశ్నించారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తున్నట్టుగా ప్రచారం తప్ప ఆచరణలో లేదని, క్షేత్రస్థాయిలో కనీసం అధికారులు పనిచేయడం లేదని విమర్శించారు. తాగునీటి సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

**భీమునిపట్నం, ఆగస్టు 22 ప్రభాతవార్త**



జి.వి.ఎం.సి. జోన్-1,2వ వార్డు ఆదర్శనగర్ పరిసర ప్రాంతంలో ప్లే స్కూల్ ఉన్న ఏరియా రోడ్డు శిధి లావస్థకు చేరుకుందని ఆ రహ దారిపై వెళ్లే వాహనాలు, స్కూల్ పిల్లల ఆటోలు ప్రమాదానికి గురయ్యే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని ఈ సమస్యలు కోసం బీజేపీ 1,2 వార్డు అధ్యక్షులు శీరపు రామలక్ష్మి జోనల్ కమిషనర్ వారి దృష్టికి తీసుకొని వెళ్లిన కారణంగా రోడ్డు మరమ్మ తులు చేయాలని, గతంలో మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన అవంతి శ్రీనివాస్ శంకుస్థాపన చేసిన సి.సి.రోడ్డు కేవలం ఆదర్శనగర్ కాలనీకి మాత్రమే వేసి ప్రధాన రహదారిని మాత్రం అలాగే వదిలివేశారని ఆ కారణంగా వర్షాలు పడుతున్న సమయంలో విపరీతమైన బురద ఏర్పడి నీరు నిలువ ఉండటం వలన పలురకాల సమస్యలు వస్తున్నాయని, ఆదర్శనగర్ కాలనీ వెనుకభాగంలో కాలువలు లేక డ్రైనేజీ మురికి నీరు మట్టి రోడ్డుపై నిల్వ ఉండిపోయి దోమలు విపరీతంగా సంచరిచడం వల్లా కాలనీ వాసులు మలేరియా, డెంగ్యూ బారిన పడే అవకాశం ఉందని ఈ యొక్క సమస్య పరిష్కారం కొరకు ఇది వరకు ఆన్లైన్ కంప్లైంట్ ఇవ్వగా ఫిర్యాదు రిజిస్టర్ కాబడింది కానీ ఇంతవరకు సమస్య పరిష్కారం కానందున ఆమెతో పాటు కొంత మంది స్థానిక బీజేపీ నాయకులతో కలిసి జోనల్ కమీషనర్‌కి వినతిపత్రం అందజేయగా వారు సానుకూలంగా స్పందించి తొందరలోనే సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని శ్రీమతి శీరపు రామలక్ష్మి చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పంపాన శ్రీధర్ మండల ప్రధాన కార్యదర్శి కురుమెళ్ల కవిత, తోనంగి రాము ఎస్‌సి మోర్చా ప్రెసిడెంట్ రేఖ కరుణ గుజ్జు నర్సుబాయి శీరపు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## బస్ షెల్టర్ నిర్మించాలని వినతి

**భీమునిపట్నం, ఆగస్టు 22 ప్రభాతవార్త**



మధురవాడ వాంబే కాలనీ చివరి బస్ స్టాప్ దగ్గర బస్ షెల్టర్ నిర్మించాలని సోమవారం భారతీయ జనతా పార్టీ మధురవాడ మండల అధ్యక్షులు బండారు అనీల్ కుమార్ అధ్యక్షతన బీజేపి భీమిలి నియోజక వర్గం కో-ఆర్డినేటర్ కంటుభుక్త రామానాయుడు ముఖ్య అతిధిగా పాల్గొని నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగినది. గత 8 సంవత్సరాలుగా ఇక్కడ బస్ షెల్టర్ లేకపోవడం వలన వాంబే కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కాబట్టి వెంటనే స్థానిక ఎంఎల్ఏ ముత్తంశెట్టి శ్రీనివాసరావు స్పందించి బస్ షెల్టర్ నిర్మాణం చేపట్టాలని రామానాయుడు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు తాతపూడి ప్రదీప్ కుమార్, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు ఎండ అప్పారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు మరువాడ ఉదయ్ భాస్కర్, గండికోట పవన్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శులు గొట్టిపల్లి అప్పారావు, మండల ప్రధాన కార్యదర్శి కొత్తలంక రమేష్ శర్మ, జిల్లా మైనారిటీ మోర్చా నాయకులు బాజిత్ బేగ్, మండల ఉపాధ్యక్షులు గొట్టిముక్కల చంద్రశేఖర రాజు (అనీల్ రాజు), మండల నాయకులు ఆషా రాజ్, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు స్వీటీ బాటియా తదితరులు పాల్గొన్నారు.

## సత్యనారాయణ స్వామి ఆశీస్సులు తీసుకున్న కోరాడ

**భీమునిపట్నం, ఆగస్టు 22 ప్రభాతవార్త**



నెల్లిమర్ల కాన్స్టెన్సీ భోగాపురం మండల పార్టీ ప్రెసిడెంట్ ఎక్స్ ఏఎంసీ చైర్మన్ కర్రోతు సత్యం గృహప్రవేశం కార్యక్రమానికి వెళ్లి సత్యనారాయణ స్వామి వారి ఆశీస్సులు తీసుకున్న భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు, నెల్లిమర్ల కాన్సలైన్సీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## నిశ్చితార్థ వేడుకకు కోరాడ

**భీమునిపట్నం, ఆగస్టు 22 ప్రభాతవార్త**



భీమిలి నియోజకవర్గ పరిధి మధురవాడలో కమ్మ వెంకటరావు కుమార్తె నిశ్చితార్థ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు.

## అల్లూరి జిల్లాకు ఐదుగురు కొత్త ఎంపీడీవోలు

**పాడేరు, ముంచంగిపుట్టు, ఆగస్టు 22 ప్రభాతవార్త**



2018 బ్యాచ్‌లో డైరెక్టు రిక్రూట్‌మెంట్ ద్వారా ఎంపికైన ఐదుగురు అభ్యర్థులను మండల పరిషత్ అభి వృద్ధి (ఎంపీడీవో) అధికారులుగా నియమిస్తూ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర సోమవారం ఉత్త ర్వులు జారీ చేశారు. నియా మక ఉత్తర్వులను నియమితులైన ఎంపీడీవోకు అందజేశారు. అల్లూరి జిల్లాకు నూతనంగా నియమితులైన వారిలో కాంద్రేగుల కిరణ్ కుమార్, హర్షిత రాజాం, వెంకటేష్ చీపురుపల్లి, కొండపూడి సాయినవీన్రా, పేటి లోహిత జయ సాగర్ ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో నియామకం అంటే సర్వీస్ ప్రాధాన్యతగా భావిస్తున్నామని, ప్రజల కష్ట నష్టాలను ముందుగానే తెలుసుకొని వాటిని తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళ్లి ప్రజల మన్ననలు పొందాలని ఆమె తెలిపారు.

## పార్టీని బలోపేతం చేయడంలో కార్యకర్తలు శ్రమించాలి

**యలమంచిలి, ఆగస్టు 22 ప్రభాతవార్త**

యలమంచిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యలమంచిలి నియోజకవర్గ సమావేశం సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి యలమంచిలి నియోజకవర్గ ఇన్‌చార్జి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడంలో ప్రతి కార్యకర్తలు శ్రమించాలని సభ్యత్వ నమోదులో కార్యకర్తలు అందరూ సహకరించాలని కోరారు. పార్టీ సూచించిన విధివిధానాలను నిరోధక స్థాయి నుంచి గ్రామస్థాయి కార్యకర్త వరకు అందరూ పార్టీకి పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శులు రాజాను రమేష్ కుమార్ ధూళి రంగనాయకులు పాల్గొన్నారు రమేష్ కుమార్ మాట్లాడుతూ ఓటర్ లిస్ట్‌లో ఉన్న ఓటర్ జాబితా సరిగా ఉన్నదా లేదా సరిచూసుకోవాలని పార్టీ క్యాడర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ టౌన్ ప్రెసిడెంట్ గొర్ల నానాజీ రూరల్ ప్రెసిడెంట్ రాజు అచ్చుతాపురం నుండి, రాంబిల్లి నుండి దినబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ అదుపుతప్పి కొబ్బరి చెట్టును కొట్టడంతో ఒకరు మృతి

**యలమంచిలి, ఆగస్టు 22 ప్రభాతవార్త**



యలమంచిలి మండలం పులపర్తి గ్రామంలో ట్రాక్టర్‌తో సాగు భూమిలో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కొబ్బరి చెట్టును ఢీకొనడంతో ట్రాక్టర్ డ్రైవర్ అప్పలరాజు(41) తీవ్రంగా గాయపడ్డాడు. అప్పలరాజును నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడని రూరల్ ఎస్సై సన్నిబాబు తెలిపారు మృతుడు భార్య లోవ తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకుకేసు నమోదు చేసి రూరల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కేంద్ర మంత్రులకు స్వాగతం పలికిన సునీత

**మాడుగుల ఆగస్టు 22 ప్రభాతవార్త**



భారతీయ జనతా పార్టీ అనకాపల్లి జిల్లా పార్టీ కార్యాలయం శంకుస్థాపనకు సోమవారం విచ్చేసిన కేంద్ర పర్యాటక సంస్కృతిక శాఖ మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర గిరిజన శాఖ మంత్రి అర్జున్ ముండ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు, ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ తదితరులకు రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యురాలు మండల సంతోషం సుబ్బలక్ష్మి జిల్లా పులిమేరలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రులకు పుష్ప గుచ్ఛాలు అందజేసి, పలు అటవీ ఉత్పత్తులను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గండి వెంకట సత్యనారాయణ, జిల్లా మాజీ అప్పారావు, పుట్టా గంగయ్య, తదితర పార్టీ నాయకులు భూమి పూజా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## పిల్లలకు హిమోగ్లోబిన్ పరీక్షలు

**చోడవరం, ఆగస్టు 22 ప్రభాతవార్త**



మండలంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది స్థానిక భవిత కేంద్రంను సందర్శించి భవిత కేంద్రం నందు గల పిల్లలకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బి.దేముడమ్మ పిల్లలకి ఆరోగ్యరీత్యా మంచి ఆహారం అందించాలని దీని ద్వారా పిల్లలో మానసిక వికాసం అభివృద్ధి వుంటుంది అని తెలియజేశారు. ఎంపిహెచ్ఏ చెల్లయ్యమ్మ వారి సిబ్బంది, సిఆర్‌పి కె.వి.ఎం నాయుడు భవిత కేంద్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గంగయ్యని సత్కరించిన కిషన్ రెడ్డి

**మాడుగుల ఆగస్టు 22 ప్రభాతవార్త**



అనకాపల్లిలో నిర్మించిన భారతీయ జన తా పార్టీ జిల్లా కార్యాలయం శంకుస్థాప నకు సోమవారం విచ్చేసిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గత 50 ఏళ్లుగా పార్టీకి సేవలు అందిస్తున్న నాయ కులను స్వయంగా పిలిచి సత్కరిం చారు. దానిలో భాగంగా జనసంగ్ కాలం నుంచి పార్టీలో వుంటూ పార్టీ కోసం సేవలందిస్తున్న మాడుగులకి చెందిన సీనియర్ బిజేపీ నాయకుడు పుట్టా గంగయ్యని స్వయంగా పిలిచిన కిషన్ రెడ్డి సాలువుతో సత్కరించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే చోడవరానికి చెందిన ఏఆర్‌జి శర్మని కూడా కిషన్ రెడ్డి సత్కరించి యోగ క్షేమాలు అడిగితెలుసుకున్నారు. దీంతో కార్యకర్తలలో ఆనందం వెల్లి విరిసింది అయితే ఇలాంటి నాయకులకు తగు ప్రోత్సాహం అందించాలని కార్యకర్తలు అభిమానులు కోరుతున్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి

**మాడుగుల, ఆగస్టు 22 ప్రభాతవార్త**

శ్రావణ శుద్ధ ఏకాదశి పురస్కరించుకొని సోమవారం రాత్రి మాడుగుల్లో ఉట్ల సమరం ఘనంగా జరిగింది. సహజంగా ఈ సంబరాన్ని కృష్ణాష్టమి రోజున అన్నిచోట్ల నిర్వహించు కుంటారు. కానీ మాడుగులలో మాత్రం అనాదిగా హైందవ సాంప్రదాయ ప్రకారం కృష్ణాష్టమి వెళ్లిన ఏకాదశి రోజున వైష్ణవాలయాల్లో జన్మాష్టమి వేడుకలు నిర్వహించుకుంటారు. అదేరోజు సాయంత్రం గ్రామ పురవీధులలో ఉట్ల సంబరాలు నిర్వహిస్తారు. ఈ సంబరాలకు పార్థసారస్వామి వారు హాజరవుతారు స్వామివారి సమక్షంలోనే ఉట్టు కొట్టే కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ ఏడాది కూడా ఆ విధంగానే సోమవారం ఏకాదశి పురస్కరించుకొని స్థానిక పార్థసారథి స్వామివారి ఆలయంలో ప్రధాన అర్చకులు నున్న శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి గ్రామ పురవీధులలో పలుచోట్ల ఏర్పాటుచేసిన ఉట్ల సంబరాల కార్యక్రమానికి స్వామివారు హాజరవుగా చిన్నారులు, యువకులు, మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉట్టు కొట్టే సమయంలో ఉట్టు కొట్టేదొంగపై నీరు చల్లుతూ ఆనం దంగా సంబరాలు జరుపుకున్నారు. అయితే పార్థసారథి స్వామి వారి ఆలయానికి పాలకవర్గం లేకపోవడంతో దాతల సహకారంతో ఈ ఉట్ల సంబరాన్ని నిర్వహించారు. సహకరించిన దాతలకు నిర్వాహకులు తెలిపారు.

## మండల తహాశీల్దార్‌ని కలిసిన గిరిజన ఉద్యోగుల సంఘం

**ముంచంగిపుట్టు, ఆగస్టు 22 ప్రభాతవార్త**



ముంచంగిపుట్టు గిరిజన ఉద్యోగుల సంఘం మండల బాడీ టీం సోమవారం మండల తహాశీల్దార్‌ని అలాగే స్థానిక మండల ఎస్సైని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. మండల అధ్యక్షులు సీసా కృష్ణారావు ప్రధాన కార్యదర్శి సౌలగం మాలయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రామ కృష్ణారావు కే.భగత్ రామ్, చిట్టపులి రాజు పడాల్ బి.సత్యారావు ఎం.చినగున్నిపడాల్ వి.బాలరాజు, టి.అప్పలనాయుడు ఎస్.నీలాంబరం, వి.రవి మహిళా అధ్యక్షులు ఎం.విజయలక్ష్మి ఎస్.తిరుమల మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## నేడు విద్యాసంస్థలు బంద్

**ముంచంగిపుట్టు, ఆగస్టు 22 ప్రభాతవార్త**



ఎస్ఎఫ్ఐ, విద్యార్థుల అనుబంధ సంఘాలతో మంగళ వారం 23న రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసం స్థలు బంద్ నిర్వహించాలని రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు, ముంచింగిపుట్టు మండల పరిధిలోగల ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, ప్రాథమిక పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలతో విద్యాసంస్థలు బంద్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ పిలుపునిచ్చారు. ఈ పిలుపుమేరకు ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులు ఈ బంధును సహకరించాలని కోరారు. స్థానిక పాఠశాలలలో ఉన్న పలు సమస్యలతో పాటు, నూతన విద్యా విధాన జీవోను రద్దు చేయాలని, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, పంపిణీ చేయాలని, ధరలకు అనుగుణంగా కాస్మోటిక్ చార్జెస్ పెంచాలని, హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఉపా ధ్యాయులు, లెక్చరర్ల నియామకం చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా పలు విద్యార్థుల అనుబంధ సంఘాలతో సంపూర్ణ బందును నిర్వహించనున్నామన్నారు.

# అట్టహాసంగా చిరు జన్మదినోత్సవ వేడుకలు

## మొక్కలు నాటిన అభిమానులు

నక్కపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త




మెగాస్టార్ చిరంజీవి జన్మ దినోత్సవ వేడుకలు మండలంలోని చిరు అభిమానులు పలు చోట్ల అట్టహాసంగా నిర్వహించారు. అఖిల భారత చిరు యువత జాతీయ అధ్యక్షులు రమణం స్వామినాయుడు సారథ్యంలో జిల్లా యువత ప్రధాన కార్యదర్శి లంకా శ్రీనివాసరావు, అధ్యక్షులు ఎల్లాజీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోయిలాడ శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో సోమవారం పెద్దఎత్తున నిర్వహించారు. ముందుగా నక్కపల్లి



ఆంజేయస్వామి ఆలయంలో చిరుపేరున ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక హైస్కూల్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించిన అనంతరం బర్త్‌డే కేక్‌ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గపు కన్వీనర్ తూము కామేశ్వరరావు, దేవవరపు బాలాజీ, కె.నాగు, దాడి నరేష్. కె.నానాజీ తూము దుర్గా ప్రసాదు, గొల్లపల్లి సతీష్, లంకా సత్తిబాబు, మాస్టర్ మాడుగుల బాలాజీలు పాల్గొన్నారు.

# రోగులకు పండ్లు పంపిణీ



నక్కపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త

మెగాస్టార్ పుట్టిన రోజు సందర్భంగా నక్కపల్లిలో చిరంజీవి అభిమానులు స్థానిక 50 పడకల ఆసుపత్రిలో పండ్లు, రొట్టెలు, పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ యువత పిక్కి సా వ్యమి, కె.అప్పలరాజు, పిక్కి కోదండరావు, రాజు, మైలపల్లి ప్రసాదు, పి.కోటి, రనగల వరహాల బాబు, పీర్ల జగన్, అప్పలరాజు, పలువురు ఉన్నారు.

# భాస్వరం ఎరువులను దమ్ములోనే వేయాలి

నక్కపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త




భాస్వరం ఎరువులను దమ్ము చేసేటప్పుడు రైతులు వేయాలని వ్యవసాయాధికారి ఉమా ప్రసాదు రైతులను కోరారు. సోమవారం మండలంలోని గుల్లిపాడు, నెల్లిపూడి, డిఎల్ పురం, గునుపూడి గ్రామాల్లో రైతులను కలిసి వారికి అవగాహన కల్పించారు. అరబకెట్లో 366 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఎరువులు ఉన్నాయని చెప్పారు. సకాలంలో ఈ పంట నమోదు చేసుకోవాలని సూచించారు. శ్రీహరి, గాయిత్రి,మౌనిక ఉన్నారు.

# గుల్లిపాడు రైల్వే గేటు మూత - దారి మళ్లింపు

నక్కపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త



రైల్వే అధికారులు మరమ్మత్తుల నిమిత్తం మండలంలో గుల్లిపాడు రైల్వే గేటు మూడు రోజుల పాటు మూసివేసినట్టు రైల్వే అధికారులు సోమవారం తెలిపారు. ఈ గేటు మీదుగా ప్రయాణం చేసేవారు గొడిచెర్ల మీదుగా దారి మళ్లించడం జరిగిందని, గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు.

# జగనన్న లే అవుట్లకు పక్కా రహదారులు నిర్మించాలి : వైస్ ఎంపీపీ నానాజీ

నక్కపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త



మండలంలోని పలుచోట్ల పేద ప్రజలకోసం నిర్మిస్తున్న వైఎస్ జగనన్న లేఅవుట్లలో గృహ నిర్మాణ లబ్ధిదారులు ఇబ్బందులు పడకుండా పక్కా రహదారులు నిర్మించాలని మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ఆధ్వర్యంలో సోమవారం స్పందనలో భాగంగా తహశీల్దార్ సుబ్రహ్మణ్యం శాస్త్రిని ఎంపీటీసీల ఫోరం కలిసి విన్నవించుకుంది. మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, ఎంపీటీసీల మండల జిల ఆల నాయకులు అకేటి గోవిందరావు, గొర్లగోవిందులు కలిసి వినతిపత్రం అందజేశారు. జగనన్న లే అవుట్లలో గృహ నిర్మాణాల కోసం లబ్ధిదారులు ఆసక్తి చూపుతున్నారని, కాని సరైన రహదారులు లేవని, ఏదైనా మెటీరియల్ తీసుకురావాలంటే ఇబ్బంది ఏర్పడిందని, న్యాయంపూడి, వెదుళ్లపాలెం, కాగిత, నక్కపల్లి ప్రాంతాల్లో వర్షంవస్తే లేఅవుట్లలోనికి వెళ్లలేమని చెప్పారు. జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళతానని శాస్త్రి తెలిపారు.

# కురందాసు కుటుంబాన్ని పరామర్శించి టీడీపీ శ్రేణులు మాజీ మంత్రి గంటా పరామర్శ



నక్కపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త

స్వర్గీయ కురందాసు నారాయణ భార్య సింహాచలం చిత్రపటానికి మండలంలోని జానకయ్య పేటలోని జరిగిన సంస్మరణ సభలో పువ్వుల మాలలు వేసి టీడీపీ శ్రేణులు ఘనంగా నివాళ్లు అర్పించారు. నారాయణ భార్య సింహాచలం ఇటీవల మరణించిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈమేరకు సోమవారం జరిగిన సంస్మరణ సభలో పాల్గొన్న టీడీపీ నాయకులు కురందాసు కుటుంబం అంటే టీడీపీ కుటుంబమని, ఆ కుటుంబం టీడీపీ పట్ల చూపించిన ఆదరణకు రుణపడి ఉంటామని, కురందాసు నారాయణ పేరు చెప్పింది టీడీపీయేనని గుర్తింపుయని మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ జిల్లా నాయకులు కొప్పిశెట్టి కొండబాబు, దేవవర సత్యనారాయణ, జానకి శ్రీనులు సంతాపంలో పేర్కొన్నారు. వీరితో పాటు కురందాసు నూకరాజు, కృష్ణ కుటుంబాలకు ధైర్యం చెబుతూ పరామర్శించిన వారిలో కురందాసు సింహాచలం అల్లా నర్సింహమూర్తి, సుంకర బాబ్జీ, పల్లా రాంబాబు, అయినంపూడి, అప్పలరాజు, కొండబాబు, సూర్యగణేష్, అల్లు మోహన్ పంపన బోయిన శ్రీను, పాపారావు, కోన అప్పలరాజులు ఉన్నారు. ఇదిలాఉండగా కురందాసు కుటుంబాన్ని ఫోన్‌లో రాష్ట్ర మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు పరామర్శించారు.

# నేడు దేవవరం సచివాలయం ప్రారంభం

నక్కపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త



అత్యంత వైభవంగా మండలంలోని దేవవరంలో నిర్మించిన సచివాలయ భవనాన్ని మంగళవారం ప్రారంభించనున్నట్లు మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గొర్ల నర్సింహమూర్తి, సర్పంచ్ రాఘవకుమారిలు సంయుక్తంగా సోమవారం తెలిపారు. ఈ భవనాన్ని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు చేతుల మీదుగా ప్రారంభించనున్నామని అనంతరం జలజీవన్ మిషన్, నాడు నేడు పనులు ఒడ్డిమెట్టలో భూమి పూజ జరగనున్నదని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.





గడప గడప కార్యక్రమంలో భాగంగా గుల్లిపాడు, శివార్లు గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, వృద్ధాలను సమస్యలను అడిగి తెలుసుకుంటున్న దృశ్యం. (నక్కపల్లి, ప్రభాతవార్త)

# పోలవరానికి నిధులు కేటాయింపు ప్రధానితో సీఎం జగన్ చర్చ

7వపేజీ తరువాయి

లోకేష్ విసిరే బురద సొంత పార్టీపైనే పడుతోందని దుయ్యబట్టారు. పలాస పురపాలకసంఘం పరిధిలో అర్ధరాత్రి కూల్చివేతలు, అక్రమ అరెస్టులు అంటూ ఉత్తరాంధ్రలో కొడుకు లోకేష్, ఆయన భజన బృందం, అమరావతిలో చంద్రబాబు కొన్ని రోజులుగా వేస్తున్న వీరంగాలు కేవలం నాటకాలేన్నారు. ఉత్త్రా ంధ్రలో చట్ట విరుద్ధంగా తీసుకుంటున్న అక్రమ చర్యలు ఏమీ లేవున్నారు. జనం తరపున పోరాడుతున్న ప్రధాన ప్రతిపక్షం నేతలను అప్రజాస్వామికంగా ఎక్కడా అణచివేయలేదన్నారు. ప్రశాంతంగా ఉన్న ఉత్తరాంధ్రలో నిప్పురాజేసి దాన్ని రాష్ట్రమంతటా అంటించడానికి టీడీపీ చేసిన ప్రయత్నం పారలేదనేదన్నారు. విశాఖను పాలనా రాజధానిగా రాకుండా టీడీపీ చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదనా న్నరు. టీడీపీ ఎన్ని ఎత్తుగడలు వేసిన ఎటువంటి ప్రయోజనం ఉండదన్నారు. చంద్రబాబు, లోకేష్‌ల ఆగడాలు సాగడం లేదని దుగ్గతో తండ్రీకొడుకులు అసత్యాలు, అర్ధ సత్యాలు ప్రచారం చేసు్తన్నారని విమర్శించారు. ఉత్తరాంధ్ర ప్రజానీకం టీడీపీ ఆగడాలకు తమనేలను ప్రయోగశాలగా మార్చడానికి అనుమతించరని ఆ పార్టీ నేతలు ఇకనైనా గ్రహించాలని ఆయన హితవు పలికారు.

# దేవాలయం సమస్యలు పరిష్కరించండి

7వ పేజీ తరువాయి

నిర్ణయించడాలని కోరారు. దీనితోపాటు మెట్లు ఆధునీకరణ చేపట్టాలని కోరారు. కొండ దిగువున గల స్వామి వారి పుష్కరిణి, పెద్ద చురువులను తక్షణమే ఆధునీకరించాలన్నారు. వీటితో పాటు సత్రం స్థలంలో నూతనంగా డార్మెటరీలను నూతన కళ్యాణ మండపం, కేశఖండన శాల తదితర అంశాలపై చర్చించారు. దీనిపై స్పందించిన టీడీడీ చైర్మన్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ త్వరలోనే అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో నక్కపల్లి వైసీపీ ప్రెసిడెంట్ పొడగట్ల పాపారావు, చందనాడ గ్రామ సర్పంచ్ తల్లా రోహిణీ భార్గవ్, ఉపమాక మాజీ ఎంపిటిసి కొప్పిశెట్టి హరిబాబు తదితరలు పాల్గొన్నారు.

# 20వేల మందితో సాగరతీర స్వచ్ఛత కార్యక్రమం

7వపేజీ తరువాయి

కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన 40 ప్రాంతాల్లో బీచ్ క్లీనింగ్ ప్రోగ్రామ్‌ను చేపడుతున్నట్టు కలెక్టర్ తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకూ ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. పర్యాటకులు ఎక్కువగా సంచరించే బీచ్ తీర ప్రాంతాల్లో ఎక్కువ ప్రాధాన్యత నిర్వడం జరుగుతుందన్నారు. బీచ్ క్లీనింగ్ ప్రోగ్రామ్‌ను ఫోటోలు, వీడియో రికార్డు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే వారి కోసం అసవరమైన మంచినీరు, గ్లౌజులు, డస్ట్‌బిన్లు, డస్ట్ కలక్షన్ బ్యాగులు తదితరాలను ఏర్పాటు చేయాల్సిందిగా జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. విశాఖనలో 20వేల మందితోబీచ్ క్లీనింగ్ ప్రోగ్రామ్ గిన్నీస్ రికార్డులో చేరే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, నేవీ, పోలీస్, వాలంటీర్ సంస్థలు, విద్యాసంస్థలు, విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్ఛందంగా అంకిత భావంతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. కార్యక్రమం నిర్వహణపై రాష్ట్రముఖ్యమంత్రికి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరిస్తామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ లక్ష్మీ షా, జిల్లా అటవీ అధికారి అనంతశంకర్, డిసిపి సునీల్ గరుడ్, డిఆర్‌ఓ శ్రీనివాసమూర్తి, ఆర్‌డిఓ హుసేన్ సాహెబ్, నేవీ అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కిక్కిరిస్తున్న కెజిహెచ్!

7వపేజీ తరువాయి

అత్యవసర పరిస్థితుల్లో చేరుతుండడంతో... అవసరమైన సదుపాయాలు సక్రమంగా లేకపోవడంతో, వైద్య సేవలు అంతగా అందించలేకపోతున్నారనే వాదన వినిపిస్తోంది.

## వైద్యసేవలకు క్యూ..

మలేరియా, డెంగ్యూ వ్యాధుల బారిన పడి.. రక్తంలో ప్లేట్‌లెట్స్ పడిపోవడంతోనే అత్యధికులు కెజిహెచ్ పిల్లల వార్డులో చేరుతున్నట్టు తెలుస్తోంది. వీటితో పాటు స్వైన్‌ఫ్లూ లక్షణాలతో చేరేవారి సంఖ్య కూడా పెరుగుతున్నట్టు తెలుస్తోంది. కాగా, ప్రాథమిక దశలో వున్న జ్వరాలు భారిన పడి కెజిహెచ్ పిల్లల వార్డుకు వచ్చే చిన్నారులు కంటే.. మలేరియా, డెంగ్యూ వ్యాధుల తీవ్రతతో చేరే చిన్నారుల సంఖ్యే అధికంగా వుందని వైద్యులు వివరిస్తున్నారు. దీంతో అవసరమైన వైద్య సదుపాయాలు కూడా సక్రమంగా లేకపోవడం, మంచాలు కూడా సరిపడినన్ని లేకపోవడంతో నానా అవస్థలు పడుతున్నారు. జిల్లాతో పాటు విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల, ఒరిస్సా నుంచి కూడా అధికసంఖ్యలో చిన్నారులు ఆస్పత్రికి వస్తుండడంతో పిల్లల వార్డు కిక్కిరిసిపోతోంది.

## సిబ్బంది కొరత కూడా...

కెజిహెచ్‌లో ఇప్పటికే చాలిచాలనీ వైద్యసదుపాయాలు, సిబ్బంది కొరతతో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. ప్రయివేటు ఆస్పత్రిల్లో సాధారణ జ్వరంతో చేరినప్పటికీ.. ఆ జ్వరం నిర్ధారణ కాకముందే.. డెంగ్యూ అంటూ సొమ్ములు గుంజడం జరుగుతున్నదని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో కూడా.. కెజిహెచ్‌కు వచ్చే జ్వర బాధితుల సంఖ్య మరింత పెరుగుతున్నదని వివరిస్తున్నారు. ఈ జ్వరాలకు రక్త పరీక్షలు అవసరం కావడంతో బ్లడ్ బ్యాంకులు వద్ద కూడా రోగులు క్యూలు కడుతున్నారు. ఎప్పటికప్పుడు పరీక్షలు, ప్లేట్‌లెట్స్ చూసుకోవడం తప్పనిసరి కావడంతో పరీక్ష కేంద్రాలు రోగులతో కిటకిటలాడుతున్నాయి. కాగా, జిల్లా అధికార యంత్రాంగం జ్వరాలపై అప్రమత్తం చేస్తున్నా.. ఇక్కడికి వచ్చే రోగులు సంఖ్య మాత్రం తగ్గడం లేదనే వాదన వినిపిస్తోంది.

# బాధితుల ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి

## స్పందన కార్యక్రమంలో అనకాపల్లి ఎస్పీ గౌతమి శాలి



విశాఖ క్రైమ్-ప్రభాతవార్త

బాధితుల ఫిర్యాదులపై స్పందించి న్యాయం చేయాలని అనకాపల్లి జిల్లా ఎస్పీ గౌతమి శాలి ఆధికారులను ఆదేశించారు. సోమ వారం అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ఆమెతో పాటుగా పరిపాలన విభాగ అదనపు ఎస్పీ వి.విజయ భాస్కర్ స్పందన కార్యక్రమంలో బాధితులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రాధాన్యత ఇవ్వాలని నిర్దేశిత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో 38 ఫిర్యాదులను అందుకున్నారు. వాటిలో భూవివాదాలు, కుటుంబకలహాలు చీటింగ్ తదితర ఫిర్యాదులను అందుకున్నారు. వాటిలో భూ వివాదాలు కుటుంబం కలహాలు చీటింగ్ తదితర ఫిర్యాదులు ఉన్నాయి. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిని న్యాయం చేయాలని అధికారులకు జిల్లా ఎస్పీ గౌతమి శాలి ఆదేశించారు.

# అంగన్వాడీలకు గ్రాడ్యుయేటి ఇవ్వాలి

పాడేరు, ఆగస్టు22, ప్రభాతవార్త




అల్లూరి సీతారామరాజు జిల్లా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రథమ మహాసభ సోమవారం పాడేరు పీఎంఆర్సి భావనంలో వి.భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలు గ్రామాల్లో గర్భిణి బాలింతలు శిశురక్షణ కోసం పౌష్టిక ఆహారం అందించి గ్రామాల్లో ఆరోగ్య సలహాలు ఇస్తున్నారని అటువంటి అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర బిజెపి ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తున్నాయని కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఐసిడిఎస్‌కు నిధులు తగ్గించి ఐసిడిఎస్ నిర్వీర్యం చేసే పనిని చేస్తున్నదని ఇచ్చిన హామీల అమలు చేయాలని అర్హులైన వారందరికీ ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్.శంకరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కళావతి, కొండమ్మ, మోద కొండమ్మ, ముత్యాలమ్మ తదితరుల ఆధ్వర్యంలో జరిగింది.

# విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

పాడేరు, ఆగస్టు22,ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్. టూ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు సోమవారం కళాశాల సెమినార్ హాలులో సామాజిక అంశాలపై అవగాహన కార్య క్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనం చిట్టి అబ్బాయి మాట్లాడుతూ, చెడు వ్యసనాలకు గురికాకుండా, మత్తు పానీయాలకు, గంజాయి డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన పాడేరు సబ్ ఇన్‌స్పెక్టర్ జి.లక్ష్మణరావు మాట్లాడుతూ, విద్యార్థినీ విద్యార్థులకు మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని తెలియజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.టి.ఎన్.రసూల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ జి.గౌరీ శంకర్రావు పి.రమేష్ కానిస్టేబుల్ ఎం.గణపతి కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి అర్జున్ ముండాకు ఘన స్వాగతం



పాడేరు, ఆగస్టు22, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి గ్రామానికి ఫిరంగి దాడి అయి 100వ సంవత్సరం అయిన సందర్భంగా విచ్చేసిన కేంద్ర గిరిజన వ్యహారాల మంత్రిత్వశాఖ అర్జున్ ముండా రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమా మహేశ్వరరావు విశాఖ విమానాశ్రయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకెను అంద జేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి దృష్టికి గిరిజన ప్రాంత సమస్యలను కురుస తీసుకు వెళ్లారు. అలాగే గిరిజన ప్రాం తమైన పాడేరులో పర్యటించాలని కేంద్ర మంత్రి అర్జున్ ముండాను ఆహ్వానించినట్టు గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుస ఉమామహేశ్వరరావు తెలిపారు. కేంద్రమంత్రిని కలిసిన వారి లో ఎమ్మెల్సీ మాధవ్, రాష్ట్ర గిరిజన మోర్చా కోశాధికారి, విశాఖపట్నం జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు మురళీమోహన్ రాజు, అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు తుర్రం అశోక, మహిళల మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణమ్మ, రమణారెడ్డి పాలోన్నారు.

# శరభన్నపాలెంలో ఘనంగా లోకులగాంధీ ప్రథమ వర్ధంతి

కొయ్యూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త



దివంగతబిజెపి యువనేత లోకులగాంధీ గిరిజన ఆణిముత్యమని, నిత్యం ప్రజాసేవకై పరితపించడం ఆయన నైజమని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. సోమవారం మండలంలోని శభన్నపాలెంలో బిజెపి దివంగతనేత లోకులగాంధీ ప్రథమవర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా గ్రామంలో గాంధీ స్మృతిమందిరాన్ని నిర్వహించి, ఆయన విగ్రహాన్ని అవిష్కరించి, జీవితచరిత్ర పుస్తకాలు, రక్తదానశిబిరాలు ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు, రాష్ట్ర సంఘటనా మంత్రి మధుకర్‌జీ, రాష్ట్రఉపాధ్యక్షులు పైడి వేణుగోపాల్, గిరిజన మోర్చా రాష్ట్రఅధ్యక్షులు కురుసా ఉమామహేశ్వర్రావు, ఒబిసి రాష్ట్రప్రధానకార్యదర్శి కంఠభుక్త శ్రీనివాసరావు, అల్లూరి జిల్లా ఇన్‌చార్జి పరశురామరాజు, ప్రధానకార్యదర్శి డా.రాఘవేంద్రరావు, గిరిజన మోర్చా రాష్ట్రకార్యదర్శి బి.సుప్రజచ, గిరిజరమోర్చా జిల్లా అధ్యక్షులు కుర్రం అశోక్‌కుమార్, జనసేన అరకు పార్లమెంటు అధ్యక్షులు వంపూరిగంగులయ్య, నేనుసైతం ట్రస్టువ్యవస్థాపకులు కుశిరెడ్డి శివప్రసాద్, బిజెపి మండలాధ్యక్షులు మురుకుర్తి అప్పలరాజు. గి.మో.జిల్లా ఉపాధ్యక్షులు రీమెలచంద్రరావు, జిల్లాప్రధానకార్యదర్శి అరిమెలరాజు, జిల్లా సోషల్‌మీడియా కన్వీనర్ అర్జున్‌రెడ్డి, మండలకోశాధికారి సంపరి శివ, లోకులగాంధీ సోదరులు చంద్రకిరణ్, ఈశ్వర్రావు, రమేష్, మఠంమురళీకృష్ణ, మహిళామోర్చా మండలాధ్యక్షురాలు మచ్చలమంగతల్లి లోకులగాంధీ సేవలను మననం చేసుకున్నారు. కార్యక్రమంలో లోకులగాంధీ టీం, అభిమానులు పాల్గొన్నారు.

# రెజ్లింగ్‌లో కొయ్యూరు అకాడమీ విద్యార్థుల ప్రతిభ

కొయ్యూరు, ఆగస్టు22, ప్రభాతవార్త




ఈనెల 19, 20, 21 తేదీల్లో తిరుపతి జిల్లా నాయుడుపేటలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 23 కేటగిరిలో కొయ్యూరు రెజ్లింగ్ అకాడమీకి చెందిన విద్యార్థులు రెండు బంగారుపతకాలు, ఒక రజతపతకం, ఒక కాంస్యపతకం సాధించారు. జె.మహేశ్వరి 53 కిలోల విభాగంనందు, జి.అశోక్ 63 కిలోల విభాగంనందు బంగారుపతకాలు సాధించారు. ఈనెల కేరళలో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు వీరు వెళ్లనున్నారు. రాష్ట్రస్థాయిలో 57 కిలోల విభాగంలో కె.రఘుబాబు పతకం సాధించగా, వంతలశ్రీను కాంస్యపతకం సాధించినట్టు పిడి అంబటి నూకరాజు ఒకప్రకటనలో వివరించారు.

# మీకు అందుబాటులో ఉన్నా... సమస్యలుండకూడదు...

## గడప గడప కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్ల



నక్కపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజక వర్గపు ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కల్పిస్తే, మీకు ఆదరించి ఊహించని విధంగా గెలిపించారని, ఆ లక్ష్యంతో మీకు అందుబాటులో ఉండి సేవ చేస్తున్నారని, సమస్యలుండకూడదని శాసనసభ్యులు గొల్ల బాబూరావు అన్నారు. గడప గడప కార్యక్రమంలో భాగంగా మండలంలోని గుల్లిపాడు శివారు గ్రామమైన జానకయ్యమ్మపేటలో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసకున్నారు. అనంతరం సర్పంచ్ అధ్యక్షతన గ్రామంలో మాట్లాడారు. ప్రధానంగా కాలువలు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జీ పార్టీ నాయకులు శీరం నర్సింహమూర్తి, సూరకాసుల గోవిందు, ఎరిపల్లి నగేష్, నల్లల రామకృష్ణ, బొప్పా శ్రీను, అధికారులు ఈశ్వరరావు, డిటి తాతాచార్యులు, పొన్ని కృష్ణ తదితరులు ఉన్నారు.

# విశాఖ సిటీ పోలీస్ స్పందనకు 52 ఫిర్యాదులు

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)



విశాఖ నగర పోలీస్ కమషనర్ సిహెచ్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు ప్రతి వారం జరిగే స్పందన కార్యక్రమాన్ని ఆడ్మిన్ ఏడీసీపీ ఎం రామకృష్ణరాజు సోమవారం విశాఖ సిటీ పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. అన్నీ పోలీస్ స్టేషన్లలో జరిగిన స్పందన కార్యక్రమాలను సిపీ పర్యవేక్షణలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పర్యవేక్షించారు. అందులో భాగంగా సిటీ పోలీస్ సమావేశ మందిరంలో జరిగిన స్పందనలో అడ్మిన్ ఏడిసిపి రామకృష్ణరాజు స్వయంగా స్పందన పిటిషనర్లతో మాట్లాడి ఫిర్యాదులను పరిశీలించారు. తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలకు సంబంధించి చట్ట పరంగా తగిన చర్యలు తీసుకోవాలిని ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో ప్రజలు కుటుంబ కలహాలు భూ వివాదాలు, భార్యభర్తల గొడవలు మోసానికి సంబంధించినవి సివిల్ కేసులు విషయంకు సంబంధించిన 52 ఫిర్యాదులను అందజేశారు.

# తాగునీటికి స్థానికుల ఇబ్బందులపై వినతి

భీమునిపట్నం, ఆగస్టు 22 ప్రభాతవార్త



జీవీఎంసీ భీమిలీ జోన్ పరిధి 4వ వార్డు, నేరెళ్ల వలస, వాంబేకాలనీలో తాగునీటి బోర్స్ మోటార్లు రిపేర్ అయ్యాయని తాగునీటికి స్థానికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని జీవీఎంసీ వాటర్ ట్యాంకర్ ద్వారా తాగునీరు సరఫరా చేసినప్పటికీ నీరు చాలక, ట్యాంకర్ నుంచి తుప్పు రావడంతో తాగుటకు ఇష్టపడడంలేదు. తాగునీరు కోసం ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం పార్టీ సభ్యులు తెలిపారు. వీధిలో లైట్లు కాలిపోయాయని, వీధులు చీకటి మాయం కావడంతో స్థానికులు విషపురుగులు బారిన పడుతున్నారని తాగునీటి బోర్ మోటార్స్ యుద్ధ ప్రాతిపదికన రిపేర్ చేయించాలని ఎల్ఇడి బల్బులు వేయించాలని కోరారు.

# బాలికలపై లైంగిక వేధింపులను ఆపండి

## పిల్లలను చైతన్యపరుద్దాం : ఎస్సై సిహెచ్ చిరంజీవి



భీమునిపట్నం, ఆగస్టు 22 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమం బాలికలపై లైంగిక వేధింపులను ఆపండి కార్యక్రమంలో భాగంగా 1వ వార్డు, జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల, బంగ్లామెట్ట ప్రధానోపాధ్యాయుడు రెడ్డి పల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారిణి కె.ఎ.బాలామణి భీమునిపట్నం ట్రాఫిక్ ఎస్సై సిహెచ్.చిరంజీవి పాల్గొని పాఠశాల విద్యార్థులకు, తల్లిదండ్రులకు చైతన్య కార్యక్రమం నిర్వహించారు. టచ్, డోంట్ టచ్ గురించి వివరించారు. ఆడపిల్లలకు ఏదైనా సమస్య ఎదురైతే ఉమెన్ హెల్ప్‌లైన్ 181, దిశ హెల్ప్ లైన్ 112 చైల్డ్ హెల్డ్ లైన్ 1098, ఏపి పోలీసు 100, ఎమర్జెన్సీ అయితే 108 కి కాల్ చెయ్యమని చెప్పారు. అలాగే ట్రాఫిక్ నియమాలు గురించి విద్యార్థులకు చక్కగా వివరించారు. ఏదైనా సమస్య ఉంటే తనకు చెప్పొచ్చని ఎంఈఓ తెలియజేశారు. ఉపాధ్యాయులు మల్లిక, నాగమణి, హెడ్ కానిస్టేబుల్ రాంప్రసాద్ రమేష్‌లు పాల్గొన్నారు.

# పాతములకుద్దులో గుర్తు తెలియని వ్యక్తులు


## మహిళపై దాడి - మూడు తులాల బంగారం చోరీ



భీమునిపట్నం, ఆగస్టు 22 ప్రభాతవార్త

భీమిలి మండలం ములకుద్దులో సోమవారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తులు ఒక మహిళపై దాడిచేసి మూడు తులాల బంగారం దొంగిలించారు. దాడిలో మహిళ తీవ్రంగా గాయపడి రక్తం కారడంలో ఆసుపత్రికి తరలించారు. గుర్తు తెలియని వ్యక్తులు బండిపై వచ్చి మహిళ మెడలో గొలుసు బలవంతంగా లాగడంతో ఆమె గాయపడ్డారు. భీమిలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తిరుమల విద్యార్థి టీనాకు వైజాగ్ స్టార్ డ్యాన్సర్ బిరుదు



భీమునిపట్నం, ఆగస్టు 22 ప్రభాతవార్త

తాళ్లవలస తిరుమల జూనియర్ కళాశాలకు చెందిన రఘుపాత్రుని హర్షిత టీనీకు సింహాచలం ప్రాంతానికి చెందిన గణేష్ యువజన సేవా సంఘం 23న వైజాగ్ స్టార్ డాన్సర్ 2022 బిరుదును ప్రధానం చేస్తున్నట్టు సంఘం అధ్యక్షులు జి.శ్రీనుబాబు పేర్కొన్నారు. తిరుమల జూనియర్ కళాశాలలో ఎంపీసీ ప్రథమ సంవత్సరం కోర్సు చేస్తోంది. హర్షిత టీనా టర్కీ, థాయ్‌లాండ్, ఇండోనేషియా, దేశాల్లో జరిగిన అంతర్జాతీయ సాంస్కృతికోత్సవాల్లో భారత్ తరుపున బహుముఖ నృత్య కళాకారిణిగా పాల్గొంది. దేశంలో పలు ప్రాంతాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆధ్వర్యంలో జరిగిన ప్రముఖ సాంస్కృతిక ఉత్సవాల్లో పాల్గొని సాంప్రదాయ జానపద, శాస్త్రీయ నృత్యాల ప్రదర్శనలను ఇచ్చింది. 23వ తేదీ ఉదయం వైజాగ్ దాబాగార్డెన్స్‌లో జరిగే విశాఖ కళాకారుల సంక్షేమ సంఘం కార్యక్రమంలో హర్షిత టీనీకు ఈ అవార్డును ప్రదానం చేస్తున్నారు.

# ప్రజలను రెచ్చగొట్టడంలో ముందుండే బిజెపి



హైదరాబాద్, ఆగస్టు 22 ప్రభాతవార్త: ఎన్నికలు వస్తేనే బిజెపి వాళ్లకు ఆలయాలు వస్తాయా? అంటూ మాజీ మంత్రి పొన్నాలలక్ష్మయ్య ప్రశ్నించారు.

- ఎన్నికలు వస్తేనే ఆలయాలు గుర్తుకు వస్తాయా?
- మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య

సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. అభివృద్ధి జరగలేదని ఒక శాసనసభ్యుడు రాజీనామా చేసి ఉప ఎన్నికకు కారణమయ్యాడన్నారు. బిజెపి, కెసిఆర్ బహిరంగ సభలకు జనాలు వచ్చారని చెపుతున్నారు. ఎన్నికల సమావేశాలకి ప్రజలు రాలేనిది ఉందా? అన్నారు. రాజకీయ పార్టీ మీటింగ్‌లకు జనం వస్తారని, ఎట్లా వస్తారో అందరికి తెలుసునన్నారు. గతంలో గ్రేటర్ ఎన్నికల్లో చార్మినార్ ఆలయంలో అమిత్ షా మొక్కి వెళ్లడన్నారు. సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారిని అమిత్ షా దర్శించుకున్నారన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు బిజెపి వాళ్లకు ఆలయాలు గుర్తుకొస్తాయా? అన్నారు. మొన్న కెసిఆర్, నిన్న అమిత్ షా మునుగోడులో మీటింగ్ పెట్టారన్నారు. ఒక్క ఓటు రెండు రాష్ట్రాలు అంటూ మోసం చేసింది బిజెపి కాదా అన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే సెప్టెంబరు 17 విమోచన దినం జరుపుతామని అంటున్నారని, ప్రజలను రెచ్చగొట్టడంలో బిజెపి ముందు ఉంటుందన్నారు. గడిచిన ఎనిమిది సంవత్సరాలలో బిజెపి ఏం చేసిందన్నారు. విద్యుత్ సంస్థలు బకాయిలు ఉన్నాయని, ప్రైవేటు పరం నోటిఫికేషన్ వేయడం సిగ్గు చేటు అన్నారు. కెసిఆర్ నీకు ఎనిమిది సంవత్సరాలు కేంద్రంపై పోరాటం చేశావన్నారు. కృష్ణా జలాలపై తెలంగాణ వాటా ఎంత అని మునుగోడు ఎన్నికల ముందు అడుగుతావా అన్నారు. ప్రజలను రెచ్చగొట్టి ఓట్లు రాబట్టే కుట్ర చేస్తున్నావన్నారు. కెసిఆర్ పూర్వీకులు ఎక్కడ అన్నారు. కెసిఆర్ దోపిడి దారుడని చెప్పిన బిజెపి నేతలు ఎందుకు ఆయనపై చర్యలు తీసుకోవడం లేదన్నారు. దేశంలో బిజెపి, రాష్ట్రంలో టిఆర్ఎస్‌కుమూడే సమయం దగ్గర పడిందన్నారు. ఈ మీడియా సమావేశంలో టిపిసిసి సెక్రటరీ కోట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కెసిఆర్ రైతు వ్యతిరేకి అన్న అమిత్‌షాపై మంత్రి కెటిఆర్ మండిపాటు

హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త: కేంద్రమంత్రి అమిత్‌షా సిఎం కెసిఆర్‌ను రైతి వ్యతిరేకి అనడం ఈ దశాబ్దపు జోక్ అని మంత్రి కెటిఆర్ మండిపడ్డారు. ఒకవైపు కెసిఆర్ ఆలోచన విధానాల నుంచి రూపొందించిన రైతు బంధు వంటి కార్యక్రమాలను మక్కికి మక్కిగా కాపి కొట్టి పిఎం కిసాన్‌గా పేరు మార్చిన కేంద్ర ప్రభుత్వం ఎవరిది అంటూ ప్రశ్నించారు. రైతు వ్యతిరేక నల్ల వ్యవసాయ చట్టాలను తీసుకుని వచ్చి 700 మంది రైతుల ప్రాణాలను బలికొన్న తరువాత దేశ రైతంగం తీవ్ర వ్యతిరేక వల్ల క్షమాపణ చెప్పిన వారు ఎవరు అంటూ ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ఫసల్ బీమా యోజనలో చేరలేదని కెసిఆర్ విమర్శిస్తున్న అమిత్ షా, మరి గుజరాత్ అదే పథకాన్ని ఎందుకు తిరస్కరించిందో, అదే పథకం నుంచి ఎందుకు వైదొలిగిందో చెప్పాలని డిమాండ్ చేశారు. మీ సొంత రాష్ట్రం గుజరాత్‌లోని రైతాంగానికి ఎలంటి ప్రయోజనం కలిగించని ఈ పథకం తెలంగాణ రాష్ట్రానికి ఏ విధంగా లబ్ది చేకూరుస్తుందో చెప్పాలన్నారు. ఇప్పటికైనా అర్ధరహితమైన మిథ్రోక్రసీని అమిత్ షా వదిలి పెట్టాలని కెటిఆర్ సూచించారు.

## భాగస్వాముల వేధింపుల కారణంగానే నిజామాబాద్‌లో రియల్టర్ కుటుంబం ఆత్మహత్య

### సూర్యప్రకాష్ సూసైడ్ లెటర్ స్వాధీనం చేసుకున్న పోలీసులు

హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త: నిజామాబాద్ పట్టణంలో సంచలనం రేపిన రియల్టర్ సూర్యప్రకాష్ కుటుంబం ఆత్మహత్యలో కొత్త విషయాలు వెలుగు చూడసాగాయి. ఆదివారం వెలుగుచూసిన ఆ దారుణం వెనుక సూర్యప్రకాష్‌తో రియల్ ఎస్టేట్ లో భాగస్వాములుగా వున్న వెంకటసందీప్, కిరణ్‌కుమార్, కల్యాణ్ చక్రవర్తిలు కారణంగా పోలీసులు అను మానిస్తున్నారు. తన భార్య అక్షయ, కుమార్తె ప్రత్యూష, కుమారుడు అద్వైత్‌లతో కలిసి ఆత్మహత్య చేసుకునే ముందు సూర్యప్రకాష్ రాసిన సూసైడ్ లెటర్‌ను పోలీసులు హోటల్ గది నుంచి స్వాధీనం చేసుకున్నారు. ఈ లేఖ అసలైందో...? కాదో...? నిర్ధారించుకునేందుకు ఫోరెన్సిక్ పరీక్షలకు పంపిన పోలీసులు ఇదే విషయమై సూర్యప్రకాష్ కుటుంబీకులను విచారించసాగారు. మరోవైపు సూర్యప్రకాష్ భాగస్వాములుగా వున్న వెంకట సందీప్, కిరణ్‌కుమార్, కల్యాణ్ చక్ర వర్తిలను విచారించేందుకు రెడీ అ వుతున్నారు. వీరికి ఫోన్‌లు చేసి వెంటనే విచారణకు హాజరు కావాలని పోలీసులు ఆదేశించినట్లు సమాచారం. మరోవైపు ఈ ముగ్గురు కొన్ని రోజుల క్రితం సూర్యప్రకాష్‌పై దాడిచేసి, బలవంతంగా కొన్ని పత్రాలపై సంతకాలు పెట్టించుకున్నట్లు అతని బంధువులు పోలీసులకు చెప్పినట్లు సమాచారం. తమకు పలువురు పోలీసు అధికారు లు తెలుసునని, వారి ద్వారా కేసులు నమోదు చేయించి జైలుకు తరలిస్తామని బెదిరించిన ట్లుగా సూర్యప్రకాష్ బంధువులు పోలీసు లకు వెల్లడించినట్లు తెలిసింది. నిజా మాబాద్ పట్టణానికి చెందిన సూర్యప్రకాష్ మొదట ఆదిలాబాద్ వలసవెళ్లి ఆ తరువాత హైదరాబాద్‌కు రావడం తెలిసిందే. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లిలో చేబట్టిన వెంచర్ విషయంలో సూర్యప్రకాష్‌కు భాగస్వాములతో విబేధాలు తలెత్తినట్లుగా పోలీసులకు సమాచారం అందినట్లు తెలిసింది. దీనిపై నిజామాబాద్ పోలీసులు అన్ని కోణాల్లో విచారించసాగారు. సూర్యప్రకాష్ కుటుంబం ఆత్మహత్యను ఎసిపి వెంరటేశ్వర్లు తన బృందంతో స్వయంగా విచారిస్తున్నారు. ఈ కేసులో ఒకటి రెండు రోజుల్లో సూర్యప్రకాష్ భాగస్వాములను అరెస్టు చేసే అవకాశాలున్నాయి.

## ఓపెన్ వర్సిటీ ఎంబిఎ ఎంట్రన్స్ దరఖాస్తు గడువు 29

హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో ఏంబీఏ(హాస్పిట్ అండ్ హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్)కోర్సు లో చేరడానికి నిర్వహించే నఎంట్రన్స్ టెస్ట్‌కు దరఖాస్తు చేసుకోవడానికి గడువును పెంచుతూ యూని వర్సిటీ నిర్ణయం తీసుకుంది. ఈ నెల 29 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్టు వర్సిటీ అధికారులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ఎంబీఏ(హాస్పిటల్ అండ్ హెల్త్ మేనేజ్‌మెంట్) కోర్సు ను అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్(ఏఐహెచ్‌సీఎం), కృష్ణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(కిమ్స్), దారూసలాం ఎడ్యుకేషనల్ ట్రస్ట్(డీఈటీ) సంయుక్తంగా ఎంబీఏ కోర్సు ను నిర్వహించనున్నాయి. పూర్తి వివరాలను యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్టు వర్సిటీ అధికారులు తెలిపారు.

## కూకట్‌పల్లి జెఎన్‌టియులో ఉద్రిక్తత

### ఎన్ఎస్‌యుఐ విద్యార్థుల అరెస్ట్

హైదరాబాద్ (వివేకానందనగర్‌కాలనీ), ఆగస్టు 22, ప్రభాతవార్త : జేఎన్టీయూలో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఎన్ఎస్‌విఐ



విద్యార్థులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

విద్యార్థులు సోమవారం జెఎన్‌టియూలో ఆందోళన నిర్వహించారు. గత సెమిస్టర్ ఫలితాలలో పెట్టిన క్రెడిట్ డిటెన్షన్, గ్రేస్ మార్కులు వెనక్కి తీసుకోవాలని విశ్వవిద్యాలయం మెయిన్‌గేట్ ముందు ఎన్ఎస్‌యూఐ వి ద్యార్థి సంఘం నేతలు ధర్నాకు దిగారు. విద్యార్థులు ఆందోళన చేస్తున్న విష యాన్ని తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విద్యార్థులను వారించే ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులకు విద్యార్థులకు మధ్య తోపులాట జరిగింది. ఆందోళన శృతిమించడంతో పోలీసులు లాఠీచార్జీ చేసి విద్యార్థులను అదుపులోకి తీసుకొని కెపిహెచ్‌బి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

## టిఆర్ఎస్ నేతలు కుసంస్కారులు, అజ్ఞానులు

### బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్

హైదరాబాద్, ఆగస్టు 22 ప్రభాతవార్త: ప్రేమతో తల్లికి దండం పెట్టినా, కళ్లులేని కబో దులకు అది కూడా వేరేలా కనిపిస్తుంది బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ మండిపడ్డారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీకి తాకట్టు పెట్టాడని టిఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలపై ధీటుగా స్పందించారు. ముందు నుంచీ పెద్దలను గౌరవించే సంస్కృతి బిజెపికి ఉందన్నారు. అందులో భాగంగానే అమిత్ షాను ఒక పెద్దన్నగా భావించి, బండి సంజయ్ సాయం చేశారన్నారు. ఉజ్జయినీ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం బయటకు వచ్చిన హోంమంత్రి అమిత్‌షాకు ఒక తమ్ముడిలా సాయం చేస్తే దాన్ని అధికార పార్టీ నేతలు తెలంగాణ ఆత్మ గౌరవాన్ని ఢిల్లీకి తాకట్టుపెట్టారనడం ఎంతవరకు సమజసం అన్నారు. ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టే చర్య కాదని సుభాష్ అన్నారు. కేంద్రమంత్రి అమిత్‌షా రాష్ట్ర పార్టీ అధినేత ఇచ్చిన గౌరవం చూసి టిఆర్ఎస్ నేతలు సోయి తప్పి వ్యవహరిస్తున్నారన్నారు. అవినీతి, కుటుంబ, నియంతృత్వ, అరాచక, గడీల టిఆర్ఎస్ పాలనను గద్దె దించాలని తెలంగాణ ప్రజలు నిర్ణయించుకోవడంతో నయా నిజాం వారసులు, తమ భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్నారన్నారు.




వివరాలను వెల్లడిస్తున్న సిపి మహేష్ భగవత్

## అంతర్రాష్ట్ర గంజాయి ముఠా అరెస్టు

### రూ.1.3 కోట్ల విలువైన గంజాయి స్వాధీనం

హైదరాబాద్ (నేరేడ్‌మెట్), ఆగస్టు 22, ప్రభాతవార్త: అంతర్ రాష్ట్ర గంజాయి ముఠాను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.1.3 కోట్ల విలువైన గంజాయిని స్వాదీనం చేసుకున్నట్లు రాచకొండ సీపీ మహేష్ భగవత్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం నేరేడ్‌మెట్‌లోని సీపీ కార్యాలయంలో ఇందుకు సంబంధించి వివరాలను వెల్లడించారు. 590 కిలోల గంజాయితో పట్టుబడిన ఆరుగురిని ఎల్‌బీనగర్ జోన్ స్పెషల్ ఆపరేషన్ టీమ్, అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు మహారాష్ట్రకు చెందిన కిరణ్ పరుశురామ్ పర్కలే అని పోలీసులు తెలిపారు. ఇతను 2019లో ఆంధ్రప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్ర నుంచి గంజాయి అక్రమ రవాణా చేస్తున్నట్లు తమ దర్యాప్తులో తేలిందని సీపీ మహేష్ భగవత్ పేర్కొన్నారు. కిరణ్‌కి రాజు, భీమాతో తనకు పరిచయం ఏర్పడింది. ఇద్దరు గంజాయి అమ్మేవారు కిరణ్ గంజాయిని కిలో రూ. 3వేల రూపాలయకు కొనుగోలు చేసి కిలో రూ. 15000 నుంచి 20 వేల వరకు విక్రయిస్తున్నారు. ఆదివారం విశ్వసనీయ సమాచారం మేరకు ఎల్‌బీనగర్ జోన్‌కు చెందిన స్పెషల్ ఆపరేషన్ టీమ్ అబ్దుల్లాపూర్ మెట్ పోలీసులతో కలిసి కిరణ్, అజయ్ మహదేవ్ ఇతాపే, సంతోషఖ్, అనిల్ గైక్వాడ్, ఆకాశ్, శివాజి చౌదరి, వినోద్ లక్ష్మణ్ గాడే, భూక్య సాయి కుమార్‌లను గంజాయ్ సప్లయ్ చేస్తుండగా పట్టుకున్నారు. వీరి నుంచి 8 మొబైల్ ఫోన్లు, రూ.1900 నగదు, మారుతి స్విఫ్ట్ కారు, మహీంద్రా పికప్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇంకా పరారీలో మరో ముగ్గురు ఉన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా రాజ్‌బహదూర్ వెంకటరామిరెడ్డి జయంతి వేడుకలు

హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త: హైదరాబాద్ పోలీసు కమిషనరేట్‌కు నైజాం కాలంలో కొత్వాల్‌గా పనిచేసి సమర్థుడైన అధికారిగా పేరొందిన రాజ్ బహదూర్ వెంకటరామిరెడ్డి 153వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. వైఎంసిఎ చౌరస్తాలో గల రాజ్ బహదూర్ వెంకటరామిరెడ్డి విగ్రహానికి ఈ సందర్భంగా సిటీ కొత్వాల్ సి.వి ఆనంద్ పూలమాల వేసి శ్రద్దాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీసు శాఖ ప్రజల కోసం ఎలా పనిచేయవచ్చు అనేది రాజ్ బహదూర్ వెంకటరామిరెడ్డి నైజాం కాలంలోనే నిరూపించారని అన్నారు. ఇప్పటి తరానికి ఆయన ఆదర్శప్రా యుడని, ఆయన అనుసరించిన విధానా లు ఎప్పటికీ ఆమోద యోగ్యమని ఆనంద్ తెలిపారు.



వైఎంసిఎ చౌరస్తాలోని రాజ్‌బహదూర్ వెంకటరామిరెడ్డి విగ్రహానికి పూలమాల వేసిన తర్వాత నిర్వాహకులు, అవార్డులు అందుకున్న పోలీసు అధికారులతో కొత్వాల్ ఆనంద్

నైజాం కాలంలో 14 ఏళ్ల పాటు కొత్వాల్‌గా పనిచేసిన ఆయన అనేక అంశాలలో ఘనాపాటిగా నిలిచారని ఆనంద్ కొనియాడారు. రాజ్‌బహదూర్ వెంకటరామిరెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సొసైటీ నిర్వాహకులు కోదండ లక్ష్మీకాంత్ రెడ్డి తదితరులతో పాటు ఎస్ఈఆర్‌టి ఛైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి, రెడ్డి బాలికల హాస్టల్ కార్యదర్శి మట్టా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు రాజ్ బహదూర్ వెంకటరామిరెడ్డి స్మారకార్థం ప్రతీ ఏడాది ఉత్తమ పోలీసులకు ఇచ్చే అవార్డులను ఈసారి దీనికి ఎంపికైన సిసిఎస్ ఎస్ఐ మదన్‌కుమార్ గౌడ్, ఆమన్‌గల్ సిఐ ఉపేందర్ రావులకు కొత్వాల్ ఆనంద్ అందజేశారు. ఈ అవార్డు కింద ఇద్దరు పోలీసు అధికారులకు బంగారు పతకంతో పాటు ఐదు వేల రూపాయల నగదు రివార్డు లభించింది.

## ప్రభుత్వ పాఠశాలలకు గ్రాంట్స్ మంజూరు చేయాలి

### కెజిబివి, మోడల్ స్కూళ్లకు మెస్ బిల్లులు ఇవ్వాలి: ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలకు స్కూల్ గ్రాం ట్స్ విడుదల చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాలలు ప్రారంభమై 2 నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటి వరకు గ్రాంట్స్ విడుదల చేయకపోవడం శోచనీయమన్నారు. సమగ్రశిక్ష పథకంలో బాగంగా పాఠశాలల గ్రాంట్ ఇస్తారని కేంద్రం 60 శాతం.. రాష్ట్రం 40 శాతం నిధులు ఉంటాయని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ చివరి వారంలో గానీ, మే నెల మొదటి వారంలోగానీ కేంద్ర ప్రభుత్వం తమ 60 శాతం గ్రాంట్‌ను విడుదల చేసే వారని.. ఈ ఏడాది ఆగస్టు 22 నాటికి కూడా కేంద్రం నిధులను విడుదల చేయకపోవడం వలన నేటికి పాఠశాలలకు నిర్వహణ గ్రాంట్ విడుదల చేయలేదన్నారు. కేజీబీవీలకు మరియు మోడల్ స్కూల్స్‌కి మెస్‌బిల్స్ కూడా చెల్లించలేదన్నారు. పాఠశాలలు ప్రారంభించిన నాటి నుంచి పాఠశాల నిర్వహణకయ్యే ప్రతి పైసా ప్రధానోపాధ్యాయులు తమ జీతాల నుంచి భరిస్తున్నారని అన్నారు. స్వాతంత్ర్య వజ్రోత్స వాల ఖర్చుకూడ వారి జీతాల నుంచే భరించారన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఎన్నికైన పార్లమెంటు సభ్యులు కేంద్ర విద్యా శాఖ మంత్రితో మాట్లాడి సమగ్ర శిక్ష పథకం గ్రాంట్ విడుదల చేయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తమ వంతు వాటా 40 శాతం నిధులనైనా విడుదల చేసి పాఠశాలలకు నిర్వహణ గ్రాంట్స్‌ను కేజీబీవీ, మోడల్ స్కూల్స్‌కి మెస్ బిల్లులను విడుదల చేయాలని ఎమ్మెల్సీ నర్సి రెడ్డి డిమాండ్ చేశారు.

## కీచక ప్రధానోపాధ్యాయుడికి దేహశుద్ధి

- విద్యార్థినులతో వికృత చేష్టలు

వైరా, ఆగస్టు 22, ప్రభాతవార్త: విద్యార్థినుల పట్ల వికృత చేష్టలు చేసిన ప్రధానోపాధ్యా యునికి గ్రామస్థులు దేహశుద్ధి చేసిన సంఘటన సిరిపురం ఉన్నత పాఠశాలలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఇటీవల ప్రభుత్వ అట్టహాసంగా 75 వసంతాల ఆజాది కా అమృతోత్స వాల్లో భాగంగా దేశభక్తి, త్యాగనిరతి విద్యార్థులకు పెంపొందిం చేందుకు ప్రభుత్వాలు ఆయా పాఠశాలల విద్యార్థులకు గాంధి సినిమాను ఉచితంగా ప్రదర్శన చేయించారు. దీనిలో భాగంగా వైరా మండలంలోని సిరిపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న సలాది రామారావు విద్యార్థినిలను చిత్ర ప్రదర్శనకు తోడ్కొని వెళ్లారు. ప్రదర్శన సమయంలో విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తించి వికృత చేష్టలు చేయడంతో విద్యార్థినిలు ఇంటికి వచ్చి విషయాన్ని తల్లిదండ్రులకు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు పిల్లలపై అసభ్యంగా ప్రవర్తించిన సదరు ప్రధానోపాధ్యా యుడిని నిలదీయగా, తనకు ఏమి తెలియదంటూ బుకాయించడంతో పెద్ద ఎత్తున గుమిగూడి ఆయనపై దాడి చేశారు. దాడి చేస్తారన్న సమాచారంతో ప్రక్కనే ఉన్న సర్పంచ్ ఇంట్లోకి చొరబడ్డ అతనిని గ్రామస్థులు వదలకుండా చితకబాదిన సంఘటన ఈ గ్రామంలో చోటు చేసుకుంది. ఇతను గతంలో కూడా రావినూతలలో, తల్లాడ హైస్కూల్‌లో కూడా ఇలాంటి ఘటనలే చేశాడని గ్రామస్థులు ఇతనిపై చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున గుమిగూడి ప్రధానోపాధ్యాయుడికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వైరాలో ఎంఈవోగా పనిచేసిన ఇతను తర్వాత తల్లాడ ప్రధానోపాధ్యాయులుగా చేరి ఎంఈవోగా తిరిగి పునర్నియామకం జరిగేందుకు ప్రయత్నాలు చేసినా ఇలాంటి గొడవలు ఉండ టంతో అతనిని ఎంఈవో పోస్ట్ ఇవ్వకుండా అధికా రులు అడ్డుకున్నారనేది ప్రచారం జరుగుతుంది. విషయం తెలుసుకున్న వైరా ఎస్సై వీరప్రసాద్, తల్లాడ ఎస్సై సురేష్‌లు తన సిబ్బందితో గ్రామంలోకి వెళ్లిన జనాన్ని అదుపుచేయడం కష్టతరమైంది. వైరా ఎస్సైను వివరణ కోరగా జిల్లా విద్యాశాఖ అధికారి ఉపా ధ్యాయులను నియమించి సంఘటనపై నివేదిక తనకు పంపించాలని ఆదేశించారని, ఇది అందిన తర్వాత అతనిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. తనకు ఇంకా ఎలాంటి ఫిర్యాదు అంద లేదని, గ్రామంలో ఆందోళన జరుగుతుందని తెలిసి బందోబస్తోతో వెళ్లామని, విషయాలు పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు.

### కేసును నీరుగార్చేందుకు పెద్దల యత్నం

ఇలాంటి నీచ సంఘటనలు విద్యార్థినిలను అభద్రతా భావంలోకి నెట్టిన కీచక ప్రధానో పాధ్యాయుడిని కాపాడేందుకు ఉపాధ్యాయ సంఘ నేతలు, కొందరు రాజకీయ నాయకులు విద్యార్థినిల తల్లిదండ్రులతో మాట్లాడి కేసు లేకుండా చేసేందుకు ప్రయత్నాలు జరపడం కొసమెరుపు, ఏదీ ఏమైనా విద్యాబుద్ధులు నేర్పి సమాజంలో గౌరవ స్థానంలో నిలపాల్సిన గురువులు ఇలాంటి దుశ్చర్యలు చేయడం సభ్యసమాజం తలదించుకోవాల్సిన విషయం అని పలువురు విద్యార్థి సంఘాల నాయకులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు విషయాన్ని పరిశీలించి దోషులపై కేసు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని విద్యార్థినిల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘ నాయకులు, మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## కొత్త బిసి గురుకులాల్లో అదనపు ప్రవేశాలు

హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త: రాష్ట్రంలో కొత్త బిసి గురుకులాల్లో అదనపు ప్రవేశాలకు అవకాశం కల్పించాలని అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ప్రతీ జిల్లాకు ఒక బిసి గురుకుల పాఠశాలను ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో వీటిలో 5, 6, 7 తరగతుల్లోన అదనపు ప్రవేశాలకు అవకాశం కల్పించనున్నారు. ఇప్పటికే కొత్త బిసి గురుకులాల పాఠశాలలకు ఏర్పాటుకు అవసరమైన ప్రాంతాలను గుర్తించడం జరిగింది. ఆయా ప్రాంతాలోలన గురుకుల పాఠశాలలకు అనువైన భవనాల కోసం అధికారులు అన్వేషణ చేస్తున్నారు.

## ప్రభుత్వం 12 గంటలు కూడా కరెంటు ఇవ్వడం లేదు

### కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ అన్వేష్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 22 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం నోరు తెరిస్తే 24 ఉచిత కరెంటు ఇస్తున్నాం అని చెప్తుందని, కానీ ప్రభుత్వం మాత్రం 12గంటలకు కూడా ఇవ్వడం లేదని కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ అన్వేష్‌రెడ్డి సుంకేట అన్నారు. వానాకాలం సాగు మొదలైప్పటి నుంచి కరెంటు ఇస్తున్నామంటున్న ప్రభుత్వం అది ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. పేరు మాత్రం ఉచిత విద్యుత్ ఇస్తున్నామని అంటుందని, పవర్‌కట్‌లు, మధ్యమధ్యలో లోడ్ సమస్యలు అంటూ ట్రిప్ అవ్వడం వంటి సమస్యలతో అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నాణ్యమైన విద్యుత్ అందక బోర్లు కాలిపోతున్నాయన్నారు. ఇది రైతుల మీద అదనపు భారం పడుతుందన్నారు. అంతేకాక పంటలు ఎండిపోతున్నాయన్నారు. ఇలానే కరెంటు వస్తే బోరు బావిల మీద ఆధారపడి సాగుచేస్తున్న వరి, మొక్కజొన్న, పసుపు ఇలాంటి పంటలు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అధిక వర్షాలు పడి పంటలకు నష్టం జరిగిందన్నారు ఉన్న పంటలను కాపాడుకుందాం అంటే వచిచన రాని కరెంటుతో పంటలు నష్టపోతే రైతాంగం ఎలా బతకాలో ప్రభుత్వం చెప్పాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన కిసాన్ కాంగ్రెస్ తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు. నాణ్యమైన విద్యుతపై ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే అన్ని జిల్లాల్లోని విదుయత్ కార్యాలయాలను ముట్టడిస్తామన్నారు.

## దేశంలో ఎక్కడ అక్రమాలు జరిగినా తెలంగాణకు లింక్ ఉన్నట్లు వెల్లడవుతోంది!

### పిసిసి సీనియర్ నాయకుడు బక్క జడ్సన్

హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త: దేశంలో ఎక్కడా అక్రమాలు జరిగినా తెలంగాణాకు లింకు ఉన్నట్లు బయట పడుతుందని టిపిసిసి సీనియర్ నాయకలు బక్కడ జడ్సన్ అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఢిల్లీలో మద్య అక్రమాలలో కూడా తెలంగాణకు లింకులు ఉన్నాయన్నారు. గతంలో సిని నటులు 16 మంది డ్రగ్స్ మాఫియాలో ఇరుక్కున్నప్పుడు పేర్లు వచ్చాయన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దేశం ముందు అవమాన పరిచారన్నారు. 1500 మంది అమరవీరుల త్యాగ ఫలితంగా వచ్చిన తెలంగాణ కెసిఆర్ కుటుంబం వల్ల అవమానాలకు గురవుతుందన్నారు. అన్న హాజారే ఢిల్లీ అక్రమాలపై నోరు విప్పి మాట్లాడాలన్నారు.

## సరిహద్దు అడవుల్లోనే పులి సంచారం!

- భయాందోళనల్లో అటవీ గ్రామాల ప్రజలు
- ఇప్పటికే దుక్కిటెద్దును బలిగొన్న వైనం

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్ పరిధిలోని మహాముత్తారం, మల్హర్‌రావు, మహదేవపూర్, కాటారం, పలిమెల మండలాల్లో పులి సంచరించడంతో ఈ ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కొన్నినెలల క్రితం కాటారం మండలంలోని వీరాపూర్ గ్రామ సమీప అడవుల్లో పులి కదలికలపై అటవీ శాఖ అధికారులు అప్రమత్తమై ప్రజలకు, పశు కాపరులకు ఇతరులకు సూచనలు జారీ చేసి పులి భారి నుండి కాపాడారు. అయినప్పటికీ రెండు లేగ దూడెలను బలిగొంది. దీంతో అటవీ, పోలీసు అధికారులు రంగ ప్రవేశం చేసి ప్రజలను అడవికి వెళ్లవద్దని సూచిస్తూ అడవిలో ట్రాఫ్ కెమెరాలను ఏర్పాటు చేసి పులి కదలికలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసి ఎలాంటి ప్రాణహాని లేకుండా చూశారు. ఇది ఇలా ఉండగా మరికొన్ని రోజులకు మల్హర్‌రావు మండలంలో, మహాముత్తారం మండలం, మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం సమీప గ్రామాల్లో మరియు ప్రాజెక్టుల వద్ద పులి అగుపించినట్లు పలువురు తెలిపారు. మహారాష్ట్ర, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాల్లో ఎగువన అత్యధికంగా కురిసన వర్షాల నేపథ్యంలో ఆప్రాంతాల నుండి తెలంగాణ సరిహద్దు ప్రాంతాలైన ఇవతలి వైపునకు పులులు వచ్చి ఉంటాయని అటవీ అధికారులు అంచనా వేసుకున్నారు. మహాముత్తారం మండలంలో ఓగేదేపై దాడి చేయడంతో పాటు భూపాలపల్లి సమీప అడవుల్లో ఓఆర్టీసీ డ్రైవర్ పులిని చూసినట్లు ప్రత్యక్షంగా చెప్పడంతో అటవీ అధికారులు ఆయా మండలాల్లో పులి పాద ముద్రలను, ఆనవాళ్లను గుర్తించారు. కాగా ఈప్రాంతంలో ఎప్పటికప్పుడూ పశువుల కాపారులు, ఇతరులు తిరుగుతూ ఉంటారు. పులి సంచారంతో కాటారం సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలు బయటకు వెళ్లాలంటే జనుచుకుంటున్నారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలోని మహాముత్తారం, మహదేవపూర్, పలిమెల మండలాలు పూర్తిగా మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలకు సరిహద్దు ప్రాంతాలు కాగా ఈప్రాంతంలో పులి సంచారం ఎక్కువగానే అనే భయంలో ప్రజలు కాలంవెళ్లదీస్తున్నారు. ఆదివారం పలిమెల మండలంలోని ముకునూర్ సమీప అడవుల్లో పెద్దపులి సంచారాన్ని చూసినట్లు స్థానిక ప్రజలు తెలుపడం విశేషం. కాగా మహాముత్తారం మండలం కనుకునూరు పలిమెల మండలం ముకునూరు గ్రామాల మధ్యలో, కామన్‌పల్లి అటవీ గ్రామంలో పెద్దపులి సంచరించిందని స్థానికులు తెలుపుతున్నారు. పూనెం రాంబాబుకు చెందిన దుక్కిటెద్దుపై దారుణంగా పులి దాడి చేసి చంపినట్లు స్థానికులు తెలిపారు. దీంతో అటవీ అధికారులు అప్రమత్తమై క్షేత్ర స్థాయిలో ఆయా గ్రామాల ప్రజలు ఆవులను, మేకలను, గొర్లతో పాటు ఇతర పశువులను మేపడానికి అటవీ ప్రాంతాల్లోకి వెళ్లరాదని అదేవిధంగా ప్రజలు కూడా ఏఅవసరాలకు



ఆనవాళ్లను సేకరిస్తున్న అటవీ అధికారులు

కూడా అడవికి వెళ్లరాదని అటవీ అధికారులు హెచ్చరించారు. పులి వెళ్లిపోయిందని సమాచరం ఇచ్చే ప్రజలు గ్రామంలోనే ఉండాలని సూచించారు. దీంతో అటవీ గ్రామాల ప్రజలు, ఆదివాసీలు, గిరిజన ప్రజలు అడవిలోకి వెళ్లకుండా బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నారు. ఎలాంటి రక్షణ చర్యలు లేకుండా ప్రజలు బయటకు వెళ్లరాదని అటవీ అధికారులు సూచించారు. పులి ప్రాణానికి ఎవరైనా హానీ తలపించే విధంగా ప్రయత్నిస్తే వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అటవీ శాఖ ఉన్నతాధికారులు తెలుపుతున్నారు. ఏదిఏమైనా గత సంవత్సరంన్నర కాలం నుండి ఈప్రాంతంలో పులి సంచారంపై ఈప్రాంత ప్రజలు ఎప్పుడూ ఏం జరుగుతుందోనని, పులి బాధ నుండి ఈప్రాంత ప్రజలు ఎప్పుడూ ఊపిరి పీల్చుకుంటామని ఎదరుచూస్తున్నారు.

శ్రీకాకుళం వార్త 25
మంగళవారం 23 ఆగస్టు 2022

## పార్వతీపురం మన్యం జిల్లాలో
# పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన టిడిపి నాయకులు



**పాలకొండ, ఆగస్టు 22 ప్రభాతవార్త :** పార్వతీపురం మన్యం జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం జరిగింది. సోమవారం మన్యం జిల్లా మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు, నియోజకవర్గ ఇన్ చార్జిలు సాలూరు బంజదేవ్, గుమ్మిడి సంధ్యారాణి, పాలకొండ నిమ్మక జయక్రిష్ణ, పార్వతీపురం, బొబ్బిలి చిరంజీవులు, కురుపాం తోయిక జగదీశ్వరి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడారు. పార్వతీపురం మన్యం జిల్లాగా మారిన తరువాత జిల్లా హెడ్‌క్వార్టర్‌లో టిడిపి కార్యాలయం ఏర్పాటు చేయాలని తమ అధినేత చంద్రబాబు సూచించినట్టు తెలిపారు. ఇక నుండి జిల్లా పార్టీ కార్యాకలాపాలన్నీ మన్యం నుండే నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం ప్రతి సోమవారం నిర్వహించే కలెక్టర్ గ్రీవెన్స్‌కు పాలకొండ నియోజకవర్గ ఇన్‌చార్జి నిమ్మక జయక్రిష్ణ సీతంపేట మండలం గిరిజన సమస్యలపై వినతించారు. రోడ్లు, మంచినీటి సమస్యలు ఎక్కువగా వున్నాయని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్‌కు తెలిపారు. పాలకొండ నగరపంచాయతీ గారమ్మ కాలనీలో డ్రైనీజీ సమస్య, రోడ్లు, డంపింగ్ యార్డుపై వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కర్నేన అప్పలనాయుడు, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు పల్లా కొండబాబు, టౌన్ అధ్యక్షులు ఉదయాన ఉదయ్‌భాస్కర్, గండి రామినాయుడు, టౌన్ నాయకులు గంటా సంతోష్, సీతంపేట బిడ్డిక దమయంతినాయుడు, చంద్రరావు, నివర్తి, పారిసెల్ల వెంకటరమణ, యామక అప్పలనాయుడు, పాలకొండ టౌన్ మాజీ కౌన్సిలర్ వెన్నపు శ్రీనివాసరావు, సుంకరి అనీల్, అంపోలు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు



**ఇచ్ఛాపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త :** సినీనటులు, మాజీ కేంద్ర మంత్రి మెగాస్టార్ చిరంజీవి 67వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇచ్ఛాపురం మెగా ఫ్యాన్స్ ఆధ్వర్యంలో స్థానిక నర్మదేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అలీంఖాన్, శ్రీనుస్వామి, తిప్పన జనార్ధనరెడ్డి, బాలు, మున్నా, సురేష్, పుణ్యావాసులు, గణేష్, ప్రేమ్ సత్తాజ్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా వేణుగోపాల్



**కొత్తూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త :** కొత్తూరు నూతన సర్కిల్ ఇన స్పెక్టర్‌గా ఆర్.వేణుగోపాల్ బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిసింది. ఇదే విషయమై శనివారం పోలీసు ఉన్నతాధి కారుల నుంచి ఉత్తర్వులు అందినట్లు తెలిసింది. కొత్తూరు సర్కిల్ కార్యాల యానికి నూతనంగా బాధ్యతలు చేపట్టనున్న సిఐ ఆర్.వేణుగోపాల్ ప్రస్తుతం కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయంలో విధులు చేపడుతున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా ప్రస్తుతం కొత్తూరు సిఐగా విధులు చేపడుతున్న ఎస్.సూర్య చంద్రమౌళి బదిలీపై టెక్కలి సర్కిల్ ఇన్ స్పెక్టర్‌గా వెళ్లనున్నారు. అయితే సిఐ ఎస్.సూర్య చంద్రమౌళి సేవలు భేష్ అంటూ ఆయన హయాంలో సర్కిల్ పరిధిలో నిషేదిత మద్యం ఖైనీ, గుట్కాలు, పేకాట శిబిరాలపై ఉక్కు పాదం మోపుతూ సర్కిల్‌లో శాంతిభద్రతలను కాపాడడంలో ఆయనతన మార్కును చూపిం చారనడంలో అతిశయోక్తి లేదంటూ పలువురి నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# మందరాడ వద్ద కాలువకు గండి



**సంతకవిటి, ఆగస్టు 22 ప్రభాతవార్త :** మందరాడ గ్రామ సమీపంలో గల మడ్డువలస కాలువకు గండి పడింది. ఇటీవల కురిసిన వర్షాలకు కాలువ గట్టు గండిపడిన విషయాన్ని రైతులు తహశీల్దార్ దృష్టికి తెచ్చారు. తహశీల్దార్ సులోచనరాణి ఇరిగేషన్ అధికారులను వెంట బెట్టుకుని గండి పడిన ప్రదేశానికి వెళ్లి వెంటనే ఇరిగేషన్ అధికారులకు గండిని పూడ్చాలని ఆదేశించారు.

# పంచాయతీ నిధుల పక్కదారిపై జనసేన నిరసన



**సంతబొమ్మాళి, ఆగస్టు 22 ప్రభాతవార్త :** సంతబొమ్మాళి గ్రామ పంచాయతీ సంబంధించిన 15వ ఆర్థిక సంఘం నిధుల అవినీతిపై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని జనసేన పార్టీ టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కణితి కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సంతబొమ్మాళి గ్రామసచివాలయ కార్యాలయం ఎదుట సోమవారం శాంతియుత నిరసన ప్రదర్శన చేపట్టారు. గ్రామ సచివాలయ పరిధిలో 20లక్షల రూపాయల నిధులు పలు పత్రికల్లో వచ్చిన మేరకు తాను వాటిపై విచారణ కోరి నేటికి 55 రోజులు గడుస్తున్నా దర్యాప్తు చేయక పోవడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. వెంటనే దర్యాప్తు చేసి ప్రజాధనం దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అయితే కార్యాలయం ఎదుట జనసేన నాయకులు ధర్నా చేసేందుకు ప్రయత్నం చేయగా స్థానిక పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో శాంతియుతంగా నిరసన చేపట్టారు. అనంతరం పంచాయతీ విస్తరణాధికారి శశిభూషణరావుకు వినతిపత్రం అందించారు. ఈ నిరసన ప్రదర్శనలో నియోజకవర్గ నాయకులు చిన్నరెడ్డి, చిరంజీవి, త్రివేణిరావు, కుమారస్వామి, శ్రీను, రమేష్, హరి, నాలుగు మండలాల జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇ-పంట నమోదుపై అవగాహన



**మెళియాపుట్టి, ఆగస్టు 22 ప్రభాతవార్త :** మండల వ్యవసాయశాఖ, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో సర్పర్‌లకు, ఎంపిటిసిలకు, గ్రామ వ్యవసాయ సహాయకులకు, గ్రామ రెవెన్యూ అధికారులకు ఇ-పంట నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహిండం జరిగిందని వ్యవసాయ సహాయ సంచాలకులు లింగాల మధు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపిపి ప్రతినిధి ఉదయ్‌కుమార్, జెడ్పీటిసి ఎండయ్య మాట్లాడుతూ ఇ-పంట నమోదులో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఇ-పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ఇన్సురెన్స్ ఇన్‌పుట్ సబ్సిడీ వ్యవసాయ సంబంధిత లబ్ధి చేకూరుతుందని తెలిపారు. తహశీల్దార్ మాట్లాడుతూ ఏదైనా రెవెన్యూ పరమైన సమస్యలు ఉన్నప్పుడు తమ దృష్టికి తీసుకు వచ్చి ఆ సమస్యలను పరిష్కరించుకుని ఈ పంట నమోదు చేసుకోవల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అడ్వయిజరీ చైర్మన్ అలికాన మాధవరావు, మండల వ్యవసాయాధికారి దానకర్ణుడు, జెడ్పీటిసి ఎండయ్య, వైస్ ఎంపిపి ఆదినాయుడు, ఎంఆర్‌ఐ వైకుంఠరావు మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# రాజకీయ ఉనికి కోసమే 'జనసేన' నిరసన



**సంతబొమ్మాళి, ఆగస్టు 22 ప్రభాతవార్త** సంతబొమ్మాళి పంచాయతీలో నిధులు దుర్వినియోగం జరిగాయన్న ఆరోపణలపై జనసేన పార్టీ నాయకులు ఉనికి కోసమే ఎంపిడిఓ కార్యాలయం ముందు నిరసన రాద్ధాంతం చేశారని ఎంపిపి ప్రతినిధి మేరుగ అప్పారావు, సంతబొమ్మాళి పంచాయతీ సర్పంచ్ కళింగపట్నం లక్ష్మిలు అన్నారు. నిధులు దుర్వినియోగం జరిగిందన్న పత్రికల్లో వచ్చిన కథనాలపై టెక్కలి డిఎల్‌పిఓ స్పందించి ఈ నెల 24న దర్యాప్తు జరుగుతుందని ఇది వరకే నోటీసులు కూడా జారీ చేశారన్నారు. ఒకపక్క దర్యాప్తుకి అధికారులు ఆదేశించిన ప్రజా స్పందన లేని జనసేన నాయకులు రాజకీయ ఉనికి కోసం నిరసనకు దిగడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. గత టీడీపీ మాదిరి వైకాపా పార్టీలో అవినీతికి పాల్పడే నాయకులు ఎవరూ లేరని, జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో క్షమించే అవకాశం లేదని జనసేన గుర్తుంచుకోవాలని హితవు పలికారు.

# ఘనంగా చిరంజీవి పుట్టినరోజు వేడుకలు



**వీరఘట్టం, ఆగస్టు 22 ప్రభాతవార్త :** మాజీ రాజ్యసభ సభ్యులు, ప్రముఖ సినీనటులు, మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా మండలంలోని నడుకూరు గ్రామంలో చిరంజీవి మానవ సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఉదయం సాయి మారుతి ధ్యాన మందిరంలో జనసేన పార్టీ నాయకులు మెగాస్టార్ అభిమానులు ఘనంగా పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ముందుగా ఆంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మెగాస్టార్ చిరంజీవి సీనియర్ అభిమాని, జనసేన పార్టీ నాయకులు బిపి నాయడు కేక్ కట్ చేసి చిరంజీవి పుట్టినరోజు వేడుకలు ప్రారంభించారు. అనంతరం వృద్ధులకు పళ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన క్రియాశీలక సభ్యులు మత్స పుండరీకం, కంటు మురళి, మత్స కృష్ణారావు, వాన కైలాస్, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలపై స్పందనలో ఫిర్యాదు



**సంతబొమ్మాళి, ఆగస్టు 22 ప్రభాతవార్త :** సంతబొమ్మాళి మండలం తీర ప్రాంతానికి చెందిన మరువాడ పంచా యతీ పరిధిలోని గ్రామాలలో విద్యుత్ సమస్యలపై పంచాయతీ సర్పంచ్ ప్రతి నిధి సూరాడ దాసురాజు సోమవారం స్పందనలో ఫిర్యాదు చేశారు. ఆర్ మరు వాడ, గుడ్డిమీదపేట, చొక్కరవానిపేట, ఎస్‌సి కాలనీలో విద్యుత్ స్తంభాలు పాడై వైర్లు తుప్పు పట్టి ఎప్పుడు తెగిపోయి ప్రమాదాలు జరుగుతాయోనని భయాందోళన చెందుతున్నారని వాటిని సరి చేయాలని అందులో పేర్కొన్నారు. దీనిపై ఎఇ శివకుమార్ స్పందిస్తూ ప్రాధాన్యతపరంగా సమస్యలు పరిష్కరిస్తానని చెప్పారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి




**పాతపట్నం, ఆగస్టు 22 ప్రభాతవార్త :** పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి క్యాంపు కార్యాలయం వద్ద సోమవారం నియోజకవర్గస్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇచ్ఛాపురం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నరేష్ కుమార్ అగర్వాలా (లల్లూ), మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో పలు సమస్యలపై చర్చించారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు ప్రతి ఒక్క అర్హులకు అందే విధంగా చూడాలని ఆమె అన్నారు. ఏ రాష్ట్రంలో కూడా లేని సంక్షేమ పథకాలు ఆంధ్రప్రదేశ్‌లోనే జగనన్న ప్రవేశపెడుతున్నారని ఆమె అన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని పలు మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నట్టల నివారణ మందులు వినియోగించుకోవాలి



**కోటబొమ్మాళి, ఆగస్టు 22 ప్రభాతవార్త :** గొర్రెలు, మేకలు పెంపకందారులు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న నట్టల నివారణ మందులు వినియోగించుకోవాలని పశుసంవర్ధకశాఖ కోటబొమ్మాళి సహాయ సంచాలకులు డాక్టర్ మంద లోకనాథం కోరారు. సోమవారం మండలంలోని చిట్టయ్యవలస గ్రామంలో గొర్రెలకు నట్టల నివారణ మందులు వేశారు. ఈ కార్యక్రమంలో ఈయనతో పాటు నిమ్మాడ పశువైద్యాధికారి డాక్టర్ వెంకటేష్, తదితరులు ఉన్నారు.

# బెనుగానిపేటలో రక్తదాన శిబిరం విజయవంతం



**ఇచ్ఛాపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త :** మండలం ముచ్చింద్ర పంచాయతీ బెనుగానిపేట గ్రామంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రాణదాత బ్లడ్‌బ్యాంక్ సౌజన్యం రక్తదాన శిబిరం నిర్వహించారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తిప్పన దుర్యోధనరెడ్డి ఆధ్వర్యంలో23 మంది రక్తదానం చేశారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లలకు రక్తదానం చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దాసరి రాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బైపల్లి ఈశ్వరరావు, మత్స్యకార విభాగం కార్యదర్శి నాగుల హరిబెహరా, తిప్పన నీలవేణి, శంకర్‌రెడ్డి, భాస్కర్, సంతోష్, మురళి, మాధవరెడ్డి, పాపారావు, హేమసుందర్, విక్కి, రవిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



**పాలకొండ, ఆగస్టు 22 ప్రభాతవార్త :** విశాఖలో ఈనెల 26 నుండి 28వరకు మూడు రోజుల పాటు సిపిఐ 27వ రాష్ట్ర మహాసభలు జరుగుతున్న నేపథ్యంలో ఈ మహాసభలను విజయవంతం చేయాలని పాలకొండ నియోజకవర్గ కార్యదర్శి బుడితి అప్పలనాయుడు పిలుపునిచ్చారు. సోమవారం మహాసభల పోస్టర్లను తన క్యాడర్‌తో ఆవిష్కరించారు. భూమి కోసం, భుక్తికోసం, పేద ప్రజల విముక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఘనత భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ)దే నన్నారు. ఉత్తరాంధ్రకే తలమానికమైన ఆంధ్రుల హక్కు, విశాఖ ఉక్కును ప్రాణ త్యాగాలు చేసి సాధించుకుంటే నేడు ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు కారుచవుకగా ప్రైవేట్ పరం చేయడం అమానుషమన్నారు. ఉద్యోగ, కార్మిక, హక్కులకు భంగం కలిగించి చట్టాలలో మార్పు చేస్తున్న విధానానికి వ్యతిరేకంగా మహత్తరమైన ఉద్యమాలు నడుతున్నది సిపిఐ పార్టీ అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉత్తరావల్లి మురళీమోహన్, మండల కార్యదర్శి ద్వారపూడి అప్పలనాయుడు, సీతంపేట మండల కార్యదర్శి కోరంగి జగదీష్, భామిని మండల కార్యదర్శి జనార్దన్, వీరఘట్టం మండల కార్యదర్శి త్రినాథ్ తదితరులున్నారు.

# బియ్యం ఇవ్వకపోతే భోజనాలు పెట్టేదెలా?
## - మధ్యాహ్న భోజన నిర్వాహకులు అవస్థలు



**సంతబొమ్మాళి, ఆగస్టు 22 ప్రభాతవార్త :** బియ్యం ఇవ్వకుండా పిల్లలకు భోజనాలు ఎలా పెట్టేదని పలు పాఠశాలల నిర్వాహకులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఆగస్టు ఒకటో తేదీకి రావల్సిన మధ్యాహ్నం భోజన బియ్యం ఇప్పటి వరకు అందలేదని అప్పు తెచ్చి వండుతున్నామని నిర్వాహకులు అంటున్నారు. వివరాల్లోకి వెళితే మండలంలోని గోపాలపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ఈ నెల 1వ తేదీకి మధ్యాహ్న ఆహార పథకంలో రావల్సిన బియ్యం 22నాటికి రాకపోవడంతో బియ్యం అప్పు తెచ్చి వండి పెడుతున్నామన్నారు. ప్రతినెల వడ్డితాంద్ర డిపో నుంచి బియ్యం వచ్చేవని అయితే ఈ నెల అందలేదని నిర్వాహకులు వాపోయారు. అలాగే ఉపాధ్యాయులు కూడా కొన్ని రోజులు అప్పు అడిగి సమకూర్చారన్నారు. ఇలా అయితే మేము ఎన్నాళ్లు అప్పు తెచ్చేదన్నారు. అలాగే కోటపాడు, కొత్తూరు, సంతబొమ్మాళి, ఎస్‌బి కొత్తూరుతో పాటు మరికొన్ని పాఠశాలలకు బియ్యం అందలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చూపి విద్యార్థులకు అందించాల్సిన మధ్యాహ్న భోజనానికి బియ్యం సమయానికి అందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. దీనిపై తహశీల్దార్ చలమయ్యకు వివరణ కోరగా ఇంత వరకు నా దృష్టికి రాలేదని ఈ రోజే ఫిర్యాదులు అందాయని దీనిపై కోటబొమ్మాళి సివిఎస్‌డిటికి సంప్రదించి తక్షణమే పాఠశాలలకు బియ్యం అందేలా చర్యలు చేపడతానని తెలిపారు.

# నగర పంచాయతీలో స్పందన గ్రీవెన్స్



**పాలకొండ, ఆగస్టు 22 ప్రభాతవార్త :** పాలకొండ నగరపంచాయతీలో సోమవారం స్పందన కార్యక్రమం కమిషనర్ నడిపేన రామారావు నిర్వహించారు. అర్జీదారులనుండి పలు సమస్యలపై వినతులు స్వీకరించారు. ఇందిరానగర్ కాలనీ, కోమటిపేట వీధుల్లో లైట్లు వెలగడం లేదని ఫిర్యాదు చేయగా తక్షణమే ఎలక్ట్రికల్ సిబ్బందిని ఆదేశించారు. బుట్టుమతం వీధిలో మంచినీటి సమస్య పరిష్కరించాలని వచ్చిన వినతుల మేరకు స్పందించి సదరు ప్రాంతానికి వాటర్‌ట్యాంకరును పంపించాలని సిబ్బందిని ఆదేశించారు. వార్డుల్లో సమస్యలు వుంటే తన దృష్టికి తేవాలని ఈ సందర్భంగా కమిషనర్ ప్రజలను కోరారు.

# ఘనంగా పైడి మారమ్మ ప్రతిష్టా మహోత్సవం

**వీరఘట్టం, ఆగస్టు 22 ప్రభాతవార్త :** మండలంలోని విక్రమపురం గ్రామంలో సోమవారం నుంచి ప్రముఖ యజ్ఞకర్త ఎస్.వి.ఎల్.ఎన్.శర్మయాజీ ఆధ్వర్యంలో శ్రీ పైడిమారమ్మ గ్రామ దేవత అమ్మవారి ప్రతిష్టా మహోత్స వాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రతిష్టా సంకల్పము, స్నపనము, దీక్షాధారణ, అర్చనలు, గ్రామ ప్రదక్షిణ, ఊరేగింపు, హోమాలు, అధివాసములు, స్వస్తి వాచనం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామంలోని అధిక సంఖ్యలో దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాన్ని, గ్రామ ప్రజలను అనునిత్యం కాపాడే తల్లిగా పేరు గాంచిన పైడి మారమ్మకు గ్రామ ప్రజలంతా భక్తి శ్రద్ధలతో భారీగా పూజలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మాచర్ల మహేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితులు జాడ మోహనరావుశాస్త్రి, మాజీ సర్పంచ్ మాచర్ల వెంకటరమణ, మురళీ భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఒడిశాలో అలరించిన నృత్యాలు



**ఇచ్ఛాపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త :** ఒడిశా దేవులమద్రి గ్రామంలో స్వేచ్ఛా నృత్య తరంగిణి చిన్నారులు నిర్వహించిన నృత్యాలు అలరించాయి. నాటి గురువు మంగి దివ్య ఆధ్వర్యంలో కరణం కుమార్, సూర్య, భవానీ, మధురిమ, నయని, భార్గవి, ఉషారాణి, సంగీత, కృతజ్ఞ, సత్యశ్రీ, స్నేహిత, శ్రీకీర్తి, అక్షర, తదితరులు నృత్యప్రదర్శన నిర్వహించారు. అధ్యక్షులు కె.గోవిందరావు, కోశాధికారి మంగి దాలమ్మలను నిర్వాహకులు బోరుభద్ర సురేష్, జయరాంలు అభినందించారు.

# జనసేన ఆధ్వర్యంలో చిరంజీవి జన్మదిన వేడుకలు



**రేగిడి, ఆగస్టు 22 ప్రభాతవార్త :** రాజాం నియోజకవర్గం రాజాం జనసేన పార్టీ కార్యాలయంలో పద్మభూషణ్ మెగాస్టార్ కొణిదల చిరంజీవి జన్మదిన వేడుకలు రాజాం నియోజకవర్గం జనసేన నాయకులు యుపిరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యుపి రాజు మాట్లాడుతూ చిరంజీవి నేటి తరానికి స్ఫూర్తిప్రధాత అని ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా వారికి అండగా నిలబడుతున్నారని చిరంజీవిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని సేవాభావంతో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళ కుమారి, నాయకులు నమ్మి దుర్గారావు, హరిబాబు, సింహాచలం, రామకృష్ణ, నాగరాజు, సైదాల దాలినాయుడు, అలాగే మెగాస్టార్ చిరంజీవి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల నాణ్యతలో రాజీ పడొద్దు



**వీరఘట్టం, ఆగస్టు 22 ప్రభాతవార్త :** రహదారుల నిర్మాణాలలో నాణ్యతలో రాజీ పడొద్దని జెడ్పీటిసి జంపు కన్నతల్లి అన్నారు. మండలంలోని గిరిజన గ్రామమైన వంకాయలగెడ్డలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రహదారిని సోమవారం ఆమె స్వయంగా పరిశీలించిన సందర్భంగా మాట్లాడారు. ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి సహకారంతో నిర్మిస్తున్న ఈ రహదారి గిరిజన ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని అన్నారు. పటిష్టమైన రహదారి సౌకర్యం ఉన్నప్పుడే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయని అన్నారు. అంతకు ముందు గంగంపేటలో గిరిజనులకు ఉపాధిహామీ పథకంలో భాగంగా జీడి, మామిడి మొక్కలను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిడ్డిక గౌరునాయుడు, ఎంపిటిసి కొత్తవలస పరిమళ, ఎఎంసి డైరెక్టర్ రాజు, కూరంగి ఆనంద్, కార్యదర్శి మీసాల వసంతరావు తదితరులు పాల్గొన్నారు.



# అన్న రూపంలో ఉన్న నాన్నకు మనస్ఫూర్తిగా నమస్కరిస్తున్నా...

మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా సినీ,రాజకీయ ప్రముఖులు, అభిమానులు, ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మెగాస్టార్ సోదరుడు పవన్‌కల్యాణ్ కూడ తన అన్నయ్యకు సోషల్‌మీడియా ద్వారా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం ఈ పోస్టర్ అంతర్జాలంలో వైరల్ అవుతోంది..'నేను ప్రేమించే, గౌరవించే, ఆరాధించే నా ప్రియమైన అన్నయ్యచిరంజీవికి హృదయపూర్వక శుభాకాంక్షలు . పుట్టినరోజు సందర్భంగా మీకు మంచి ఆరోగ్యం, విజయం, కీర్తి కలగాలని కోరుకుంటున్నాను' అని పవన్ కల్యాణ్ పోస్ట్‌చేశారు.. అంతేకాదు మెగాస్టార్ గొప్పతనాన్ని వివరిస్తూ ఓ సందేశం పెట్టారు. 'ఆయన జీవితం తెరిచిన పుస్తకం.. చెమటను ధారగా పోసి సంపాదించిన సొమ్ము నుంచి ఎందరికో సహాయం చేశారు. అన్నిటికన్నా మిన్న ఆయనలోని ఒదిగి ఉండే లక్షణం.. అందరినీ అక్కున చేర్చుకునే విశాల హృదయుడు..అలాంటి సుగుణాలున్న అన్నయ్యకు తమ్ముణ్ణి కావటం నా పూర్వజన్మ సుకృతం.. అన్న రూపంలో ఉన్న నాన్నకు మనస్ఫూర్తిగా నమస్కరిస్తున్నాను..అని పవన్ ఎమోషనల్ సందేశం పెట్టారు.

# అల్లు అర్జున్ 'పుష్ప-2' స్టార్ట్

ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ హీరోగా విలక్షణ దర్శకుడు సుకుమార్ తెరకెక్కించిన పుష్ప ది రైజ్,. ఎంతటి ఘనవిజయం సాధించిందో ప్రత్యేకంగా గుర్తుచేయాల్సిన అవసరం లేదు. 2021 బిగ్గెస్ట్ కమర్షియల్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది.. రూ.350 కోట్లకు పైగా వసూలు చేసి అల్లు అర్జునన కెరీర్‌లో




అతిపెద్ద విజయంగా నిలిచింది.. ఈసినిమా కంటే కూడ పుష్ప మేనియా ప్రపంచాన్ని ఊపేసింది. అందులోని డైలాగులు, మేనరిజమ్స్ , పాటలు తెలుగు రాష్ట్రాలతోపాటు ప్రపంచ వ్యాప్తంగా బాగా పాపులర్ అయ్యాయి.. ఇంతటి సంచలన విజయం సాధించిన ఈసినిమా రెండో భాగంగా పుష్ప సీక్వెల్ పూజా కార్యక్రమాలు జరిగాయి.. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ మొదలు కానుంది.. సినిమాకు సంబంధించిన వివరాలు త్వరలోనే తెలియజేస్తాని మేకర్స్ తెలిపారు. రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీలో ఫహాద్ ఫాజిల్, ధనుంజయ్, సునీల్, అనసూయ భరద్వాజ్ తదితరులు నటిస్తున్నారు.

# 'అల్లరి' నరేష్ 'ఉగ్రం' ప్రారంభం

హీరో 'అల్లరి' నరేష్, దర్శకుడు విజయ్ కనకమేడల కాంబినేషన్లఓ వచ్చిన 'నాంది' చిత్రం కమర్షియల్ సక్సెస్ అందుకోవటంతో పాటు విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది.. ముఖ్యంగా అల్లరి నరేష్ ఈచిత్రాన్ని తన సరికొత్త ఇన్నింగ్స్ నాందిగా భావించారు.. వీరిద్దరూ కలిసి తమ రెండో సినిమా కోసం చేతులు కలిపారు. ఇటీవలే ఈచిత్రాన్ని అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే.. కాగా సోమవారం రామానాయుడు స్టూడియోస్‌లో ఈచిత్రాన్న గ్రాండ్‌గా లాంచ్ చేశారు. తొలి సన్నివేశానికి ప్రముఖ నిర్మాత దిల్ రాజున క్లాప్ బోర్డు ఇచ్చారు.. నిర్మాత దామోదర్ ప్రసాద్ కెమెరా స్విచ్చాన్ చేశారు. స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి మొదటి షాట్‌కు దర్శకత్వం వహించారు.. దర్శకుడి తల్లిదండ్రులు రామకోటే శ్వరరావు కనకమేడల, లోకేశ్వరి కనకమేడల





స్క్రిప్టును అందించారు. టైటిల్‌తోపాటు ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను కూడ విడుదల చేశారు. న్యూఏజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఉండే ఈచిత్రానికి ఉగ్రం అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేశారు.. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో అల్లరి నరేష్ ఆవేశంతో అరుస్తుండగా, అతని వెనుక భాగంలో కత్తిపోటు, శరీర మంతా గాయాలు ఉన్నాయి. నిర్మాత సాహుగారపాటి, హరీష్‌పెద్ది షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం5గా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. దర్శకుడు ఈచిత్రం కోసం విలక్షణమైన కథను పవర్‌ఫుల్‌గా ఉండేలా తీర్చిదిద్దు తున్నారు. ఇందులో నరేష్‌ను చాలా డిఫరెంట్ రోల్‌లో ప్రజెంట్ చేస్తున్నారు.. ప్రముఖ నటీనటులు ఈచిత్రంలో కీలక పాత్రల్లో కన్పించనున్నారు. నటీనటులు, ఇతర వివరాలను త్వరలో తెలియ జేస్తామని, వచ్చేనెల్లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని మేకర్స్ తెలిపారు.

# కొరియోగ్రాఫర్ జానీ హీరోగా..

ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ హీరోగా 'యథా రాజా తథా ప్రజా' సినిమా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది.. ఇందులో వికాస్ మరో హీరోగా నటిస్తున్నారు. శ్రష్టి వర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రానిన శ్రీనివాస్ విట్టల దర్శకత్వంలో ఓం మూవీ క్రియేషన్స్ , శ్రీకృష్ణ మూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్నాయి.. శ్రీనివాస్ విట్టల, హరీష్ పటేల్ నిర్మాతలు.. దర్శక, నిర్మాత శ్రీనివాస్ విట్టల మాట్లాడుతూ, హరీష్ పటేల్‌తో కలిసి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నానని తెలిపారు. దీనికి కథ,




స్క్రీన్‌ప్లే, మాటలు అందించటంతోపాటు దర్శకత్వం వహిస్తున్నట్టు తెలిపారు. కథ కంప్లీట్ చేసిన తర్వాత ఎవరికి అయితే బాగుంటుందని ఆలోచిస్తున్న క్రమంలో జానీ గారితో పరిచయం ఏర్పడిందని, అప్పటికీ ఆయన కథలు వింటున్నారని, నేను 20 నిముషాల్లో కథ చెప్పగా, కీలక అంశం నచ్చి ఓకే చేశారని అన్నారు. జానీ మాస్టర్ మాట్లాడుతూ, చిరంజీవిగారి పుట్టినరోజున ఈచిత్రం ప్రారంభం కావటం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలుగు, తమిళ,కన్నడ భాషల్లో నిర్మిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో హీరోయిన్ శ్రష్టి వర్మ, వికాస్, జానీమాస్టర్ స్నేహితులు గణేష్‌మాస్టర్, సంగీత దర్శకుడు రథన్, సినిమాటోగ్రాఫర్ సునోజ్ వేలాయుధన్ తదితరులు మాట్లాడారు.

# కామెడీ ఎంటర్‌టైనర్‌గా 'బ్రహ్మచారి'

దుబాయ్‌కి వెళ్లి వచ్చిన ఒక అబ్బాయి పెళ్లిచేసుకుందామనుకున్న టైంలో పెళ్లి చేసుకోవటానికి అమ్మాయి దొరక్క తను ఎలాంటి ఇబ్బంది పడ్డాడు అనేదే ఈచిత్ర కథాంశం...పొడిచేటి మూవీ మేకర్స్ పతాకంపై వెండితెరకు దర్శకుడిగా పరిచయం కాబోతున్న కొత్త కెరటం నర్సింగ్ దర్శకత్వంలో నూతన నటీనటులతో రమేష్ మాస్టర్ శ్రీ కిరణ్, విగ్నేష్ సంయుక్తంగా నిర్మిస్తు న్నారు. పక్కా తెలంగాణ కామెడీ చిత్రంగా రూపొందిస్తున్నారు.. ఈచిత్రం ఫస్ట్‌లుక్ , ట్రైలర్‌ను తాజాగా విడుదల చేశారు.. హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగిన కార్యక్రమంలో ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు కె.బసిరెడ్డి, తెలంగాణ ఫిలిం ఛాంబర్ చైర్మన్‌లయన్ డాక్టర్ ప్రతాని రామకృష్ణ గౌడ్, ప్రముఖ నిర్మాత, దర్శకుడు లయన్ డాక్టర్ సాయివెంకట్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. బసిరెడ్డి మాట్లాడుతూ, ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకువస్తున్న ఈసినిమా పెద్ద హిట్ అవ్వాలని అన్నారు. కార్యక్రమంలో చిల్లర వేణుగోపాల్, చిత్ర నిర్మాత నారాయణచారి, చిత్ర దర్శకుడు నర్సింగ్‌రావు, తెలంగాణ ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణ గౌడ్, సాయి వెంకట్, సంగీత దర్శకుడు పాండురంగ, చిత్ర దర్శకుడి గురువు దోరవేటి చెన్నయ్య, రామస్వామి, మోహన్ తదితరులు మాట్లాడారు.








# బి.గోపాల్ క్లాప్‌తో నూతన చిత్రం

మధ్యతరగతి ప్రేమజంటకు వచ్చిన అద్భుతమైన అవకాశాన్ని మంచి ప్లాన్‌తో చేజిక్కించుకుని కోటీశ్వరులు ఎలా అయ్యారు? అనే అంశంపై కొత్త చిత్రం రూపొందుతోంది.. రావుల గౌరమ్మ సమర్పణలో సాయి విలా సినిమాస్ పతాకంపై కృష్ణ (కమెడియన్ గౌతమ్‌రాజు తనయుడు) , సుమీత జంటగా అంజన్ చెరుకూరి దర్శకత్వంలో నిర్మిస్తున్న ప్రొడక్షన్ నెం2 కొత్త సినిమా ప్రారం భోత్సవ పూజా కార్యక్రమాలు హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా ప్రారంభ మైంది.. ప్రముఖ దర్శకుడు బి.గోపాల్ , రేలంగి నర సింహారావు, గౌతమ్‌రాజు, ప్రసన్న కుమార్, రామసత్యనారాయణ, డిఎస్ రావు, మాధవి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.. పూజా కార్యక్రమాలు అనంతరం కృష్ణ, సుమీత పై తొలిసన్నివేశానికి దర్శకుడు బి.గోపాల్ క్లాప్ ఇచ్చారు.. రామసత్యనారాయణ కెమెరా స్విచ్చాన్ చేశారు.. దర్శకుడు రేలంగి నరసింహారావు గౌరవ దర్శకత్వం వహించారు. కార్యక్రమంలో చిత్ర నిర్మాతలు లక్ష్మణ్‌రావు, శ్రీనివాస్ మాట్లాడుతూ, మా అభిమాన నటుడు చిరంజీవిగారి పుట్టినరోజున మా సినిమాను ప్రారంభించటం ఆనందంగా ఉందన్నారు. మా మొదటి సినిమా రుద్రవీణ రిలీజ్‌కు రెడీగా ఉందన్నారు. ఈ కథ నచ్చటంతో మా రెండో ప్రాజెక్టుగా ప్రొడక్షన్ నెం2లో ఈసినిమాను తీస్తున్నామని తెలిపారు. సెప్టెంబర్ నుంచి రెగ్యులరన షూటింగ్ జరుగుతుందని తెలిపారు. ప్రేక్షకులందరూ మెచ్చేలా ఈసినిమా ఉంటుందన్నారు. కార్యక్రమంలో హీరో కృష్ణ, కమెడియన్ గౌతమ్‌రాజు, ప్రముఖ జర్నలిస్టు వినాయకరావు ప్రసంగించారు.



# సస్పెన్స్ థ్రిల్లర్ నేపథ్యంలో 'రహస్య'

నేటితరం ఆడియెన్స్ ప్రస్తుతం కొత్త కథలు, మిస్టరీ థ్రిల్లింగ్ సినిమాల పట్ల ఆసక్తి చూపుతున్నారు. రొటీన్ చిత్రాలకు భిన్నంగా తెరకెక్కిస్తూ సక్సెస్ అందుకుంటున్నారు దర్శక, నిర్మాతలు.. ఇపుడు ఇదే బాటలో డిఫరెంట్ కాన్సెప్ట్‌తో రూపుదిద్దుకుంటున్న చిత్రం 'రహస్య'.. ఎస్ఎస్ఎస్ ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్‌పై నివాస్ శిష్ణు, సారా ఆచార్ జంటగా శివ శ్రీ మీగడ దర్శకత్వంలో గౌతమి ఎస్ ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.. ఇంతకుముందు విడుదల చేసిన రహస్య ఫస్ట్‌లుక్ పోస్టర్‌కు విశేష మైన స్పందన వచ్చిందని మేకర్స్ తెలిపారు. అన్ని కార్యక్రామలు పూర్తిచేసుకుని తర్వలో ప్రేక్షకుల ముందుకు ఈచిత్రం రాబోతున్న సందర్భంగా ఈచిత్రం గ్లింమ్స్‌ను విడుదలచేశారు.. హీరో నివాస్ మాట్లాఉడూత, ఈసినిమాతో హీరోగా పరిచయం అవుతున్నానని తెలిపారు. ఇందులో విశ్వతేజ అనే పాత్రలో ఎన్ఐఎ అధికారిగా నటిస్తున్నానని అన్నారు. థ్రిల్లర్ నేపథ్యంలో ఈచిత్రం రూపొందుతోందని తెలిపారు.. కార్యక్రమం లో హీరో కుప్పిల శ్రీనివాస్, లయన్ సాయివెంకట్, హీరో సతీష్ తదితరులు మాట్లాడారు.




# నాని ఇంట్లో పూజా కార్యక్రమం




నాచురల్ స్టార్ నాని ప్రస్తుతం 'దసరా' అనే మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్‌చేస్తున్నారు. ఇదిలాఉండగా తాజాగా నాని ఇంట్లో సత్యన్నారాయణస్వామి వ్రతం ఆచరించారు. కుటుంబ సభ్యులతో కలిసి సంప్రదాయ దుస్తుల్లో కన్పించారు.. నాని కొత్తలుక్ చాలా విభిన్నంగా ఉంది. దీంతో అభిమా నులు ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలను వైరల్ చేస్తున్నారు. ఇందులో నాని, ఆయన సతీమణి, తనయుడు అర్జున్ కూడ ఉన్నాడు. .అంతేకాదు నాని తల్లిదండ్రులు కూడ పూజల్లో పాల్గొన్నారు.. ఈ పూజా మందిరంలో నాని కుటుంసభ్యులు చాలా సంతోషంగా కన్పిం చారు.. కెరీర్ విషయా నికొస్తే ప్రస్తుతం నాని దసరా సినిమా షూటింగ్ దశలో ఉంది.. త్వరలోనే పూర్తయే అవకాశం ఉంది.. ఈచిత్రంనుంచి వచ్చిన నాని ఫస్ట్‌లుక్ కు అశేషమైన స్పందన వచ్చిన సంగతి విదితమే.

# నాగశౌర్య నూతన చిత్రం

మంచి అభిరుచిగల నిర్మాతగా శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్, ఎల్ఎల్‌పి బ్యానర్‌పై పలు ఆసక్తి కరమైన ప్రాజెక్టులను తెరకెక్కించిన సుధాకర్‌చెరుకూరి నిర్మాణంలో హ్యాండ్సమ్ హీరో నాగశౌర్య హీరోగా, నూతన దర్శకుడు పవన్ బాసంశెట్టి దర్శకత్వంలో నూతన చిత్రం సోమవారం ప్రారంభమైంది.. తొలి సన్నివేశానికి లెజెండరీ డైరెక్టర్ రాఘవేంద్రరావు క్లాప్ ఇచ్చారు.. అనంతరం స్క్రిప్టును అందించారు. ప్రముఖ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కెమెరా స్విచ్చాన్ చేశారు.. ఇంకా పేరు ఖరారు కాని ఈచిత్రం యూత్ , ఫ్యామిలీ ఆడియెన్స్‌లో నాగశౌర్యకు ఉన్న క్రేజ్‌కితగ్గట్టు ఫన్ ఫిల్డ్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోంది.. నూతన దర్శకుడు యూనిక్ స్క్రిప్టు ట్రీట్మెంట్‌తో ఈసినిమాను చాలా ప్రత్యేకంగా రూపొందించనున్నారు.. భారీ బడ్జెట్‌తో మేకర్స్ నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో నాగశౌర్యకు జోడీగా యుక్తి తరేజా నటిస్తోంది.. ఎఆర్ రెహమాన్‌శిష్యుడు పవనన సిహెచ్ సంగీతం అందిస్తున్నారు.




# ఆర్య 'కెప్టెన్' తెలుగులోకి



కోలీవుడ్ స్టార్ ఆర్య హీరోగా నటించిన చిత్రం కెప్టెన్.. ఐశ్వర్యలక్ష్మి, సిమ్రాన్, హరీష్ ఉత్తమన్, కావ్యశెట్టి , గోకుల్ నాథ్ ఇతర ప్రధాన తారాగణం... ఈచిత్రానికి శక్తిసౌందర్ రాజన్ దర్శకుడు. థింక్ స్టూడియోసన అసోసియేషన్‌తో నిర్మాణ సంస్థ ది స్నో పీపుల్ పతాకంపై ఆర్య నిర్మించారు.. సెప్టెంబర్ 8న ఈసినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. తెలుగులో ఈసినిమాను శ్రేష్ట్ మూవీస్ ద్వారా ప్రముఖ నిర్మాత , డిస్ట్రిబ్యూటర్, హీరో నితిన్ తండ్రి సుధాకర్‌రెడ్డి విడుదల చేస్తున్నారు. వినూత్న కథాంశంతో సినిమా రూపొందింది. సోమవారం ఉదయం యూత్‌స్టార్ నితిన్ తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ చిత్రంలో ఆర్య ఇండియన్ ఆర్మీ ఆఫీసర్ కెప్టెన్ విజయ్‌కుమార్ పాత్రలో కన్పించనున్నారు.. ఒక అడవిలో వింత జీవులను ఎదుర్కోవటానికి హీరో అండ్ టీం వెళ్లినపుడు ఏమైందనేది కథగా తెలుస్తోంది.. ఈసినిమాలో ఆర్యకు జోడీగా ఐశ్వర్యలక్ష్మి నటించింది.. మాళవికా అవినాష్, గోకుల్ ఆనంద్, భరత్ రాజ్, ఆదిత్యా మీనన్, సురేష్ మీనన్ తదితరులు నటించారు.

# గంజాయి రవాణాలో యువతపాత్రపాత్రే అధికం



**శృంగవరపుకోట, ఆగస్టు 22 ప్రభాతవార్త :** అక్రమ గంజాయి రవాణాలో యువత పాత్ర ఎక్కువగా ఉన్నట్లు సమాచారం. అల్లూరి సీతారామరాజు జిల్లా అరుకు ఏజెన్సీ ప్రాంతం నుంచి విజయనగరం జిల్లా ఎస్.కోట మండలం బొడ్డవర ప్రాంతం మీదుగా ఎస్.కోట, విశాఖ తదితర ప్రాంతాలకు అక్రమ గంజాయి రవాణా జరగడంలో ప్రస్తుతం ముఖ్యంగా యువత పాత్ర కీలకంగా ఉందని తెలుస్తోంది. ఈ గంజాయి అక్రమరవాణాలో ఎస్.కోట మండలంలో పలు ప్రాంతాలకు చెందిన యువకుల హస్తం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. అయితే ఈ అక్రమ గంజాయి, మద్యం, ఇసుక, నిషేదిత వస్తువులు రవాణా జరగకుండా బొడ్డవర ప్రాంతంలోని అరుకు వెళ్లే ఏజెన్సీకి ముఖ ద్వారం వద్ద పోలీస్ చెక్‌పోస్టును ఏర్పాటు చేశారు. దీంతో గంజాయి, ఇసుక, మద్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు ఈ పోలీస్ చెక్‌పోస్టు బాగా దోహదపడింది. భారీగా గంజాయి కేసులు కూడా నమోదయ్యాయి. అలాగే గంజాయి ఎక్కువగా యువకులు పట్టుబడటం విశేషం. అయితే గంజాయి తరుచూ చెక్ పోస్టు వద్ద పట్టుబడటంతో గంజాయి స్మగ్లర్లు మరో మార్గాన్ని ఎంచుకున్నారు. యువతకు వేలాది రూపాయలు ముట్టజెప్పి వారి ద్వారా గంజాయి అక్రమ రవాణా చేసేందుకు సరికొత్త మార్గాన్ని ఎంచుకున్నట్లు సమాచారం. ముందుగా అరుకు ప్రాంతం నుంచి బొడ్డవర పోలీసు చెక్‌పోస్టు పరిధి వరకు గంజాయిని తరలించి అక్కడ నుంచి చెక్‌పోస్టు పరిధి చుట్టూ ఉన్న కొండ ప్రాంతాలలో ఉన్న పలు రహస్య మార్గాలు ద్వారా బొడ్డవర పరిధిలో ఉన్న అమ్మపాలెం, మెట్టపాలెం, అయితన్న పాలెం ప్రాంతాలకు గంజాయిని తరలించి అక్కడ నుంచి యువత ద్వారా మోటారు సైకిళ్ళు పలు వాహనాల ద్వారా ఎస్.కోట, విశాఖపట్నం తదితర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు సమాచారం. పది కేజిల గంజాయి ప్యాకెట్లు మూడు వేల రూపాయలు ముట్టజెప్పి యువత ద్వారా అక్రమంగా గంజాయి రవాణా భారీ ఎత్తున జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. రాత్రి, పగలు అన్న తేడా లేకుండా ఈ గంజాయి అక్రమ రవాణా జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ గంజాయి అక్రమ రవాణాలో మండల యువత పాత్ర ఉండటం కలకలం సృష్టిస్తోంది. ఒక పక్క పోలీస్ చెక్‌పోస్టు వద్ద గట్టి నిఘా, గంజాయిరవాణాను అడ్డుకోవడం జరుగుతున్నప్పటికీ మరోపక్క గంజాయి రవాణా సాగుతుండటం విశేషం. ఈ విషయమై ఎస్.కోట ఎస్.ఐ తారకేశ్వరరావు దృష్టికి తీసుకెళ్ళగా గంజాయి రవాణాపై గట్టి నిఘాతో పాటు రాత్రివేళల్లో సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని ఇప్పటికే గంజాయి రవాణాను అరికడుతున్నామని ఆయన తెలిపారు. ఏదిఏమైనా గంజాయి రవాణాలో యువత పాత్ర ప్రస్తుతం కలకలం సృష్టిస్తోంది.

## స్పందనలో కలెక్టర్ దృష్టికి పలు సమస్యలు



**సాలూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమ వారం ఉదయం జరిగిన స్పందన కార్యక్ర మంలో కలెక్టర్ నిశాంత్‌కుమార్ దృష్టికి పలు సమస్యలు తీసుకెళ్ళామని వినియోగ దారుల మండల కార్యదర్శి జిలేళ్ళ సీతారం స్థానిక విలేకర్లకు తెలిపారు ఆయన చెప్పిన వివరాల ప్రకారం తెలగా కులస్తులను బి.సి.ఎఫ్‌గా కుల దృవీకరణ పత్రాలు మంజూరు చేయాలని సాలూరులో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని, విద్యాంగుల సమస్యలు పరిష్కరించాలని నిరుద్యోగులకు స్కిల్ దెవలపమెంటు కార్పొరేషన్ ద్వారా ప్రైవేటు కంపెనీలో ఉద్యోగాలు కల్పించాలని పలు సమస్యలు కలెక్టర్‌కు జాయింట్ కలెక్టర్ ఆనంద్‌బాబుకు స్పందనలో వినతి పత్రం ద్వారా తెలియజేశామన్నారు. పట్టణ వినియోగదారులు మండలి సభ్యులు గండ్రేటి బాలు, తదితరులు పాల్గొన్నారు.

## పులి దాడిలో ఆవు మృతి!



**మెరకముడిదాం, ఆగస్టు 22 ప్రభాతవార్త :** మండలంలోని పులిగుమ్మి గ్రామ పరిసర ప్రాంత ప్రజలను పులి తీవ్ర భయాందోళనలకు గురి చేస్తోంది. గ్రామ శివారులో తెల్లవారుజామున పులి ఆవుపై దాడి చేసి చంపినట్లు తెలుస్తోంది. ఆవు కళేబరాలు చెల్లా చెదురుగా పడి ఉండటాన్ని స్థానికులు గమనించారు. ఘటన ఆది వారం అర్ధరాత్రి జరిగినట్లు తెలుస్తోంది. దీంతో స్థానికులు అటవీ అదికారులను సమాచారం అందించారు.

## రెవెన్యూ, విద్యాశాఖలపై సభ్యులు అసంతృప్తి




**వేపాడ, ఆగస్టు 22 ప్రభాతవార్త :** రెవెన్యూ, విద్యాశాఖల పనితీరు బాగో లేదని పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామస్థాయిలో భూ సమస్యలు పరిష్కారం కాక రైతులంతా ప్రభుత్వ పథకాలను పొందలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్యలను పరిష్కరించాలని చినగుడిపాల సర్పంచ్ బోజంకి రామునాయుడు అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు తెలుగులో కూడా పాఠాలు చదవలేకపోతు న్నారని ఈ పరిస్థితుల్లో మార్పు రావాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఎంఇఒ శ్రీదేవి, తహశీల్దార్ కృష్ణంరాజు, ఎంపిడిఒ పట్నాయకులకు పలు సూచనలు సలహాలు అందించారు. అలాగే జాకేరు రెవెన్యూలో జరుగుతున్న ప్రభుత్వ భూముల దురాక్రమణ, టేకు చెట్ల నరికివేత, రాత్రివేళల్లో అక్రమంగా తరలిస్తున్న వ్యక్తులపై తక్షణమే చర్యలు చేపట్టి కేసులు నమోదు చేయించాలని, మెతక వైఖరి అవలంబిస్తే ఎటువంటి వారిపైనా చరర్యలు తప్పవని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు హెచ్చరించారు. ఇటువంటి అక్రమాలకు చెక్‌పెట్టకపోతే టిడిపి ప్రభుత్వానికి వైసిపి ప్రభుత్వానికి తేడా ఏముంటుందని ప్రశ్నించారు. క్వారీ వ్యాపారం పేరుతో ఇక్కడకు వచ్చి అక్రమాలకు పాల్పడటమే కాకుండా అధికారులపై కేసులు పెడుతున్న ఆ మహిళను తక్షణమే అరెస్టు చేసేలా చట్టపరమైన చర్యలు తీసుకుని ప్రభుత్వ ఆస్తులను కాపాడే బాధ్యత రెవెన్యూ, పోలీస్ అధికారులపై ఉందని ఈ విషయాన్ని ఆర్డీఒ, కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్తానని ఎమ్మెల్యే సభదృష్టికి తీసుకొచ్చారు. మండలాధ్యక్షుడు దొగ్గ సత్యవంతుడు అద్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను సమావేశంలో ఏకరువు పెట్టారు. ఈ సమావేశంలో అన్నిశాఖాధికారులు, ఎఎంసి చైర్‌పర్సన్ మూకల కస్తూరి, జడ్పీటీసీ ఎస్.అప్పారావు, వైస్ ఎంపిపిలు అడపా ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శంబంగికి సత్కారం



**బాడంగి, ఆగస్టు 22 ప్రభాతవార్త :** నూతన విద్యావిదానంలో బాగంగా ఇటీవల జరుగుతున్న పాఠశాలలు విలీనం ప్రక్రియలో భాగంగా బాడంగి మండలం ముగడ గ్రామ పాఠశాల విలీనం జరగకుండా ఉండేందుకు గాను చొరవ తీసుకోవాలని ముగడ గ్రామ నాయకులు ఇటీవల ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు వినతి పత్రం అందజేయడంతో ఆయన చొరవ తీసుకుని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్ళి పాఠశాల విలీనం జరగకుండా చేయడంతో సోమవారం ముగడ గ్రామ నాయకులు, ఉపాధ్యా యులు కలిసి బొబ్బిలి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి విచ్చేసి ఎమ్మెల్యే శబంగి వెంకటి చిన అప్పలనాయుడుకు దుశ్శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యామల శివప్రసాద్, సర్పంచ్ చప్ప శివున్నాయుడు, మత్స రామ్మూర్తి, నాగిరెడ్డి, సత్యం, ప్రదానోపాధ్యాయులు వరప్రసాదరావు, అల్లుస్వామినాయుడు, ఎం.వి.రమణ, మత్స సూర్యనారాయణ, తెంటు మురళి, తదితరులు హాజరయ్యారు.

## చిరు జన్మదినం సందర్భంగా రక్తదానం చేసిన మెగా సోల్జర్స్




**విజయనగరం (ప్రభాత వార్త) :** అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపకులు రావణం స్వామినాయుడు పర్యవేక్షణలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు సోమవారం విజయనగరం పట్టణంలో మెగా సోల్జర్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా గురాన అయ్యలు విచ్చేశారు. వేడుకల్లో భాగంగా స్థానిక మయూర జంక్షన్ వద్ద ఉన్న న్యూలైఫ్ బ్లడ్ బ్యాంకులో మెగా అభిమానులు రక్తదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మెగా అభిమానులు కె.కృష్ణారావు, ఎంఎస్ఎన్ రాజు, ఎం.పవన్‌కుమార్, శివ, హేమంత్ కుమార్, మెగాభిమానులు అధిక సంఖ్యలో రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన గురాన అయ్యలు మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో చేసుకోవాలని ఆకాంక్షించారు. రక్తదానం చేసిన సభ్యులను అభినందించారు. మెగా అభిమానులు సేవకు మారుపేరని కొనియాడారు. మెగా అభిమానులు చేసే ప్రతి కార్యక్రమానికి తనవంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. మెగా సీనియర్ అభిమాని కె.కృష్ణారావు, మెగా సోల్జర్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు ఎంటి రాజేష్‌లు మెగా అభిమానులకు, ముఖ్య అతిధిగా హాజరైన అయ్యలుకి, న్యూ లైఫ్ బ్లడ్ బ్యాంకు ప్రతినిధి రాజు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ముఖ్య అతిధి అయ్యలు చేతుల మీదుగా కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు.

## రాష్ట్రంలో ఆరాచక పాలన సాగుతోంది



**పార్వతీపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఆరాచక పాలన సాగు తోందని అరుకు పార్లమెంటరీ అధ్యక్షురాలు గుమ్మిడి సంద్యారాణి అన్నారు. సోమ వారం పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో టిడిపి జిల్లా కార్యాలయాన్ని ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయరామరాజు, గుమ్మిడి సంద్యారాణి చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ నియంతలా వ్యవహరిస్తూ అరాచక పాలన సాగిస్తున్నారన్నారు. నాలుగు నియోజకవర్గాలు కలిగిన జిల్లాలో పనులకు, నిరసనలకు ఇక్కడ నుంచి జరగాలి కాబట్టి తెలుగుదేశం కుటుంబసభ్యలందరూ కలిసి జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. అలాగే లోకేష్ అరెస్టుపై మాట్లాడుతూ లోకేష్ శ్రీకాకుళం పర్యటన వివరాలు రోడ్డుమ్యాప్ అన్ని రెండు రోజుల ముందుగా అనిన పోలీస్‌స్టేషన్‌లో ఇవ్వడం జరిగిందని అయినా ఆయన శ్రీకాకుళంలో ప్రవేశించిన వెంటనే ఆయన్ని చుట్టుముట్టి బలవంతంగా కారులో వెనక్కి తీసుకెళ్ళడం అన్యాయమని అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో తాము కూడా ఇలా ఆలోచించి ఉంటే జగన్ ఆనాడు రోడ్డుషో చేయగలరా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో సాలూరు మాజీ ఎమ్మెల్యేలు భంజ్‌దేవ్, బొబ్బిలి చిరంజీవులు, ఎరుకొండ ఇన్‌చార్జి జగదీశ్వరి తదితరులు హాజరు కాగా, పార్వతీపురం మాజీ ఎమ్మెల్సీ హాజరు కాకపోవడం చర్చనీయాంశమైంది. దీనిపై విలేకర్లు ప్రశ్నించగా తాము అందరినీ ఆహ్వానించామని, ఏదైనా కారణం చేత ఆయన రాలేకపోవచ్చన్నారు. పెద్దఎత్తున నాలుగు మండలాల కార్యకర్తలు హాజరయ్యారు.

## లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి.. కలెక్టరేట్ ధర్నా

**విజయనగరం (ప్రభాత వార్త) :** లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. సోమ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సిఐటియు, ఐఎన్‌టియుసి, ఎఐఎఫ్‌టియు (న్యూ), ఇఫ్టు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం మొండిగా లేబర్ కోడ్స్ అమలుకు ప్రయత్నిస్తే అడ్డుకొని తీరుతామని హెచ్చరించారు.

## రింగ్‌రోడ్డు నిర్మాణంపై స్పష్టత ఇవ్వాలి



**మెంటాడ, ఆగస్టు 22 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మెంటాడ గ్రామంలో నిర్మాణం చేపడుతున్న రింగ్ రోడ్డు నిర్మాణంపై స్పష్టమైన వైఖరి ఇవ్వాలని లేనిపక్షంలో సహించబోమని రైతులు ఖరాఖండిగా తేల్చి చెప్పారు. శ్రీ వెంకటేశ్వర ఆలయం వద్ద జిల్లా ఆర్డీఒ సూపరిం టెండెంట్ హరికిరణ్ ఆద్వర్యంలో రైతులతో సమీక్ష జరిపారు. రింగ్‌రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం 68 ఎకరాలు భూమిని గుర్తించిందని భూములు కోల్పోయిన రైతులకు 30 శాతం నష్టపరిహారం ఇవ్వడానికి జిల్లా కలెక్టర్‌కు విన్నవించడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఆదేశాలు వచ్చిన వెంటనే రైతులకు నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు నిర్మా ణంలో తొమ్మిది గ్రామాల రైతుల భూములు ఇవ్వడం జరిగిందని వారికి నష్ట పరిహారం అందజేశామని మిగిలిన రైతులు కూడా త్వరలోనే పరిహారం అందుతుందన్నారు. రింగ్‌రోడ్డు నిర్మాణంలో 8 ఇళ్ల ప్రజలు కోల్పోతున్నారని ఆర్అండ్‌బి అధికారులు నష్టపరిహారం కోసం అంచనా వేయడం జరుగుతుందని నివేదిక వచ్చిన వెంటనే ఇల్లు కోల్పోయిన వారికి నష్ట పరిహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అధికారులు రైతుల నుంచి భూములకు సంబందించిన వివరాలు గురించి రైతులు అడిగిన సమస్యలు సావదానంగా పరిష్కరించడం జరిగింది కానీ నష్టపరిహారం కోసం ఏ ఒక్క రైతుకు కూడా పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వకపోవడం శోచనీయం. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ నర్సింగరావు, విఆర్ఒ అప్పలనాయుడు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**బొబ్బిలి, ఆగస్టు 22 ప్రభాతవార్త :** ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే శంబంగి చినప్పలనాయుడు అన్నారు. మండలంలో 40 లక్ష నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. రంగరాయిపురం గ్రామంలో మండల పరిషత్ అధ్యక్షురాలు శంబంగి లక్ష్మి, శంబంగి వేణుగోలపాలనాయుడు ఆద్యక్షతన సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన రెడ్డి ప్రజలకు ప్రభుత్వ పాలన చేరువ చేయడం లక్ష్యంతో ఈ సచివాలయాలు ఏర్పాటు చేశారన్నారు. సచి వాలయ ఉద్యోగులు నిరంతరం ప్రజలకు చేరువ అయ్యేవిధంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అద్యక్షుడు శంబంగి వేణు గోపాలనాయుడు, శంబంగి లక్ష్మి మాట్లాడుతూ మండలం అబివృద్ధి చేయడమే తమ లక్ష్యమని, అందరి సహకారం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టిగురువులు కార్యక్రమం కరపత్రాన్ని విడుదల చేశారు. కార్యక్రమంలో సర్పంచ్,ఎంపిడిఒ అల్లు భాస్కరరావు, డీలర్ సత్యనారాయణ తదితరుల పాల్గొన్నారు.

## చిట్టిగురువుల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎంపిపి



**రామభద్రపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త :** మండలంలోని ఉన్న నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయడం మన బాధ్యత అని ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావు అన్నారు. సోమవారం ఎంపిడిఒ కార్యాలయంలో చిట్టి గురువుల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంఒలని అందరూ ప్రజాప్రతినిధులు సంపూర్ణ సహాయసహకారాలు అందించాలని ఈ కార్యక్రమాన్ని విజయంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రమామణి, ఎంఇఒ తిరుమల ప్రసాదరావు, ఎంఎల్ఒ రాజేష్‌లు పాల్గొన్నారు.


# విజయనగరం వార్త

మంగళవారం, 23 ఆగస్టు 2022 పార్వతీపురం మన్యం


## ఆదర్శపాలన అందిస్తున్నాం : మంత్రి బొత్స



**గరివిడి, ఆగస్టు 22 ప్రభాతవార్త :** నిజాయితీగా, పూర్తి పారదర్శకతతో, ఆదర్శవంతమైన పాలనను అందిస్తున్న తమ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్య నారాయణ కోరారు. దేశానికి ఆదర్శవంత మైన సచివాలయ, వలంటీర్ వ్యవస్థలు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి రెండు కళ్లలాంటివని పేర్కొన్నారు. దీర్ఘకాలిక ప్రణాళిక, దూరదృష్టితో ప్రవేశపెట్టి ఈ సచివాలయ వ్యవస్థ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని చెప్పారు. మండలంలోని కోడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామసభ నిర్వహించి సచివాలయ సహాయకులు చేత వారు చేస్తున్న పనిని, తమ శాఖలపరంగా అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. దిశయాప్ పనితీరును పరీక్షించారు. ఈ కార్యక్రమంలో మంత్రి బొత్స మాట్లాడుతూ అర్హత ప్రామాణికంగా, కుల మత వర్గ వివక్షత లేకుండా, పార్టీలకు అతీతంగా సంక్షేమ కార్యక్రమాలను అందిస్తున్నామని చెప్పారు. అర్హత ఉనన ప్రతీ ఒక్కరికీ సంక్షేమం అందాలన్నది ముఖ్యమంత్రి ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీలను వివిధ రూపాల్లో ప్రసన్నం చేసుకుంటే తప్ప, సంక్షేమ కార్యక్రమాలు అందేవి కావని వమర్శించారు. గ్రామంలో ఏ ఒక్కరికీ ఎటువంటి సమస్య వచ్చినా, కనీసం పదిమంది ఉద్యోగులు, గ్రామం నడిబొడ్డున వారికి సేవలందించేందుకు ఎల్లప్పుడూ సిద్దంగా ఉంటారని చెప్పారు. మును పెన్నడూ కనీవిని ఎరుగని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రికి దక్కిందన్నారు. ఈ సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక, పత్రిపక్ష నాయకులు తప్పుడు విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రతీ కుటుంబానికి లబ్ది జరిగిందని, ఒక్క కోడూరు గ్రామానికి ఈ మూడేళ్ళలో సుమారు రూ.15కోట్ల మేర సంక్షేమ పథకాలు అందాయని చెప్పారు. జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లా డుతూ దళారులు, మద్యవర్తులు లేకుండా ప్రజలకు నేరుగా అన్ని రకాల సంక్షేమ పథకాలను అందించడం జరుగుతోందన్నారు. ప్రజల ముంగిటే సేవలను అందించేందుకు ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టిందన్నారు. ప్రతీ నెల 1వ తేదీన ఇంటి గుమ్మం వద్దకే పింఛన్లను పంపిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఒకప్పుడు తాగడానికి, నీరు, నిలువ నీడ లేని పరిస్థితి నుంచి, తమ ప్రభుత్వం వచ్చాక అన్ని రకాల మౌలిక వసుతులను కల్పించడంతో పాటు, అర్హత ఉన్న ప్రతీ కుటుంబానికి ఇల్లు మంజూరు చేస్తున్నామని చెప్పారు. జరిగిన అభివృద్ధి చూడాలని, మార్పును గ్రహించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, ఆర్డీఒ అప్పారావు, జడ్పీ సిఇఒ ఎం.అశోక్‌కుమార్, జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, ఎంపిపి మీసాల విజయలక్ష్మి, ఎ.ఎం.సి ఛైర్మన్ దన్నాన జనార్థనరావు, సర్పంచ్ గేదెల కృష్ణవేణి, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ వై.వి రమణ, తహశీల్దార్ తాడ్డి గోవింద, ఇతర మండల, డివిజన్‌స్థాయి అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం..!

### – గాలిలో వాహనదారుల ప్రాణాలు..!



**విజయనగరం (ప్రభాత వార్త) :** రింగురోడ్డులో విస్తరణ పనుల్లో భాగంగా రోడ్డును ఒకవైపు తవ్వివదిలేశారు. ఎలాంటి సూచికలు లేవు. ఆ దారిన వెళ్ల వాహనదారులకు ప్రాణాంతకమే. పనులు ఎప్పుడు పూర్తవుతాయో తెలియదు. అధికారుల నిర్లక్ష్యా నికి ఇంతకంటే ఏ నిదర్శనం కావాలి. ఎవరివైనా ప్రాణాలు పోతే బాధ్యులెవరని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కొసమెరుపు ఏమిటంటే... కూతవేటు దూరంలో ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి ఇల్లు ఉంది. ఆ దారిన ఎమ్మెల్యే సైతం వెళుతుంటారు. అయినా సరే పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు.. మీకు జోహార్లు... మీ పనులకో నమస్కారం.. అంటూ జనం నిట్టూరుస్తున్నారు. అంతకమించి వారుమాత్రం ఏమి చేయగలరు.

## ఎర్ర జెండా ముద్దు బిడ్డ కామ్రేడ్ బుగత సూరిబాబు



**విజయనగరం (ప్రభాత వార్త) :** అమరజీవి కామ్రేడ్ బుగత సూరిబాబు ద్వితీయ వర్ధంతి సభ డివిఎన్ఆర్ అమర్ భవన్‌లో సోమవారం జరిగింది. ఈ సభ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ ఆధ్వర్యంలో జరిగింది. ఏఐటీయూసీ ఉమ్మడి జిల్లాల కార్యదర్శి టి.జీవన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్మంలో కామ్రేడ్ బుగత సూరిబాబు చిత్రపటానికి నాయకులు, కార్మికులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరరావు, జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణలు మాట్లాడుతూ 45 సంవత్సరాల పాటు కార్మికుల కష్టనష్టాల్లో అండగా నిలబడి ఎన్నో సమరశీల పోరాటాలు చేసి హక్కులు సాధించారని, అన్ని వర్గాల కార్మికుల శ్రమకి తగిన వేతనాల పెంపుదల కోసం, కూలీ రేట్లు కోసం, కార్మికోద్యమ పోరాట యోదుడు కామ్రేడ్ బుగత సూరిబాబు అని కొనియాడారు. మార్క్స్ నగర్, శాంతినగర్, పూల్‌భాగ్ కాలనీ, సిఆర్ నగర్ కాలనీల్లో వందల ఎకరాల ప్రభుత్వ భూమిని సిపిఐ నేతృత్వంలో ఆక్రమించి వందల మంది పేదలకు ఇళ్ళ స్థలాలను పోరాటాలు చేసి ఇప్పించిన పేదల నాయకుడు సూరిబాబు అని కొనియాడారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు బుగత అశోక్, అలమండ ఆనందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.రంగరాజు, బుగత పావని, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.స్రవంతి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శులు కె.వి.రమణ, పురం అప్పారావు, దేగల అప్పలరాజు, సిపిఐ సీనియర్ నాయకులు కాళ్ల కృష్ణ పాల్గొన్నారు.

## గ్రీన్ అంబాసిడర్స్ సమస్యల పరిష్కారం చేయాలి

**మెంటాడ, ఆగస్టు 22 ప్రభాతవార్త :** పారిశుద్ధ్య కార్మికులు సమస్యలు పరిష్కరించినందుకు నిరసనగా మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు నిరసన వ్యక్తం చేస్తూ ఆందోళన చేశారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికుల నాయకులు జి.సూరయ్య, జి.జాషువరాజు, ఎస్.రామారావు, ఎస్.సుందరరావు, జి.అక్కినాయుడులు మాట్లాడుతూ పల్లెలను శుభ్రపరుస్తూ ఏ వ్యాధులు రాకుండా ప్రజలను కాపాడిన పారిశుద్ధ్య కార్మికులు సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. తమ ప్రాణాలను లెక్క చేయకుండా ప్రజలు ఆరోగ్యమే ముఖ్యమని గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను చేపడుతున్న కార్మికులకు ప్రభుత్వ ఒకరినే కొబ్బరినూనె, యూనిఫాం, చీపుర్లు, సబ్బులు శానిటైజరు ఆదునాతన పరికరాలను ఉచితంగా అందజేయాలని వారు డిమాండ్ చేశారు. పై సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సమస్య పరిష్కారం చేయాలని, వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్యాలయం సీనియర్ అసిస్టెంట్‌కు వినతి పత్రం అందించడం జరిగింది.

23-8Pg10:Layout 1 8/23/22 12:39 AM Page 1



ఆట




# సిరీస్ టీమిండియా క్లీన్‌స్వీప్

## జింబాబ్వేపై 13 పరుగుల తేడాతో గెలుపు

## ప్లేయర్‌ఆఫ్‌ది మ్యాచ్; సిరీస్‌గా శుభమన్‌గిల్

**హారారే:** జింబాబ్వేతో తలపడిన మూడు వన్డేల సిరీస్‌ను భారత్ క్లీన్‌స్వీప్‌చేసింది. జింబాబ్వే సొంతగడ్డపైనే మూడు మ్యాచ్‌లను సొంతంచేసుకుని మూడు వన్డేలసిరీస్‌ను భారత్ గెలుచుకుంది. రెండు వన్డేల్లో సులువుగా మ్యాచ్‌లు నెగ్గిన భారత్‌చివరి వన్డే మాత్రం జింబాబ్వే పటిమకు కొంతమేర కష్టపడింది. సోమవారం హారారే వేదికగా జరిగిన మూడో వన్డేలో శుభమన్‌గిల్ 97 బంతుల్లోనే 130 పరుగులుచేసి రారాజుగా నిలిచాడు. 15 ఫోర్లు, ఒక సిక్స్‌తో సెంచరీని నమోదుచేసాడు. టాస్‌గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన భారత జట్టు ఎనిమిది వికెట్ల నష్టానికి 289 పరుగులుచేసింది. అనంతరం ఛేదనకు దిగిన జింబాబ్వే జట్టులో సికందర్ రజా 95 బంతుల్లో 115 పరుగులుచేసాడు. తొమ్మిది ఫోర్లు, మూడు సిక్స్‌లతో సెంచరీతో భారత్‌జట్టుకు మ్యాచ్‌చివరిలో చెమటలు పట్టించాడు. కానీ శార్దూల్ ఠాకూర్ ఆతడిని 49వ ఓవర్‌లో ఔట్‌చేయగా ఆఖరికి 49.3 ఓవర్లలో 276 పరుగులకే జింబాబ్వే ఆలౌట్ అయింది. దాంతో 13 పరుగుల తేడాతో విజయం సాధించిన టీమిండియా మూడు వన్డేల సిరీస్‌ని కూడా 3:0తో క్లీన్‌స్వీప్‌చేసింది. ఈ మ్యాచ్‌తో జింబాబ్వే గడ్డపై భారత్ జట్టు పర్యటన ముగిసింది. మూడోమ్యాచ్‌లో శుభమన్‌గిల్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా ఎన్నికకాగా ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌ను కూడా కైవసం చేసుకున్నాడు. మూడోనెంబరుగా వచ్చిన గిల్ శతకం బాదాడు. ఇన్నింగ్స్ 16వ ఓవర్‌లో క్రీజులోకి వెళ్లిన గిల్ సమయోచితంగా హిట్టింగ్‌చేసి ఇషాన్ కిషన్ 50 పరుగులతో మూడు వికెట్‌కే 140 పరుగులు భాగస్వామ్యం తెచ్చాడు కిషన్‌కూడా 61 బంతుల్లో ఆరుఫోర్లతోకలిపి 50 పరుగులుచేసి జట్టుస్కోరును పెంచడంతోపాటు గిల్‌కు సహకారం అందించాడు. గిల్‌కూడా 82 బంతుల్లోనే 100 పరుగుల మార్క్‌ని అందుకుని మూడేళ్ల వన్డే కెరీర్‌లో మొట్టమొదటిశతకాన్ని తన ఖాతాలో వేసుకున్నాడు. కానీ ఆసాయకప్‌లో ఆడబోతున్న కెఎల్‌రాహుల్ 30, దీపక్ హుడా ఒకే ఒక్కపరుగుతో ఈమ్యాచ్‌లో నిరాశపరిచారు. సంజుశాంసన్ 15, అక్షర్‌పటేల్ ఒక్కపరుగుతో దూకుడుగా ఆడే ప్రయత్నంలో ఔట్ అయ్యారు. సీనియర్ ఓపెనర్‌శిఖర్‌ధావన్ 40 పరుగులతో పర్వాలేదనిపించాడు. జింబాబ్వే బౌలర్లలో బ్రాడ్ ఎవాన్స్ ఐదు వికెట్లు తీసాడు. 290 పరుగుల లక్ష్యంతో జింబాబ్వే టీమ్‌నుంచి ఇద్దరు మాత్రమే పోరాడారు. ఓపెనర్లు తకైటనో13 ఇన్నోసెంట్ ఆరు పరుగులతో వరుసగా మూడో వన్డేలోనూ విఫలం అయ్యారు. కానీ సికిందర్‌రజా అసాధారణ రీతిలో భారత బౌలర్లపై ఎదురుదాడిచేసి సెంచరీ బాదేశాడు. అలాగే సీన్ విలియమ్స్ 46 బంతుల్లో 45 పరుగులుచేసి ఏడు ఫోర్లుకూడా సాధించాడు. భారత బౌలర్లకి ఎదురునిలిచి జింబాబ్వే పరువు నిలబెట్టాడు. భారత బౌలర్లలో ఆవేష్‌ఖాన్ మూడు వికెట్లు తీయగా దీపక్‌చాహర్ కుల్దీప్ యాదవ్, అక్షర్‌పటేల్ తలో రెండు వికెట్లు తీసారు. ఇదే జింబాబ్వే టీమ్ ఇటీవల బంగ్లాదేశ్‌ని మూడు వన్డేల సిరీస్‌లో 2:1 తేడాతో ఓడించిన సంగతి తెలిసిందే.

# ప్రపంచ మాజీ ఛాంపియన్‌కు ప్రజ్ఞానంద షాక్!





**మియామి:** ప్రపంచ చదరంగ ఛాంపియన్ మాగ్నస్ కార్ల్‌సన్‌ను భారతయువ ఆటగాడు ప్రజ్ఞానంద వరుసగేమ్స్‌లో ఓడించి షాక్ ఇచ్చాడు. మియామీలో జరుగుతున్న ఎఫ్‌టిఎక్స్ క్రిప్టోకప్‌లోభాగంగా బ్లిట్జ్‌ప్లే ఆఫ్‌రౌండ్‌లో వరుసగా మూడుసార్లు కార్ల్‌సన్‌ను ఓడించాడు. ఇద్దరిమధ్య మొత్తం ఆరుగేమ్స్ జరిగితే ప్రజ్ఞానంద మూడు సార్లు విజయం సాధించాడు. కార్ల్‌సన్ ఒకసారి గెలిచాడు. తొలిరెండు గేమ్‌లు డ్రాగా ముగిసాయి. మొత్తంమీద టోర్నీలో అత్యధికంగా 16 పాయింట్లు సాధించడంతో కార్ల్‌సన్‌ను విజేతగా ప్రకటించగా ప్రజ్ఞానంద 15పాయింట్లతో రన్నరప్‌గా నిలిచాడు. ఈ టోర్నమెంట్‌ను ప్రజ్ఞానంద వరుసగా నాలుగు విక్టరీలతో ప్రారంభించాడు. ప్రపంచ ఆరోర్యాంక్ ఆటగాడు లెవాన్ ఆర్నోయాన్‌ను 3:1 తేడాతో ఓడించాడు. ఒకదశలో కార్ల్‌సన్‌తో కలిసి అగ్రస్థానంలోకొనసాగాడు. చైనా ఆటగాడు క్వ్యాయాంగ్ లెయిమ్ లీచేతిలో ఓడిపోవడంతో ఈటోర్నీలోప్రజ్ఞానంద విజయంపై ప్రభావం పడింది. తర్వాత పోలండ్‌కు చెందిన జాన్ కె డుడా చేతిలో కూడా ఓడిపోయాడు. కార్ల్‌సన్‌తోజరిగిన నాలుగుగేమ్‌ల రౌండ్‌లో తొలి రెండు రౌండ్లు డ్రాచేసుకున్న ప్రజ్ఞానంద మూడో గేమ్‌లో ఓడిపోయాడు. కీలకమైన నాలుగోగేమ్‌లో పుంజుకుని విజయం సాధించి మ్యాచ్‌ను టైబ్రేక్‌కు తీసుకెళ్లాడు. అక్కడజరిగిన రెండుగేమ్స్‌లోను విజయం సాధించి కార్ల్‌సన్‌కు షాక్ ఇచ్చాడు. అయితే ఈ ఈవెంట్‌లో మాగ్నస్ అందరికంటే అధికస్కోరు కారణంగా టైటిల్ విజేత అయ్యాడు. అయినా ఆతడికిప్రజ్ఞానందను ఓడించడం సాధ్యంకాలేదు. ప్రజ్ఞానంద రెండోస్థానంలో నిలిచాడు. ప్రజ్ఞానంద విజయానికి పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్ర సైతం అవ్వాయ్యాడు. ఆకుర్రాడిని చూడండి ఆతని ముఖంలో తీవ్రమైన పట్టుదలను గమనించండి. చదరంగం అనేది సింహాసనాల ఆట అయితే త్వరలో సింహాసనాన్ని అధిరోహించే వ్యక్తిగా ప్రజ్ఞానంద ఉంటాడని కామెంట్‌పెట్టాడు. ఆతని పేరును ఎలా సరిగ్గారాయాలోకూడా నేర్చుకోవాలని ఆనంద్ మహీంద్ర పోస్టులో పేర్కొన్నారు.

# ఆసియాకప్‌టోర్నీలో శ్రీలంక జట్టుకు షాక్

## గాయంతో పేసర్ దుష్మంత్ చమీర దూరం



**కొలంబో:** ప్రతిష్టాత్మక ఆసియా కప్ టోర్నీ ప్రారంభానికి ముందే శ్రీలంకకు భారీ షాక్ తగిలింది. గాయం కారణంగా ఆజట్టు కీలక బౌలర్ దుష్మంత చమీర ఈ మెగా ఈవెంట్‌కు దూరం అయ్యాడు. టీమ్‌ప్రాక్టీస్ సందర్భంగా అనుకోకుండా ఆతడికి గాయమైంది. ఎడమకాలినొప్పి తీవ్రతరం కావడంతో టోర్నీమొత్తానికి దూరం అయ్యాడు. జట్టు ఫీల్డింగ్‌కోచ్ ఆంటన్ రక్స్ ఇన్‌స్టాలో ఈ సమాచారం వెల్లడించాడు. చమీరతో దిగిన ఫోటోను షేర్‌చేసిన ఆంటన్ నేను ఇప్పటివరకూ కలిసిన మంచి వ్యక్తుల్లో చమీర ఒకడు. ఆటపట్ల అంకిత భావం కలవాడు. గాయం కారణంగా ఆసియాకప్‌టోర్నీనుంచి వైదొలగాల్సి వచ్చింది. అయితే దుషీ కచ్చితంగా రెట్టించిన ఉత్సాహం, ఆత్మవిశ్వాసంతో తిరిగి వస్తాడన్న నమ్మకం ఉందని పేర్కొన్నాడు. ఆసియాకప్‌లో శ్రీలంక ఆఫ్ఘనిస్తాన్‌తో తలపడనున్నది. కీలక పేసర్ చమీర దూరం కావడం లంకజట్టుకు పెద్ద దెబ్బే. చమీరస్థానంలో నువాన్ తుషార జట్టులోకి వస్తున్నాడు. న్యూజిలాండ్‌తోజరిగిన వన్డేసిరీస్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లోకి వచ్చిన చమీర అదే ఏడాది పాక్‌సిరీస్‌తో టెస్టుల్లో, విండీస్‌తో మ్యాచ్‌తో టి20ల్లో ప్రవేశించాడు. ఇప్పటివరకూ 44 వన్డేలు, టెస్టుల్లో 32, టి20ల్లో 48 వికెట్లు తీసాడు.




# సచిన్‌రికార్డు బ్రేక్‌చేసిన శుభమన్‌గిల్

## చివరి వన్డేలో 82 బంతుల్లోనే సెంచరీ

**హారారే:** టీమిండియా యువక్రికెటర్ శుభమన్‌గిల్ సోమవారం జింబాబ్వేపై మెరుపు సెంచరీ చేసాడు. 82 బంతుల్లోనే 100 పరుగులు సాధించాడు. చివరికి 97 బంతుల్లో 15 ఫోర్లు, ఒక సిక్స్‌సాయంతో 130 పరుగులుచేసి చివరి ఓవర్‌లో ఔట్ అయ్యాడు. 2019నుంచి వన్డేల్లో ఆడుతున్న శుభమన్‌గిల్‌కి అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌లో ఇదే మొదటిసెంచరీ కాగా మొదటి సెంచరీతోనే దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ 24 ఏళ్లక్రితం సాధించిన రికార్డును గిల్‌బ్రేక్‌చేసాడు. గిల్ సెంచరీతో ఫస్ట్‌బ్యాటింగ్‌చేసిన భారత జట్టు ఎనిమిది వికెట్ల నష్టానికి 289 పరుగులుచేసింది. హారారే స్టేడియంలో తొలివన్డేలో 72 బంతుల్లో 82 పరుగులుచేసిన గిల్ శనివారం జరిగిన రెండో వన్డేలోకూడా 34 బంతుల్లో 33 బంతులుచేసాడు. సోమవారం మ్యాచ్‌లో ఆతడి పరిణతి కనిపించింది. మూడో నెంబరులో అదికూడా ఇన్నింగ్స్ 16వ ఓవర్‌లోక్రీజులోకి వచ్చిన గిల్ సమయోచితంగా హిట్టింగ్‌చేసాడు. ఏదశలోనూ జింబాబ్వే బౌలర్లకు ఛాన్స్ ఇవ్వలేదు. బంతిని చక్కగా మిడిల్‌చేస్తూ బౌండరీలు మోతమోగించాడు.ఇషాన్‌కిషన్‌తో కలిసి మూడో వికెట్‌కి 140 పరుగులు సాధించారు. కిషన్ 50 పరుగులు సాధించాడు. జింబాబ్వే గడ్డపై సెంచరీలుచేసిన భారత బ్యాటర్లను పరిశీలిస్తే ఇప్పటివరకూ సచిన్ ఒక్కడే ఉన్నాడు. 1998లో సచిన్ టెండూల్కర్ 130 బంతుల్లో అజేయంగా 127 పరుగులుచేసాడు. కానీ తాజాగా ఆ రికార్డ్‌ని శుభమన్‌గిల్ 130 పరుగులతో బ్రేక్‌చేసాడు. ఇద్దరితర్వాత అంబటిరాయుడు 124, యువరాజ్‌సింగ్ 120, శిఖర్‌ధావన్ 116,విరాట్‌కోహ్లీ 115 పరుగులతో ఉన్నారు.



# సుప్రీం నియమించిన 'సిఓఎ'రద్దు

## మళ్లీ జోరందుకున్న భారత్ ఫుట్‌బాల్‌సమాఖ్య ఎన్నికలప్రక్రియ

**న్యూఢిల్లీ:** అఖిలభారత ఫుట్‌బాల్ సమాఖ్య కార్యకలాపాలుపర్యవేక్షించేందుకు ఏర్పాటుచేసిన కమిటీ ఆఫ్ అడ్మినిస్ట్రేటర్స్ ను(సిఓఎ)ను సుప్రీంకోర్టు రద్దుచేసింది. భారత ఫుట్‌బాల్‌క్లబ్‌లో థర్డ్‌పార్టీ జోక్యంచేసుకోవడంపై అంతర్జాతీయ సంఘం ఫిఫా భారతీయ ఫుట్‌బాల్ ఫెడరేషన్‌పై వేటువేసింది. దీనితో భారత్ వేదికగా అక్టోబరులో జరిగే ఫుట్‌బాల్‌ప్రపంచకప్‌పై సందేమాలునెలకొన్నాయి. 80ఏళ్ల చరిత్ర ఉన్న ఎఐఎఫ్‌ఎఫ్ ఇలా ఫిఫానుంచి నిషేధం తొలిసారి ఎదుర్కొన్నది. ఫిఫా నిషేధంనుంచి వెసులుబాటు కల్పించేందుకు వీలుగా సుప్రీంకోర్టు నియమించిన సిఎఓను న్యాయస్థానం రద్దుచేసింది. ఇపుడు మళ్లీ ఫుట్‌బాల్‌క్లబ్‌లో కార్యకలాపాలు తాత్కాలిక కార్యదర్శి సునందోధార్ చేతుల్లోకి మారాయి. ఇక ఎఐఎఫ్‌ఎఫ్ అధ్యక్ష ఎన్నికలు ఈనెల 28న జరుగుతున్నాయి. అద్యక్షరేసులో భారత ఫుట్‌బాల్ దిగ్గజం బైచుంగ్ బూటియా కూడా ఉన్నాడు. వాస్తవానికి ఫిఫా విదేశాల్లోని ఫుట్‌బాల్‌ఫెడరేషన్‌లలో ప్రభుత్వం లేదా కోర్టులజోక్యం ఉపేక్షించదు. అందువల్లనే ఫిఫా నిషేధంప్రకటించింది. రెండుపర్యాయాలు అధ్యక్షుడుగా పనిచేసిన ప్రఫుల్‌పటేల్ ఆపదవినుంచి వైదొలిగేందుకు నిరాకరించాడు. కోర్టులో కేసులు వేస్తూ రెండేళ్లనుంచి అక్కడ అధ్యక్ష ఎన్నికలు జరక్కుండా అడ్డుపడుతూ వచ్చాడు. దాంతో సుప్రీంకోర్టు ఆతడిని బాధ్యతలనుంచి తప్పించి ముగ్గురుసభ్యులతోకూడిన సిఓఎను నియమించింది. అయితే ఫెడరేషన్‌లోకోర్టు జోక్యంకారణంగా ఫిఫా భారత సమాఖ్యపై వేటువేసింది.

# కళతగ్గిన బులియన్ మార్కెట్



**ముంబై, ఆగస్టు 22:** దేశీయ బులియన్ మార్కెట్లో బంగారం ధరలు మరోసారి తగ్గాయి. 10 గ్రాముల ధరలో 200 రూపాయల మేర తగ్గుదల కనిపించింది. సోమవారం మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్, గోల్డ్ ఫ్యూచర్ ట్రేడింగ్స్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల ధరలో రూ.200, 24 క్యారెట్లల్లో 210 రూపాయల మేర తగ్గాయి. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.48,150, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.52,530గా ఉండగా, ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.47,600, 24 క్యారెట్ల ధర రూ.51,930గా ఉన్నాయి. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.47,750, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.52,100గా నమోదయ్యాయి. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.47,600, 24 క్యారెట్ల ధర రూ.52,930లుగా పలుకుతోంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.47,650, 24 క్యారెట్లు రూ.51,980, హైదరాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.47,600, 24 క్యారెట్ల ధర రూ.52,930గా నమోదైంది. తిరువనంతపురంలో 22 క్యారెట్ల ధర రూ.47,600, 24 క్యారెట్ల ధర రూ.51,930గా ఉన్నాయి. పుణెలో 22 క్యారెట్ల ధర రూ.47,630, 24 క్యారెట్ల ధర రూ.51,960, వడోదరలో 22 క్యారెట్ల ధర రూ.47,630, 24 క్యారెట్ల ధర రూ.51,960, అహ్మదాబాద్‌లో 22 క్యారెట్ల ధరరూ.47,650, 24 క్యారెట్ల ధర రూ.51,980, జైపూర్‌లో 22 క్యారెట్ల ధర రూ.47,750, 24 క్యారెట్ల ధర రూ.52,100గా పలుకగా, విశాఖపట్నంలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.47,600గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.51,930గా నమోదయ్యాయి.

# రెండేళ్లలో 5జి టెక్నాలజీకి రెండు కోట్ల కొత్త ఉద్యోగాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** భారత్‌తో సహాప్రపంచంలోని అనేక దేశాల్లో 5జి టెక్నాలజీ అందుబాటులోకి వస్తోంది. టెలికం రంగంలో నూతన ఒరవడిని సృష్టిస్తోన్న 5జి టెక్నాలజీతో 2025 నాటికి దేశంలో 2 కోట్లకుపైగా ఉద్యోగాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు టెలికం సెక్టార్ స్కిల్ కౌన్సిల్ (టిఎస్ఎస్‌సి) అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్, బిగ్‌డేటా, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి ఎమర్జింగ్ టెక్నాలజీల ఆధారంగా సేవలు అందిస్తున్న సంస్థలు నైపుణ్యం కలిగిన నిపుణులు కోసం వెతుకులాట ప్రారంభించింది. ఐటి హబ్‌గా పేరుగాంచిన హైదరాబాద్‌లో ఎమర్జింగ్ టెక్నాలజీ ఆధారిత ఉద్యోగాల కల్పన తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. వచ్చే రెండు, మూడేళ్లలో సుమారు లక్ష మందికి 5జి సాంకేతికతపై శిక్షణ ఇచ్చేందుకు రాష్ట్రంలోని పరిశ్రమల యాజమాన్యాలతో టెలికం మంథనన 2022 పేరిట ఇటీవల చర్చలు జరిపింది. తెలంగాణలో ఏర్పాటు చేయనున్న నైపుణ్య శిక్షణకు ప్రముఖ నైపుణ్యాభివృద్ధి సంస్థ టిఎస్ఎస్‌సి హైదరాబాద్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసేందుకు టాస్క్‌తో రాష్ట్ర ప్రభుత్వ నైపుణ్య అభివృద్ధి సంస్థ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. హైదరాబాద్‌లో టిఎస్ఎస్‌సి ఏర్పాటు చేసే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ 5జితో పాటు ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల నైపుణ్య శిక్షణపై కూడా దృష్టి కేంద్రీకరించనుంది. శిక్షణ ఇవ్వడం, అనంతరం సర్టిఫికెట్ల జారీ టిఎస్ఎస్‌సి ద్వారా జరుగుతుంది. యువత ఎక్కువ సంఖ్యలో ఆసక్తి కనబరుస్తున్నందు వల్ల హైదరాబాద్‌లో సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నట్లు టిఎస్ఎస్‌సి వెల్లడించింది. హైదరాబాద్ ఏర్పాటు చేయనున్న సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ 5జి సాంకేతికతతో పాటు నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందుబాటులోకి తేవడంలో క్రియాశీల పాత్ర పోషించనుంది. ప్రస్తుతం మొబైల్ ఫోన్లలో ఉపయోగిస్తున్న 4జి టెక్నాలజీ కంటే కొత్తగా వస్తున్న 5జి టెక్నాలజీ వంద రెట్లు వేగంగా పనిచేస్తుంది. అందువల్ల కొత్తగా అందుబాటులోకి వచ్చే ఉద్యోగాల్లో నైపుణ్య శిక్షణ కీలకంగా మారనుంది. దీంతో ఇప్పటికే పలు సంస్థలు 5జి టెక్నాలజీతో ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీలపై తమ ఉద్యోగులకు శిక్షణనిస్తున్నాయి.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 91 |
| డ్రెస్డ్ | (Dressed) | 113 |
| విత్ స్కిన్ | (with skin) | 164 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 186 |

# స్థిరంగా పెట్రోడీజిల్ ధరలు



**ముంబై, ఆగస్టు 22:** చమురు మార్కెటింగ్ సంస్థలు ఆగస్టు 22 సోమవారం కొత్త పెట్రోల్, డీజిల్ ధరలను విడుదల చేశాయి. పెట్రోల్, డీజిల్ ధరలు స్థిరంగా ఉన్నాయి. రాజధాని ఢిల్లీలో లీటరు పెట్రోల్ ధర రూ.96.72, లీటరు డీజిల్ ధర రూ.89.62, ముంబైలో లీటరు పెట్రోల్ ధర రూ.111.35గా ఉండగా, లీటరు డీజిల్ ధర రూ.97.28గా ఉండగా, కోల్‌కతాలో లీటరు పెట్రోల్ ధర రూ.106.03, లీటరు పెట్రోల్ ధర రూ.92.76, చెన్నైలో లీటరు పెట్రోల్ ధర రూ.102.63గా ఉండగా, లీటరు డీజిల్ ధర రూ.94.24గా నమోదయ్యాయి. హైదరాబాద్‌లో లీటరు పెట్రోల్ ధర రూ.109.66గా ఉండగా, లీటరు డీజిల్ ధర రూ.97.82, విశాఖపట్నంలో లీటరు పెట్రోల్ ధర రూ.110.48గా ఉండగా, 98.27రూపాయలుగా నమోదయ్యాయి.

# డ్రీమ్‌ఫోక్స్ ఐపిఒకు రెడీ

**ముంబై, ఆగస్టు 22:** ఎయిర్‌పోర్ట్ లాంజ్ సేవలను అందిస్తున్న అతిపెద్ద అగ్రిగేటర్ డ్రీమ్‌ఫోక్స్ సర్వీసెస్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ ఈ నెల 24 నుంచి ప్రారంభం కానుంది. షేరు ధర రూ.308 నుంచి రూ.326 మధ్యలో ఉండనుంది. సబ్‌స్క్రిప్షన్ కోసం ఆగస్టు 24 నుంచి 26 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. యాంకర్ ఇన్వెస్టర్లకు బిడ్డింగ్ ప్రక్రియ ఆగస్టు 23 నుంచి అందుబాటులో ఉంటుంది. ఈ పబ్లిక్ ఇష్యూ 1.72 కోట్ల షేర్లు ఆఫర్ ఫర్ సేల్‌కింద అందుబాటులో ఉండనున్నాయి. కేటాయించిన షేర్లు సెప్టెంబర్ 5వ తేదీన దరఖాస్తుదారుల డీమ్యాట్ ఖాతాలకు జమ అవుతాయని, సెప్టెంబర్ 6న కంపెనీ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ అవుతుందని సంస్థ భావిస్తోంది. ఈ ఇష్యూకి ఈక్విరస్ కేపిటల్, మోతీలాల్ ఓస్వాల్ లీడ్ మేనేజర్లుగా ఉన్నారు. సిర్మా ఎస్‌జిఎస్ టెక్నాలజీ సబ్‌స్క్రిప్షన్ గురువారం ముగిసిన విషయం విదితమే.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు


**ముంబై, ఆగస్టు 22:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. ఐదు వారాల పాటు లాభాల్లో కొనసాగిన సూచీలు శుక్రవారం బ్రేక్ పడిన విషయం విదితమే. అక్కడి నుంచి మార్కెట్లపై బేర్ ఆధిపత్యం కొనసాగుతోంది. ఉదయం నుంచీ మార్కెట్లకు ఏ దశలోనూ మద్దతు లభించలేదు. ఓ దశలో 900 పాయింట్లకుపైగా నష్టపోయి సెన్సెక్స్ 59వేల కీలక మైలురాయిని చేజార్చుకుంది. నిఫ్టీ కూడా 17,600 దిగువకు చేరింది. చివరికి సెన్సెక్స్ 872.28 పాయింట్లు నష్టపోయి 58,773.87 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 267.75 పాయింట్లు దిగజారి 17,490.70పాయింట్ల వద్ద స్థిరపడింది. టాటా స్టీల్, ఏసియన్ పెయింట్స్, అదానీ పోర్ట్స్, టాటా మోటార్స్, జెఎస్‌డబ్ల్యూస్టీల్, హీరోమోటో కార్ప్, కోటక్ మహీంద్రా బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, యుపిఎల్, విప్రో, అపోలో హాస్పిటల్స్, అల్ట్రాటెల్ సిమెంట్స్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



టాటా కన్స్యూమర్, ఐటిసి, కోల్ ఇండియా, బ్రిటానియా, నెస్లే వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మారకంలో రూపాయి విలువ రూ.12పైసలు క్షీణించి 79.87 రూపాయల వద్ద ముగిసింది.

# ధమానీకే ఝున్‌ఝున్‌వాలా ట్రస్ట్ బాధ్యతలు !

**ముంబై, ఆగస్టు 22:** ప్రముఖ పెట్టుబడిదారుడు, బిగ్‌బుల్ రాకేష్ ఝున్‌ఝున్ వాలా ఆకస్మిక మరణం తర్వాత ఆయన పెట్టుబడుల నిర్వహణ, ట్రస్ట్‌కు ఎవరు నాయకత్వం వహిస్తారనే దానిపై మార్కెట్ వర్గాల్లో పెద్ద చర్చే నడిచింది. అయితే మనీ కంట్రోల్ రిపోర్ట్ ప్రకారం ఝున్‌ఝున్ వాలా విశ్వసనీయ మిత్రుడు, గురువు, డీమార్ట్ వ్యవస్థాపకుడు రాధాకిషన్ దమానీ ఝున్‌ఝున్‌వాలా ఎస్టేట్‌కు ప్రధాన ట్రస్టీగా వహిస్తారు. ఝున్‌ఝున్‌వాలా ప్రస్తుత పెట్టుబడులపై దమానీనే తుది నిర్ణయం తీసుకుంటారు. ఇతర విశ్వసనీయ కల్‌ప్రజ్ ధరంషి అమల్ పారిఖ్ ఇతర ట్రస్టీలుగా ఉంటారు. ఝున్‌ఝున్ వాలా తన గురువుగా ఆర్‌కె దమానీని ఎప్పుడూ ప్రశంసిస్తూ ఉండేవారు. తన తండ్రి, టాటాస్, విన్‌స్టన్ చర్చిల్, జార్జ్ సోరోస్, రాధాకిషన్ దమానీ ఈ ఐదురుగు తనకు రోల్ మోడల్స్ అనీ, వారి నుంచి స్ఫూర్తి పొందానని పలు ఇంటర్వ్యూలలో ఝున్‌ఝున్‌వాలా గుర్తు చేసుకునే వారు. అందుకే విభిన్నమైన వ్యక్తిత్వాలతో, దలాల్ స్ట్రీట్‌లో ఈ రెండు బిగ్‌బుల్స్ మధ్య ఫ్రెండిషిప్‌ని బాలీవుడ్ మూవీ షోలే లోని జై-వీరూలతో ఎక్కువగా పోలుస్తారు అభిమానులు. ఝున్‌ఝున్ వాలా సన్నిహిత వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం, గత ఎనిమిది నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నందున ప్రతీ విషయాన్ని పక్కాగా ప్లాన్ చేసుకున్నారు.



# వాణిజ్యం

## 'జొమాటో ప్రో' మెంబర్ షిప్ నిలిపివేత..

**ముంబై, ఆగస్టు 22:** జొమాటో యూజర్లకు షాక్ ఇచ్చింది. డిస్కౌంట్స్‌తో కూడిన ప్రో మెంబర్ షిప్ కార్యక్రమాన్ని నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. కొంతకాలం క్రితం జొమాటో ప్రో ప్లస్ నిలిపివేస్తున్నట్లుగానే ఇది కూడా కనిపిస్తోంది. జొమాటో ప్రో సభ్యులు జొమాటో యాప్‌పై అదనంగా డిస్కౌంట్స్ పొందడానికి అవకాశం ఉంటుంది. డెలివరీ చార్జీ కూడా ఉండదు. జొమాటో ప్రో సభ్యత్వం ముగిసి, రెన్యువల్ చేసుకోవాలని అనుకుంటున్న వారికి ఒక సందేశం వస్తోంది. జొమాటో ప్రో కార్యక్రమంలో భాగమైందుకు ధన్యవాదాలు. సభ్యత్వాన్ని పునరుద్ధరించుకోవడం కుదరదు. నూతన, మరింత మెరుగైన పథకంపై పనిచేస్తున్నాం అని సందేశం వస్తోంది. జొమాటో కొత్తగా మరింత ఆకర్షణీయమైన పథకాన్ని తీసుకువచ్చే అవకాశాలున్నాయని తెలుస్తోంది. ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నాం. మా కస్టమర్లు, రెస్టారెంట్ భాగస్వాములతో కలిసి ఓ కొత్త కార్యక్రమాన్ని రూపొందిస్తున్నాం. కనుక జొమాటో ప్రో, జొమాటో ప్రో ప్లస్‌సభ్యులను పునరుద్ధరించడం లేదు. ప్రస్తుత సబ్‌స్క్రిప్షన్ ముగిసేవరకు వారికి ప్రయోజనాలు కొనసాగుతాయి అని జొమాటో అధికార ప్రతినిధి తెలిపారు.

## మార్కెట్‌లోకి రియల్‌మీ కొత్త ప్రొడక్ట్స్

**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** రియల్ రోజురోజుకు సరికొత్త ఉత్పత్తులను మార్కెట్లోకి విడుదల చేస్తోంది. ఈ తరుణంలో రియల్ మీ 9ఐ 5జి మరియు రియల్ మీ టెక్ లైఫ్ బడ్స్ టి100ని విడుదల చేసింది. ఒక పక్క రియల్ మీ 9ఐ 5జి అనేది లేజర్ లైట్ డిజైన్‌ని ఫీచర్ చేసింది. అది మీడియా టెక్ డిమెన్సిటీ 810 5జి చిప్సెట్, రియల్ మీ టెక్ లైఫ్ బడ్స్ టి100 అనేవి రియల్ మీ యొక్క అత్యంత సరసమైన స్టెమ్ డిజైన్ ఉన్న టిడబ్ల్యూఎస్ ని పరిచయం చేసింది. రియల్ మీ 9ఐ 5జి అనేది ఆల్ట్రా స్లిమ్ 5జి స్మార్ట్‌ఫోన్ 8.1 ఎంఎం బాడీ ఉంటుంది. అది కేవలం 187 గ్రాముల బరువు ఉంటుంది. ఇది భారీ 5000ఎంఎహెచ్ బ్యాటరీతో కలిసి ఉంటుంది. దానితో పాటు అద్భుతమైన శక్తిని పొదుపు చేసే మోడ్, 50ఎంపి ఎఐ ట్రిపుల్ కెమెరాతో పాటు ఈ సెగ్మెంట్‌లో అతపెద్ద సెన్సార్ సైజ్ ఉంటుంది. 50ఎంపి ఆల్ట్రా హెచ్‌డి ప్రాథమిక, కెమేరా, నిలువాటి లెన్స్, 4 సెంటీమీటర్ల మ్యాక్రో లెన్స్ ఉంటాయి. ఇకపోతే రియల్ మీ టెక్ లైఫ్ బడ్స్ టి100 మొత్తం 28 గంటల ప్లే బ్యాక్ సమయాన్ని అందిస్తాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.